Downloaded from https:// www.studiestoday.com



రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ ప్రభుత్వం
మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్

బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా

అపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి

CHILD LINE 1098 NIGHT & DAY
24 HOUR NATIONAL HELPLINE

పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా

కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# నవ వసంతం -1

# తెలుగు వాచకం

## ఆరో తరగతి

(తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు)

Free



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విద్యార్థులకు సూచనలు

పిల్లలూ!...

- మీరందరూ ధారాళంగా చదువగలగాలి. తెలిసిన దాని గురించి సొంతంగా రాయగలగాలి. ఒకవేళ మీరు చదువడం, రాయడం చేయలేకుంటే మీ ఉపాధ్యాయుని సాయంతో చదువడం, రాయడం నేర్చుకోవాలి.
- మీకోసం మీరు నేర్చుకోవలసిన అంశాలను దృష్టిలో పెట్టుకొని తెలుగు పుస్తకాన్ని రూపొందించారు. మీ పుస్తకంలో మీరు నేర్చుకోవలసిన సామర్థ్యాల గురించి ఒక పేజీలో ఇచ్చారు. విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి మీరు వీటిని చేయగలగాలి. వాటిని తప్పకుండా చదువాలి.
- ప్రతి పాఠం ప్రారంభంలో బొమ్మ ఉంటుంది. వాటి గురించి మాట్లాడాలి. ప్రశ్నలకు జవాబులు చెప్పాలి.
- 'విద్యార్థులకు సూచనలు' అనే శీర్షికన ఉన్న సూచనలు చదివి అర్థం చేసుకొని పదాల అర్థాలు తెలుసుకొండి.
- మీ ఉపాధ్యాయుడు పాఠంలోని విషయం గురించి బోధించేటప్పుడు తప్పనిసరిగ మీకు తెలియని పదాలు, వాక్యాలు, విషయాల గురించి ప్రశ్నించాలి, చర్చించి తెలుసుకోవాలి.
- తరగతిగదిలో చర్చలు జరుగుతున్నప్పుడు, జట్టుపనులు నిర్వహిస్తున్నప్పుడు మీరు కూడ పాల్గొనాలి, మాట్లాడాలి, అవసరం అయితే ప్రశ్నించాలి.
- పాఠం తర్వాత 'ఇవి చేయండి' అనే పేరుతో అభ్యాసాలు ఉన్నాయి. వీటిని మీరు సొంతంగా చేయాలి. ప్రశ్నలకు మీరే ఆలోచించి సొంతంగా జవాబులు రాయాలి. ఎట్టి పరిస్థితుల్లో గైడ్లు, స్టడీ మెటీరియల్, ప్రశ్నల జవాబులు చూసి రాయకూడదు. ఒకవేళ అట్లా రాస్తె ఫార్మేటివ్ మూల్యాంకనంలో మీకు మార్కులు ఇవ్వరు.
- పాఠంలోని ప్రాజెక్టుపనులు, ప్రశంసకు సంబంధించిన అభ్యాసాలను మీరు మీ మిత్రుల సహాయంతో చేయవచ్చు. వీటిని ఎట్లా చేయాలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకొండి. వీటిని చేసిన తర్వాత మీరు ఏం చేశారు? ఎట్లా చేశారు? ఏం నేర్చుకున్నారు? మొదలైనవి మీ సొంతంగా చెప్పవలసి ఉంటుంది.
- సృజనాత్మకతలోని అంశాలను ఎట్లా చేయాలో తరగతిగదిలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోవాలి. సూచనల ఆధారంగా మీరు తరగతిలో రాసి చూపించాలి. దీనిపైన చర్చ జరిగిన తర్వాతనే మీ నోటుపుస్తకాలలో రాయాలి.
- చదువడం, పదజాలంలోని అభ్యాసాలను మీరే సొంతంగా చేయండి. చేయలేని వాటి గురించి మాత్రమే ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోవాలి.
- అభ్యాసాలలో ఇచ్చిన 'భాషను గురించి తెలుసుకుందాం'లోని వ్యాకరణాంశాలు మీకు అర్థంకావడానికి మొదట ఉదాహరణలు ఇచ్చారు. వాటి ఆధారంగా మీకు అర్థమయ్యేటట్లు సూత్రాన్ని ఇచ్చారు. కాబట్టి ఉదాహరణలను జాగ్రత్తగా పరిశీలించి వాటిని విశ్లేషించి సూత్రాన్ని తెలుసుకోవాలి.
- ప్రతిపాఠంలో చివరకు 'నేనివి చేయగలనా?' అనే పేరుతో పట్టికలో కొన్ని వాక్యాలు ఉన్నాయి. ఒక్కొక్క వాక్యాన్ని చదువండి. చేయగలిగితే 'అవును' వద్ద, చేయలేకుంటె 'కాదు' వద్ద '✓' పెట్టండి. వీటిలో మీరు చేయలేనివాటి గురించి మీ ఉపాధ్యాయుడి సహాయంతో పునరభ్యాసం చేయాలి.
- ఉపవాచకం పాఠాలను మీరే సొంతంగా చదువాలి. వాటి గురించి మాట్లాడాలి.
- పాఠాలకు సంబంధించిన ఇతర పుస్తకాలను, గ్రంథాలను పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళి అడిగి తీసుకొని చదువాలి.
- మీరు తప్పనిసరిగా నిఘంటువును ఉపయోగించడం అలవాటుచేసుకోవాలి. వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, కథల పుస్తకాలు మొదలైన వాటిని చదువడం అలవాటుగా చేసుకోవాలి.
- కొన్ని పాఠాలలో నాటకీకరణ చేయడం, ఏకపాత్రాభినయం చేయడం, గేయాలను రాగంతో పాడడం - అభినయం చేయడం, పద్యాలను కంఠస్థం చేసి రాగ భావయుక్తంగా పాడడం వంటివి ఉన్నాయి. వీటిని మీరు తప్పనిసరిగా సాధనచేయాలి.
- మీరు తప్పనిసరిగా వ్యాసాలు, లేఖలు, నినాదాలు, గేయం, కవిత, సంభాషణ, పోస్టరు తయారీ వంటివి రాయగలగాలి.
- సృజనాత్మకతలోని అంశాలను మీరు రాసిన తరవాత ఒక పుస్తక రూపంలో సంకలనంచేసి తరగతిలో ప్రదర్శించాలి.

## కొన్ని తెలంగాణ పదాలు

| తెలంగాణ పదం | | అర్థం | తెలంగాణ పదం | | అర్థం |
|---|---|---|---|---|---|
| గమ్మున | - | మాట్లాడకుండ | ఇమానం | - | ఒట్టు |
| పిరం | - | ధర ఎక్కువ | కమ్మ | - | పేపరు |
| గొట్టు | - | కఠినం | చెవికమ్మలు | - | చెవిదుద్దులు |
| జరంత | - | కొంచెం | కీసా | - | జేబు |
| లొల్లి | - | గొడవ | ఇగురం | - | ఉపాయం |
| మస్తు | - | ఎక్కువ | పొత్రం | - | రుబ్బురాయి |
| బిరాన | - | తొందర | విసుర్రాయి | - | తిరుగలి |
| సైదం | - | గోధుమపిండి | అంగి | - | చొక్కా |
| ముత్తెమంత | - | కొంచెం | గుల్ల | - | గంప |
| పైలం | - | పదిలం, జాగ్రత్త | పలారం | - | ఫలాహారం |
| బరిగె | - | బెత్తం | గుమ్మి | - | గాదె |
| నొసలు | - | నుదురు | కాక | - | వేడి |
| గజ్జెలు | - | పట్టీలు / పట్టగొలుసులు | సర్వతం/సర్గత్తం | - | అట్లకాడ |
| ఎనకసిరి | - | తరువాత | గీర, పయ్య | - | చక్రం |
| పిసరంత | - | కొంచెం | మడుగులు | - | మురుకులు |
| సర్ది | - | జలుబు | కల్యమాకు | - | కరివేపాకు |
| నివద్ది | - | నిజం | ఆగమాగం | - | హడావిడి |

## కొన్ని మన జాతీయాలు

1. అందెవేసిన చేయి
2. అడకత్తెరలో పోకచెక్క
3. అద్దుపద్దు
4. అన్నెము పున్నెము
5. ఇల్లుగుల్లచేయు
6. అరటిపండొలిచినట్లు
7. అరచేతనిమ్మపండు
8. ఉగ్గుపాలతోపెట్టు
9. కంకణముకట్టుకొను
10. కంట్లో వత్తులేసుకుని
11. కడుపులో పెట్టుకొను
12. కడుపులో చల్ల కదులకుండ
13. కత్తినూరుట
14. కన్నుకుట్టు
15. కన్నులు నెత్తికెక్కు
16. కప్పల తక్కెడ
17. కలగూరగంప
18. కాలికి బుద్ధిచెప్పు
19. కాలుగాలిన పిల్లి
20. కొండపిండిగొట్టు
21. నేతిబీరకాయ
22. కొట్టినపిండి
23. కొమ్ములు తిరిగినవారు
24. పెడచెవినిబెట్టు
25. ముక్కుపచ్చలారని
26. మేకవన్నెపులి
27. మొసలికన్నీరు
28. రెండునాలుకలు
29. నోటికి తాళంవేయు
30. చేతికి ఎముకలేనోడు
31. తెగేదాకా లాగొద్దు
32. తీగెకు కాయబరువా
33. ఎంగిలిచేత్తో కాకినికొట్టడు
34. తేనెలో నీటిబొట్టు
35. కుండ బద్దలుకొట్టినట్లు
36. అరచేతిలో వైకుంఠం

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# నవ వసంతం - I

## తెలుగు వాచకం (తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు)

## ఆరో తరగతి

### సంపాదకమండలి

**ఆచార్య ఎన్. గోపి,** పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్ జిల్లా.
**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్.
**డా॥ ముదిగంటి సుజాతారెడ్డి,** విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్.బి.వి.ఆర్.ఆర్. కళాశాల, హైదరాబాద్.
**దేశపతి శ్రీనివాస్,** ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

### సమన్వయం, విషయనిపుణులు

**సువర్ణ వినాయక్,**
కో-ఆర్డినేటర్,
ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**డా॥ నన్నూరు ఉపేందర్ రెడ్డి,**
సలహాదారు, విద్యా సంస్కరణలు,
పాఠశాల విద్యాశాఖ,
హైదరాబాద్, తెలంగాణ.

**ముఖచిత్రం : కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు, నల్లగొండ జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**ఎస్. జగన్నాథ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**కె. కృష్ణమోహన్ రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి



చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

**"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"**

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

© Government of Telangana, Hyderabad

*First Published 2015*
*New Impression 2016, 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana

This Book has been printed on 80 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Khiratabad, Hyderabad,
Telangana.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ముందుమాట

2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సాహిత్యం, చరిత్రను తెలిపే విధంగా పాఠాలు ఉండాలని నిర్ణయించింది. ఇందుకోసం కవులు, రచయితలు, భాషావేత్తలు, క్షేత్రస్థాయి విషయనిపుణులతో ఒక కమిటీని నియమించింది. కమిటీ సభ్యులు ప్రస్తుతం అమల్లో ఉన్న తెలుగు పాఠ్యపుస్తకాలను పరిశీలించి తెలంగాణ సాహిత్యం, సంస్కృతి ప్రతిబింబించేటట్లు పాఠ్యపుస్తకాలను రూపొందించారు. తెలుగు సాహిత్యంపట్ల అవగాహన ఏర్పడడానికి ఇతర ప్రాంతాలకు చెందిన కవులు, రచయితల పాఠాలను కూడా పొందుపరిచారు.

భాషాసామర్థ్యాలు, సృజనాత్మకత, మానవీయ విలువలు పెంపొందించడానికి వీలుగా తెలుగు వాచకాలను రూపొందించారు. దీని ద్వారా పిల్లల్లో అవగాహన చేసుకొని ప్రతిస్పందించే సామర్థ్యాలు, స్వీయ రచనాశక్తితోపాటు దేశభక్తి, భాషాభిరుచి, ప్రకృతిచిత్రణ, చరిత్ర-సంస్కృతి, నైతికవిలువలు, పిల్లల ఆసక్తులు, సహకారం, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యం, మానవీయ విలువలు, పర్యావరణం మొదలైన ఇతివృత్తాల ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలోని కవులు, రచయితల ప్రాచీన, ఆధునిక సాహిత్యాల నుండి పాఠ్యాంశాలను ఎంపికచేశారు. పాఠ్యాంశాలు గేయం, స్వగతం, పద్యం, లేఖారచన, ద్విపద, కథ, వచనకవిత, జానపదకథ, పాట, సంభాషణ మొదలైన ప్రక్రియల్లో ఉన్నాయి. విస్తారపఠనానికై తెలంగాణ ప్రాంత స్ఫూర్తిదాతలైన సోమనాద్రి, వాగ్గేయకారుడు రామదాసు, మన సంస్కృతి గురించి అవగాహన కల్గించడానికి తెలంగాణ పల్లెలు-సంస్కృతి, మనజాతర-జనజాతర పాఠాలను, పిల్లల్లో ఆనందాభిరుచిని కలిగించే ఎలుకమ్మపెళ్ళి మొదలైన అంశాలను ఉపవాచకంగా పెట్టారు. ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణానికి, తెలంగాణ కళలు, కళాకారులపట్ల అభిరుచి, ఆదరణ కలిగించడానికి ఈ వాచకం తోడ్పడుతుంది.

ప్రతి పాఠంలో సామర్థ్యాల సాధనకనుగుణంగా **'ఇవి చేయండి'** శీర్షికతో అభ్యాసాలున్నాయి. ఆలోచించడం, ప్రతిస్పందించడం, అభిప్రాయాలు చెప్పడం, బహుకోణాల్లో విశ్లేషించడం, విభిన్న కోణాల్లో ఆలోచించడం, సహేతుకంగా వివరించడం, అన్వయించడం, సృజనాత్మకంగా, ప్రశంసాత్మకంగా వ్యక్తీకరించడం వీటి స్వభావం. పిల్లలు పాఠ్యపుస్తక పరిధిని దాటి నేర్చుకోవడానికి వీలుగా ప్రాజెక్టుపనుల వంటివి చేర్చారు. ఇవి స్వీయ అధ్యయనాన్ని, అదనపు / పరామర్శ గ్రంథాలను సంప్రదించడాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయి. పాఠంలోని విషయాన్ని అవగాహన చేసుకొనుటకు వీలుగా సందర్భోచిత అర్థాలను 'పదాలు-అర్థాలు' పేరుతో పుస్తకం చివర చేర్చారు. వీటిలో వీలయినంత మేరకు తెలంగాణలో వినియోగించే పదజాలాన్ని పొందుపరిచారు.

ఉపాధ్యాయులు సోపానక్రమం ప్రకారం పాఠాన్ని బోధించడానికి వీలుగా పాఠంలోని విషయాలను పొందుపరిచారు. గద్య, పద్య పాఠాలను వేర్వేరుగా ఇవ్వకుండా పాఠాల స్వభావం, నిడివి ఆధారంగా వరుస క్రమంలో ఉంచారు. వ్యాకరణ సూత్రాలను సులభంగా ఆకళింపు చేసుకునేలా ఉదాహరణలు పొందుపరిచారు. భాషోపాధ్యాయులు పాఠంలోని విషయాన్ని నేరుగా బోధించకుండా పాఠ్యాంశం ముందున్న అంశాలతో ప్రారంభించాలి. తర్వాత పాఠ్యాంశాన్ని చర్చలు, ప్రతిచర్చల ద్వారా అవగాహన కల్పించాలి. ఆలోచింపజేసే ప్రశ్నలు అడగాలి. అభ్యాసాలపై సాధన చేయించాలి. పాఠ్యాంశంలోని జాతీయాలు, పదబంధాలు, ముఖ్యమైన సందేశాత్మక వాక్యాలు, సంఘటనల గురించి లోతైన చర్చద్వారా అవగాహన, విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందించాలి. భాషాసామర్థ్యాల సాధనలో పాఠ్యపుస్తకం ఉపాధ్యాయుడికి ఒక సహకారి మాత్రమే. పరామర్శ గ్రంథాలను, పాఠశాల గ్రంథాలయాన్ని తాను వినియోగించుకుంటూ పిల్లలు వినియోగించుకునేటట్లు భాషావాతావరణాన్ని కల్పించాలి.

తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన తొలి వాచకం ఇది. కాబట్టి భాషాపరంగా లేదా ఇతర అంశాల గురించి విజ్ఞులు ఇచ్చే సలహాలు, సూచనలను ఎస్.సి.ఇ.ఆర్.టి. స్వీకరించి తగు చర్యలు చేపడుతుంది. పాఠ్యపుస్తకాల రూపకల్పనకోసం ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇచ్చి ప్రోత్సహించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి **గౌ|| శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు** గారికి, విద్యాశాఖామంత్రి **శ్రీ కడియం శ్రీహరి** గారికి, విద్యాశాఖ పూర్వమంత్రి **శ్రీ జి.జగదీశ్ రెడ్డి** గారికి, పాఠశాల విద్యాశాఖ పూర్వ సంచాలకులు **శ్రీ ఎమ్.జగదీశ్వర్** గారికి, ప్రస్తుత సంచాలకులు **శ్రీ టి.చిరంజీవులు** గారికి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి **శ్రీమతి రంజీవ్.ఆర్.ఆచార్య** గారికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు **డా|| కె.వి.రమణాచారి** గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ వాచక రూపకల్పనలో పాల్గొన్న కమిటీ సభ్యులు, సంపాదక మండలి సభ్యులు, విషయ నిపుణులు, ఉపాధ్యాయులు, చిత్రకారులకు ధన్యవాదాలు. ఈ వాచకం పిల్లల్లో భాషాభిరుచి, సాహిత్యాభిలాష, భాషాసామర్థ్యాల సాధనకు దోహదపడి ఉత్తమ వైఖరులు కల్గిన వ్యక్తులుగా ఎదగడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 31-01-2015 **సంచాలకులు**

స్థలం : హైదరాబాద్. రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# పాఠ్యపుస్తక సమీక్ష మరియు అభివృద్ధి కమిటి సభ్యులు

## విశ్వవిద్యాలయ స్థాయి

**ఆచార్య రవ్వా శ్రీహరి,** పూర్వ ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
**ఆచార్య ఎన్. గోపి,** పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య,** విశ్రాంత ఆచార్యుడు, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**ఆచార్య ఎస్. వి. రామారావు,** విశ్రాంత ఆచార్యుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ ఎన్. రజని,** తెలుగు విభాగాధిపతి, డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్ జిల్లా.

## విద్యావేత్తలు, విషయనిపుణులు

**డా॥ చుక్కా రామయ్య,** విద్యావేత్త, శాసనమండలి మాజీసభ్యుడు, హైదరాబాద్.
**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్
**డా॥ నందిని సిధారెడ్డి,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధిపేట, మెదక్ జిల్లా.
**డా॥ నలిమెల భాస్కర్,** విశ్రాంత ఉపన్యాసకుడు, ఎస్.ఆర్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల, కరీంనగర్ జిల్లా.
**డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చండూరు, నల్లగొండ.
**డా॥ ముదిగంటి సుజాతారెడ్డి,** విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్.బి.వి.ఆర్.ఆర్. కళాశాల, హైదరాబాద్.
**వేణు సంకోజు,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నల్లగొండ జిల్లా.
**సంగిశెట్టి శ్రీనివాస్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జోగిపేట, మెదక్ జిల్లా.
**దేశపతి శ్రీనివాస్,** ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.
**డా॥ ఎన్. ఉపేందర్ రెడ్డి,** సలహాదారు, విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్, తెలంగాణ.
**కె. కృష్ణమోహన్ రావు,** ప్రొఫెసర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**ఎం. దీపిక,** ఉపన్యాసకురాలు, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**కె.రాజేందర్ రెడ్డి,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**తల్లావజ్ఝల మహేష్‌బాబు,** ఉపన్యాసకుడు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ, నిజామాబాద్.

## క్షేత్ర స్థాయి

**పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు, జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.
**వి. చెన్నయ్య,** యస్.ఎ., తెలుగు, జి.ప.ఉ.పా., జగద్గిరి నగర్, రంగారెడ్డి జిల్లా.
**వొజ్జల శరత్ బాబు,** తె.పం., ప్ర.ఉ.పా.(బాలుర & బాలికల), సీతాఫల్‌మండి, హైదరాబాద్.
**అవుసుల భానుప్రకాశ్,** యస్.ఎ., తెలుగు, జి.ప.ఉ.పా., లోనికలాన్, మెదక్ జిల్లా.
**కందాడై రంగరాజు,** యస్.ఎ., తెలుగు, జి.ప.ఉ.పా., రంగాపురం, రంగారెడ్డి జిల్లా.
**ఎల్.ఎమ్. ప్రసాద్,** తె.పం., ప్ర.ఉ.పా., హిమాయత్ నగర్, సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.
**పల్లి మాధవి,** తె.పం., భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల, జూబ్లీహిల్స్, హైదరాబాద్.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పుస్తకం గురించి...

కోట్లాది హృదయాలు అనేక సంవత్సరాలపాటు ఆకాంక్షించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనే మహత్తర సంకల్పం నెరవేరింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అవతరించింది. ఈ సందర్భంలో పాఠ్యపుస్తకాల మార్పు అవసరమని గుర్తించడం జరిగింది.

ఆణెము అనగా దేశము అని అర్థం. తెలుగు, ఆణెము కలిసి 'తెలంగాణము' అయింది. అనగా తెలుగు మాట్లాడే ప్రాంతం అని అర్థం. అంటే మన తెలంగాణ రాష్ట్రం అనేక వందల సంవత్సరాలుగా తెలుగు భాషాసాహిత్య సాంస్కృతిక ఫలాలను పుష్కలంగా పండించిన పుడమి. మన తేట తెనుగు నేలలో ఎంతో సంపన్నమైన భాషాసంపద ఉన్నది. అత్యంత సహజమైన పలుకుబడులున్నాయి. మాట తీరులో, రాత పద్ధతుల్లో అచ్చమైన ఆత్మీయత గుభాళిస్తుంది. నేటికీ పల్లెసీమల్లో తెలంగాణ తెలుగు పరిమళం అందరికీ పరిచయమైనదే. అయితే – ఇంతటి ఘనమైన తెలంగాణపు తెలుగుభాషకు ఇప్పటివరకు పెద్దగా గుర్తింపు లభించలేదు. అందువల్ల మనదైన భాషా సాహిత్య అస్తిత్వాన్ని పాఠ్యపుస్తకాలలో ప్రవేశపెట్టడం ఒక పవిత్రమైన బాధ్యత. ఈ బాధ్యతను నిర్వర్తించే క్రమంలో రచయితలు, సంపాదకులు తమకు సాధ్యమైనంత రీతిలో కృషిచేశారు. తెలంగాణపు తీయని తెలుగును, పసిడి పలుకుబడులను తిరిగి ఈతరానికి చక్కగా పరిచయం చేయడానికి నూతన పుస్తకాలు మనముందుకు వచ్చాయి. ఉపాధ్యాయులు కూడా తమ విధ్యుక్త బాధ్యతల్ని, పరిపూర్ణంగా నిర్వహిస్తారని విశ్వసిస్తున్నాం.

ఈ నేలలో వేలమంది కవులు, రచయితలు, కళాకారులు జన్మించారు. వీరిలో పలువురు ప్రతిభావంతులకు వారి స్థాయికి తగిన గుర్తింపురాలేదు. పాఠ్యపుస్తక రూపకల్పన చేసే క్రమంలో అందరి రచనల్నీ పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. పాఠ్యపుస్తక నిర్మాణ, నియమాలకు లోబడగలిగే ఆదర్శవంతమైన అంశాల్ని స్వీకరించడం జరిగింది. పాఠ్యాంశాల ఎంపికలో – ఆరవ తరగతి విద్యార్థుల అవగాహనాస్థాయి, వారి భాష, లేఖన సామర్థ్యాలను పరిగణనలోనికి తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతి పాఠ్యభాగాన్ని ఆచి తూచి రూపొందించడం జరిగింది.

భాషా సాహిత్యాల తాలూకు పాఠ్యాంశాలు విద్యార్థినీ విద్యార్థుల్లో నైతిక, మానవీయ విలువల్ని పెంపొందించేందుకు తోడ్పడుతాయి. హృదయాలలో ఆర్ద్రతను పెంపొందిస్తాయి. సమాజం పట్ల ఆదరణను, గౌరవాన్ని పెంచేందుకు ప్రేరణనిస్తాయి. ఒక తరంనుండి మరొక తరానికి స్థానీయ సంప్రదాయాలను సంస్కృతిని ప్రసారం చేసేందుకు వాహకాలుగా మారుతాయి. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపకరణాలవుతాయి. భాషాసాహిత్య పాఠ్యాంశాలకు ఉన్న బలాన్ని, సంపూర్ణంగా అంచనాలోనికి తీసుకొని ప్రస్తుత పాఠ్యపుస్తక రూపకల్పన జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు పాఠ్యగ్రంథంలో సూచించిన పద్ధతిలో అభ్యసిస్తే ఆశించిన భాషా ఫలాలన్నీ అందుకోగలుగుతారు.

భాషను చక్కగా బ్రతికించగలిగే గొప్ప ఔషధం పాఠ్యపుస్తకం. సెకండరీ విద్యాస్థాయిలో పాఠ్యపుస్తకం పట్ల ఏర్పడిన అభిరుచి విద్యార్థినీ విద్యార్థుల్ని ఆయా అంశాలవైపు ఆకర్షిస్తుంది. వారు ఏస్థాయికి చేరుకున్నా ఆ అభిరుచి ఏమాత్రం తగ్గదు. ఈ వాస్తవికతను దృష్టిలో పెట్టుకునే పాఠ్యాంశాల ఎంపిక, రూపకల్పన జరిగింది.

విజ్ఞానశాస్త్రంలో ప్రయోగశాల వంటిదే తెలుగు బోధనకు గ్రంథాలయం కూడా. గ్రంథాలయాన్ని వినియోగించాలి. తెలుగు పాఠ్యపుస్తక అభ్యాసాలు విద్యార్థినీ విద్యార్థుల భాషాసక్తులకు మెరుగులు పెడుతాయి. వారిలో భాషాసాహిత్య అధ్యయనాల పట్ల అభిలాష అభ్యాస అంశాల ద్వారా పెంపొందుతుంది. అభ్యాసాలతో భాష పట్ల అవగాహన, పరిజ్ఞానం పెరుగుతాయి. అభ్యాసాలను విద్యార్థినీ విద్యార్థులు సంపూర్ణస్థాయిలో సాధన చేస్తే పాఠ్యపుస్తకానికి పరిపూర్ణత లభిస్తుంది. అయితే తెలంగాణలో వినియోగిస్తున్న క్రియాపదాల విషయంలో ఏకాభిప్రాయం చోటుచేసుకోనందున ప్రస్తుతం శిష్ట వ్యవహారిక భాషను వినియోగించడం జరిగింది.

తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా రూపుదిద్దుకున్న ఈ పాఠ్యపుస్తకం మీకు అనేక సంవత్సరాలపాటు భాషా సాహిత్య వికాసంలో మార్గదర్శిగా మారుతుందనే విశ్వాసం ఉన్నది.

తేది : 31-01-2015
స్థలం : హైదరాబాద్.

**పాఠ్యపుస్తక అభివృద్ధి కమిటీ,**
**తెలంగాణ రాష్ట్రం.**


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఉపాధ్యాయులకు సూచనలు

- ఉపాధ్యాయుల పనిభారాన్ని, పనిదినాలను దృష్టిలో పెట్టుకొని ఆచరణకు వీలుగా పాఠ్యాంశాల సంఖ్యను తగ్గించి రూపొందించిన వాచకం ఇది. ఒక నెలలోని పనిదినాలను దృష్టిలో పెట్టుకొని మాసవారీగా పాఠాలను కేటాయించారు.
- **'ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యా'లను** తప్పనిసరిగా చదువాలి. **'విద్యార్థులకు సూచన'**లను ముందుగా మీరు చదువాలి. వాటిని మీ పిల్లలతో చదివించాలి. వారికి అవి అర్థమైనాయో లేదో పరిశీలించాలి.
- ఈ వాచకాన్ని 180 కాలాంశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు. వీటిలో 168 కాలాంశాలు పాఠ్యాంశాల బోధనకు, మిగతా కాలాంశాలను ఉపవాచకంలోని అంశాలను చర్చించడానికి వినియోగించాలి.
- ఉపవాచకంలోని ఒక్కొక్క పాఠానికి 2 కాలాంశాలు వినియోగించాలి.
- ఉపవాచకాన్ని పిల్లలతో తప్పక చదివించాలి. ముఖ్యాంశాలపైన మాట్లాడించాలి. పఠనావగాహనకు సంబంధించిన అభ్యాసాలను రూపొందించి నిర్వహించాలి.
- సగటున ఒక్కొక్క పాఠానికి 14 కాలాంశాలు అవసరమవుతాయి.
- వీటిలో **'ఆలోచించండి మాట్లాడండి, నేపథ్యం / ఉద్దేశం, కవిపరిచయం, విద్యార్థులకు సూచనలు'** శీర్షికన ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాలకు రెండు కాలాంశాలను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయంపై చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి రెండు నుండి నాలుగు కాలాంశాల వరకు కేటాయించుకోవాలి. ఇందుకనుగుణంగా పాఠాన్ని విభజించి రోమన్ అంకెల్లో సూచించారు.
- **'ఇవిచేయండి'** లో ఇచ్చిన అభ్యాసాలలో **విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం** అభ్యాసానికి 1 కాలాంశం, **ధారాళంగా చదువడం – అర్థం చేసుకొని ప్రతిస్పందించడం** అభ్యాసానికి 1 కాలాంశం, **స్వీయరచన** అభ్యాసానికి 2 కాలాంశాలు, **సృజనాత్మకత / ప్రశంస** అభ్యాసానికి 1 కాలాంశం, **పదజాలం, వ్యాకరణాంశాలకు** కలిపి 2 కాలాంశాలు, **'ప్రాజెక్టుపని'**ని ప్రదర్శింపజేసి చర్చించడానికి 1 కాలాంశాన్ని కేటాయించుకోవాలి.
- పాఠం ప్రారంభంలో ఇచ్చిన **'ఆలోచించండి – మాట్లాడండి'** అనే అంశాలు ఉన్ముఖీకరణకు సంబంధించినవి. వీటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- పాఠ్యాంశం ఉద్దేశం / నేపథ్యం, పాఠ్యభాగ వివరాలు, కవిపరిచయంలోని అంశాలను పిల్లలతో చదివించి చర్చించాలి.
- **'విద్యార్థులకు సూచనలు'**లోని అర్థసంగ్రహణకృత్యాలను వ్యక్తిగత కృత్యాలుగా నిర్వహించాలి. ఇందుకోసం తరగతి గదిలో తప్పనిసరిగా నిఘంటువులను అందుబాటులో ఉంచాలి.
- పాఠంలోని విషయం పట్ల పిల్లలకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయా పాఠాల స్వభావాన్ని బట్టి ఉపయోగించాలి. పాఠం మధ్యలో **'ఆలోచించండి–చెప్పండి'** అనే పేరుతో గడిలో ప్రశ్నలున్నాయి. వీటిని పాఠం బోధించే సమయంలో అడగాలి. ఆలోచించి జవాబులు చెప్పమనాలి.
- పాఠం బోధించడమంటే విషయాన్ని వివరించడం మాత్రమే కాదు. దాంట్లోని విలువలను, కవి హృదయాన్ని, అంతరార్థాన్ని పిల్లలు అర్థం చేసుకునేలా చూడాలి. ఇందుకోసం ఆలోచింపజేసే ప్రశ్నలు అడగాలి. పదబంధాలు, జాతీయాలు, ఆలోచనాత్మక, సందేశాత్మక వాక్యాలపట్ల చర్చద్వారా, ప్రశ్నించడం ద్వారా పిల్లలే అవగాహన పొందేటట్లు చేయాలి. పిల్లల అభిప్రాయాలను చెప్పించడం, సమకాలీన అంశాలతో అన్వయించడం, బహుకోణాల్లో విశ్లేషించడం జరగాలి.
- **'ఇవిచేయండి'**లోని అభ్యాసాలు పిల్లల భాషాసామర్థ్యాలను పెంపొందించడానికి ఉద్దేశించినవి. వీటిని పిల్లలే సొంతంగా రాసేటట్లు చూడాలి.
- ఒక్కొక్క అభ్యాసానికి కేటాయించిన కాలాంశాలలో పిల్లలు వాటిని ఎట్లా రాయాలో అవగాహన కల్పించాలి. పిల్లలు రాసిన అంశాలను పరిశీలించి సరిదిద్దాలి.
- పిల్లలు సొంతంగా రాయడాన్ని ప్రోత్సహించాలి. గైళ్ళు, స్టడీమెటీరియళ్ళు, ప్రశ్నల బ్యాంకులు వంటివి చూసి రాయడాన్ని పూర్తిగా నిషేధించాలి. ఎందుకంటే పరీక్షల్లో పుస్తకంలోని ప్రశ్నలు ఉన్నవి ఉన్నట్లుగానే రావు. ఇట్లాంటి స్వభావం కలిగిన ప్రశ్నలు వస్తాయి. పాఠంలోని అభ్యాసాలను సొంతంగా రాయగల్గిన పిల్లలు మాత్రమే వీటికి సమాధానాలు రాయగల్గుతారు.
- **'విని, అర్థంచేసుకొని ఆలోచించి మాట్లాడడం'** అంశానికి సంబంధించిన ప్రశ్నలను పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. **'ధారాళంగా చదువడం – అర్థం చేసుకొని ప్రతిస్పందించడం'** అంశానికి ఉద్దేశించిన అభ్యాసాలను వ్యక్తిగత కృత్యంగా నిర్వహించాలి.
- **'స్వీయరచన'** అభ్యాసంలోని లఘుసమాధాన ప్రశ్నలను పాఠం బోధించేటప్పుడే ఇంటిపనిగా ఇవ్వాలి. వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు జవాబులు రాయడానికి పూర్తి తరగతి గదిలో చర్చ నిర్వహించాలి. ఆ తర్వాత వ్యక్తిగతంగా రాయించాలి. వాటిని చదివించాలి. పిల్లలు రాసిన అంశాలను భావాత్మకంగా, వాక్యాలు, పదాలు, అక్షరదోషాల పరంగా సరిచేయాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- **'సృజనాత్మకత/ప్రశంస'** కు సంబంధించిన ప్రశ్నలకు పిల్లలు సమాధానాలు రాయడానికి తగిన ఉదాహరణలిచ్చి అవగాహన కల్పించాలి. జట్లలో రాయమనాలి. వీటిని ప్రదర్శింపజేసి చర్చద్వారా సరిదిద్దాలి. ఆ తరువాత వీటిని వ్యక్తిగతంగా రాయమనాలి
- **'ప్రాజెక్టు పనుల'**ను కూడా ఇదేవిధంగా నిర్వహించాలి.
- **'పదజాల వినియోగం, భాషను గురించి తెలుసుకుందాం'**లోని అభ్యాసాలపై కొన్ని ఉదాహరణలతో అవగాహన కల్పించాలి.
- పాఠం పూర్తి కావడమంటే **'ఆలోచించండి మాట్లాడండి'** అనే ఉన్ముఖీకరణ అంశంతో మొదలుకొని పాఠంలో చివర ఇచ్చిన **'సూక్తి'** వరకు అన్ని అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి అవగాహన కల్పించడం. ఇందుకనుగుణంగా ఉపాధ్యాయులు తయారుకావాలి.
- ఇందుకోసం ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

  1) తరగతి   2) సబ్జెక్టు (విషయం)   3) అవసరమైన కాలాంశాల సంఖ్య

  4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

  5) మాసవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు, సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

  6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు   7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

  1) పాఠం పేరు   2) అవసరమైన కాలాంశాల సంఖ్య   3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

  4) కాలాంశాల వారీగా విభజన

| కాలాంశం సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

  5) ఉపాధ్యాయుడి తయారీ (సంసిద్ధత), అదనపు సమాచారసేకరణ   6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతికాలాంశంలో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి –

  I. **ఉపోద్ఘాతం :** పలుకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన, ఉద్దేశం, కవిపరిచయం లేదా పలకరింపు, పునశ్చరణ.

  II. **పాఠ్యాంశబోధన చర్చ – అవగాహన** : విద్యార్థుల ప్రకాశ పఠనం, ఉపాధ్యాయుల ఆదర్శ పఠనం, మౌనపఠనం, అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ – అవగాహన.

  III. **'ఇవి చేయండి'** ఆధారంగా సామర్థ్యాల సాధన.

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకూడదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), మేగజైన్‌లు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేటట్లు చూడాలి.
- తరగతి గదిలో పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడడం, ప్రశ్నించే వాతావరణాన్ని కల్పించాలి.
- తరగతి గదిలో భాషావాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన నిఘంటువులు, కవుల జీవిత చరిత్రలు, దృశ్యశ్రవణ సామగ్రి వంటివి సమకూర్చుకొని వినియోగించాలి. ఇంటర్నెటు ఉంటే కవి పరిచయం కోసం వాడుకోవాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.
- పిల్లలు రాసిన సృజనాత్మక అంశాలను సంకలనం చేసి తరగతి గదిలో ప్రదర్శించాలి.
- ఏ పాఠాన్ని (అంశాన్ని) బోధిస్తున్నా సందర్భానుసారంగా నైతిక, మానవీయ విలువలు, కళలు, సంస్కృతి, జాతీయత, సమానత్వం, శాస్త్రీయదృష్టి, పర్యావరణ పరిరక్షణ, ప్రత్యేకావసరాలు గల పిల్లలపట్ల సహానుభూతి తదితరాంశాలపై చర్చింపజేయాలి.
- సిలబస్ పూర్తికావడమంటే పాఠాలు పూర్తిచేయడం మాత్రమే కాదు. పాఠాల ఆధారంగా సామర్థ్యాలు సాధించడం. కాబట్టి పాఠం చివర ఇచ్చిన స్వీయ మూల్యాంకనం ఆధారంగా నిర్ధారించి, అవసరమైతే పునరభ్యాసం కలిగించాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

## జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

## ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్,
విద్యాప్రణాళిక, పాఠ్య పుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

**అవుసుల భానుప్రకాశ్,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., లోనికలాన్, మెదక్ జిల్లా.

**వొజ్జల శరత్ బాబు,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా., సీతాఫల్‌మండి, హైదరాబాద్.

**ఎల్.ఎమ్. ప్రసాద్,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా., సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.

**పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని,
భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల,
జూబ్లిహిల్స్, హైదరాబాద్.

**కొండు జనార్దన్,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా.

**అల్వాల లక్ష్మణ మూర్తి,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. ఊరుకొండపేట, మహబూబ్‌నగర్ జిల్లా.

**డా॥ బి.వి.యన్.స్వామి,** ఉపాధ్యాయులు,
జిల్లా విద్యా శిక్షణా సంస్థ, కరీంనగర్ జిల్లా.

**మేడిశెట్టి రవిచంద్ర,** భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా., మార్చాల, మహబూబ్‌నగర్ జిల్లా

**కందాడై రంగరాజు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పాఠశాల, రంగాపురం, రంగారెడ్డి జిల్లా.

**వి. చెన్నయ్య,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., జగద్గిరి నగర్, రంగారెడ్డి జిల్లా.

**పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**తమ్మళి స్వరూపరాణి,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. బీరంగూడ, మెదక్ జిల్లా.

**కర్ర రమేష్,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. రేచిని, ఆదిలాబాద్ జిల్లా.

**ఎం.డి. హమీద్,** భాషోపాధ్యాయుడు,
జి.ప.సె.పా., జంగాలపల్లి, వరంగల్ జిల్లా.

**డి.వి. సుధాకర్‌రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., చౌదర్‌పల్లి, మహబూబ్‌నగర్ జిల్లా.

**గంగుల చిన్నన్న,** భాషోపాధ్యాయుడు,
జి.ప.సె.పా., ఏల్వి, ఆదిలాబాద్ జిల్లా.

**చక్రవర్తుల శ్రీనివాస్,** భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా., చర్లపల్లి, వరంగల్ జిల్లా.

**పెద్దింటి అశోక్‌కుమార్,** ఉపాధ్యాయుడు,
యు.పి.ఎస్. రామాజీపేట, కరీంనగర్ జిల్లా.

## చిత్రకారులు

**కూరెళ్ళ శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయులు,
జి.ప.ఉ.పా. కుర్మేడు, నల్గొండ జిల్లా.

**బి. కిషోర్ కుమార్,** ఉపాధ్యాయుడు,
యు.పి.ఎస్. ఉట్కూర్, నల్గొండ జిల్లా.

**కూరెళ్ళ రాఘవాచారి,** డ్రాయింగ్ మాస్టర్,
జి.ప.ఉ.పా. నకిరేకల్, నల్గొండ జిల్లా.

**దాసి సుదర్శన్,** చిత్రకారులు,
నాగార్జునసాగర్, నల్గొండ జిల్లా.

**గుండు శ్రీనివాస్,** చిత్రకారుడు,
మిర్యాలగూడ, నల్గొండ జిల్లా.

**కె.బాబు,** ప్రధానోపాధ్యాయులు,
జి.ప.ఉ.పా. వజ్జిపల్లి, నిజామాబాద్ జిల్లా.

**టి.వి. రాంకిషన్,** డ్రాయింగ్ మాస్టర్
జి.ప.ఉ.పా. దుద్దెడ, మెదక్ జిల్లా.

**వడ్డేపల్లి వెంకటేష్,** ఉపాధ్యాయులు,
పి.ఎస్., సోమవరం, నల్గొండ జిల్లా.

**చెంచల వెంకట రమణ,** ఉపాధ్యాయులు,
పి.ఎస్., టేకుమట్ల, నల్గొండ జిల్లా.

**పి. ఆండాళమ్మ,** చిత్రకారిణి
అంబర్‌పేట, హైదరాబాద్.

**డి.టి.పి., లే ఔట్ & డిజైనింగ్ : మల్లంపాటి కృష్ణారావు,** రశ్మి గ్రాఫిక్స్, హైదరాబాద్.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు

## I. విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

- ఉపన్యాసాలు, సందేశాలు, వక్తృత్వాలు, వార్తలు, కథలు విని, అర్థంచేసుకొని, ప్రతిస్పందించగలగాలి.
- స్వీయ అభిప్రాయాలను, కారణాలను చెప్పగలగాలి.
- తమ ఇష్టాయిష్టాలను, ఆసక్తులను గూర్చి చెప్పగలగాలి.
- సమర్థిస్తూ లేదా విభేదిస్తూ / విశ్లేషిస్తూ మాట్లాడగలగాలి.
- పద్య తాత్పర్యాలను, గేయ/పాఠ సారాంశాలను, కథలను చెప్పగలగాలి.
- కవి యొక్క ఆలోచనను, పాత్రల స్వభావాన్ని వివరించి చెప్పగలగాలి.

## II. ధారాళంగా చదువడం - అర్థంచేసుకొని ప్రతిస్పందించడం

- పద్యం, వచనం, పాట, గేయం, వచనకవిత, జానపదకథ, సంభాషణ, స్వగతం తదితర అంశాలను శైలీభేదంతో అవగాహనతో చదువగలగాలి.
- అపరిచిత పద్య, గద్య అంశాలను చదివి, అర్థంచేసుకొని ప్రతిస్పందించగలగాలి.
- చదువుతున్న అంశాల్లోని కీలకాంశాలు గుర్తించి రాయగలగాలి. శీర్షికలు సూచించగలగాలి.
- చదివిన అంశాలను విశ్లేషించడం, పోలికలను గుర్తించడం, పట్టికారూపంలో రాయడం మొదలైనవి చేయగలగాలి.
- చదివిన అంశంలోని జాతీయాలు, సామెతలు గుర్తించగలగాలి.

## III. స్వీయరచన

- పాఠాల నుండి సూచిత అంశాలకు సారాంశాలు, భావాలు సొంతమాటల్లో రాయగలగాలి.
- తాము అర్థం చేసుకొన్న విషయాలను, తెలిసిన విషయాలను స్పష్టంగా రాయగలగాలి.
- తెలుసుకొన్న అంశాన్ని సమర్థిస్తూ కారణాలు వివరిస్తూ, విశ్లేషిస్తూ సొంత మాటల్లో రాయగలగాలి.
- విరామచిహ్నాలను పాటిస్తూ, వాక్యభేదాలను సందర్భోచితంగా ఉపయోగించి రాయగలగాలి.
- భావాలను క్రమపద్ధతిలో సరైన పదజాలాన్ని ఉపయోగించి దోషరహితంగా రాయగలగాలి.

## IV. సృజనాత్మకత / ప్రశంస

- తను చదివిన, అనుభవంలోఉన్న, విన్న, చూసిన అంశాలను వర్ణించి రాయగలగాలి.
- కథలు, కవితలు అల్లడం, పాత్రలు పోషించడం, పాటలను, గేయాలను పాడడం, కథలు, కవితలు, గేయాలు రాయడం, బొమ్మలను చూసి సంభాషణలను, కథలను రాయడం మొదలైనవి చేయగలగాలి.
- లేఖలు, వ్యాసాలు, సంభాషణలు, పట్టిక, ఆత్మకథ మొదలైనవి రాయగలగాలి.
- జాతీయాలు, సామెతలు ఉపయోగించి కథను రాయగలగాలి.
- ఇతర భాషలు, మతాలు, సంస్కృతులను అర్థంచేసుకొని, మంచిని గ్రహించి, గౌరవించగలగాలి.
- తోటి బాలికలు, ప్రత్యేకావసరాలు గల పిల్లలు మనతో సమానమని గుర్తించి వాళ్ళలోని గొప్పతనాన్ని ప్రశంసించగలగాలి.

## V. పదజాల వినియోగం

- ప్రకృతి వికృతులు, సమానార్థకపదాలు, ధ్వన్యనుకరణ పదాలు, వ్యతిరేకపదాలు, జాతీయాలు, సామెతలు గుర్తించి, అవగాహన చేసుకొని, కొత్తపదాలతోపాటు సొంత వాక్యాలలో ఉపయోగించగలగాలి.
- నిఘంటువును ఉపయోగిస్తూ, స్వీయ అధ్యయనం చేయగలగాలి.
- మాండలిక భాషారూపాలను గుర్తించి వినియోగించగలగాలి.

## VI. భాషను గూర్చి తెలుసుకుందాం

- వర్ణమాల, భాషాభాగాలు, విభక్తులు, పదాలు కలిపిరాయడం, విడదీయడం, ద్వంద్వసమాసం మొదలయిన వ్యాకరణాంశాలపట్ల అవగాహన పెంచుకొని రాయగలగాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 6వ తరగతి

## విషయసూచిక


| క్ర.సం. | పాఠం పేరు | కవి / రచయిత | ఇతివృత్తం | ప్రక్రియ | నెల | పుట |
|---|---|---|---|---|---|---|
| 1. | అభినందన | శేషం లక్ష్మీనారాయణాచార్య | దేశభక్తి/శ్రమగౌరవం | గేయం | జూన్ | 2 |
| *2. | స్నేహబంధం | మూలం : చిన్నయసూరి | నైతికవిలువలు | కథ | జూలై | 10 |
| *3. | వర్షం | డా॥ పల్లా దుర్గయ్య | ప్రకృతి చిత్రణ | ఖండకావ్యం | జూలై | 20 |
| 4. | లేఖ | | చరిత్ర-సంస్కృతి | లేఖ/యాత్రారచన | ఆగష్టు | 30 |
| 5. | శతకసుధ | శతక కవులు | నైతిక విలువలు | శతకం | ఆగష్టు | 42 |
| 6. | పోతన బాల్యం | డా॥ వానమామలై వరదాచార్యులు | పిల్లల ఆసక్తులు | కావ్యం | సెప్టెంబర్ | 54 |
| *7. | ఉడుత సాయం | గోన బుద్ధారెడ్డి | సహకారం | ద్విపద | అక్టోబర్ | 64 |
| 8. | చెరువు | | సంస్కృతి/పర్యావరణం | స్వగతం | నవంబర్ | 74 |
| 9. | చీమలబారు | పొట్లపల్లి రామారావు | వ్యక్తిత్వవికాసం | వచనకవిత | నవంబర్ | 84 |
| *10. | బాలనాగమ్మ | | సాహసం | జానపదకథ | డిసెంబర్ | 94 |
| 11. | పల్లెటూరి పిల్లగాడా! | సుద్దాల హనుమంతు | మానవీయ విలువలు బాలకార్మికులు | పాట | జనవరి | 108 |
| 12. | కాపాడుకుందాం | | పర్యావరణం | సంభాషణ | ఫిబ్రవరి | 118 |


## ఉపవాచకం


| | | | |
|---|---|---|---|
| 1. | సోమనాద్రి | జూలై | 131 |
| 2. | మన జాతర - జన జాతర | ఆగష్టు | 136 |
| 3. | ఎలుకమ్మ పెళ్ళి | సెప్టెంబర్ | 141 |
| 4. | తెలంగాణ పల్లెలు - సంస్కృతి | నవంబర్ | 145 |
| 5. | వాగ్గేయకారుడు రామదాసు | డిసెంబర్ | 151 |
| | పదాలు - అర్థాలు & విశేషాంశాలు | | 159 |


గమనిక : 1. పాఠంలో ★ పువ్వు గుర్తుగల పద్యాలు కంఠస్థం చేయాలి.
2. విషయసూచికలో * గుర్తుగల పాఠాలను కాంపోజిట్ కోర్సువారు చదువాల్సిన అవసరంలేదు.

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 1. అభినందన

- శేషం లక్ష్మీనారాయణాచార్య

## బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి




### ప్రశ్నలు

1. పై బొమ్మలో ఏం జరుగుతున్నది ?
2. పిల్లలు ఏమని నినాదాలు ఇస్తున్నారు ?
3. జై జవాన్! అని ఎందుకంటున్నారు?
4. జవాను దేశానికి సేవ చేస్తాడు కదా! ఇతనివలె దేశం కోసం పాటుపడేవాళ్ళు ఎవరు?

### పాఠం ఉద్దేశం

ఈ దేశం బాగోగులు కోరుతూ, అందుకోసం నిరంతరం శ్రమించే కర్మవీరులు ఎంతోమంది ఉన్నారు. అట్లాంటివారిలో ముందుండేది రైతులు, సైనికులు. వారిని స్మరించుకుంటూ వారి శ్రమను, గొప్పతనాన్ని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం గేయ ప్రక్రియకు చెందినది.
గేయం పాడుకోవడానికి వీలుగా ఉంటుంది.
ఈ గేయం శేషం లక్ష్మీనారాయణాచార్య రచించిన 'స్వరభారతి'
అనే గేయసంకలనం నుండి తీసుకోబడింది.

## కవి పరిచయం



(15-04-1947)
(17-05-1998)

శేషం లక్ష్మీనారాయణాచార్య సొంత ఊరు కరీంనగర్ జిల్లాలోని నగునూర్. కనకమ్మ, నరహరిస్వామి దంపతులకు జన్మించిన ఈయన చాలాకాలం రంగారెడ్డి జిల్లాలో తెలుగు భాషోపాధ్యాయునిగా పనిచేశాడు. ఈయన అనేక పద్య, వచన, గేయ కవితలను రచించాడు. అవి వివిధ పత్రికల్లో ప్రచురింపబడ్డాయి. టీవీ, రేడియోల్లో ప్రసారమయ్యాయి. అనేకమంది శ్రోతలను ఆకట్టుకున్నాయి. ఈయన రాసిన విమర్శనావ్యాసాలు దక్షిణభారతహిందీప్రచారసభవారి 'స్రవంతి' పత్రికలో ప్రచురించబడ్డాయి.

లలితమనోహరమైన దైవభక్తి, దేశభక్తి గేయాలను రాయడంలో ఈయనది అందెవేసినచేయి.

## విద్యార్థులకు సూచనలు

- ★ పాఠంలోని బొమ్మను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
- ★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
- ★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
- ★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.

## ప్రవేశిక

**దేశానికి వెన్నెముక రైతు. దేశాన్ని కంటికిరెప్పలా కాపాడేవాడు సైనికుడు. వారిద్దరూ లేకపోతే దేశప్రజలకు తిండి, దేశానికి రక్షణా ఉండదు. దేశంకోసం వాళ్ళిద్దరూ పడే శ్రమను వర్ణించడానికి ఎన్నిమాటలైనా సరిపోవు. అందుకే లాల్‌బహదూర్‌శాస్త్రి "జై జవాన్ జై కిసాన్" అన్నాడు. అదే భావనను ప్రతిబింబింపజేస్తూ రచయిత సరళమైన పదాలతో వారిని ఎట్లా అభినందించాడో ఈ పాఠం చదివి తెలుసుకొండి.**

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# I


పల్లవి : వందనాలు వందనాలు
అభినందన చందనాలివే
మా అభినందన చందనాలివే

శ్రమదాచని హాలికులకు
తలవంచని సైనికులకు
భరతమాత పురోగతికి
ప్రాతిపదికలగు ఘనులకు ॥ వంద ॥

పుడమితల్లి పులకింపగ
రుధిరం స్వేదమ్ము కాగ
పసిడిని పండించునట్టి
ప్రగతి మార్గదర్శకులకు ॥ వంద ॥

**ఆలోచించండి - చెప్పండి**

- ★ రైతులను "శ్రమ దాచని హాలికులని" ఎందుకన్నారు?
- ★ "భరతమాత పురోగతికి ప్రాతిపదికలగు ఘనులు" అనే వాక్యం ద్వారా మీకేమర్థమయింది?
- ★ "రుధిరం స్వేదమ్ము కాగ పసిడిని పండించునట్టి" అంటే మీకేమర్థమయింది?



SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# II

కంటికి కనురెప్పలాగ
చేనుచుట్టు కంచెలాగ
జన్మభూమి కవచమైన
ఘనవీరులు జవానులకు ॥ వంద ॥

ప్రలోభాల మాయలోన
పడిపోవని నిర్మలురకు
నిమిషమేని విధిమరువని
నీతి కర్మశీలురకు ॥ వంద ॥

అవిశ్రాంత సేద్యంతో
ఆకలిమంటలను ఆర్పి
దేశభక్తి ఖడ్గంగా, శత్రుమూకలను దున్ని
దేశకీర్తి బావుటాను ఎగరేసిన ఘనజనులకు ॥ వంద ॥



### ఆలోచించండి - చెప్పండి

★ కంటికి కనురెప్ప, చేనుకు కంచె. ఇట్లా దేనికి ఎవరు రక్ష? ఇటువంటివే మరికొన్ని చెప్పండి.

★ "జన్మభూమి కవచమైన ఘనవీరులు జవానులు" అని కవి ఎందుకన్నాడు?

★ 'నీతి కర్మశీలురు' అని ఎవరిని అంటారు?





SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## సారాంశం

రైతులకు సైనికులకు వందనాలు. మెచ్చుకోవడం అనే చల్లని చందనాలను వాళ్ళకు సమర్పిస్తున్నాం.

కష్టాన్ని దాచుకోని రైతులకు, ఎవరికీ తలవంచని సైనికులకు దేశాభివృద్ధికి మూలాలైన ఈ గొప్పవారికి వందనాలు. అభినందనలు. నేలతల్లి సంతోషపడేటట్టుగా, నెత్తురు చెమటగా మారుతుండగా, బంగారాన్ని పండిస్తూ, అభివృద్ధికి బాటలు చూపే రైతులకు వందనాలు. కంటికి రెప్పవలె, చేనుచుట్టూ కంచెవలె, ఈ జన్మభూమికి కవచంవలె ఉండి కాపాడుతున్న గొప్ప వీరులైన జవానులకు వందనాలు. దురాశ అనే మాయకు లోబడకుండా మంచి మనసుగలవారై నిమిషం కూడా తమ విధిని మరువకుండా నీతితో ప్రవర్తించే జవానులకు వందనాలు.

విరామం లేకుండా పంటలను పండిస్తూ ఇతరుల ఆకలి మంటలను చల్లారుస్తూ కష్టించి పనిచేసే రైతులకు వందనాలు. దేశభక్తినే ఖడ్గంగా ధరించి, శత్రుసైన్యాలను చంపి, దేశ కీర్తి పతాకాన్ని ఎగరేసిన గొప్ప వీరులగు జవానులకు అభినందనలు.

## ఇవి చేయండి

## I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. గేయాన్ని పాడుతూ అభినయించండి.
2. ప్రగతి మార్గదర్శకులని ఎవరినంటారు? ఇట్లాంటివారి పేర్లు కొన్ని చెప్పండి. సమాజానికి వీరి అవసరం ఏమిటి?

## II ధారాళంగా చదువడం – అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

1. పాఠాన్ని చదువండి. రైతుల, సైనికుల గొప్పదనాన్ని తెలిపే ముఖ్యమైన పదాలను గుర్తించి రాయండి.
2. **కింది గేయాన్ని చదువండి. ఖాళీలను పూరించండి.**

పల్లెలు మనపాలిటి కల్పతరువులూ – నవభారత గృహసీమకు మణిదీపాలూ
మానవతకు మందిరాలు మమతలకవి పుట్టినిళ్ళు – మన సంపద నిలయాలు భరతమాత నయనాలు
ప్రగతికి సోపానాలూ సుగతికి తార్కాణాలు – మనిషి మనిషిగా బ్రతికే మనుగడ మణిదీపాలు

అ. భరతమాతకు నయనాలు ........................

ఆ. పల్లెలు నవభారత గృహసీమకు ........................

ఇ. 'ప్రగతికి సోపానాలు' లో సోపానాలు అంటే ........................

ఈ. నివాసం అనే అర్థం వచ్చే పదాలు ........................ ........................



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. 'దేశపురోగతి' అంటే ఏమిటి? దేశపురోగతికి తోడ్పడిన వారిలో మీకు తెలిసినవారి పేర్లు రాయండి.

ఆ. దేశానికి నీతికర్మశీలుర ఆవశ్యకత ఏమిటి?

ఇ. అవిశ్రాంత సేద్యంతో ఆకలిమంటలను ఆర్పడమంటే ఏమిటి?

ఈ. ఈ గేయ రచయిత గురించి సొంతమాటల్లో రాయండి.

**2. కింది ప్రశ్నకు 10 వాక్యాల్లో జవాబు రాయండి.**

'అభినందన' గేయ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

"వందనాలు వందనాలు అభినందన చందనాలివే మా అభినందన చందనాలివే" అని రైతులు, సైనికుల గురించి గేయం పాడుకున్నారుకదా! అట్లాగే తల్లి, తండ్రి, గురువు, మంచిమిత్రులు, గొప్పవాళ్ళు... ఇట్లా ఎవరి గురించైనా వందనాలు వందనాలు... అని అభినందనలు తెలుపుతూ ఒక చిన్న గేయాన్ని రాయండి.

## V పదజాల వినియోగం

**1. కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు అదే అర్థం వచ్చే పదాలను ఖాళీలలో రాయండి.**

అ. స్వాతంత్ర్యోద్యమంలో ఎందరో వీరులు తమ <u>రుధిరం</u> చిందించారు. ..............................

ఆ. <u>పసిడి</u> ఆభరణాలకు విలువ ఎక్కువ. ..............................

ఇ. వర్షం పడగానే <u>హాలికులు</u> పొలాలు దున్నుతారు. ..............................

ఈ. కార్మికులు తమ <u>స్వేదం</u> చిందించి కర్మాగారాల్లో వస్తువులను తయారుచేస్తారు. ................

**2. కింది వాక్యాలను చదువండి. ప్రతి వాక్యంలో ఒక పదానికి అదే అర్థం వచ్చే మరికొన్ని పదాలున్నాయి. వాటి కింద గీత గీయండి.**

అ. భారతదేశానికి రైతు వెన్నెముక. కర్షకుడు కష్టపడి పంట పండిస్తేనే ప్రజల ఆకలి తీరుతుంది. హాలికుల శ్రమకు దేశం ఋణపడి ఉన్నది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఆ. భారతీయులు స్వాతంత్ర్యం సాధించి విజయ బావుటా ఎగుర వేశారు. నాటినుండి జాతీయ పండుగలకు పతాకాన్ని ఎగురవేసి ఆ జెండాకు వందనం చేస్తున్నారు.

ఇ. పూర్వకాలంలో రాజులు ఖడ్గం ధరించేవారు. అసికి పదును పెట్టి యుద్ధరంగంలోకి వెళ్ళేవారు. ఆ కత్తి తోనే యుద్ధం చేసేవారు.

## VI భాషను గురించి తెలుసుకుందాం

ధ్వని అనే మాటకు చప్పుడు, శబ్దం అని అర్థం. భాషా విషయంలో మాత్రం ధ్వని అంటే నోటితో పలికేది అని అర్థం.

భాషాధ్వనులకు చెందిన అక్షరపు గుర్తుల పట్టికను **'వర్ణమాల'** లేదా **'అక్షరమాల'** అని అంటారు.

**ఉదా :-** **'అ'** అనేది ఒక ధ్వనిని తెలిపే గుర్తు. అంటే అక్షరం.

★ **అ, ఆ, ఇ, ఈ** వంటి వర్ణాలను **అచ్చులు** అంటారు.

★ **క, ఖ, గ, ఘ** వంటి వర్ణాలను **హల్లులు** అంటారు.

★ అక్షరమాలలో ఎట్లా ఉన్నా 'హల్లు' అనేది పొల్లుగా పలికే ధ్వని. **'మ్', 'అ'** అనే ధ్వనులు కలిసి **'మ'** అయింది. మొదటిది హల్లు, రెండోది అచ్చు.

★ కొన్ని అక్షరాల్లో రెండేసిగాని, మూడేసిగాని హల్లులు కలిసి ఉండవచ్చు. ఇవి మూడురకాలు.
1. ద్విత్వాక్షరం 2. సంయుక్తాక్షరం 3. సంశ్లేషాక్షరం

✤ **1. ద్విత్వాక్షరం : ఒక హల్లుకు అదే హల్లుకు చెందిన ఒత్తు చేరితే దాన్ని 'ద్విత్వాక్షరం' అంటారు.**

**ఉదా :** **'క్క' = క్ + ్క (క్) + అ = క్క** – ఇక్కడ కకారం రెండుసార్లు వచ్చింది.

**2. సంయుక్తాక్షరం : ఒక హల్లుకు వేరొక హల్లుకు చెందిన ఒత్తు చేరితే దాన్ని 'సంయుక్తాక్షరం' అంటారు.**

**ఉదా :'న్య' = న్ + య్ + అ** – ఇక్కడ నకార, యకారాలనే రెండు హల్లులు వచ్చాయి.

**3. సంశ్లేషాక్షరం : ఒక హల్లుకు ఒకటికంటే ఎక్కువ హల్లులకు చెందిన ఒత్తులు చేరితే దాన్ని 'సంశ్లేషాక్షరం' అంటారు.**

**ఉదా :క్ష్మి = క్ + ష్ + మ్ + ఇ** – ఇక్కడ కకార, షకార, మకారాలనే హల్లులు మూడు కలిశాయి.

**1. కింది అక్షరాల్లో రెండేసి వర్ణాలున్నాయి. వాటిని గుర్తించండి.**

ఉదా : **గా = గ్ + ఆ = (రెండు ధ్వనులు)**

(అ) య = ............ + ............



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

(ఆ) కా = ............ + ............

(ఇ) వొ = ............ + ............

**2. కింది పదాల్లోని సంయుక్త, ద్విత్వాక్షరాల్లోని ధ్వనులు రాయండి.**

ఉదా॥ **పద్మ = ద్ + మ్ + అ = ద్మ (మూడు ధ్వనులు)**

(అ) ఎత్తండి = ......... + .......... + .......... = ..........

(ఆ) దుర్గతి = ......... + .......... + .......... = ..........

(ఇ) సాధ్వి = ......... + .......... + .......... = ..........

✤ **వర్గాక్షరాలు :** 'క' నుండి 'మ' వరకు ఉన్న అక్షరాలను ఐదు వర్గాలుగా విభజించారు. అవి

**క-వర్గం** : క - ఖ - గ - ఘ - ఙ

**చ-వర్గం** : చ - ఛ - జ - ఝ - ఞ

**ట-వర్గం** : ట - ఠ - డ - ఢ - ణ

**త-వర్గం** : త - థ - ద - ధ - న

**ప-వర్గం** : ప - ఫ - బ - భ - మ

**3. కింది వాక్యాల్లో ఒక వర్గపు అక్షరాలు దాగి ఉన్నాయి. వాటిని గీతగీసి గుర్తించండి.**

"బలరాం మంచి ఫలాల కోసం పల్లెలో తోటకు పోయాడు. తోటలో పామును చూసి భయపడ్డాడు"

## ప్రాజెక్టుపని

మీ సమీపంలోని రైతులు/విశ్రాంత సైనికులను కలువండి. వారు చేస్తున్న సేవలను గురించి తెలుసుకొని నివేదిక రాయండి.

## నేనివి చేయగలనా ?

★ గేయాన్ని అభినయంతో పాడగలను. ప్రగతి మార్గదర్శకులను గురించి చెప్పగలను. అవును / కాదు

★ అపరిచిత గేయాన్ని చదివి అర్థం చేసుకొని, ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించగలను. అవును / కాదు

★ గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు

★ పాఠం ఆధారంగా కొత్త గేయాన్ని రాయగలను. అవును / కాదు

**సూక్తి**

ధైర్యంగా నువ్వు ఒక్క అడుగు వేస్తే, విజయం పది అడుగులు ముందుకు వస్తుంది.

- విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 2. స్నేహబంధం

## బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



## ప్రశ్నలు

1. బొమ్మలో ఎవరెవరున్నారు?
2. ఆ పిల్లలు ఏం చేస్తున్నారు? ఏం మాట్లాడుతున్నారు?
3. పై బొమ్మ చూస్తే మీకే భావన కలిగింది?

## పాఠం ఉద్దేశం

స్నేహమనేది చాలా విలువైనది. మంచి మిత్రులతో స్నేహం చేయడం చాలా అవసరం. స్నేహంయొక్క గొప్పదనాన్ని తెలియ జేయడం, విద్యార్థులలో స్నేహభావాన్ని పెంపొందింప జేయడం ఈ పాఠం ఉద్దేశం.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'కథ' అనే ప్రక్రియకు చెందినది.
ఆకట్టుకొనే కథనం, సరళత, పాత్రలకు తగిన సంభాషణలతో కూడుకొని ఉన్నదే కథ.
విష్ణుశర్మ 'పంచతంత్రం' ఆధారంగా చిన్నయసూరి తెలుగులోనికి అనువదించిన 'మిత్రలాభం'లోని కథకు సరళ వచన రూపమే ఈ పాఠ్యభాగం.

## విద్యార్థులకు సూచనలు

- ★ పాఠంలోని బొమ్మను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
- ★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
- ★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
- ★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు – అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.

## ప్రవేశిక

**"చిత్రాంగా! భయపడకు ఇప్పటివరకు మేము ముగ్గురం స్నేహితులం. ఇప్పుడు నువ్వుకూడ కలిశావు. నువ్వు కూడా మాతోనే ఉండు. ఒకరికొకరం సహాయపడుతూ కలిసిమెలిసి ఉందాం" అంటూ మంథరకం అన్నది. ఈ మంథరకం ఎవరు? చిత్రాంగుడు ఎవరు? ఈ మాటలను మంథరకం ఎందుకు అనాల్సి వచ్చింది? మొదలైన విషయాలను ఈ పాఠం చదివి తెలుసుకుందాం.**

## I


ఒక అడవిలో కాకి, ఎలుక, తాబేలు స్నేహంగా ఉండేవి. కాకి పేరు లఘుపతనకం. ఎలుక పేరు హిరణ్యకం. తాబేలు పేరు మంథరకం. ఇవి ఎప్పుడూ కలిసిమెలిసి ఉండేవి.

ఒకరోజు ఒక జింక భయంతో పరుగెత్తుతూ ఈ స్నేహితుల దగ్గరికి వచ్చింది. ఆ జింక ఎవరో, ఎందుకు పరుగెత్తుకుంటూ వచ్చిందో ఈ స్నేహితులకు అర్థం కాలేదు. ఎందుకైనా మంచిదని తాబేలు నీటి మడుగులోకి జారుకుంది. ఎలుక కలుగులోకి దూరింది. కాకి చెట్టుమీది కెగిరింది. ఒక కొమ్మమీద వాలి చుట్టూరా చూసింది. భయపడవలసిన పరిస్థితి ఏదీ లేదని నిశ్చయించుకొని, స్నేహితులను బయటకు రమ్మని పిలిచింది కాకి. మడుగులోనుంచి వచ్చిన తాబేలు జింక దగ్గరకు పాకుతూ వెళ్ళింది. ఎలుక కలుగులోనుండి బయటికి వచ్చింది. కాకి నేలపైకి వచ్చి వాలింది. "నువ్వెవరివి? ఎందుకు పరుగెత్తుకుంటూ వచ్చావు? ఎందుకు భయపడుతున్నావు?" అని తాబేలు జింకను అడిగింది. జింక ఇంకా రొప్పుతూనే ఉన్నది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



జింక మెల్లగా గొంతు సవరించుకొని “నేను చిత్రాంగుణ్ణి” అన్నది. “ఒక వేటగాడు నన్ను తరుముకుంటూ రాగా, నేను భయపడి ఇటువైపు వచ్చాను. దారి తప్పాను. మీరిక్కడ దేవుడిలా కనిపించారు. మీరే నన్ను కాపాడాలి. మీతో కలిసి ఇక్కడే ఉంటాను. మీ స్నేహం నాకు కావాలి. కాదనకండి” అని వేడుకొన్నది.

అప్పుడు తాబేలు, “చిత్రాంగా ! భయపడకు, ఇప్పటివరకు మేము ముగ్గురం స్నేహితులం. ఇప్పుడు నువ్వు కూడా కలిశావు. నువ్వు కూడా మాతోనే ఉండు. ఒకరికొకరం సహాయపడుతూ కలిసిమెలిసి ఉందాం. ఈ పక్కనున్న పొదే నీ ఇల్లనుకో. నీకు కావలసినంత పచ్చిక ఈ చుట్టుపక్కల ఉన్నది. తియ్యటి మడుగు నీళ్లు ఇక్కడే ఉన్నాయి. ఇక్కడ నీకు ఏలోటూ ఉండదు. అందరం హాయిగా ఉందాం” అన్నది.

ఎలుక, కాకి, “ఔనౌను” అని అన్నాయి.

చిత్రాంగుడు ఎంతో సంతోషించాడు. అప్పటి నుండి అవన్నీ స్నేహంగా ఉన్నాయి.

**ఆలోచించండి - చెప్పండి**

- ★ తాబేలు కొత్తగా వచ్చిన జింకతో మాట్లాడిన మాటలు విన్నారుకదా. మీరు మీతో కలిసిన కొత్త స్నేహితులతో ఎట్లా మాట్లాడుతారో చెప్పండి.
- ★ కలిసిమెలిసి ఉండడం వలన కలిగే లాభం ఏమిటి?


## II

ఒకనాడు పొద్దు వాలుతున్న వేళకు, తాబేలు, కాకి, ఎలుక ఒక చోటికి చేరాయి. కాని, మేతకు వెళ్లిన జింక ఇంకా రాలేదు. ఎందుకు రాలేదో తెలియక మిత్రుడికోసం కలతపడుతున్నాయి. ఏం చేయాలో తెలియలేదు. త్వరత్వరగా చీకటి ముసురుతూ ఉన్నది. తాబేలు గబగబా పాకి వెళ్ళలేదు. చిత్రాంగుణ్ణి ఎటు పోయి వెదకాలో ఎలుకకు తెలియడం లేదు. కాకి మనసులో తళుక్కున ఒక ఉపాయం మెరిసింది. అప్పుడది రెక్కలు విప్పింది. చటుక్కున లేచింది. గబుక్కున పైకి చూసింది. రివ్వున ఎగిరింది. ఎగురుతూ ఎగురుతూ, కళ్ళు విప్పార్చి ఇటూ, అటూ చూస్తూనే ఉన్నది. ఒక చోట దాని చూపు నిలిచింది. హఠాత్తుగా కిందికి దిగింది. వలలో చిక్కుకున్న జింకను చూసింది. బయటకు రాలేక అల్లాడిపోతున్న నేస్తాన్ని చూసి దుఃఖించింది. చిత్రాంగుడి దగ్గరకు వెళ్ళింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



"ఎంత ప్రమాదం జరిగింది చిత్రాంగా! నీలాంటి మంచివాడికి రావలసిన అపాయం కాదిది. కానీ, ముందుగా నువ్వు ఈ ఆపదనుంచి బయటపడాలి" అన్నది.

వెంటనే జింక, "ఎలుక ఇక్కడికి వచ్చి ఈ వలను కొరికేస్తే నేను బయటపడతాను" అన్నది.

"ఔను ! వేటగాడు రాకముందే ఎలుకను తీసుకురావాలి. నువ్వు బయటపడాలి. నేనిప్పుడే పోయి ఎలుక నేస్తాన్ని తీసుకొస్తాను" అని వెంటనే ఎగిరిపోయింది. చిత్రాంగుడు ఎక్కువసేపు ఎదురుచూసే అవసరం లేకుండానే లఘుపతనకం తిరిగి వచ్చి వలదగ్గర వాలింది. దాని వీపుమీదినుండి హిరణ్యకం గబుక్కున కిందికి ఉరికి వలతాళ్లు కొరికింది. ఒకవైపు తాళ్ళు కొరకగానే జింక బయటికి వచ్చింది.

సంతోషంగా స్నేహితులు ముగ్గురూ తిరుగు ప్రయాణం సాగించారు." ఇంత పెద్ద ఆపదలో నువ్వెందుకు చిక్కుకున్నావు? కొంచెం జాగ్రత్తగా ఉండాలి కదా!" అని అన్నది ఎలుక.

ఆ మాటకు జింక, "ఎంత జాగ్రత్తగా ఉన్నా ఒక్కొక్కప్పుడు అపాయం తప్పదు మిత్రమా ! నా జీవితంలో ఇంతవరకు ఎన్నో అపాయాలు వచ్చాయి. నాకు ఆరునెలలు వయస్సున్నప్పుడు ఒక వేటగాడి ఉచ్చులో చిక్కుకున్నాను. వాడు నన్ను ఆ దేశపు రాజకుమారునికి కానుకగా ఇచ్చాడు. రాజుగారి కోటలో నన్నందరూ ముద్దుచేసేవారు. నాకెంతో స్వేచ్ఛనిచ్చారు. నేను నా ఇష్టం వచ్చినచోటికి తిరిగేదాన్ని. నలుగురు కూర్చొని మాట్లాడుకుంటున్నప్పుడు పక్కన కూర్చొని వినేదాన్ని. నేను కూడా వాళ్లలాగే మాట్లాడడానికి ప్రయత్నం చేసేదాన్ని.




"ఒకనాడు నేను రాజభవనంలోనుంచి బయటకు వచ్చి వీథిలో తిరుగుతూ ఉంటే, కొంతమంది పిల్లలు నా వెంటపడి నన్ను ముందుకు తరిమారు. నేనెంతో భయపడ్డాను. ఒక పూలతోట కంచెమీదినుంచి లోపలికి దూకాను. ఆ తోటలో ఆ సమయంలో అంతఃపుర స్త్రీలు విహరిస్తున్నారు. వాళ్లు నన్ను పట్టుకొని రాజకుమారుని పడకటింటికి దగ్గరగా స్తంభానికి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



కట్టేశారు. ఆనాటి రాత్రి కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరుపులతో చెవులు బద్దలయ్యేటంత ఉరుములతో కుండపోత వాన కురిసింది. నామీద కూడా వాన చినుకులు పడ్డాయి. చల్లని గాలి వీస్తూ ఉన్నది. అప్పుడు నా చిన్నప్పుడు పరుగులు తీసిన అడవి గుర్తుకు వచ్చింది. నన్ను కన్నవాళ్ళు, నా స్నేహితులు గుర్తుకు వచ్చారు. ఇలాంటప్పుడు నేను వాళ్ళతో కలసి ఉంటే ఎంత బాగుండునో అనుకున్నాను. ఆ మాట నేను నేర్చిన మానవ భాషలో అన్నాను. నన్ను పెంచుకున్న రాజకుమారుడు నా మాటలు విన్నాడు. ఆశ్చర్యపోయాడు. ఈ వింతను కొలువు కూటంలో చెప్పాడు. పెద్దల సూచన ప్రకారంగా నన్ను అడవిలో విడిచిపెట్టమని తన సేవకులకు చెప్పాడు.

ఈ విధంగా మళ్ళీ నేను పుట్టిన అడవికి వచ్చాను. స్వేచ్ఛగా బతికాను. ఒక వేటగాడు తరుముతుండగా బెదిరి మీ దగ్గరికి వచ్చాను. తరవాతి సంగతి అంతా మీకు తెలిసిందే".

**ఆలోచించండి - చెప్పండి**

★ కన్నవాళ్ళకు స్నేహితులకు దూరంగా ఉంటే కలిగే బాధ ఎట్లాంటిదో చెప్పండి.

★ రాజకుమారుడు చేసిన పని మంచిదా? చెడ్డదా? వివరించండి.

## III

చిత్రాంగుడు, హిరణ్యకం, లఘుపతనకం మాట్లాడుకుంటూ మెల్లగా తిరిగివస్తూ ఉండగా మంథరకం ఎదురుపడింది. స్నేహితులను చూసి ఊపిరి పీల్చుకుంది. కానీ ఎలుక మాత్రం తాబేలును కోప్పడింది, "ఏం కొంప మునిగిపోయిందని వచ్చావు నువ్వు ? మేం వస్తూనే ఉన్నాం గదా?" అన్నది.

వీళ్ళ సంభాషణ ఇట్లా సాగుతుండగానే వేటగాడు అటువైపు రావడం కాకి చూసింది. వేటగాడు వస్తున్నాడు, వడివడిగా నడువండని స్నేహితులను కాకి తొందరపెట్టింది. ఇంతలో వేటగాడు రానే వచ్చాడు. ఎలుక కలుగులోకి దూరింది. జింక దాక్కున్నది. తాబేలు మాత్రం భయంతో నిలిచిపోయింది. వేటగాడు దగ్గరకు వచ్చాడు. దాన్ని పట్టుకొని వింటికి కట్టుకున్నాడు. ఉన్నట్టుండి ఇంకో ఉపద్రవం వచ్చినందుకు స్నేహితులంతా నివ్వెరపోయారు.

మిగిలిన ముగ్గురు స్నేహితులూ వెంటనే చురుగ్గా ఆలోచించారు. ఎలుక ఒక ఉపాయం చెప్పింది. ఆ ఉపాయం ప్రకారం కొంతదూరంలో, వేటగాడు వెళ్ళే దారిలో ఒక చెరువు దగ్గర జింక చచ్చినదానిలా పడి ఉంటే కాకి జింకమీద వాలి దాని కళ్ళు పొడుచుకొని తింటున్నట్లు నటిస్తూ ఉన్నది. వేటగాడది చూసి ఎదురుగా జింక దొరికినందుకు మురిశాడు. జింకను భుజానికెత్తుకుందామని తాబేలును కింద పెట్టి జింకవైపు నడిచాడు. అది చూసి ఎలుక తాళ్ళను కొరికింది. తాబేలు మడుగులోకి జారింది. ఎలుక కలుగులో దూరింది. కాకి కావ్ మంటూ ఎగిరింది. జింక చెంగున ఉరికింది.

**ఆలోచించండి - చెప్పండి**

★ ఎలుక తాబేలును ఎందుకు కోపించి ఉండవచ్చు?

★ 'ఉపాయంతో అపాయాన్ని తప్పించుకో వచ్చు' ఎట్లాగో చెప్పండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. ఈ కథను సొంతమాటల్లో చెప్పండి.
2. మీరు మీ స్నేహితులకు ఎప్పుడైనా సాయపడ్డారా? ఏ విధంగా సాయం చేశారు?

### II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

**1. కింది పదాలు చదువండి. పాఠంలో ఉన్న పదాలను వెతికి వాటికింద గీతగీయండి.**

| | | | |
|---|---|---|---|
| అ. మడుగు | ఆ. రొప్పుతూనె | ఇ. ఉరుక్కుంటూ | ఈ. గబగబ |
| ఉ. కానుక | ఊ. గుటుక్కున | ఋ. కంచె | ౠ. అంతఃపురం |
| ఎ. కుండపోత | ఏ. ఊపిరిపీల్చుకుంది | ఐ. వడివడిగా | ఒ. నివ్వెరపోయారు |

**2. కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

హెలెన్ హృదయం కరుణరస భరితమయినది. దీనులను, దుఃఖితులను తలచుకొంటేనే ఆమె మనసు కరిగిపోయేది. ప్రకృతిలోని ప్రతి అణువూ ఆమెను పరవశింపజేసేది. మామూలు మనుషులకు కళ్ళు రెండే కాని ఆమె శరీరమంతటా స్పర్శరూప నేత్రాలున్నాయి. ప్రతి స్పర్శకూ ఆమె మనసారా అనుభూతిపొంది, తన భావాల్ని అనర్గళంగా ప్రకటించేది. తనలాంటివాళ్ళ జీవితాల్లో వెలుగులు నింపేందుకే జీవితాన్ని అంకితం చేసిన ఉన్నత వ్యక్తిత్వం హెలెన్ కెలర్‌ది. ప్రపంచమంతా తిరిగి 'ప్రత్యేకావసరాలున్న' పిల్లలను కలిసి, వాళ్ళలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండు, అమెరికా, ఆఫ్రికా దేశాలతోపాటు భారతదేశాన్ని కూడా సందర్శించింది. ఆమె జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శప్రాయమైనాయి.

అ. హెలెన్ ఎటువంటిది?

ఆ. హెలెన్‌ను పరవశింపచేసేది ఏది?

ఇ. ఎవరి జీవితాల్లో ఆమె ఆత్మవిశ్వాసాన్ని నింపింది?

ఈ. హెలెన్ ఏయే దేశాలను పర్యటించింది?



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. ఎలుక, తాబేలు, కాకి మంచి మిత్రులని ఎట్లా చెప్పగలరు? వివరించండి.

ఆ. ఈ కథవల్ల మీరు గ్రహించిన మంచి విషయాలు ఏవి?

ఇ. సాధారణంగా పిల్లలు ఎట్లాంటి అపాయాలు/ఆపదలు ఎదుర్కొంటారు? ఇందుకోసం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఈ. ఈ కథకు ఇంకేపేరు పెట్టవచ్చు? ఎందుకు?

**2. కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

కథను క్లుప్తంగా సొంతమాటల్లో రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

1. జంతువులను, పక్షులను పాత్రలుగా ఉపయోగించి సొంతంగా ఒక కథ రాయండి.

**లేదా**

2. కథలో జింక మానవభాషలో మాట్లాడింది కదా ! ఇట్లాగే అడవిలోని జంతువులు మనవలెనే మాట్లాడితే మన గురించి అవి ఏం మాట్లాడుకుంటాయో ఊహించి రాయండి.

## V పదజాల వినియోగం

**1. కింద గీత గీసిన పదాలకు సమానమయిన అర్థాలతో ఉన్న పదాలను పాఠం ఆధారంగా రాయండి.**

అ. కృష్ణకుచేలుర చెలిమి గొప్పది. ................................

ఆ. తామరలు కొలనులో పూస్తాయి. ................................

ఇ. ఎలుక కన్నంలో నివసిస్తుంది. ................................

ఈ. మహావిష్ణువు ఎత్తిన అవతారాలలో కూర్మ అవతారం ఒకటి ................................

ఉ. నిప్పుతో చెలగాటం అపాయకరం. ................................



SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

2. కింది పట్టికలోని ప్రకృతి – వికృతి పదాలను జతపరుచండి. అలా జతపరిచిన ప్రకృతి, వికృతులను పట్టికరూపంలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| అ. | అటవి | 1. | ఆకాశం |
| ఆ. | స్నేహం | 2. | సాయం |
| ఇ. | సహాయం | 3. | రాత్రి |
| ఈ. | రాతిరి | 4. | నెయ్యం |
| ఉ. | ఆకసం | 5. | అడవి |

3. కింది వాక్యాలను చదువండి. ప్రతి వాక్యంలోను ఒక పదానికి అదే అర్థం వచ్చే మరొక పదం ఉన్నది. ఆ పదాలకింద గీత గీయండి.

అ. ఎలుక కన్నంనుంచి బయటకు వచ్చి, రంధ్రం వైపు తొంగిచూసి, బిలంలో దూరింది.

ఆ. కొలనులో కమలం వికసించింది. తాబేలు సరస్సునుంచి పైకి వచ్చింది.

ఇ. కాకి చెట్టుపైనుంచి చుట్టూ చూసింది. భయమేమీ లేదని ఆ వాయసం తన మిత్రులకు చెప్పింది.

ఈ. కాకి, తాబేలు, ఎలుకల సఖ్యం గొప్పది. ఇప్పుడు వాటికి జింకతో నెయ్యం కుదిరింది.

4. కిందిపదాలు చదువండి. వీటిని ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

అ. గబుక్కున : ...........................................................

ఆ. తళుక్కున : ...........................................................

ఇ. చటుక్కున : ...........................................................

ఈ. మిరుమిట్లు గొలిపే : ...........................................................

ఉ. ముదిసిపోవడం : ...........................................................

ఊ. వడివడిగా : ...........................................................

ఋ. నివ్వెరపోయి : ...........................................................



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## VI భాషను గురించి తెలుసుకుందాం

**తెలుగుభాషలోని వర్ణాలను మూడు విధాలుగా విభజించారు.**

అవి 1. అచ్చులు 2. హల్లులు 3. ఉభయాక్షరాలు

★ **అచ్చులు:**

అ - ఆ - ఇ - ఈ - ఉ - ఊ - ఋ - ౠ - ఎ - ఏ - ఐ - ఒ - ఓ - ఔ

ఈ అచ్చులు హ్రస్వాలు, దీర్ఘాలు అని రెండు విధాలు.

అ) **హ్రస్వాలు: ఒక మాత్రకాలంలో ఉచ్చరించే అచ్చులను 'హ్రస్వాలు' అంటారు.**

అవి: అ - ఇ - ఉ - ఋ - ఎ - ఒ (మాత్ర అంటే కనురెప్ప పాటు కాలం)

ఆ) **దీర్ఘాలు: రెండు మాత్రల కాలంలో ఉచ్చరించే అచ్చులను 'దీర్ఘాలు' అంటారు.**

అవి: ఆ - ఈ - ఊ - ౠ - ఏ - ఐ - ఓ - ఔ

★ **హల్లులు:** క ఖ గ ఘ ఙ

చ చే ఛ జ జే ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ

శ ష స హ ళ ఱ

**ఉచ్చారణ విధానాన్ని బట్టి హల్లులను ఈ కింది విభాగాలు చేశారు.**

అ) క, చ, ట, త, ప - పరుషాలు
ఆ) గ, జ, డ, ద, బ - సరళాలు
} **వీటిని అల్పప్రాణాలు అని కూడా అంటారు.**

ఇ) ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ లు **మహాప్రాణాలు, వర్గయుక్కులు అని అంటారు.**

ఈ) ఙ, ఞ, ణ, న, మ - అనునాసికాలు.

ఉ) య, ర, ల, వ - అంతస్థాలు.

ఊ) శ, ష, స, హ - ఊష్మాలు.

**సూచన :** "ఱ" అక్షరాన్ని ఆధునిక వ్యవహార భాషలో ఉపయోగించడం లేదు. దీనికి బదులు ఇప్పుడు 'ర' ను వాడుతున్నారు. అట్లే చే, జే లు వాడుకలో లేవు, వీటికి బదులుగ చ, జ లను వాడుతున్నారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

★ **ఉభయాక్షరాలు:** మూడు. అవి సున్న 'ం' (పూర్ణబిందువు), అరసున్న 'ఁ', విసర్గ 'ః'. ఈ మూడింటిని **అచ్చులతోను, హల్లులతోనూ ఉపయోగించడంవల్ల వీటిని 'ఉభయాక్షరాలు' అని వ్యవహరిస్తారు.**

**సూచన :** అరసున్నకు గ్రాంథికభాషలో ప్రాధాన్యమున్నది. విసర్గ సంస్కృతపదాలకు మాత్రమే చేరుతుంది.

**1. కింది వాక్యంలో పరుషాలను గుర్తించి వాటి కింద గీత గీయండి.**

కష్టపడి చదివితే ఫలితం తప్పక ఉంటుంది.

**2. కింది మాటల్లో సరళాలతో మొదలయిన మాటలను గుర్తించండి.**

బలం, కలం, గాలి, జలం, దళం, తళుకు, కాలు, డబ్బు, గళం

**3. కింది మాటల్లో అంతఃస్థాలను గుర్తించండి.**

యమున, కారం, పాలు, వంకర, వేళ, కల

**4. కింది వాక్యంలో ఊష్మాలను గుర్తించండి.**

భాష మనిషికి సహజమైన శక్తి.

**ప్రాజెక్టుపని**

పాఠశాల గ్రంథాలయంలోని పంచతంత్రం కథలపుస్తకం చదువండి. దాంట్లో మీకు నచ్చిన కథను రాసి, నివేదికను తరగతిగదిలో ప్రదర్శించండి.

**నేనివి చేయగలనా ?**

| | |
|---|---|
| ★ కథను సొంతమాటలలో చెప్పగలను. | అవును / కాదు |
| ★ పాఠం చదివి పాఠంలోని కీలకాంశాలను గుర్తించగలను. | అవును / కాదు |
| ★ కథను సొంతమాటలలో రాయగలను. | అవును / కాదు |
| ★ జంతువులు, పక్షులను పాత్రలుగా ఉపయోగించి సొంతంగా కథ రాయగలను. | అవును / కాదు |

**సూక్తి**

చెడు పనులనుండి నివారిస్తాడు. మంచి పనులను ప్రోత్సహిస్తాడు. రహస్యాలను దాస్తాడు. సద్గుణాలను పెంపొందిస్తాడు. ధనము లేనప్పుడు సహాయము చేస్తాడు. ఆపదలలో ఉన్నపుడు గట్టెక్కిస్తాడు. ఇవన్నీ మంచి మిత్రుని లక్షణాలు.

– సంస్కృత సూక్తి

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 3. వర్షం

డా॥ పల్లా దుర్గయ్య

బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



### ప్రశ్నలు

1. బొమ్మలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?
2. బాలిక మబ్బును చూస్తూ ఏం పాట పాడుతున్నదో ఊహించండి.
3. వానపడుతుంటే మీరేం చేస్తారు? మీకేం చేయాలనిపిస్తుంది?

### పాఠం ఉద్దేశం

పొగలు సెగలు కక్కే వేసవికాలం వెళ్ళిపోయింది. అంతవరకు వేడెక్కిన భూమిని చల్లబరుస్తూ వర్షాకాలం ప్రవేశించింది. అటువంటి వర్షాకాలపు సొగసును, సామాన్యులపై ఆ వర్ష ప్రభావాన్ని తెలియజేయడం ఈ పాఠ్యభాగ ఉద్దేశం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠ్యభాగం 'ఖండకావ్యం' ప్రక్రియకు చెందినది. వస్తువైవిధ్యం కలిగిన ఖండికలతో కూడి ఉన్న కావ్యం ఖండకావ్యం. ఈ పాఠ్యభాగం డా॥ పల్లా దుర్గయ్య రచించిన 'పాలవెల్లి' అనే ఖండకావ్యం నుంచి తీసుకోబడింది.

## కవి పరిచయం



25.05.1914
19.12.1983

డా॥ పల్లా దుర్గయ్య వరంగల్ అర్బన్ జిల్లా మడికొండ గ్రామంలో జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు నర్సమ్మ, పాపయ్యశాస్త్రి. ఈయనకు సంస్కృతం, తెలుగు, ఆంగ్ల భాషలలో పాండిత్యం ఉన్నది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగులో మొట్టమొదటి ఎం.ఎ. పట్టా అందుకున్నాడు. పాలవెల్లి, గంగిరెద్దు మొదలైనవి ఈయన రచనలు. '16వ శతాబ్ది యందలి ప్రబంధ వాఙ్మయం – తద్వికాసం' అనే అంశంపైన పరిశోధన చేశాడు. ఈయన శైలి తెలంగాణ పదజాలంతో సున్నితమైన హాస్యంతో సాగుతుంది.

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మ చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు – అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.


## ప్రవేశిక

**వర్షాకాలం వచ్చిందంటే, వర్షాలు పడుతుంటే ఆబాలగోపాలం సంతోషిస్తారు. పశుపక్ష్యాదులు ఆనందపడుతాయి. ప్రకృతి పులకరిస్తుంది. అందరికీ మేలు జరుగుతుంది. అయితే ఆ వర్షాలు కొంతమందికి కొన్ని ఇబ్బందులనూ కలిగించవచ్చు. అట్లాంటి ఇబ్బందులను కలిగించవద్దని వర్షాన్ని కోరుకుంటూ పల్లా దుర్గయ్య రాసిన పద్యాలను ఇప్పుడు చదువుదాం.**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# I

ఉ. నిన్నటిదాక లేవుకద నింగిని, పుట్టియు పుట్టకుండనే
మిన్నెగ బ్రాకినాననుచు మీసలు దువ్వుచు నవ్వుచుంటివే
మన్న! యిదేమినీతి, నడుమంతరపున్ సిరి కుబ్బువారి గ
ర్వోన్నతి నిల్వునీరయి మహోదధి పాలయి పోదె మేఘమా? 1

కం. చిటపట చినుకులు రాలెను
పటపట వడగండ్లు పుడమిపై బడె, ధారల్
పుటపుటనై కుండలతో
నటునిటు దొరలించినట్లులై కనుపట్టెన్. 2

**ఆలోచించండి - చెప్పండి**

★ మేఘాన్ని, నడుమంతరపు సిరికి మిడిసిపడే వారితో కవి ఎందుకు పోల్చి ఉంటాడు?

★ వర్షం పడడాన్ని కవి వర్ణించాడుకదా! జోరువాన పడుతుంటే మీకెట్లా అనిపిస్తుంది?

# II

సీ. నేలపై మోపిన కాలు చుఱుక్కని
బొబ్బ లెక్కెడి దినమ్ములు గతించె,
నించుక యశ్రద్ధ నుంచిన పాదమ్ము
జఱుకుజఱుక్కని జాఱదొడగె
పగలు రాత్రి యనక ప్రభు పాలితులనక
ప్రజలందఱును ఛత్రపతులె యైరి
నెఱియలు వాఱిన నేలనంతట నద్ద
ములు దాపినట్లు నీడలు కనబడె

తే.గీ॥ పులకరించి భూసతి రామచిలుకయయ్యె
హుంకరించి యాబోతులు ఱంకెవేసె
నాగలిని బట్టి కృషికుడు నడుముగట్టె
నాశ లుప్పొంగి పాటె వర్షాగమమున 3




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

★ఉ. ఉన్నత సౌధ గోపురపు టుయ్యెలమంచములందు తిన్నగా
కన్నులు మూసి గుఱ్ఱుమని గాఢసుషుప్తిని మున్గియుండు సం
పన్నులమీదికిన్ జనగ వాటముకామిని వానదేవుడా!
చిన్నని చొప్పకప్పు గుడిసెల్ వడి కూలగ దాడిచేతువా! 4

**ఆలోచించండి - చెప్పండి**

- ★ ప్రజలందరు ఛత్రపతులైనారని కవి ఎందుకన్నాడు?
- ★ 'భూసతి రామచిలుకయయ్యె' అని కవి ఎందుకన్నాడు?
- ★ వానలు పడడం వల్ల వాతావరణం ఎట్లా మారుతుంది? ఏమేం జరుగుతుంది?

## III

★చం. వడలకు వాడిపోయి వడి పయ్యెర యూపుకు పట్టువీడి యా
గుడిసెల కప్పు లొప్పెడలె, గుంజలు పాదుల నూగులాడెడిన్,
గడగడలాడుచున్నయవి కారుమొగుళ్లను గాంచినంత, నీ
పుడిసెడు పేదకాపురము పొల్లొనరింపకు వానదేవుడా! 5

చం. గపగప చొచ్చివచ్చు చలిగాలికి కప్పులు లేని దీపముల్
తెపతెపలాడిపోయె, చెలరేగిన చీకటిలో శరీరముల్
రిపులకు నప్పజెప్పిన దరిద్రులు నిద్రలుపోయినారు, నీ
విపుడె సవారిచేసి యలయింపకు వారిని వానదేవుడా! 6

**ఆలోచించండి - చెప్పండి**

- ★ మబ్బులను చూసి గుడిసెల కప్పులు, గుంజలు ఎందుకు గడగడలాడినాయి?
- ★ 'శరీరములను రిపులకు అప్పచెప్పడం' అంటే నీకేమి అర్థమయింది?
- ★ పుడిసెడు పేదకాపురము అని కవి అన్నాడు కదా! పేదల కాపురాలు ఎట్లా ఉంటాయి?





SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## తాత్పర్యాలు

1. ఓ మేఘుమా! నిన్నటివరకు ఆకాశంలో లేనేలేవు కదా! పుట్టీ పుట్టకుండానే ఆకాశానికి ఎగబాకినానని మీసాలుదువ్వుతూ గర్వంతో నవ్వుతున్నావెందుకు? ఇది నీతి కాదు. నడుమంత్రపు సిరికి మిడిసిపడేవారి గర్వం నిలువునా నీరై సముద్రం పాలౌతుందని తెలుసుకో!

2. చిటపట చినుకులతో వాన మొదలైంది. పటపటమని వడగండ్లు భూమిమీద పడ్డాయి. చూస్తుండగానే కుండలతో ధారలు పోసినట్టుగా పెద్దపెద్ద శబ్దాలతో వర్షం విజృంభించింది.

3. కాళ్ళు నేలపై పెట్టినంతనే బొబ్బలెక్కించే ఎండకాలం వెళ్ళిపోయింది. అజాగ్రత్తగా నడిస్తే జర్రున కాలు జారుతున్నది. ఎడతెరిపిలేకుండా కురిసే వర్షంలో తడువకుండా ఉండేందుకు అందరు ఛత్రీలు పట్టుకోవడంతో ప్రభువులు పాలితులు (రాజు–పేద) అనే తేడా లేకుండా అందరూ ఛత్రపతులే అయ్యారు. వేసవికాలంలో నెర్రెలిచ్చిన నేలంతా నీటితో నిండి అద్దాలు తాపినట్టయి నీడలు కనిపిస్తున్నాయి.

   వర్షానికి పులకరించిన నేలంతా పచ్చదనంతో రామచిలుకవలె కనిపిస్తున్నది. ఆబోతులు హుంకారంతో రంకెలు వేస్తున్నాయి. రైతులు నాగలిపట్టి వ్యవసాయానికి సిద్ధపడ్డారు. ఇట్లా అన్ని జీవుల్లో ఆశలు నింపుతూ వర్షాకాలం వచ్చింది.

4. ఓ వానదేవుడా! ఎత్తైన మేడలమీద, ఉయ్యాల మంచాలలో గుఱకలు పెడుతూ గాఢనిద్రలో ఉన్న ధనవంతుల మీదికి పోవడం వీలుకాదని, పేదవాళ్ళ జొన్నచొప్పతో కప్పులు వేసుకున్న గుడిసెలు గభాలున కూలిపోయేటట్లుగా దాడిచేస్తావా? వద్దు అట్లా చేయకు.

5. గుడిసెల కప్పులు ఎండలకు వాడిపోయి, వేగంగా వీచే గాలులకు పట్టుతప్పిపోయాయి. వాటి గుంజలు ఊగులాడుతున్నాయి. నల్లని మబ్బులను చూడగానే అవి భయంతో గడగడలాడుతున్నాయి. ఓ వానదేవుడా! ఈ పేదసంసారాన్ని నాశనం చేయకు.

6. పై కప్పులు సరిగ్గాలేని గుడిసెలలోనికి హఠాత్తుగా గాలి చొరబడగానే దీపాలు రెపరెపలాడి ఆరిపోయాయి. పేదలు ఆ చీకట్లోనే శత్రువులకు (దోమలు, తేళ్ళు, పాములు మొదలైనవాటికి) శరీరాలు అప్పగించి పడుకున్నారు. ఓ వానదేవుడా! ఇక నీవు కూడా ప్రతాపాన్ని చూపించి వారిని బాధపెట్టకు.

## ఇవి చేయండి

### I విని అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. నీకు ఏ కాలం అంటే చాలా ఇష్టం? ఎందుకు?
2. పాఠం చదివారుకదా! కవికి వర్షం గురించి ఉన్న అభిప్రాయాన్ని మీరు సమర్థిస్తారా? విభేదిస్తారా? ఎందుకు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

**1. కింది భావం వచ్చే వాక్యాలను పాఠంలో వెతికి రాయండి.**

అ. నడుమంత్రపుసిరికి గర్వపడేవారి గర్వం నీరై సముద్రంలో కలిసిపోతుంది.

ఆ. నెర్రెలిచ్చిన నేలంతా అద్దంవలె మారి నీడలు కనిపిస్తున్నాయి.

ఇ. పటపటమని వడగండ్లు నేలమీదపడినాయి.

ఈ. సంపన్నులు మేడల్లో హాయిగా గుర్రుపెట్టి నిద్రపోతున్నారు.

ఉ. నల్లని మబ్బులను చూడగానే గుడిసెలు, గుంజలు గడగడలాడుతున్నాయి.

**2. కింది కవితను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.**

చిటపట చినుకుల వాన - చిరుజల్లై కురిసేనా
నేలంతా తడిపే వాన - హరివిల్లై విరిసేనా
జలజల గలగల పారే - సవ్వడి ఈ వాన
చెరువులు బావులు నిండుగ - నింపే ఈ వాన
పసిడి పంటలను ఇవ్వగా - పరుగెత్తే ఈ వాన
పరిసరాలను పచ్చదనంతో - నింపేటి ఈ వాన.

అ. వాన ఎట్లా కురిసింది?

ఆ. వాన వేటిని నింపడానికి కురిసింది?

ఇ. వానవల్ల కలిగే లాభమేమిటి?

ఈ. 'పసిడి పంటలు' అనే పదంలో పసిడి అనే పదానికి సమానార్థక పదం ఏది?

ఉ. పై కవితలో ఉన్న జంటపదాలు ఏవి?

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. వర్షాల వల్ల ఏం జరుగుతుందో తెలుసుకున్నారు కదా! మరి శీతకాలంలో ఎట్లా ఉంటుంది?

ఆ. 'చిన్నని చొప్ప కప్పు గుడిసెల్ వడి కూలగ దాడిచేతువా?' అని కవి ఎందుకు అని ఉంటాడు?

ఇ. వర్షాల కోసం ఎవరెవరు ఎదురుచూస్తారు? ఎందుకు?

ఈ. డా॥ పల్లా దుర్గయ్య గురించి రాయండి.

**2. కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV సృజనాత్మకత / ప్రశంస

1. మీకు నచ్చిన ప్రకృతి దృశ్యాన్ని వర్ణిస్తూ వ్యాసం రాయండి.

(లేదా)

2. ఎండాకాలంలోని వాతావరణాన్ని, ప్రజల స్థితిగతులను వర్ణిస్తూ వ్యాసం రాయండి.

## V పదజాల వినియోగం

**1. ముందు చదివిన పాఠాలనుండి కింది గుణింతాలతో కూడిన పదాలను వెతికి పట్టిక ఆధారంగా రాయండి.**

| ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

**2. కింది వాక్యాల్లో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.**

అ. సోమనాద్రిరాజు కిరీటం వజ్రాలతో తాపడం చేయబడి ఉండేది. (          )

ఆ. కృషికులు పొద్దస్తమానం కష్టపడి పంటలు పండిస్తారు. (          )

ఇ. ఎండాకాలం మిద్దెపై పడుకుంటే పయ్యెర హాయిగా వీస్తుంది. (          )

ఈ. తొందరగా చేరుకోవాలంటే వడిగా నడవాలి. (          )

**3. కింది వాక్యాలు చదవండి. ఒకే అర్థం వచ్చే పదాలకింద గీత గీయండి.**

అ. సముద్రం నీరు ఉప్పగా ఉంటుంది. కానీ ఆ ఉదధి రత్నాలకు నిలయం. పయోధి దాటాలంటే ఓడ కావాలి.

ఆ. నింగిలోని చంద్రుడు వెన్నెల కురిపిస్తున్నాడు. అంబరమంతా నక్షత్రాలు పరుచుకున్నాయి.

ఇ. మనం భూమిని తల్లిగా భావిస్తాం. ఎందుకంటే అవని మనం పుట్టడానికి, నివసించడానికి ఆధారం కనుక. అటువంటి పుడమిని మన స్వార్థంకోసం కలుషితం చేయకూడదు.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. **కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

అ) బొబ్బలెక్కు

ఆ) అశ్రద్ధ

ఇ) పటపట

ఈ) ఆశలుప్పొంగు

ఉ) పులకరించు

## VI భాషను గురించి తెలుసుకుందాం

1. **నాల్గవ పద్యాన్ని చదివి అందులో ఉన్న సరళాక్షరాలను, పరుషాక్షరాలను, మహాప్రాణాలను, అనునాసికాలను గుర్తించి రాయండి.**

### లింగములు

★ **కింది వాక్యాలను చదువండి.**

గీత, లత కూరగాయలు తేవడానికి అంగడికి బయలుదేరారు.

ప్రదీప్, సందీప్‌లు వాళ్ళ నాన్నతో కలిసి పట్నం వెళ్ళారు.

పిల్లి ఎలుకను వెంబడించింది.

చెట్టుమీద కోతులు దుంకుతున్నాయి.

పై వాక్యాలలో గీత, లత, ప్రదీప్, సందీప్, నాన్న, పిల్లి, ఎలుక, చెట్టు, కోతులు మొదలైన పదాలను పరిశీలించండి.

గీత, లత – అనేవి స్త్రీలకు చెందిన పదాలు. ఇట్లాంటి పదాలను **స్త్రీలింగ పదాలు** అంటారు.

ప్రదీప్, సందీప్, నాన్న – అనేవి పురుషులకు (మగవారికి) చెందిన పదాలు. ఇట్లాంటి పదాలను **'పుంలింగ పదాలు'** అంటారు.

పిల్లి, ఎలుక, చెట్టు, కోతులు మొదలైన పదాలు పురుషులనుకానీ, స్త్రీలనుకానీ సూచించవు. ఇట్లాంటి పదాలను **నపుంసక లింగ పదాలు** అంటారు.

దీని ప్రకారం

**పురుష వాచక శబ్దాలను పుంలింగాలనీ**
**స్త్రీ వాచక శబ్దాలను స్త్రీలింగాలనీ**
**పై రెండు కానటువంటి (మానవ సంబంధం కాని) వాటిని అనగా వస్తు, పక్షి, జంతు వాచక శబ్దాలను నపుంసకలింగ పదాలని చెప్పవచ్చు.**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. కింది పేరాలోని పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగ పదాలను గుర్తించి రాయండి.**

సునీత ఉదయాన్నే నిద్రలేచి సమయానికి బడికి వెళ్ళింది. బడిలో సురేశ్ తాను రాసిన కథను సునీతకు వినిపించాడు. ఆ కథలో కుందేలు చెట్టు తొర్రలో తన పిల్లలతో ఆడుకునే సన్నివేశంతోపాటు కుందేలు, ముంగిసతో స్నేహం చేయడం కూడ బాగా నచ్చిందని, సునీత తన స్నేహితురాలితో చెప్పింది. అంతేకాదు ఆ కథను తన అన్నయ్య గోపాల్‌కు కూడ వినిపించింది. కథ బాగుందని అందరూ సురేశ్‌ను మెచ్చుకున్నారు.

స్త్రీ లింగ పదాలు - 1)

2)

పుంలింగ పదాలు - 1)

2)

నపుంసకలింగ పదాలు - 1)

2)

3)

**ప్రాజెక్టుపని**

వానకాలాన్ని వర్ణించే రెండు మూడు పాటలు లేదా కవితలు సేకరించండి.
నివేదిక రాసి, చదివి వినిపించండి.

**నేనివి చేయగలనా ?**

- ★ నాకు ఇష్టమైన కాలం గురించి చెప్పగలను. అవును / కాదు
- ★ అపరిచితమైన కవితను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. అవును / కాదు
- ★ పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
- ★ నాకు నచ్చిన ప్రకృతి దృశ్యాన్ని వర్ణిస్తూ వ్యాసం రాయగలను. అవును / కాదు

**సూక్తి**

ప్రకృతి తల్లిలాంటిది.
ఒక్కోసారి కోపంతో కసురుకున్నా వెంటనే
దగ్గరకు తీసుకొని లాలిస్తుంది.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## చదువండి - తెలుసుకొండి

### డా॥ బి.ఆర్.అంబేద్కర్



**చదువుకోవడానికి బడికి వెళ్తే దూరంగా కూర్చోబెట్టారు...**
**మంచినీళ్ళకోసం బావిదగ్గరకు వెళితే ముట్టరాదన్నారు...**
**ప్రయాణం కోసం బండెక్కితే మధ్యలో దించి అవమానించారు...**
**అయినా ఆ ఒడిదుడుకులన్నీ ఎదుర్కొని...**
**ఆత్మవిశ్వాసంతో ముందడుగేసి...**
**తనవంటి వారెందరికో సమన్యాయం దక్కాలని శ్రమించిన**
**రాజ్యాంగ రూపశిల్పి 'భారతరత్న' డా॥ బి.ఆర్.అంబేద్కర్!**

అంబేద్కర్ తల్లిదండ్రులు భీమాబాయి, రాంజీసక్‌పాల్. వీరిది మహారాష్ట్రలోని రత్నగిరిజిల్లా. రాంజీసక్‌పాల్ మధ్యప్రదేశ్‌లో ఉద్యోగం చేశాడు. అక్కడే 'మౌ' అనే గ్రామంలో పద్నాలుగవ సంతానంగా అంబేద్కర్ జన్మించాడు. అంబేద్కర్ చిన్నప్పటినుండి పఠనాభిలాషి. ఆలోచనాపరుడు. ఎవరేమన్నా ఎదురించే ధైర్యసాహసాలు గలవాడు. అనేక అవమానాలెదుర్కొంటూనే 1907లో మెట్రిక్యులేషన్ పూర్తిచేశాడు. ఆ సందర్భంగా జరిగిన సన్మానసభకు ప్రముఖ మరాఠీ రచయిత కేలూస్కర్ హాజరై 'గౌతమబుద్ధుని జీవిత చరిత్ర'ను బహుమతిగా ఇచ్చి అంబేద్కర్‌ను ఉన్నత విద్య చదివేందుకు ప్రోత్సహించాడు. ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని బోధించిన బౌద్ధంనుండే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువైన మాటల్ని గ్రహించానని అంబేద్కర్ ప్రకటించాడు. ఈ అంశాలు ప్రతిఒక్కరికీ లభించిననాడే సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించాడు. పుస్తకపఠనాన్ని అమితంగా ఇష్టపడే అంబేద్కర్ ఇంగ్లాండ్‌లో చదువుకునే రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రంథాలయమైన లండన్ లైబ్రరీలోని గ్రంథాలెన్నింటినో చదివాడు. ఈ గ్రంథాలన్నీ చదివినవారు ప్రపంచంలో ముగ్గురే! ఆ ముగ్గురిలో ఒకరు అంబేద్కర్ కావడం దేశానికే గర్వకారణం.

న్యాయవాదవృత్తిలో ప్రవేశించి ఒకవైపు పేదలందరికీ న్యాయం అందిస్తూనే మరోవైపు అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికోసం శ్రమించాడు. బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడిగా నామినేట్ అయి వివిధ సమావేశాల్లో కమిటీల్లో కీలకపాత్ర పోషించాడు. సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన అంబేద్కర్ విద్యకు, స్వాభిమానానికి, శీలానికి అత్యంత ప్రాధాన్యమిచ్చాడు. చిన్నరాష్ట్రాల ఏర్పాటుతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ రోజుల్లోనే కాంక్షించిన దార్శనికుడు అంబేద్కర్.

ఆయనలోని ఆత్మవిశ్వాసం, నిరాడంబరత, ప్రతిఘటనాచైతన్యం, నిరంతర పఠనాభిలాష, సునిశిత పరిశీలన, తపన నేటి బాలబాలికలకు అత్యంత అవసరం. ఆత్మగౌరవానికి ఎనలేని ప్రాధాన్యమిచ్చిన అంబేద్కర్ గంభీరత, సున్నితత్వం కలగలిసిన గొప్ప మానవతావాది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 4. లేఖ

బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



ప్రశ్నలు

1. బొమ్మలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?
2. ఉత్తరంలో ఏమి ఉండవచ్చు?
3. మీరెప్పుడైన ఉత్తరాలు రాయడం, చదువడం చేశారా?
4. మీ ఊరి గురించి లేదా మీరు చూసిన ప్రాంతం గురించి ఎవరికైనా ఉత్తరాలు రాశారా?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠం ఉద్దేశం

లేఖా రచనను పరిచయం చేస్తూ తెలంగాణలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను గురించి తెలియ జేయడమే ఈ పాఠం ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'లేఖారచన' ప్రక్రియకు చెందినది. లేఖలో విషయం ప్రధానం. ఇది వచనరూపంలో ఉంటుంది. లేఖల్లో వ్యక్తిగత లేఖలు, కార్యాలయ లేఖలు, వ్యాపార లేఖలు, పత్రికలకు లేఖలు తదితర భేదాలుంటాయి.

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మలు చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.

★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.

★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.

★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు – అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.

## ప్రవేశిక

వివిధ ప్రాంతాల సందర్శన మానవ మేధోవికాసానికి బాటలు వేస్తుంది. మానసిక చైతన్యాన్ని కల్గిస్తుంది. చారిత్రక స్థలాలు దర్శించడం వల్ల ఆనాటి జీవన విధానం, సామాజిక స్థితిగతులు, చరిత్ర, సంస్కృతి మొదలైన వాటి గురించి మనకు తెలుస్తుంది. అందువల్ల అట్లాంటి స్థలాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణలో అనేక దర్శనీయ స్థలాలు ఉన్నాయి. వాటిలో నాగార్జునసాగర్, వరంగల్, హైదరాబాద్ మొదలైన స్థలాల గురించి తెలుసుకోవడానికి లేఖారూపంలో ఉన్న ఈ పాఠం చదువండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# I


వేముల,

10.10.2014.

ప్రియమైన లలితకు,

లలితా! ఎట్లున్నవు? నేను ఇక్కడ మంచిగున్న. ఈసారి బతుకమ్మ పండుగ సెలవుల్లో మా బడిపిల్లలం అందరం సంబురంగ విహారయాత్రకు పోయి వచ్చినం. అక్కడ మేం చూసిన విశేషాల గురించి నీకు ఉత్తరం రాస్తున్న.

సెలవుల మొదటిరోజే యాత్రకు అన్నీ తయారు చేసుకొని సాయంత్రం బడికి చేరుకున్నం. అప్పటికే బస్సు వచ్చి సిద్ధంగా ఉన్నది. రాత్రి భోజనం చేసి అందరం వరుసగ బస్సు ఎక్కినం. నేను కిటికీ పక్కన కూర్చున్న. మా అమ్మానాయినలు జాగ్రత్తలు చెప్పి టాటా అంటుండగా బస్సు బయలుదేరింది. అందరికీ చెప్పలేని ఆనందం కలిగింది. కొద్దిసేపు ముచ్చట్లాడుకొని బస్సులోనే నిద్రపోయినం.



తెల్లారేసరికి నాగార్జునసాగర్ చేరుకున్నం. బస్సు దిగుతుంటే చల్లగాలి ఒంటికి తాకి మనసు పులకరించింది. అందరం స్నానంచేసి నాగార్జున సాగర్ ఆనకట్ట చూడటానికి పోయినం. అబ్బ ఎన్ని నీళ్ళో!... పెద్ద సముద్రం వలె కనిపించింది. చూడటానికి రెండు కండ్లు చాలలేదు. చెప్పలేని ఆనందం వేసింది. డ్యాం చాల పొడవుగ ఉన్నది. ఇంత పెద్ద నిర్మాణం ఎట్ల కట్టారా! అని ఆశ్చర్యం వేసింది. అక్కడే ఫలాహారం తిని స్టీమరుమీద నాగార్జునకొండ చూడటానికి పోయినం. నీళ్ళపై ప్రయాణం చేస్తుంటే ఎంత సంబురంగ ఉండెనో! స్టీమరు నదిని చీల్చుకుంటూ పోతుంటే నీటి తుంపరలు నామీద పడి శరీరం ఝల్లుమన్నది. చుట్టూ ఎటు చూసినా నీళ్ళే! అటూ ఇటూ ఎత్తైన కొండలు. మలుపులు తిరిగిన విశాలమైన కృష్ణానది. ఆ ప్రకృతి అందాలు చూసి ఆనందించాల్సిందేకాని చెప్పడానికి మాటలు రావు. కొండలను దాటుకుంటూ పోయిన కొద్దిసేపటికి స్టీమరు ఒడ్డుకు చేరింది. ఇదే నాగార్జున కొండ అని మా సార్లు చెప్పంగనే అందరి కేకలతోటి ఆ ప్రాంతమంత మారుమోగింది. మేమందరం కొండను ఎక్కి చూస్తే అక్కడ విశాలంగ ఉన్న పార్కు కనిపించింది. ఎన్నోరకాల అందమైన పూలమొక్కలు కనిపించినయి. ఆ పార్కు

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



మధ్యలోనుండి కొద్దిదూరం పోతే బౌద్ధులకు సంబంధించిన అవశేషాలు, స్తూపాలు కనిపించినయి. ఆచార్య నాగార్జునుడు అక్కడనే విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిండట. అక్కడ ఉన్న మ్యూజియంలో బౌద్ధమతానికి చెందిన ఎన్నో కళాఖండాలను, వస్తువులను చూసినం. కొద్దిసేపు పార్కులో కూర్చొని అందరం కలిసి తిని స్టీమరులో తిరుగు ప్రయాణం అయినం. అక్కడున్న దుకాణాల్లో గవ్వలతో చేసిన వస్తువులు కొనుక్కొని వరంగల్‌కు బయలు దేరినం.

**ఆలోచించండి - చెప్పండి**

★ శైలజకు తల్లిదండ్రులు ఎట్లాంటి జాగ్రత్తలు చెప్పి ఉంటారో ఊహించి చెప్పండి.

★ ఇంత గొప్ప నిర్మాణం ఎట్లా కట్టారా! అనడం వెనుక ఆంతర్యం ఏమిటి?

## II

తెల్లారేసరికి హనుమకొండ చేరుకున్నం. అక్కడ ముందుగ వేయిస్తంభాల గుడికి పోయినం. గుడి చాలావరకు శిథిలమైంది. కొన్ని స్తంభాలు మాత్రమే మిగిలినయి. అయినా ఆ అద్భుతమైన కట్టడాలు ఎంత ముద్దుగున్నయో! అక్కడ పెద్ద





నందివిగ్రహం, శివలింగం ఉన్నయి. అటుతర్వాత భద్రకాళి గుడికి పోయి అమ్మవారికి మొక్కుకొని వరంగల్ కోటకు చేరుకున్నం. అక్కడ స్వయంభూదేవాలయం, ఖుష్‌మహల్, నాట్యమండపం, ఆనాటి శిలాశాసనాలు, విగ్రహాలు కనిపించినయి. ఎంత బాగున్నయో! అవన్నీ చూస్తుంటే ఇంత అందంగ రాతిశిల్పాలు ఎవరు చెక్కారో తెలుసుకోవాలన్న కోరిక కలిగింది. కాకతీయ చక్రవర్తులు రుద్రమదేవి,

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ప్రతాపరుద్రుడు ఇక్కడి నుంచే పరిపాలన సాగించారని మా సార్లు చెప్పారు. రుద్రమదేవి గొప్ప వీరనారి అనీ శత్రురాజులతో యుద్ధం చేసి గెలిచిందనీ ఆ ప్రాంతాన్ని చక్కగా పరిపాలించిందనీ చెప్పారు. ఆ కోటంతా కలియ తిరుగుతూ గడిచిన చరిత్ర విషయాలు వింటుంటే మమ్ములను మేము మరిచిపోయి రాజుల కాలంలో ఉన్నమా! అని అనిపించింది. ఇక్కడ మన తెలంగాణ రాష్ట్ర చిహ్నంలోని 'శిలాతోరణం' కనిపించింది. అది ఎంత బాగున్నదో! కాకతీయ రాజుల వైభవానికి అది గుర్తుగా నిలిచింది. ఆ కోటనుంచి నాకు రాబుద్ధికాలేదు. అక్కడి దుకాణాల్లో గొంగళ్ళు, తివాచీలు, పెంబర్తిలో తయారుచేసిన ఇత్తడి కళాఖండాలు కనిపించినయి. వాటిని చూసి అక్కడినుండి బయలుదేరినం.



రామప్ప దేవాలయం చేరుకున్నం. ఆ గుడిని గణపతిదేవుని సేనాని రేచర్లరుద్రుడు కట్టించిండట! ఇక్కడున్న శిల్పాలు ఎంతో అందంగా ఉన్నయి. ఆ శిల్పాలు మరిచిపోలేని అనుభూతిని కలిగించినయి. అక్కడొక పెద్ద నందివిగ్రహం ఉన్నది. దాన్ని ఏ దిక్కు నుంచి చూసినా అది వారినే చూస్తున్నట్లు అనిపిస్తుంది. అదే దాని ప్రత్యేకత. అక్కడ రాతిపై చెక్కిన సింహాలు, ఏనుగులు, హంసల విగ్రహాలు కూడా నాకు బాగా నచ్చినయి. కొన్ని విగ్రహాలు ధ్వంసం కావడం నాకు బాధ కలిగించింది. అక్కడి నుంచి రామప్ప చెరువుకు చేరుకున్నం. అది చాలా పెద్ద చెరువు. ఆ చెరువు నీళ్ళు తియ్యగున్నయి. ఆరాత్రి అక్కడనే ఉండి తెల్లారుజామున ప్రస్తుత జగిత్యాల జిల్లాలో ఉన్న బొమ్మలగుట్టకు పోయినం.



తెలుగు భాషకు కీర్తిప్రతిష్ఠలను అందించిన ఆ ప్రదేశాన్ని చూడడం మా అందరికీ ఎంతో ఆనందాన్ని కలిగించింది. ప్రాచీన తెలంగాణ కవి జినవల్లభుని కంద పద్యాలున్న శాసనాల్ని చూసినం. ఇవే తెలుగులో మనకు దొరికిన తొలి కంద పద్యాలు. ఈ పద్యాల ఆధారంగనే మన తెలుగుభాషకు ప్రాచీన హోదా లభించిందట. అక్కడి నుండి సింగరేణి బొగ్గుగనులు చూడటానికి పోయినం. ఆ పరిసరాలను


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చూస్తుంటే 'సిరివెలుగులు విరజిమ్మే సింగరేణి బంగారం' అన్న పాట గుర్తుకొచ్చింది. మేమందరం అక్కడున్న బొగ్గుబావులను చూసినం. అక్కడ కార్మికులు పడుతున్న శ్రమను గురించి తెలుసుకున్నం. వీరి కష్టం మన ఇండ్లలో విద్యుత్ కాంతిగా మారిందని తెలిసి మనసులో వారికి ధన్యవాదాలు చెప్పుకున్నం. అక్కడినుంచి బయలుదేరి శాతవాహనుల రాజధానియైన కోటిలింగాల చేరుకున్నం. చుట్టూ గోదావరి కనిపించింది. చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించింది. గోదావరిలో స్నానం చేసి ఇసుకరేణువులతో ఏర్పడిన శివలింగాన్ని దర్శించు కున్నం. శాతవాహన వంశపు తొలిరాజు – శ్రీముఖుని నాణెములు అక్కడ దొరికినయట. ఆ విశేషాలన్నీ చూసేసరికి చీకటి పడింది. ఆ రాత్రి అక్కడే తిని హైదరాబాదుకు పోయినం.

**ఆలోచించండి - చెప్పండి**

★ ఆనాటి విగ్రహాలకు శిలలను వాడినారు కదా! మరి ఈరోజుల్లో విగ్రహాల తయారీకి వేటిని వాడుతున్నారు?

★ 'సింగరేణి కార్మికుల కష్టం మన ఇండ్లకు కాంతిగా మారింది' అంటే మీకేమి అర్థమైంది?

## III



ఎప్పటినుంచో హైదరాబాద్ చూడాలన్న కోరిక తీరబోతున్నందుకు సంతోషంగ ఉన్నది. అక్కడ చూడవలసిన ప్రదేశాలెన్నో ఉన్నయి. మొదట మేము చార్మినార్‌కు చేరుకున్నం. ఆనాటి రాజు కులీకుతుబ్‌షా ప్లేగువ్యాధి నిర్మూలనకు గుర్తుగా దీన్ని కట్టించిండట. అద్భుతమైన వాస్తుకళా నైపుణ్యంతో దీన్ని కట్టారు. నాలుగుదిక్కుల నాలుగు గోపురాలున్నయి. వాటినే మినార్‌లు అంటరని తెలిసింది. చార్మినార్ ఎక్కి చూస్తే హైదరాబాద్ అంతా కనిపించింది. మనసు గాలిలో తేలిపోయింది. గాజులు, అలంకరణ వస్తువులు, బంగారపు దుకాణాలతో ఆ ప్రదేశం చాలా రద్దీగా ఉన్నది. తరువాత సాలార్‌జంగ్ మ్యూజియానికి పోయినం. అక్కడ ప్రాచీన వస్తువులను, పూర్వపు రాజులు వాడిన వస్తువులను ఎన్నింటినో భద్రపరిచారు. అవన్నీ చూస్తూ మా నోటు



పుస్తకాలలో వాటి వివరాలు రాసుకున్నం. అక్కడున్న వాటన్నింటిలో తలుపుతీసి గంటకొట్టే గడియారం బొమ్మ చాలాబాగుంది. దాన్ని మళ్ళీ మళ్ళీ చూడాలని పించింది. ఆ తరువాత గోలుకొండ కోటకు పోయినం. కోటలో ముఖద్వారం దగ్గర మధ్యలో నిలబడి చప్పట్లుకొడితే ఆ చప్పుడు కోట పైభాగానికి వినిపించడం చాలా

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

గమ్మత్తనిపించే ముచ్చట. ఈసారి స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఈ కోటలోనే జరిగినయి. మన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఇక్కడనే జాతీయజెండాను ఎగురవేసిండు.



అక్కడి నుంచి హుస్సేన్‌సాగర్‌కు చేరుకున్నం. వినాయకచవితి విగ్రహాల నిమజ్జనోత్సవం ఇక్కడనే జరగడం మనం టీవీల్లో చూస్తం కదా! ట్యాంక్‌బండ్ మీద నిలబడి అక్కడి అందాలను చూసినం. అక్కడ ఎందరో మహనీయుల విగ్రహాలున్నయి. చెరువు మధ్యలో శాంతికి ప్రతిరూపమైన ఎత్తైన బుద్ధుని విగ్రహం కనిపించింది. ఆ సాయంత్రం బిర్లా మందిర్‌కు పోయినం. అది పాలరాతితో కట్టిన వేంకటేశ్వరుని గుడి. ధగధగ మెరిసే విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్నది. అక్కడినుంచి చూస్తే మిలమిల మెరిసిపోతున్న హైదరాబాద్ నగరం కనిపించింది. అక్కడ కొద్దిసేపు కూర్చొని ఆతర్వాత అన్నం తిని జోగులాంబ జిల్లాలోని గద్వాల కోటకు బయలుదేరినం.



ఉదయం తొమ్మిది గంటల సమయంలో గద్వాల కోటకు చేరుకున్నం. కోటను చూడగానే ఆనాటి రాజుల గొప్పదనం తెలుసుకోవాలనిపించింది. దీనికి శతాబ్దాల చరిత్ర ఉన్నదట. 1750 ప్రాంతంలో పెదసోమ భూపాలుడు ఈ మట్టికోటను కట్టించిండట. కోట లోపల చెన్నకేశవస్వామి గుడి ఉన్నది. గుడిముందర 90 అడుగుల గాలిగోపురం ఇప్పటికీ చూపరులను ఆకట్టుకొంటున్నది. చినసోమభూపాలుని ఆస్థానంలో అష్టదిగ్గజ (ఎనిమిది మంది) కవులు ఉండేవారట. కోటంతా తిరిగి విశేషాలు తెలుసుకొని సాయంత్రంవరకు పాలమూరు జిల్లాలోని పిల్లలమర్రికి చేరుకున్నం. అక్కడ మర్రిచెట్టు దాదాపు మా ఊరంత పెద్దగున్నది. ఆ చెట్టుకింద తిని అక్కడున్న జింకలపార్కు, ఎక్వేరియం, మ్యూజియంలను చూసి ఇంటికి తిరుగు ప్రయాణం అయినం.






Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇంటికి తిరిగి వస్తుంటే యాత్ర ఇంకొన్ని రోజులుంటే మంచిగుండనిపించింది. చూసిన విశేషాలన్నీ నా డైరీలో రాసుకున్న. యాత్రలో తీసిన ఫోటోలను కూడా నీకు పంపుతున్న. తప్పక చూడగలవు. అమ్మనాయినలకు నమస్కారాలు తెలుపగలవు. ఉంటా మరి...

చిరునామా :
కె.లలిత
6వ తరగతి, జి.ప.ఉ.పాఠశాల,
రంగాపురం, మంచాల మండలం,
రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 501 508.

ఇట్లు
నీ ప్రియమిత్రురాలు,
ఎస్.శైలజ

## ఆలోచించండి - చెప్పండి

★ ప్రాచీన వస్తువులు భద్రపరచడం వల్ల కలిగే ఉపయోగాలేమిటి?
★ మధుర జ్ఞాపకాలను డైరీలలో ఎందుకు రాస్తారు?
★ యాత్ర ముగించుకొని ఇంటికి వస్తుంటే శైలజకు ఎందుకు బాధ కలిగియుండవచ్చు?

# ఇవి చేయండి

## I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

హైదరాబాద్, వరంగల్ వంటి దర్శనీయ స్థలాల గురించి తెలుసుకున్నారుకదా! మరి మీ ప్రాంతంలో ఉన్న దర్శనీయ స్థలాల గురించి చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

**1. కింది వాక్యాలు చదివి వాటికి సంబంధించిన స్థలాల పేర్లను పాఠంలో వెతికి రాయండి.**

అ. ఇంత పెద్ద నిర్మాణం ఎట్లా కట్టారా! అని ఆశ్చర్యం వేసింది.
ఆ. తొలి కందపద్యాలు ఇక్కడ శిలపై చెక్కబడి ఉన్నవి.
ఇ. మమ్మల్ని మేము మరిచిపోయి రాజులకాలంలో ఉన్నమా! అని అనిపించింది.
ఈ. అక్కడున్న బొగ్గు బావులను చూసినం.
ఉ. అద్భుతమైన వాస్తుకళా నైపుణ్యంతో దీన్ని కట్టారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. కింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

మందమర్రి,
తేది : 07.03.2014.

పత్రికా సంపాదకునికి,

నమస్కారం!

దేశంలో అడవులు బాగా తగ్గిపోతున్నాయి. బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకోసం, రహదారుల విస్తరణకోసం చెట్లను విచక్షణారహితంగా నరుకుతున్నారు. రాబోయే తరాల శ్రేయస్సు పట్టకుండా పర్యావరణానికి ముప్పుతెస్తున్నారు. దీనివల్ల వర్షాలు సరిగ్గా పడక రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది. వృక్షజాలంతోపాటు జంతుజాలం కూడ నశిస్తున్నది. ఈ విధ్వంసాన్ని ఇప్పటికైనా ఆపాలి. పర్యావరణ పరిరక్షణ అనేది మన జీవన విధానంలో భాగం కావాలి.

ఈ విషయంపై పత్రికాముఖంగా ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరుతున్నాను.

కృతజ్ఞతలతో....

ఇట్లు
ఆర్.వెంకట్

అ. లేఖను ఎవరు, ఎక్కడినుంచి రాశారు?

ఆ. రైతుల పరిస్థితి దిగజారడానికి ముఖ్య కారణం ఏమిటి?

ఇ. చెట్లను ఎందుకు నరికి వేస్తున్నారు?

ఈ. పర్యావరణ పరిరక్షణ కోసం మనమేం చేయాలి?

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. ఉత్తరాల ద్వారానే కాకుండా నేటికాలంలో సమాచారాన్ని పంపడానికి వేటిని ఉపయోగిస్తున్నారు?

ఆ. యాత్రలకు వెళ్ళేటప్పుడు ఏయే జాగ్రత్తలు పాటించాలి?

ఇ. పురాతన కట్టడాలు, నదులు, దేవాలయాలు మొదలైనవాటిని చూడటానికి పోయినపుడు మనం ఎలా ప్రవర్తించాలి? ఎందుకు?

ఈ. శైలజ తన స్నేహితురాలుకు రాసిన లేఖను చదివారుకదా! మీరైతే శైలజకు మళ్ళీ ఏమని ఉత్తరం రాస్తారు?

**2. కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

'విజ్ఞానయాత్రల వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుంది' దీనిని సమర్థిస్తూ రాయండి.



SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV సృజనాత్మకత / ప్రశంస

మీరు చూసిన యాత్రా విశేషాలను గురించి మీ మిత్రునికి లేఖ రాయండి.

## V పదజాల వినియోగం

**1. కింది పదాలు చదువండి. వీటికి అవే అర్థాలు వచ్చే పదాలను రాయండి.**

అ. గుడి ..........................................................................

ఆ. ఆనవాళ్ళు ..........................................................................

ఇ. ఆనందం ..........................................................................

ఈ. ప్రథమ ..........................................................................

ఉ. సందర్శించుట ..........................................................................

**2. కింది పదాలనుపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

అ. అనుభూతి ..........................................................................

ఆ. ఆకర్షణ ..........................................................................

ఇ. కమ్మగా ..........................................................................

ఈ. జ్ఞాపకం ..........................................................................

ఉ. దర్శనం ..........................................................................

ఊ. ప్రాచీనం ..........................................................................

ఋ. యాత్ర ..........................................................................

ౠ. మహనీయుడు..........................................................................

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3. కింది పదాల వరుసను చూడండి. ప్రతి వరుసలో సంబంధం లేని పదాన్ని గుర్తించి సున్నా చుట్టండి.

అ. దుర్గం, కోట, ఖిల్లా, జాగ

ఆ. గుడి, బడి, దేవాలయం, మందిరం

ఇ. శిల, రాయి, దండ, బండ

ఈ. గాలం, నీరు, జలం, సలిలం

ఉ. కన్ను, నేత్రం, రెప్ప, నయనం

## VI భాషను గురించి తెలుసుకుందాం

1. మీకు తెలిసిన స్త్రీలింగ, పుంలింగ, నపుంసకలింగ పదాలను రాయండి.

అ. స్త్రీలింగ పదాలు : ............. ............. ............. .............

ఆ. పుంలింగ పదాలు : ............. ............. ............. .............

ఇ. నపుంసకలింగ పదాలు : ............. ............. ............. .............

### విభక్తి ప్రత్యయాలు

★ కింది వాక్యాలను గమనించండి.

అ. తెలంగాణ సంస్కృతికి, ఉనికికి, బతుకమ్మ పండుగ ప్రతీక.

ఆ. హోళీ పండుగను మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా జరుపుకుంటారు.

ఇ. పీర్లను ఇత్తడితో, వెండితో తయారుచేస్తారు.

ఈ. వాణి పూజ కొరకు పూలను కోసింది.

ఉ. కృత్రిమమైన రంగులు చల్లుకోవడం వల్ల అనారోగ్యం పాలవుతాం.

పై వాక్యాల్లో గీతగీసిన అక్షరాన్ని లేదా పదాన్ని తొలగించి చదువండి.
ఉదా॥ పీర్ల ఇత్తడి వెండి తయారుచేస్తారు.

పై వాక్యంలో పదాలమధ్య సంబంధం సరిగా లేనట్టుగా అనిపిస్తున్నది. 'పీర్ల ఇత్తడి వెండి...' అనే వాక్యం ఉండదు. ఇప్పుడు ను, తో అనే ప్రత్యయాలను ఉపయోగించి చదువండి.

'పీర్లను ఇత్తడితో, వెండితో తయారుచేస్తారు.' ఇట్లా **పదాల మధ్య అర్థసంబంధాన్ని ఏర్పరచడానికి ఉపయోగించే వాటిని 'విభక్తి ప్రత్యయాలు' అంటారు.**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విభక్తి ప్రత్యయాలు

| ప్రత్యయాలు | విభక్తులు |
|---|---|
| అ. డు, ము, వు, లు | ప్రథమా విభక్తి |
| ఆ. ని(న్), ను(న్), ల(న్), కూర్చి, గురించి | ద్వితీయా విభక్తి |
| ఇ. చేత(న్), చే(న్), తోడ(న్), తో(న్) | తృతీయా విభక్తి |
| ఈ. కొఱకు(న్), కై (కోసం) | చతుర్థీ విభక్తి |
| ఉ. వలన(న్), కంటె(న్), పట్టి | పంచమీ విభక్తి |
| ఊ. కి(న్), కు(న్), యొక్క, లో(న్), లోపల(న్) | షష్ఠీ విభక్తి |
| ఋ. అందు(న్), న(న్) | సప్తమీ విభక్తి |
| ౠ. ఓ, ఓరి, ఓయి, ఓసి | సంబోధనప్రథమావిభక్తి |

**2. పాఠంలోని 5, 6, 7 పేరాలు చదివి వివిధ విభక్తులున్న పదాలను వెతికి రాయండి.**

### ప్రాజెక్టుపని

పాఠంలో రామప్పగుడి, గద్వాలకోట, వరంగల్‌కోట, చార్‌మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం మొదలైన వాటి గురించి కొన్ని విషయాలు తెలుసుకున్నారుకదా! వీటిలో ఏదైనా ఒకదాని గురించి పూర్తి వివరాలు సేకరించండి. నివేదిక రాసి, చదివి వినిపించండి.

### నేనివి చేయగలనా ?

- ★ దర్శించిన స్థలాల గురించి వివరించగలను. — అవును / కాదు
- ★ అపరిచిత అంశాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. — అవును / కాదు
- ★ "యాత్రలు విజ్ఞానాభివృద్ధికి దోహదపడుతాయి" అనే అంశాన్ని సమర్థిస్తూ రాయగలను. — అవును / కాదు
- ★ నేను చూసిన యాత్రావిశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయగలను. — అవును / కాదు

**సూక్తి**

ఉదారచరితానాం తు వసుధైక కుటుంబకమ్ ।
విశాలహృదయం గలవారికి ఈ
భూమండలమంతా తమ కుటుంబమే.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 5. శతకసుధ

బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



SCERT TELANGANA

ప్రశ్నలు

1. ఈ బొమ్మలో ఎవరెవరున్నారు?
2. గురువుగారు ఏం చెప్తున్నారు?
3. మీకు తెలిసిన ఒక పద్యం చెప్పండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠం ఉద్దేశం

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడం, వారిని ఉత్తమ పౌరులుగా ఎదిగేటట్లు చేయడం ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'శతక' ప్రక్రియకు చెందినది. శతకం అంటే నూరు పద్యాలు కలది అని అర్థం. కొన్ని శతకాల్లో వందకు పైగా పద్యాలు ఉంటాయి. సాధారణంగా శతక పద్యాలకు మకుటం ఉంటుంది. ఈ పాఠంలో సుమతి, శ్రీకాళహస్తీశ్వర, కుమారి, సుభాషిత రత్నావళి, ప్రభుతనయ, గాంధీతాత, భరతసింహ, భవ్యచరిత శతకాల పద్యాలున్నాయి.

## కవి పరిచయాలు


(13వ శతాబ్దం)

### 1. సుమతి శతకం – బద్దెన

లౌకికనీతులను అతిసులువుగా కందపద్యాల్లో ఇమిడ్చి సుమతి శతకాన్ని రాసిన కవి బద్దెన. (వేములవాడ చాళుక్యరాజు భద్రభూపాలుడే బద్దెన అని చరిత్రకారుల అభిప్రాయం) ఈయన సుమతి శతకంతోపాటు నీతిశాస్త్ర ముక్తావళి అనే గ్రంథాన్ని రాశాడు.

### 2. శ్రీకాళహస్తీశ్వర శతకం – ధూర్జటి

మహాకవి ధూర్జటి 16వ శతాబ్దమునకు చెందినవాడు. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో ఉండే అష్టదిగ్గజ కవులలో ఈయన కూడ ఒకడు. శ్రీకాళహస్తీశ్వర శతకంతోపాటు శ్రీకాళహస్తి మాహాత్మ్యము అనే ప్రబంధాన్ని రాశాడు. 'అతులిత మాధురీమహిమ' కలిగినవాడని శ్రీకృష్ణదేవరాయలు ఇతడిని ప్రస్తుతించాడు.


(16వ శతాబ్దం)



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### 3. కుమారి శతకం – పక్కి వేంకట నరసింహకవి


(17వ శతాబ్దం)

పక్కి వేంకట నరసింహకవి రాసిన కుమారి శతకం తెలుగు శతకాల్లో ప్రసిద్ధమైంది. చిన్న చిన్న పదాలతో ఆధునిక సమాజానికి అవసరమైన నీతులను వేంకట నరసింహకవి సులభరీతిలో చెప్పాడు.

### 4. సుభాషిత రత్నావళి – ఏనుగు లక్ష్మణకవి


(18వ శతాబ్దం)


సంస్కృతంలో భర్తృహరి రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోనికి అనువదించిన కవులలో ఏనుగు లక్ష్మణకవి ఒకడు. ఈయన పెద్దాపురం సంస్థానం లోని పెద్దాడ గ్రామనివాసి. సుభాషిత రత్నావళితోపాటు రామేశ్వర మాహాత్మ్యము, విశ్వామిత్ర చరిత్రము, గంగామాహాత్మ్యము మొదలైన రచనలు చేశాడు. ప్రజల నాలుకలపై నాట్యమాడే సులభమైన, రమ్యమైన శైలిలో ఇతని పద్యాలు ఉంటాయి.

### 5. ప్రభుతనయ శతకం – కౌకుంట్ల నారాయణరావు


1883–1953

కౌకుంట్ల నారాయణరావు రంగారెడ్డి జిల్లాలోని కౌకుంట్ల గ్రామానికి చెందినవాడు. తనయా! అనే మకుటంతో ఈయన రాసిన 'ప్రభుతనయ శతకం' చాలా ప్రసిద్ధి చెందింది.

### 6. గాంధీతాత శతకం – శిరశినహల్ కృష్ణమాచార్యులు


13.08.1905
15.04.1992

శిరశినహల్ కృష్ణమాచార్యులు నిజామాబాద్‌జిల్లా 'మోర్తాడ్' లో జన్మించాడు. కోరుట్లలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నాడు. ప్రముఖ శతావధానిగా పేరుపొందాడు. ఈయన కళాశాల అభ్యుదయం, రామానుజ చరితం, చిత్రప్రబంధం అనే రచనలతోపాటు 'రత్నమాల' అనే ఖండకావ్యాన్ని రాశాడు. ఈయన 'అభినవ కాళిదాసు' అనే బిరుదుపొందాడు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 7. భరతసింహ శతకం – సూరోజు బాలనరసింహాచారి



9.5.1946
2.2.2014

సూరోజు బాలనరసింహాచారి నల్లగొండజిల్లా చిన్నకాపర్తి గ్రామానికి చెందినవాడు. కవితాకేతనం, బాలనృసింహశతకం, మహేశ్వర శతకం, భగవద్గీత కందామృతం, వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర మొదలైన పుస్తకాలు రాశాడు. 'సహజకవి' గా ప్రసిద్ధుడు.

## 8. భవ్యచరిత శతకం – డాక్టర్ టి.వి. నారాయణ



డా॥ టి.వి. నారాయణ హైద్రాబాద్ జిల్లాకు చెందినవాడు. 26.07.1925 లో జన్మించిన ఈయన విద్యావేత్తగా, ఆధునిక దార్శనికుడుగా గుర్తింపు పొందాడు. జిల్లా విద్యాశాఖాధికారిగా, పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యుడిగా సేవలందించాడు. జీవనవేదం, ఆర్షపుత్ర శతకం, భవ్యచరిత శతకం, ఆత్మదర్శనం (కవితాసంపుటి) అమరవాక్సుధాస్రవంతి (ఉపనిషత్తులపై వ్యాససంపుటి) మొదలైనవి ఈయన రచనలు.

### విద్యార్థులకు సూచనలు

- ★ పాఠంలోని బొమ్మలను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదవండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
- ★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
- ★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
- ★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు – అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.

### ప్రవేశిక

**జీవితంలో అనుభవాల ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకుంటూ ఉంటాము. అట్లా తెలుసుకున్న విషయాల్లో మంచివాటిని భవిష్యత్తు తరాలవారికి అందించాలని కొంతమంది మహాత్ములు కోరుకుంటారు. ఎంతో పెద్ద విషయాన్ని కూడ కుదించి సులభంగా చెప్పగలిగే అవకాశం శతక పద్యాల్లో ఉంటుంది. శతకపద్యాల రూపంలో కవులు మనకు అందించిన మంచి విషయాలను ఈ పాఠంలో చదివి తెలుసుకుందాం.**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# I

★ కం॥ పరనారీ సోదరుడై
పరధనమున కాసపడక పరులకు హితుడై
పరులు దనుc బొగడ నెగడకc
బరులలిగిన నలుగనతడు పరముcడు సుమతీ! 1

**– బద్దెన**

**ఆలోచించండి – చెప్పండి**

★ ఇతరులు తనను పొగిడితే పొంగిపోకుండా ఉండాలని కవి అన్నాడు కదా! అట్లా ఎందుకన్నాడో చెప్పండి.

★ నూర్గురు కొడుకులున్న ధృతరాష్ట్రునికి మేలు జరుగలేదు. అదెట్లాగో చెప్పండి.

★ మ॥ కొడుకుల్ పుట్టరటంచు నేడ్తురవివేకుల్ జీవనభ్రాంతులై
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రునకనేకుల్ వారిచే నేగతుల్
వడిసెం బుత్రులులేని యాశుకునకుం బాటిల్లెనే దుర్గతుల్
చెడునే మోక్షపదం బపుత్రకునకున్ శ్రీకాళహస్తీశ్వరా! 2

**– ధూర్జటి**

# II

★ కం॥ చెప్పకు చేసిన మేలు నొ
కప్పుడయినcగాని దాని హర్షింపరుగా
గొప్పలు చెప్పిన నదియును
దప్పేయని చిత్తమందు దలపు కుమారీ! 3

**– పక్కి వేంకట నరసింహకవి**





★ ఉ. నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోc బడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తు లిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్ 4

**– ఏనుగు లక్ష్మణకవి**



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

★ కం॥ వాదంబు లాడకెప్పుడు
మోదంబున నిన్ను నీవు మురిసి గనుమికన్
భేదంబు సేయకెన్నడు
సాధుల గనుగొన్న సేవ సల్పుము తనయా! 5

**- కౌకుంట్ల నారాయణరావు**

## ఆలోచించండి - చెప్పండి

★ చేసిన మేలును చెప్పుకోవద్దని కవి ఎందుకు అని ఉండవచ్చు?

★ వాదములాడవద్దని కవి అన్నాడు కదా! వాదము లాడడంవల్ల కలిగే పరిణామాలు ఎట్లా ఉంటాయి?

## III

★ కం॥ మానవుడె మాధవుండను
జ్ఞానంబున ప్రజలసేవ సలుపు మదియె నీ
మానవతలోని మాన్య
స్థానంబనె గాంధితాత సద్గుణజాతా! 6

**- శిరిశినగల్ కృష్ణమాచార్యులు**



★ ఆ॥వె॥ నొసట వెక్కిరించి నోట నవ్వును జూపి
కడుపునిండ విషము గలుగువాడు
కాలనాగుకన్న కడు ప్రమాదంబయా
బాలనారసింహ! భరతసింహ! 7

**- సూరోజు బాలనరసింహాచారి**

★ ఆ॥వె॥ తప్పుచేసికూడ తమదగు తప్పును
కప్పిపుచ్చువారు కలుషమతులు
ఒప్పుకొనెడివారు గొప్పమనీషులు
భరతవంశతిలక! భవ్యచరిత! 8

**- డా॥ టి.వి.నారాయణ**



## ఆలోచించండి - చెప్పండి

★ కడుపునిండ విషమున్నవాడు కాలనాగుకన్న ప్రమాదకరమని కవి అన్నాడుకదా! అది ఎట్లో చెప్పండి.

★ 'మానవుడే మాధవుడని భావించి ప్రజలసేవ చేయాలి' అట్లా చేసి గొప్పపేరు తెచ్చుకున్న కొందరి గురించి చెప్పండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## తాత్పర్యాలు

1. మంచి బుద్ధి కలవాడా! ఇతర స్త్రీలకందరికీ సోదరునిలా మెలగాలి. ఇతరుల ధనానికి ఆశపడవద్దు. ఇతరుల మేలు కోరుతూ ఉండాలి. ఇతరులు తనను పొగిడినా పొంగిపోకుండా ఉండాలి. ఇతరులు తనపై కోప్పడ్డా తాను వారిమీద కోప్పడకుండా ఉండాలి. ఇట్టివాడు అందరికంటే గొప్పవాడు.
2. శ్రీకాళహస్తీశ్వరా! 'నాకు కొడుకులు పుట్టలేదే' అని తెలివిలేనివారు బాధపడుతుంటారు. ధృతరాష్ట్రునకు వందమంది కొడుకులున్నారు. వారి వల్ల ధృతరాష్ట్రునకు ఏ మేలూ జరుగలేదు. అదే శుకమహర్షికి పుత్రులు లేకపోయినా అతడు మోక్షాన్ని పొందాడు. కాబట్టి పుత్రులు లేనంతమాత్రాన ముక్తి లభించకపోవడం జరుగదు.
3. ఓ కుమారీ! నీవు ఇతరులకు చేసిన మేలును ఎప్పుడూ బయటికి చెప్పకు. అట్లా చెప్పడాన్ని ఎవ్వరూ మెచ్చుకోరు. గొప్పలు చెప్పుకోవడం కూడా తప్పే అని తెలుసుకో.
4. కాలిన ఇనుముమీద నీళ్లుపడితే ఆవిరైపోతాయి. ఆ నీళ్లే తామరాకుమీద పడితే ముత్యాల్లా కనిపిస్తాయి. ఆ నీళ్లే ముత్యపు చిప్పలో పడితే మణులుగా (ముత్యాలుగా) మారుతాయి. మనిషి అధములతో చేరితే అధముడౌతాడు. మధ్యములతో చేరితే మధ్యముడౌతాడు. ఉత్తములతో చేరితే ఉత్తముడౌతాడు.
5. ఓ తనయా! ఎప్పుడూ అనవసరమైన వాదాలు చెయ్యకు. నిన్ను నీవు పరిశీలించుకొని సంతోషంగా ఉండు. ఎవరిపట్ల భేదభావం చూపకు. మంచివారికి సేవ చెయ్యి.
6. 'మంచిగుణాలు కలవాడా! మనిషే భగవంతుడు అనే ఆలోచనతో ప్రజలకు సేవ చెయ్యి. అట్లా చేయడమే మానవత్వానికి ఉన్నతస్థానం' అని గాంధీతాత చెప్పాడు. గమనించు.
7. బాలనారసింహా! భరతసింహా! నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తూ కడుపులో విషాన్ని పెట్టుకున్న వారు కాలనాగు (నల్లత్రాచు) కంటే ప్రమాదకరమైన వారు. వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి.
8. భరతవంశానికి తిలకం వంటివాడా! మంచి నడవడిక గలవాడా! తప్పుచేసి కూడా తాము చేసిన తప్పును దాచిపెట్టేవారు చెడ్డవారు. తాము చేసిన తప్పును ఒప్పుకునేవారు గొప్పవారు.

## ఇవి చేయండి

### I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. శతకపద్యాలు చదివారుకదా! వీటి గొప్పతనం గురించి చెప్పండి.
2. ఒకరు పద్యం చదువండి. మరొకరు భావం చెప్పండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

**1. కింది భావాలకు సరిపోయిన పద్యపాదాలను పాఠంనుండి వెతికి రాయండి.**

అ. మనిషే భగవంతుడు అని తెలుసుకొని సేవ చేయాలి.

ఆ. తప్పును దాచిపెట్టేవారు చెడ్డవారు.

ఇ. గొప్పలు చెప్పుకోవడం కూడా తప్పే.

ఈ. మంచివారికి సేవ చేయాలి.

**2. కింది పద్యాన్ని చదువండి.**

పుత్తడి గలవాని పుండు బాధైనను
వసుధలోన చాల వార్తకెక్కు
పేదవాని యింట పెండ్లైన యెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ!

**పై పద్యం ఆధారంగా తప్పు ఒప్పులను గుర్తించండి.**

అ. పుత్తడిగలవాడంటే ఇనుము గలవాడు. ( )

ఆ. వార్తకెక్కు అంటే వార్తల్లోకి రావడం. ( )

ఇ. పేదవాడి ఇంట్లో పెండ్లి జరిగినా ఎవరికీ తెలియదు. ( )

ఈ. శ్రీమంతులు ఏదిచేసినా అది వార్త అవుతుంది. ( )

**3. కింది వాక్యాలు చదువండి. మీరు చేసే పనులకు సంబంధించి సరైన జవాబును '✓' తో గుర్తించండి.**

అ. నేను తప్పుచేసి ఆ తప్పును కప్పిపుచ్చుకోను. అవును / కాదు

ఆ. ఇతరులకు మేలుచేసి ఆ గొప్పలు చెప్పుకోను. అవును / కాదు

ఇ. నాకు అందరు మంచివాళ్ళుగానే కనిపిస్తారు. అవును / కాదు

ఈ. నేను ఎవరితోనూ వాదాలు పెట్టుకోను. అవును / కాదు

ఉ. నేను మంచివాళ్ళతో స్నేహం చేస్తాను. అవును / కాదు

ఊ. ఇతరుల మధ్య గొడవలు పెట్టను. అవును / కాదు

ఋ. ఇతరులకు ఏదైనా అవసరముంటే ఇస్తాను. అవును / కాదు

ౠ. ఇతరులు నాపై కోపించినా నేను వారిపై కోపించను. అవును / కాదు

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. మనం ఇతరులకు మేలు చెయ్యాలి. ఎందుకు?

ఆ. మంచివారితో స్నేహం చేస్తే మనకూ మంచి గుణాలు అలవడుతాయి. ఎట్లాగో వివరించండి.

ఇ. "గొప్పలు చెప్పుకోవడం కూడా తప్పే" అని తెలుసుకున్నారుకదా. దీని గురించి మీ అభిప్రాయం తెలుపండి.

ఈ. అనవసర వాదాలకు ఎందుకు పోవద్దు?

**2. కింది ప్రశ్నకు పది వాక్యాలలో జవాబు రాయండి.**

శతక కవుల వల్ల సమాజానికి ఎట్లాంటి మేలు చేకూరుతుంది?

## IV సృజనాత్మకత / ప్రశంస

శతక పద్యాల ఆధారంగా మనం చేయకూడనివి, చేయవలసినవి పట్టిక తయారుచేసి ప్రదర్శించండి.

## V పదజాల వినియోగం

**1. కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.**

ఉదా: మోదం - పండుగలు మోదంను కలిగిస్తాయి.

అ. హితం ..........................................................................

ఆ. హర్షించుట ..........................................................................

ఇ. సంతోషం ..........................................................................

ఈ. పరధనం ..........................................................................

ఉ. దుర్గతి ..........................................................................

ఊ. మేలు ..........................................................................

ఋ. ప్రజలసేవ ..........................................................................

**2. జట్టుపని : పద్యాల్లోని పదాల్లో ఏయే పదాలు పుస్తకం చివరి అకారాది పట్టికలో ఉన్నాయో చూసి వాటికింద గీత గీయండి. అర్థాలు రాయండి.**


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## VI భాషను గురించి తెలుసుకుందాం

1. **కింది పేరాలో విభక్తి ప్రత్యయాలున్నాయి. వాటిని గుర్తించి రాయండి.**

బతుకమ్మను పూజించడమంటే ప్రకృతిని పూజించడమే. గౌరీదేవిని కొలువడం బతుకమ్మ పండుగలో అంతర్భాగం. బతుకమ్మను పేర్చడం కళాత్మక నైపుణ్యం. బతుకమ్మ పాటలు అనుబంధాలకు నిలయాలు. చేతులతో చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడుతారు. ఆ చప్పట్లు లయాత్మకంగా ఉంటాయి. పాటలందు పౌరాణిక, వర్తమాన సంఘటనలుంటాయి. అందుకొరకు గ్రామాల్లో ప్రజలు బతుకమ్మ పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారు. రావమ్మ! బతుకమ్మ! సంపదను ఇవ్వమ్మ! అంటూ పూజలు చేస్తారు. ఆ పూజలవల్ల ఫలితాన్ని పొందుతారు.

| పదం | | విభక్తి ప్రత్యయం | విభక్తి పేరు |
|---|---|---|---|
| ఉదా: బతుకును | = | ను | ద్వితీయావిభక్తి |

అ.

ఆ.

ఇ.

ఈ.

ఉ.

ఊ.

2. **కింది ఖాళీలను సరియైన విభక్తి ప్రత్యయాలతో పూరించి అవి ఏ విభక్తులో రాయండి.**

ఉదా॥ చెరువు నందు నీరు నిండుగా ఉన్నది ( సప్తమీ విభక్తి )

అ. చదువు ............. మూలం శ్రద్ధయే. ( )

ఆ. చేసిన తప్పు ............. ఒప్పుకునేవారు ఉత్తములు. ( )

ఇ. కడుపులో విషం ఉన్నవారు కాలనాగు ........... ప్రమాదకారులు. ( )

ఈ. ఘటము ............. నీరు నిండుగా ఉన్నది. ( )



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉ. దేశభక్తులు దేశం ............ తమ సర్వస్వాన్ని త్యాగం చేశారు. (        )

ఊ. హింస ............ దేనిని సాధించలేం. (        )

ఋ. అతడు కుంచె ............ చిత్రాలు గీశాడు. (        )

ౠ. వాదాలు పెట్టుకోవడం .......... మనస్సు ప్రశాంతతను కోల్పోతుంది. (        )

ఎ. బాలిక ........... బహుమానాలు తీసుకోవడానికి వేదిక పైకి ఎక్కారు. (        )

ఏ. రైతు నాగలి ................. పొలం దున్నుతాడు. (        )

ఐ. చెరువు ................. బట్టలు ఉతుకొద్దు. (        )

ఒ. పెద్దలమాటల ................... గౌరవించాలి. (        )

ఓ. పసివాడు పాల ................. ఏడుస్తున్నాడు. (        )

ఔ. బాలబాలికలు స్వయంకృషి ................ పైకి రావాలి. (        )

క. సుస్మిత ................. మానస తెలివైనది. (        )

## అవ్యయం

కింది తరగతులలో భాషాభాగాలలోని నామవాచకం, సర్వనామం, క్రియ, విశేషణాల గురించి తెలుసుకున్నారు కదా! ఇప్పుడు 'అవ్యయం' అంటే ఏమిటో తెలుసుకుందాం.

★ కింది వాక్యాలను చదవండి.

- నిదానమే ప్రధానం. అట్లని సోమరితనం పనికిరాదు.
- మనిషికి వినయం అలంకారం. అయితే అతివినయం పనికిరాదు.
- ఆహా! ఈ ప్రకృతి దృశ్యం ఎంత బాగుందో!

ఈ వాక్యాల్లో ఉన్న 'అట్లని, అయితే, ఆహా!' మొదలైన పదాలను చూశారుకదా! ఇవి పుంలింగం, స్త్రీలింగం లేదా నపుంసకలింగానికి చెందిన పదాలు కావు. అట్లాగే ఇవి విభక్తులూ కావు. ఏకవచన, బహువచనమనే తేడా కూడా లేదు. ఇట్లాంటి పదాలను **'అవ్యయాలు'** అంటారు.

**లింగ, వచన, విభక్తులు లేని పదాలు అవ్యయాలు**

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**1. కింది వాక్యాల్లో ఉన్న అవ్యయపదాలకింద గీతగీయండి.**

అ. "ఆహా! ఆ బంగారు లేడి ఎంత బాగున్నది." అని సీత రాముడితో అన్నది.

ఆ. ఆశ ఉండాలి అట్లని అత్యాశ పనికిరాదు.

ఇ. 'శభాష్' అని కవి ప్రతిభను మెచ్చుకున్నారు.

ఈ. విజ్ఞానం మరియు వినోదం అందరికి అవసరం.

ఉ. అమ్మో! ఆ కుక్క కరుస్తుంది.

ఊ. ధనం సంపాదించాలి, అయితే అందులో కొంత దానం కూడా చేయాలి.

## ప్రాజెక్టుపని

మీకు బాగా నచ్చిన శతకాల్లోని ఏవైనా 5 పద్యాలను సేకరించి. భావాలు రాయండి. నివేదిక రాసి చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా ?

| | |
|---|---|
| ★ శతక పద్యాల గొప్పదనం గురించి చెప్పగలను. | అవును / కాదు |
| ★ అపరిచిత పద్యాన్ని చదివి తప్పొప్పులను గుర్తించగలను. | అవును / కాదు |
| ★ శతక కవుల వల్ల సమాజానికి కలిగే మేలు గురించి రాయగలను. | అవును / కాదు |
| ★ శతక పద్యాల్లోని భావాల ఆధారంగా మనం చేయగూడనివి, చేయవలసినవి పట్టిక రూపంలో తయారుచేసి ప్రదర్శించగలను. | అవును / కాదు |

**సూక్తి**

పాతదంతా బంగారం కాదు.
కొత్తదంతా ఇత్తడీ కాదు.
తెలివైనవాడు
మంచిని ఎక్కడినుండైనా స్వీకరిస్తాడు.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 6. పోతన బాల్యం

డా॥ వానమామలై వరదాచార్యులు

బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



## ప్రశ్నలు

1. బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.
2. వాటిలో మీరు ఆడేవేవి? ఆడనివేవి?
3. మీకు ఏ ఆట అంటే ఇష్టం? ఆ ఆటను ఎట్లా ఆడుతారో చెప్పండి.

## పాఠం ఉద్దేశం

తిప్పన, పోతన ఇద్దరూ అన్నదమ్ములు. చిన్నప్పటినుంచి వారిద్దరూ ఒకరిని విడిచి మరొకరు ఉండలేనంత ప్రేమతో మెలిగేవారు. వారిద్దరిమధ్య ప్రేమ ఎట్లా ఉండేది? వారి బాల్యమెట్లాగడిచింది? మొదలైన విషయాలు ప్రస్తుత పాఠ్యభాగంలో చూడవచ్చు. పిల్లల అభిరుచులను, ఆసక్తులను తెలియజెప్పడం ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'కావ్య' ప్రక్రియకు చెందినది. కావ్యం అనగా వర్ణనతో కూడినది అని అర్థం. మహాకవి పోతన జీవితం ఆధారంగా డా॥వానమామలై వరదాచార్యులు రచించిన 'పోతన చరిత్రము' అనే మహాకావ్యంలోని ప్రథమాశ్వాసం నుండి తీసుకోబడింది.

## కవి పరిచయం



16.08.1912

30.10.1984

20వ శతాబ్దపు మహాకవుల్లో ప్రముఖుడు డా॥ వానమామలై వరదాచార్యులు. ఈయన వరంగల్ అర్బన్ జిల్లాలోని మడికొండ గ్రామంలో జన్మించాడు. నేటి మంచిర్యాల జిల్లా చెన్నూరులో స్థిరనివాసం ఏర్పరుచుకున్నాడు. అభినవపోతన, అభినవకాళిదాసు, మధురకవి, కవిచక్రవర్తి మొదలైన బిరుదులు పొందిన ఈయన సంస్కృతం, తెలుగు భాషల్లో చక్కని పాండిత్యం కలవాడు. పోతన చరిత్రము, మణిమాల, సూక్తివైజయంతి, జయధ్వజం, వ్యాసవాణి, కూలిపోయేకొమ్మ, రైతుబిడ్డ (బుర్రకథల సంపుటి) మొదలైన గ్రంథాలు రచించాడు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం, వారణాసి వారి విద్యావాచస్పతి మొదలైన పురస్కారాలు అందుకున్నాడు.

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మలు చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.

## ప్రవేశిక

అన్నదమ్ములు కలిసిమెలిసి ఉంటే రామలక్ష్మణులతోటి పోలుస్తారు. తిప్పన, పోతనలను కూడా రామలక్ష్మణులని అనేవాళ్ళు. వీళ్ళలో పోతనకు ఆటలంటే చాలా ఇష్టం. బాల్యంలో ఆ అన్నదమ్ములిద్దరినీ రామలక్ష్మణులని ఎందుకనేవాళ్ళో పోతన ఏయే ఆటలు ఆడేవాడో అతణ్ణి చూసినవాళ్ళు ఏమనుకునేవాళ్ళో వానమామలై వరదాచార్యులు రాసిన ఈ పద్యాలను చదివి తెలుసుకొండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# I

కం. తిప్పన సౌభ్రాత్రమ్మున
న పూరిఁ గల చిన్న పెద్ద లందరికిఁ గడున్
మెప్పనుజునకన్న యనన్
గొప్పగుఁ దమ్ముఁ డన నన్నకున్ బ్రాణంబౌ. 1

సీ. తన కెవ్వ రేదేని తినుబండ మిడిరేని
యనుజుని కిడక తిప్పన తినండు
అనుజన్ము నెవ్వ రేమనిన తా నడ్డమ్ము
వచ్చు మై నీఁగను వ్రాలనీఁడు.
గడియసేపింటఁ దమ్ముఁడు గానరాకున్న
వెదకుఁ గన్పడుదాఁక వెతనుజెందుఁ
తన ప్రాణమున కెంతయును గూర్చు వస్తువే
నవరజుం డడిగినయంత నొసఁగు.

తే. భోజన మొనర్చు తఱి నిద్రబోవు వేళ
లందును యవీయసుఁడు తన యండ నుండ
వలెను దగవులాటననేమొ తెలియ రనఘ
గుణులు సోదరుల్ రామలక్ష్మణులు మణులు. 2

★కం. తిప్పన చదివెడు పద్యముఁ
జప్పున నొకసారి వినిన సరి పోతన తా
విప్పక పొత్తము నొప్పం
జెప్పును నద్దాని నేమి చెప్పుట తెలివిన్. 3

## ఆలోచించండి - చెప్పండి

★ 'తమ్మునిమీద ఈగను వాలనీయడు' అంటే మీకేమర్థమయింది?
★ అన్న తన తినుబండారాలు తమ్మునికి ఇచ్చాడు. ఇట్లా తమ్ముని కోసం అన్న ఇంకా ఏమేమి చేయవచ్చు?
★ 'తిప్పన పోతన' లకు తగువులాట అంటే ఏమిటో తెలియదట. మరి మీ ఇంట్లో మీరు మీ అన్నదమ్ముళ్ళతోటి లేదా అక్కచెల్లెళ్ళతోటి ఎట్లా ఉంటారు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## II



ఆ.	దూఁకు లెగురు లందుఁ దొండు మెండుగఁబడి
సరకుఁగొనఁడు లేచి యుఱుకు నపుడె
యరరె! భూమి వ్రక్కలయ్యె నంౘ్రా యుక్కు
బాలు పాటుగాంచి వ్రక్కవారు. 4

★ ఉ. ఆటల మేటి విద్దియల యందున వానికి వాఁడె సాటి కొ
ట్లాటను బాలు రంద ఱొకటైన నెదిర్చెడి ధాటి, తీయగా
బాటలు పాడుటందుఁ బికవాణికి వానికిఁ బోటి యెందు మో
మోటముఁ గొంకుజంకులను బొత్తుగ వీడి చరించు నాతఁడున్. 5

చ.	గురినిడి కొట్టెనేని యొక గోలియుఁ దప్పదు కచ్చుగట్టి బొం
గరమును వేయ వ్రేటు కొక కాయ పటుక్కను, బందెమూని తా
నుఱికిన లేడిపిల్లవలె నొక్కని యయ్యకుఁ జిక్కడద్దిరా!
చిఱుతఁ డసాధ్యుఁడంచు నెదఁ జే యిడి విస్మయమంద నందఱున్. 6

### ఆలోచించండి - చెప్పండి

★ పోతనను 'ఉక్కు బాలుడు' అని కవి ఎందుకు అనవలసివచ్చింది?

★ పాడటంలో పోతనను కోకిలతో పోల్చాడు కదా! ఇంకా వేటిని వేటితో పోల్చవచ్చు? (ఉదా : నడకను, మాటను, కళ్ళను, మనస్సును, ముఖాన్ని, చేష్టలను)

★ 'వీడు అసాధ్యుడు!' అని ఎవరినైనా, ఏయే సందర్భాల్లో అంటారు?





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# III

ఆ॥వె॥ కోఁతివోలెఁ జెట్ల కొనఁగొమ్మ లెగఁబ్రాకుఁ
బక్షివోలెఁ గ్రిందఁబడఁగ దూఁకుఁ
గాలు భూమిపైన గడియైన నాఁగదు
పాదరసము గలదొ పాదయుగళి ! 7


కం. గుడికిఁ జను జననిఁ గని వెం
బడిఁబడి చను జదువుకొనెడి బడి విడియైనన్
బడి పడి జేజే లిడు న
య్యెడ నెడమయుఁ గుడియు ననక నెంతయు భక్తిన్. 8

★తే॥గీ॥ సాధుసజ్జన దర్శనోత్సాహ గతియు
హరికథాపురాణ శ్రవణాభిరతియు
శంభుపద సరోజార్చ నాసక్తమతియుఁ
బెరుగసాగె వేఱొకప్రక్క బిడ్డ యెడద. 9

**ఆలోచించండి - చెప్పండి**

★ "దూకుతున్నాడ"న్నారు కదా! ఇవి కాక ఇంకా పిల్లలు ఏయే చేష్టలు చేస్తారో చెప్పండి?

★ 'పెరుగసాగె వేరొక ప్రక్క బిడ్డ యెడద' అంటే మీకేమి అర్థమయింది?







Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## తాత్పర్యాలు

1. తిప్పన, పోతనలు అన్నదమ్ములు. తిప్పనకు తమ్ముడంటే చాలా ప్రేమ. తిప్పన తన తమ్ముడైన పోతనమీద చూపే సోదరభావంతో ఊరిలో అందరికి ఆదర్శంగా నిలిచాడు. అన్న అంటే పోతనకూ గౌరవం. తమ్ముడంటే అన్నకు పంచప్రాణాలు. ఈ విధంగా ఒకరిపై ఒకరు ఎంతో ప్రేమను కలిగి ఉండేవారు.

2. తనకెవరైనా తినడానికి ఏదైనా ఇస్తే తమ్మునికి ఇవ్వకుండ తిప్పన తినడు. తమ్ముణ్ణి ఎవరైనా ఏమన్నా అంటే తాను అడ్డం వస్తాడు. తమ్ముడి మీద ఈగను కూడ వాలనీయడు. కొంచెంసేపు తమ్ముడు కనబడకపోతే వెతకడం మొదలుపెడ్తాడు. కనిపించిందాకా ఆందోళన పడుతూనే ఉంటాడు. తనకు ప్రాణంతో సమానమైన వస్తువైనా తమ్ముడు అడిగితే వెంటనే ఇచ్చి వేస్తాడు. తినేటప్పుడు నిద్రపోయేటప్పుడు కూడ తమ్ముడు తన పక్కనే ఉండాలి. కొట్లాటలంటే ఏమిటో వాళ్ళకు తెలియదు. ఆ అన్నదమ్ములిద్దరూ గొప్ప గుణాలు కలవారు. వారు మణులు, రామలక్ష్మణుల వంటివారు.

3. తిప్పన ఏదైన పద్యాన్ని చదువుతుంటె, పోతన దానిని ఒక్కసారి వినగానే అర్థంచేసుకొని దాంట్లోని సారాంశాన్ని వెంటనే చెప్పగలిగేవాడు. అంత గొప్ప తెలివిగలవాడు.

4. పోతన ఆటలాడుతు, దుంకుతు, ఎగురుతు ఉన్నప్పుడు కిందపడితే పట్టించుకోకుండా వెంటనే లేచి మళ్ళీ పరుగెత్తుతాడు. పక్కన ఉండే పిల్లలు అది చూసి 'అరెరే... ఈ ఉక్కులాంటి పిలగాడు పడితే భూమియే ముక్కలయిందే!' అని అంటారు.

5. ఆటల్లో ఆరితేరినవాడు. చదువులో అతనికి అతడే సాటి. కొట్లాటలలో పిల్లలందరూ ఒక్కటైనా ఎదిరించి నిలబడగల శక్తిమంతుడు. తియ్యగా పాటలు పాడటంలో కోకిలకు పోతనకు పోటీ. మొగమాటం, భయం, వెనకడుగు వేయడమంటూ ఎరుగడు.

6. గురిచూసి కొట్టాడంటే ఒక్క గోలీకూడా గురితప్పదు. పోటీపడి బొంగరాన్ని విసిరితే వేటువేటుకు ఇతరుల బొంగరాలు 'పటుక్కని' పగులవలసిందే. పందెం పెట్టుకొని పరుగెత్తాడంటే లేడిపిల్లవలె ఏ ఒక్కనికీ చిక్కడు. దాన్ని చూసి అదిరా! ఈ చిఱుతడు అసాధ్యుడు సుమా! అంటూ అందరు గుండెలమీద చేయి వేసుకొని ఆశ్చర్యపడుతుంటారు.

7. కోతివలె చెట్ల కొనకొమ్మలు ఎగబాకుతాడు. పక్షివలె కిందికి దుంకుతాడు. భూమి మీద కాలు క్షణమైన నిలువదు. ఆ కాళ్ళలో పాదరసం ఉన్నదో ఏమో? (పాదరసం నిలకడగా ఉండదు.)

8. అమ్మ గుడికి పోతుంటె, పోతన బడికి పోకుండ అమ్మవెంట గుడికి పోతాడు. గుడిలో మళ్ళీ మళ్ళీ నమస్కారాలు చేస్తాడు. అట్లా నమస్కారాలు చేసేటప్పుడు కుడి ఎడమలు కూడా చూసుకోడు. (తన పరిసరాలను పట్టించు కోకుండా దేవునిపైనే దృష్టిపెడుతాడని భావం.)

9. మరోవైపు పోతన మనసులో సాధుసజ్జనులను దర్శించాలనే ఉత్సాహం పెరుగసాగింది. హరికథలను, పురాణాలను వినాలనే కోరిక మొదలయ్యింది. శివుని పాదపద్మాలను పూజించాలనే ఆసక్తి పెరుగసాగింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి

## I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

ఈనాటి కాలంలో సోదరుల మధ్య ప్రేమ ఎట్లా ఉంటున్నదని మీరు అనుకుంటున్నారు? విశ్లేషించండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

1. 'ఈ చిన్నబాలుడు అసాధ్యుడు' అనే భావం వచ్చే పద్యపంక్తి ఏది? ఆ పద్యాన్ని దాని భావాన్ని రాయండి.

2. కింది పద్యం చదువండి. భావంలోని ఖాళీలు పూరించండి.

కందుకము వోలె సుజనుడు
గ్రిందం బడి మగుడ మీదికి న్నెగయుఁ జుమీ!
మందుఁడు మృత్పిండము వలె
గ్రిందంబడి యడఁగి యుండు గృపణత్వమునన్

**ఖాళీలు :**

అ. కింద పడ్డా పైకి లేచేవాడు .....................

ఆ. అపజయం పాలైనా తిరిగి ......................... సాధిస్తాడు.

ఇ. మందుడు అంటే ........................

ఈ. బంతితో పోల్చబడినవాడు .......................

ఉ. 'మట్టిముద్ద' అనే పదానికి పద్యంలో వాడబడిన పదం .....................

## III స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

అ. ఊళ్ళోని పెద్దలందరూ అన్నదమ్ములిద్దరినీ మెచ్చుకునేవారట. మీ చుట్టుపక్కలవారు నిన్ను మెచ్చుకునేటట్లుగా నీవు ఏం చేస్తావు?

ఆ. 'కాళ్ళలో పాదరసం' అంటే మీకు ఏమి అర్థమయింది?

ఇ. 'తిప్పన - పోతన' లను రామలక్ష్మణులతో ఎందుకు పోల్చారు?

ఈ. ఈ పాఠం రాసిన కవి గురించి సొంతమాటల్లో రాయండి?


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

పోతన బాల్యాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

1. పోతన తన బాల్యంలో ఆడుకొనే ఆటలు తెలుసుకున్నారు కదా! అట్లాగే మీరు ఆడుకొనే ఆటలు ఏవి? ఆటలు ఎందుకోసం ఆడాలో, వాటి ప్రాముఖ్యత ఏమిటో వివరిస్తూ వ్యాసం రాయండి.

(లేదా)

2. పోతన ఆడుకునేటప్పుడు చూసినవాళ్ళు "ఈ బాలుడు అసాధ్యుడు." అని అనుకునేవారుకదా! మరి ఇప్పుడు ఆడుకొనే పిల్లల్ని చూసి పెద్దవాళ్ళు ఏం మాట్లాడుకుంటారో ఊహించి సంభాషణలు రాయండి.

## V పదజాల వినియోగం

**1. కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు అదే అర్థం వచ్చే పదాలను పాఠంలో వెతికి రాయండి.**

ఉదా : భారతీయులు సోదరభావం కలిగి ఉంటారు. — సౌభ్రాత్రము

అ. లక్ష్మి పుస్తకాన్ని తెరిచి పాఠం చదివింది. ......................

ఆ. అర్జునుడు విలువిద్యయందు అధిపుడు. ......................

ఇ. బలరాముని సోదరుడు శ్రీకృష్ణుడు. ......................

ఈ. ప్రతిరోజు స్నానం చేసి శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. ......................

**2. కింది పట్టికలోని ప్రకృతి - వికృతి పదాలను జతపరుచండి.**

| | | | |
|---|---|---|---|
| అ. భోజనం | (        ) | క. | నిద్ర |
| ఆ. నిదుర | (        ) | ఖ. | పుస్తకం |
| ఇ. పొత్తం | (        ) | గ. | బోనం |

**3. కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

అ. అనుజుడు    ఆ. గొంకుజంకులు    ఇ. మేటి

ఈ. ఆసక్తి    ఉ. వెత    ఊ. అసాధ్యుడు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. కింది వాక్యాలను చదువండి. ప్రతి వాక్యంలోనూ ఒక పదానికి అదే అర్థం వచ్చే మరికొన్ని పదాలున్నాయి. వాటి కింద గీత గీయండి.

అ. అరుణాస్పదమనే పురంలో ప్రవరుడు నివసించేవాడు. ఆ పట్టణం చాలా అందమైనది. ఆ నగరంలో ఆకాశాన్ని తాకే మేడలున్నాయి.

ఆ. సకాలంలో వర్షాలు పడితే ధరణి పులకరిస్తుంది. అప్పుడు రైతు పుడమిని దున్ని విత్తనాలు చల్లుతాడు. దాంతో పచ్చని పంటలతోటి అవని శోభిస్తుంది.

ఇ. కార్తీక్ ఇంటిమీద కోతి కూర్చున్నది. ఆ కపి చేతిలో కొబ్బరి చిప్ప ఉన్నది. అది చూసి మరో వానరం ఉరికొచ్చింది.

ఈ. మా గ్రామంలోని గుడి చాలా పెద్దది. నేను ప్రతినిత్యం ఆ కోవెలకు పోతాను. ఆ దేవాలయంలో ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

## VI భాషను గురించి తెలుసుకుందాం

1. కింది పట్టికలోని పదాలను చదివి, పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగ పదాలను, ఏకవచన-బహువచనాలను, అవ్యయాలను గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| బాలుడు | పుట్ట | బాలురు | ఆమె | పర్వతం |
| ఆహా | సీత | అమ్మో | డబ్బా | ఆటలు |
| అతడు | శభాష్ | మహిళలు | పత్రిక | సుధాకర్ |
| రచయిత్రి | చెట్టు | చంద్రుడు | ఉంగరం | నటి |
| అట్లని | రచనలు | బలరాం | బల్ల | ఆకాశం |

అ. పుంలింగ పదాలు : ............... ............... ............... ...............

ఆ. స్త్రీలింగ పదాలు : ............... ............... ............... ...............

ఇ. నపుంసకలింగ పదాలు : ............... ............... ............... ...............

ఈ. ఏకవచనం : ............... ............... ............... ...............

ఉ. బహువచనం : ............... ............... ............... ...............

ఊ. అవ్యయం : ............... ............... ............... ...............



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. కింది వాటిని జతపరచండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అ. | నామవాచకం | (      ) | క. | చదివింది |
| ఆ. | సర్వనామం | (      ) | ఖ. | కాని |
| ఇ. | విశేషణం | (      ) | గ. | ఆమె |
| ఈ. | క్రియ | (      ) | ఘ. | ఎర్రని |
| ఉ. | అవ్యయం | (      ) | ఙ. | హైదరాబాదు |

**3. కింది ఖాళీలను పూరించండి.**

అ. నామవాచకానికి లేదా సర్వనామానికి ఉన్న గుణాన్ని తెలిపేది ............................

ఆ. నామవాచకానికి బదులుగా వాడేది .......................

ఇ. పనిని తెలిపే మాట ........................

ఈ. లింగవచనవిభక్తులు లేనిది ........................

ఉ. పేరును తెలిపే పదం ........................

**ప్రాజెక్టుపని**

మీ గ్రామంలో లేదా మీకు తెలిసిన కుటుంబంలో మంచిగా కలిసి ఉన్న అన్నదమ్ముల గురించి రాయండి. వారి గురించి మీకు ఏమనిపించిందో మీ అనుభూతుల్ని తెలుపుతూ నివేదిక రాయండి. ప్రదర్శించండి.

**నేనివి చేయగలనా ?**

| | |
|---|---|
| ★ సోదరుల మధ్య ప్రేమ తగ్గడానికి గల కారణాలను చెప్పగలను. | అవును / కాదు |
| ★ అపరిచిత పద్యాన్ని చదివి అర్థంచేసుకొని భావంలోని ఖాళీలను పూరించగలను. | అవును / కాదు |
| ★ పోతన బాల్యాన్ని గురించి సొంతమాటల్లో రాయగలను. | అవును / కాదు |
| ★ పాఠం ఆధారంగా వ్యాసం / సంభాషణను రాయగలను. | అవును / కాదు |

**సూక్తి**

గాలి ఎటు వీస్తుంటే అటు పుష్ప పరిమళం కూడా వ్యాపిస్తుంది. కానీ సత్పురుషుడు చేసిన సత్కార్యాలు గాలికే ఎదురుగా వెళ్ళి కీర్తిని వ్యాపింపచేస్తాయి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 7. ఉడుత సాయం

- గోన బుద్ధారెడ్డి

## బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



## ప్రశ్నలు

1. బొమ్మలో మీకు ఎవరెవరు కనిపిస్తున్నారు?
2. వారు ఏంచేస్తున్నారు?
3. వారు చేసే పనులవల్ల ఎవరికి మేలు జరుగుతుంది?
4. మీరు ఎవరికి, ఎప్పుడు, ఏ సందర్భంలో సహాయం చేశారు?

## పాఠం ఉద్దేశం

రావణుడు సీతను లంకకు ఎత్తుకొని పోయాడు. సీతను తిరిగి తీసుకొని వచ్చుటకు రావణునితో రాముడు యుద్ధం చేయాలనుకున్నాడు. అందుకోసం సముద్రంపై వారధిని నిర్మించుమని వానరసైన్యాన్ని ఆదేశించాడు. నలుడు నిర్మాణ కార్యక్రమంలో దిట్ట. అతనికి వానరులు రాళ్ళు, చెట్లు, గుట్టలను తెచ్చి ఇస్తున్నారు. ఆ సమయంలో ఒక ఉడుత ఎట్లా సాయం చేయబూనిందో ఈ పాఠంలో చదువుతాం. ద్విపదను పిల్లలకు పరిచయం చేయడం, ప్రాచీన సాహిత్యంపట్ల అభిరుచిని కల్పించడం, అడుగకుండనే ఇతరులకు శక్తిమేరకు సహాయం చేయాలనే ఆలోచన కల్పించడం ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'ద్విపద' ప్రక్రియకు చెందినది. ద్విపదలో రెండు పాదాలుంటాయి. ఇది పాడుకోవడానికి అనువుగా ఉంటుంది. ఈ పాఠం 'రంగనాథ రామాయణం' లోని 'యుద్ధకాండ' లోనిది.

## కవి పరిచయం



(13వ శతాబ్దం)

గోన బుద్ధారెడ్డి 13వ శతాబ్దివాడు. ఇతడు కాకతీయుల సామంతరాజు. వర్ధమాన పురం (ప్రస్తుతం నందివడ్డెమాన్, నాగర్‌కర్నూలు జిల్లా లోనిది) రాజధానిగా పాలించాడు. తన తండ్రిపేరిట 'రంగనాథ రామాయణం' యుద్ధకాండ వరకు ఇతడు రాయగా మిగిలిన భాగాన్ని ఇతని కుమారులు కాచ భూపతి, విఠలనాథుడు పూర్తిచేశారు. ఇది తెలుగులో తొలి రామాయణం. ఇందులోని శైలి సరళంగా, మధురంగా ఉంటుంది.

## విద్యార్థులకు సూచనలు

- ★ పాఠంలోని బొమ్మను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
- ★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
- ★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
- ★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు – అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.

## ప్రవేశిక

**పరస్పర సహాయసహకారాలు మనుషులకైనా, జంతువులకైనా అవసరం. అయితే సమాజంలో మూడురకాల వారుంటారు. మొదటిరకం వారు అధములు. వీరు ఎవరైనా సహాయం చేయుమని కోరినా చేయరు. రెండవరకం వారు మధ్యములు. వీరు ఎవరైనా సహాయం చేయుమని కోరితేనే సహాయం చేస్తారు. మూడవరకం వారు ఉత్తములు. వీరు ఇతరుల అవసరాలను గుర్తించి తమకు తాముగా సహాయం చేస్తారు. ఉత్తమ లక్షణం గలిగిన ఉడుత గురించి ఈ పాఠంలో చదువుకుందాం.**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# I


నలు చేతిc కొసగc నా నలుc డవి పుచ్చి
తలకొని కట్ట నా తరి యొక్క యుడుత
గొబ్బున సేతువు గొనసాగవలయు
నిబ్బలియులకుc దోడేసి గావింతు
ననుచు శ్రీరాముని యడుగుc దామరలు
మనమునc జేర్చి యమ్మనుజేశు నెదుర
నచ్చుపు భక్తితో నట వార్ధి మునిcగి
వచ్చి తా నిసుకలో వడిc బొరలాడి

**ఆలోచించండి - చెప్పండి**

- ★ 'నిర్మల భక్తి' అంటే ఏమిటి?
- ★ 'అడుగు దామరలు మనమున జేర్చి' అంటే నీకేమి అర్థమైంది?
- ★ ఉడుత నీళ్ళలో మునిగి ఇసుకలో పొర్లాడి వేగంగా వచ్చి కట్టపై రాలుస్తున్నదికదా! అట్లా ఎందుకు చేయాలని అనుకున్నది?

తడయక చనుదెంచి తన మేని యిసుక
వడిగట్టపై రాల్చి వనధిలో మునిcగి
తేలి గట్టున కేగి తిరుగంగc బొరలి
వాలిన భక్తితో వచ్చి విదుల్చె

నివ్విధంబున నుండ నినకులాధిపుcడు
దవ్వులc బొడగాంచి తమ్మునిc జూచి
పొందుగా లక్ష్మణ పొర్లదే చూడు
ముందఱ నొక తరుమూషకం బెలమి





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## II

నామీఁద భక్తి యున్నతగతి బూనిఁ
తా మేను జలముల దడపి గట్టునకు
జని వేగ నిసుకపైఁ జల్లాడి తిరుగఁ
జనుదెంచి కొండల సందున రాల్చి
కరమొప్పుచున్నది కపికులాధీశు
లురుశక్తి దరు గిరు లొగి దెచ్చుచోట
దా నెంత యని మదిదలపక ప్రేమ
బూని సహాయమై పొదలుచున్నదియు
కనుగొంటివే యన గమలాప్త వంశ!
కనుగొంటి భవ దంఘ్రికమల యుగ్మమును





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నెవ్వడు మదినిల్పి యెసగుఁ దృణంబు
నవ్వేల్పు గిరిబోలు ననిన గాకున్నె
కావున భక్తియ కారణం బనఘ
ననవుడు ముదమంది నలినాప్తసుతుని
గనుగొని మఱి దాని గనుగొను వేడ్క
బెనగొనుచున్నది ప్రేమ నిచ్చటికి
దెమ్మన్న వేగంబె దెచ్చి సుగ్రీవు
దమ్మహాత్ముని చేతి కందియిచ్చుటయు
బలుదెఱంగుల జాల బ్రస్తుతిజేసి
కలిత దక్షిణకరాగ్రమున దువ్వుటయు
నల యుడుతకు వెన్క నమరెఁ ద్రిరేఖ
చులుకనై చూడ్కుల సుఖకరంబుగను

**ఆలోచించండి - చెప్పండి**

★ రామలక్ష్మణుల సంభాషణ ద్వారా మీరు ఏమి గ్రహించారు?

★ 'ఉడుతాభక్తి' అంటే ఏమిటి?

## తాత్పర్యం

సముద్రంపై వానరులు వారధి నిర్మిస్తున్న సమయంలో వానరభల్లూకాలు నలుని చేతికి రాళ్ళూ, రప్పలూ, కొండలూ తెచ్చి ఇస్తుండగా నలుడు వాటిని తీసుకొని సేతువు నిర్మాణం చేస్తున్నాడు. ఆ సమయంలో ఒక ఉడుత "తొందరగా సేతువు నిర్మాణం జరగాలి. అందుకోసం ఈ వీరులకు చేయూతనిస్తాను" అంటూ శ్రీరాముని పాదపద్మాలను మనసులో నిల్పుకొన్నది. అతని ఎదురుగా నిర్మలభక్తితో సముద్రంలో మునిగి వచ్చి యిసుకలో పొర్లి వెంటనే కట్టపైకి వచ్చి, తన ఒంటికి అంటిన యిసుకను రాలుస్తున్నది. మళ్ళీ సముద్రంలో మునిగి యిసుక నంటించుకొని వారధిపై విదిలిస్తూ ఉన్నది. భక్తితో ఉడుత చేస్తున్న చిన్న సాయాన్ని శ్రీరాముడు చూసి, లక్ష్మణుని పిలిచి "నాపై భక్తితో ఉడుత సముద్రజలాల్లో తడిసి యిసుకనంటించుకొని రాళ్ళమధ్య విదిలిస్తున్నది. బలవంతులైన వానరులు కొండలను, వృక్షాలను తెచ్చి వేస్తుంటే తానెంత? తన శక్తి యెంత? అని అనుకోకుండ ప్రేమతో సహాయం చేస్తున్నది. చూశావా?" అని అన్నాడు. అది విన్న లక్ష్మణుడు "నీ పాదాలను మనసులో నిలిపి, భక్తితో గడ్డిపోచంత (కొంచెం) పని చేసినా అది కొండతో సమానం (గొప్పది). భక్తే ప్రధానం కదా!" అన్నాడు. శ్రీరాముడు సంతోషించి సుగ్రీవునితో ఉడుతను తన దగ్గరికి తీసుకొని రమ్మన్నాడు. సుగ్రీవుడు ఉడుతను తెచ్చి రామునికి ఇచ్చాడు. శ్రీరాముడు ఉడుతను పలువిధాల పొగడి తన కుడిచేత దాని వీపుపై దువ్వాడు. ఉడుత వీపుపై మూడురేఖలు చూడడానికి అందంగా ఆనందకరంగా ఏర్పడ్డాయి.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I వినడం, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. పాఠాన్ని (ద్విపదను) రాగ, భావయుక్తంగా పాడండి.
2. మీరు ఎవరికైనా సాయం చేశారా? అప్పుడు వారు ఏవిధంగా స్పందించారు?

### II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

**1. కింది అర్థం గల పద్యపాదాలు మీ పాఠంలోని పద్యాలలో ఎక్కడ ఉన్నాయో గుర్తించి ఆ పాదాలు రాయండి.**

అ. త్వరగా సేతువు నిర్మాణం కావాలి.

ఆ. తన ఒంటికంటిన యిసుకను రాలుస్తున్నది.

ఇ. పలు విధాల పొగడి.

ఈ. భక్తితో గడ్డిపోచంత పనిచేసినా అది కొండతో సమానం.

**2. కింది పద్యాన్ని చదివి సరైన జవాబును గుర్తించండి.**

ఉపకారికి నుపకారము
విపరీతము కాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక చేయువాడె నేర్పరి సుమతీ!

అ. అపకారి ( )

క) కీడు చేసేవాడు ఖ) మేలు చేసేవాడు

గ) సాహసం చేసేవాడు ఘ) ఏదీకాదు

ఆ. పద్యం ఎవరి గురించి తెలియపరుస్తున్నది? ( )

క) ఉపకారి ఖ) మమకారి

గ) అపకారి ఘ) నేర్పరి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇ. గొప్ప విషయం ( )

క) అపకారికి ఉపకారం చేయడం ఖ) ఉపకారికి ఉపకారం చేయడం

గ) అపకారికి అపకారం చేయడం ఘ) ఏదీకాదు

ఈ. పద్యంలో 'తప్పు' అనే అర్థం వచ్చే పదం ( )

క) ఎన్నక ఖ) నెపము

గ) విపరీతము ఘ) నేర్పరి

ఉ. పద్యమకుటం ( )

క) సుమతీ ఖ) కుమతీ

గ) మందమతి ఘ) ఏదీకాదు

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. తొందరగా సేతువు నిర్మాణం కొనసాగాలని ఉడుత అనుకోవడంలో గల ఉద్దేశం ఏమిటి?

ఆ. 'భక్తితో చేసే చిన్నపనైనా పెద్ద ఫలితాన్ని ఇస్తుంది.' సమర్థిస్తూ రాయండి.

ఇ. రాముడు ఉడుత చేసిన సహాయాన్ని మెచ్చుకొని వీపును దువ్వాడు. అట్లాగే మీరు చేసిన సహాయాన్ని ఇతరులు మెచ్చుకొన్న సంఘటన గురించి రాయండి.

ఈ. ఈ పాఠం ఆధారంగా గోన బుద్ధారెడ్డి కథ చెప్పిన విధానం ఎట్లా ఉన్నది?

**2. కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

'ఉడుత సాయం' పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

1. ఈ పాఠాన్ని గేయరూపంలో రాయండి.

(లేదా)

2. పక్కపేజీలోని బొమ్మను చూసి సంభాషణలు రాయండి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



## V పదజాల వినియోగం

**1. ఈ కింది వాక్యాలు చదువండి. ప్రతి వాక్యంలోను ఒక పదానికి అదే అర్థం వచ్చే మరో రెండు పదాలు ఉన్నాయి. ఆ పదాలకింద గీత గీయండి.**

అ. హిమాలయపర్వతాల్లోని ఎవరెస్టు శిఖరాన్ని పూర్ణ, ఆనంద్‌లు ఎక్కి, ఆ అద్రిపై భారత జాతీయపతాకం ఎగురవేసి, కొండంత కీర్తిని పొందారు.

ఆ. రామాపురానికి, రంగాపురానికి మధ్యన వంతెన కట్టడంవల్ల రెండు గ్రామాల ప్రజలు ఆ వారధి మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఆ సేతువు పుణ్యంకొద్ది ఆ గ్రామాల మధ్య దూరం చాలా తగ్గింది.

ఇ. ప్రజాధనం పచ్చికలా మేసినవాణ్ణి గడ్డిపోచలా భావించి, వాడికి తృణమే తిండిగా పెట్టాలి.

ఈ. సముద్రంలో ముత్యాలు దొరుకుతాయి. అదే వార్ధిలో జలచరాలు ఎక్కువగా ఉంటాయి. ఆ వనధినీటి నుండే ఉప్పు లభిస్తుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

2. కింది వాక్యాలలోని ప్రకృతి - వికృతులను గుర్తించి రాయండి.

ఉదా॥ హనుమంతుడు రాముణ్ణి భక్తితో కొలిచాడు. ఆ బత్తి ఎన్నటికీ తరగదు. భక్తి - బత్తి

అ. మనుషులు దవ్వుగా ఉన్నా మమతలు దూరం కాకూడదు.

__________ __________

ఆ. స్వచ్ఛభారత్ కార్యక్రమానికి నావంతు సహాయం చేస్తున్నాను, మీరూ నాలాగే సాయం చెయ్యండి.

__________ __________

ఇ. వానరుల శక్తితో పోలిస్తే ఉడుత శక్తి కొంచెమే అయినా ఆ కొంచెం సత్తువతోనే అది వారధి కట్టడంలో సాయం చేసింది.

__________ __________

## VI భాషను గురించి తెలుసుకుందాం

1. ఖాళీలను సరైన భాషాభాగాలతో పూరించి అవి ఏ భాషాభాగాలో రాయండి.

అ) రవి పుస్తకం తెరిచి పాఠం .............................. (        )

ఆ) రాముడు .................... తో కలిసి అరణ్యానికి పోయాడు. (        )

ఇ) కిరణ్ పరుగుపందెంలో పాల్గొన్నాడు. ............... చాలా వేగంగా పరుగెత్తి మొదటి స్థానంలో నిలిచాడు. (        )

ఈ) ..................... ! అంతపని జరిగిందా? (        )

ఉ) పండుగరోజు విమల ......................... బట్టలు కట్టుకున్నది. (        )

2. కింది వాక్యాల్లో విభక్తి ప్రత్యయాలను గుర్తించి వాటికింద గీతలు గీయండి. అవి ఏ విభక్తులో బ్రాకెట్లలో రాయండి.

అ) మౌనిక మల్లెపూలను ధరించింది. (        )

ఆ) రాజేందర్ అడవికి వెళ్ళి ఉసిరికాయలు తెచ్చాడు. (        )

ఇ) చిన్నపిల్లలు పెద్దలతో గౌరవంగా మెలగాలి. (        )

ఈ) కీర్తన ఇంజనీరింగ్ చదువడంకోసం బాసర వెళ్ళింది. (        )

ఉ) సహాయం చేయడంవల్ల రహీమ్ కష్టాల్లోంచి గట్టెక్కాడు. (        )



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3. **కింది పేరాలో ఉన్న విభక్తి ప్రత్యయాలను, భాషాభాగాలను గుర్తించి పట్టికలో రాయండి.**

పూర్వం ఉజ్జయినీ నగరమందు విక్రమార్కుడనే రాజు ఉండేవాడు. అతడు ప్రజలను కన్నబిడ్డలవలె పరిపాలించేవాడు. ఒకసారి ఆయన దేశసంచారం కొరకు బయలుదేరి అనేక ప్రాంతాలు తిరుగుతూ, కాశీపట్టణం చేరుకున్నాడు. అక్కడ పవిత్రమైన గంగానదిలో స్నానంచేసి, అక్కడి గుడిలో దేవతలను పూజించి, గుడినుంచి బయటకు వస్తుండగా చెవులకు ఇంపైన సంగీతం వినబడింది. ఆ మధురమైన సంగీతం వినవచ్చేవైపు నడిచాడు. అక్కడ ఒక తోటలో ఒక స్త్రీ, స్నేహితురాళ్ళతో కలిసి వీణను వాయిస్తూ పాట పాడుతున్నది. ఆ పాటను వింటూ రాజు చాలా ఆనందపడి ఆ స్త్రీకి రత్నాల హారాన్ని బహుమానంగా ఇచ్చారు.

| ప్రత్యయము | విభక్తి పేరు | భాషాభాగ పదం | భాషాభాగం పేరు |
|---|---|---|---|
| | | | |

## ప్రాజెక్టుపని

రామాయణంలో పాత్రల పేర్లు తెలుసుకొని రాయండి. నివేదిక రాసి ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా ?

- ★ పాఠాన్ని రాగ, భావయుక్తంగా పాడగలను. — అవును / కాదు
- ★ అపరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించగలను. — అవును / కాదు
- ★ పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. — అవును / కాదు
- ★ ఇతరుల అవసరానికి సహాయం చేయడంలో గల తృప్తిని వివరిస్తూ వ్యాసం/గేయం రాయగలను. — అవును / కాదు

**సూక్తి**

**యాంతి న్యాయ ప్రవృత్తస్య తిర్యంచోపి మహాత్మనః ।**

**భావం : న్యాయమార్గంలో నడిచే మహానుభావునికి పశు పక్ష్యాదులు కూడా సహాయపడుతాయి.**




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 8. చెరువు

బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



### ప్రశ్నలు

1. పై బొమ్మలో మీకు ఏమేమి కనిపిస్తున్నాయి?
2. ప్రజలకు చెరువుల అవసరం ఏమిటి?
3. ప్రస్తుతం చెరువుల పరిస్థితి ఎట్లా ఉన్నది?
4. చెరువు గురించి మీకు తెలిసిన విషయాలు చెప్పండి.

### పాఠం ఉద్దేశం

తెలంగాణ ప్రాంతంలో దాదాపు ప్రతి ఊరి లోను చెరువులున్నాయి. అవి ప్రజావసరాలకు, సంస్కృతీ సంప్రదాయాలకు నిలయాలు. పశుపక్షి మృగ కీటకాలకు ఆవాసాలు. వృత్తులకు ఉనికిపట్టు. అటువంటి చెరువులను మనం సంరక్షించుకొంటే అవి మనను సంరక్షిస్తాయని తెల్పడము, తెలుగు భాషా సౌందర్యాన్ని పెంపొందించే జాతీయాలు, సామెతల గురించి తెలుపడం ఈ పాఠం ఉద్దేశం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం స్వగతం ప్రక్రియకు చెందినది. అంటే ఎవరికి వారే తమకు సంబంధించిన విషయాలను తమలో తాము అనుకోవడం, ఎదుటివారికి తెలిసేటట్లుగా చెప్పుకోవడం స్వగతం. ఇది ఉత్తమపురుష కథనంలో ఉంటుంది.

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.

## ప్రవేశిక

**నేను ఊరి సౌందర్యానికి తొలిమెట్టును. వ్యవసాయానికి ప్రధాన వనరును. బతుకమ్మలను సాగనంపేవేళ ఊరికి బతుకునిమ్మని నాలో చేర్చుకుంటాను. "మళ్ళీరా! వినాయకా!" అని జనం నాచెంతకు వినాయకులను పంపిస్తారు. పిల్లలకు వేసవిలో నేనే ఆటవిడుపును. పశుపక్ష్యాదులకు నీటినిచ్చే కేంద్రాన్ని. ఇంతకూ నేనెవరో చెప్పలేదుకదా! పల్లెటూరి కల్పవల్లిగా పేరొందిన చెరువును. నా హృదయాంతరంగ భావాన్ని చెబుతా వినండి...**

# I

తెల తెల వారుతున్నది..... సూర్యుడు బంగారు ముద్దలా లేచి వస్తున్నడు. వీచే చల్లగాలి కన్నతల్లి స్పర్శమాదిరి హాయిగ ఉన్నది. పక్షుల కిలకిలలు మంగళవాద్యంలాగ మారుమ్రోగుతున్నయి. ఆహారం కొరకు రెక్కబలం చూపుతూ ఆకాశంలో దూసుకువెళ్ళే పక్షులు బద్దకానికి స్వస్తి పలుకమంటున్నయి. పశువులు సమైక్యతను చాటుతూ నావైపుగా బిరబిర అంగలు వేస్తున్నయి. రైతులు నన్ను పలకరించుకుంట తమ పొలాలకు వెళుతున్నరు. ఇంతకు నేనెవరిని అనుకుంటున్నరా? మీరనుకుంటున్నది నిజమే!

నేను చెరువును. సమాజానికి కల్పతరువును. అన్ని వృత్తులూ కొనసాగడానికి ఆధారాన్ని. ఉత్పాదక శక్తులకు ఊతాన్ని. వ్యవసాయానికి ప్రధానమైన వనరును. ఆబాలవృద్ధులను అలరించే పర్యాటక కేంద్రాన్ని. వినోదాన్ని పంచే వేదికను. సంస్కృతిని ప్రతిబింబించే అద్దాన్ని. కళలకు ప్రేరణను. సామెతలు, జాతీయాలు, పాటలకు జన్మస్థలాన్ని. పరోపకారభావాన్ని చాటే పవిత్ర గ్రంథాన్ని. మనుషులనేకాదు, పశుపక్ష్యాదులను కూడా సమాదరించే సమతాకేంద్రాన్ని. సమాజంతో అల్లుకుపోయిన విడదీయరాని బంధాన్ని.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


నా గురించి కొన్ని విషయాలను మీకు చెప్పాలనుకుంటున్న. పొద్దుపొద్దున్నే ఈ పోరేమిటి? అనుకోకండి. ఇప్పుడైతేనే మనసు ప్రశాంతంగ ఉంటది. మనసు బాగున్నప్పుడే నాలుగు మాటలు చెవికెక్కుతయి.

ఊరికి ఊపిరి పోయాలంటే ముందు నాకు ముగ్గువోయాలె. నాకట్ట గట్టివద్దంకనే ఇండ్లగోడలు పైకి లేస్తయి. "నీరేప్రాణాధారం" మన్నడు ఒక కవి. అన్నిటికీ నీరు కావలసిందే కదా! 'నిలువ నీడకై తరువు, నిలువ నీటికై చెరువు' ఉండవల్సిందే. నీరులేక ఊరు ఎట్లబతుకుతది? మనుషులకే కాదు పశుపక్ష్యాదులకు తాగునీరు, పంటపొలాలకు సాగునీరు అందించేది నేనే. వ్యవసాయ బావులేకాదు ఊరిలోని మంచినీళ్ళ బావులు కూడా కళకళలాడేది నావల్లే. భూగర్భజలానికి నేను శ్రీరామరక్ష. నేనుంటే వండిన కుండున్నట్లే.

నాలుగు ముద్దలు కడుపులోకి దిగాలంటే వ్యవసాయం చేయాల్సిందే. ఆ వ్యవసాయానికి ఆధారకేంద్రాన్ని. నేను నిండితే అందరికి చేతినిండా పనే. మత్స్యకారులు నా చేపలతో వ్యాపారం చేసుకోగలుగుతున్నరు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఎందరో నన్నాశ్రయించి హాయిగా బతుకుతున్నరు. ఒకరకంగా చెప్పాలంటే నేను ఉత్పాదక ప్రేరణాశక్తిని. 'పరోపకారార్థమిదం శరీరమ్' - అన్న సూక్తికి ప్రత్యక్ష ఉదాహరణను. నేను లేని పల్లెను ఊహించుకోవడమే కష్టం.

నా నీరే కాదు. నా మట్టి కూడా మీకెంతో ఉపయోగపడుతది. నా ఒండ్రుమట్టి ఎంతో సారవంతమైనది. అది సహజమైన ఎరువు. అందుకే దీనిని బండ్లమీద ఎక్కించి రైతులు సగౌరవంగా పొలాలకు తోలుకుంటరు. నాలోని ఔషధగుణాలు ఆయుర్వేదవైద్యులకెరుక. నా ఒండ్రుమట్టి చికిత్సతో తీవ్రజ్వరాలు కూడా మటుమాయమైతయి.

సంస్కృతితో ముడివడ్డ జీవితం నాది. బతుకమ్మ పండుగకు నావైభోగం ఇంతంతనరానిది. అమ్మలక్కలందరూ బతుకమ్మలతో నాదగ్గరికే వస్తరు తల్లిగారింటికి వచ్చినట్లు. తంగేడు, గునుగు, గుమ్మడి పూలతోటి సింగారించిన ఈ పూలవల్ల నీటికాలుష్యం దూరమైతది. మన సంప్రదాయాల వెనుక ఎన్నో శాస్త్రీయ రహస్యాలున్నయి. బతుకమ్మను నానీటిలోనే వదులుతరు. అలల ఉయ్యాలపై బతుకమ్మ సాగిపోతుంటే చూడముచ్చటగ ఉంటది. వినాయక చవితి సందర్భంగా గణపతిమూర్తులు నా ఒడికే చేరుతయి. నా మీద మీకు ఎంత ప్రేమో. నాకు ఎట్లాంటి నష్టం కలుగవద్దని మీరు కట్టమైసమ్మను ప్రతిష్ఠించి పూజిస్తరు. వానలు పడకుంటే నాకట్ట మీద 'విరాటపర్వం' చెప్పిస్తరు.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కవులు, కళాకారులకు నేనంటే ఎంత ఇష్టమో! కవులు నాపై ఎన్నో పాటలు, పద్యాలు, కథలు రాశారు. వారు రాసిన పాటలను గాయకులు పాడుతుంటే ప్రజల్లో ఎంత చైతన్యం! ఒక్కొక్కసారి అవి విని ముక్కున వేలేసుకుంట. ఎందరో చిత్రకారులు నాదృశ్యాలను చిత్రించి భేషనిపించుకున్నరు. భజనబృందాలు, కోలాటాల గుంపులు, బతుకమ్మలు, బొడ్డెమ్మలు ఆడే మహిళలు తమ ఆటపాటలతో నా ఆనందాన్ని ఇబ్బడిముబ్బడి చేస్తరు.

**ఆలోచించండి - చెప్పండి**


★ 'మనసు బాగున్నప్పుడే నాలుగు మాటలు చెవికెక్కుతాయి'. అనడంలో ఆంతర్యం ఏమిటి?

★ భూగర్భజలానికి నేను 'శ్రీరామరక్ష' అని చెరువు అనడాన్ని మీరెట్లా సమర్థిస్తారు?

## II

పిల్లలకు నేనొక ఆటస్థలాన్ని. అబ్బో! వీళ్ళను చూడండి. బోకెపెంకలను నానీటిపై విసురుతున్నరు. అవి కప్పల్లాగా దుంకుతూ పోతున్నయి. ఆ విసరడంలో ఎంత ఒడుపుందో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఎవరిలో ఏ నైపుణ్యముంటదో కదా! అవకాశం వస్తే తప్ప బయటపడదు. పిల్లలకైతే నా నీటిలో ఈతకొట్టాలని ఎంత ఆత్రమో! కొన్నిసార్లు అది బెడిసికొట్టి ప్రాణాలకే ముప్పుతెచ్చిన సంఘటనలు నాకింకా గుర్తున్నయి. 'అతి సర్వత్ర వర్జయేత్' అతి ఎప్పుడూ పనికిరాదు. మీదు మిక్కిలి నీటిదగ్గర, నిప్పుదగ్గర సాహసం చేయొద్దని పెద్దలు 'చెవినిల్లుగట్టుకొని' మరీ చెప్పారు.

నా అలుగు పారినపుడు ప్రజల కండ్లల్లో వెలుగును చూసితీరాల్సిందే. అక్కడ ఒక జాతర వాతావరణమే! ఉరకలు వేస్తూ దుంకి ముందుకు సాగే నా నీరు కార్యశీలియైన ఉత్సాహవంతుని లక్షణాన్ని చెప్పకనే చెపుతది. ఆ'రామసక్కని' దృశ్యాన్ని చూడడానికి రెండు కండ్లు చాలవు. చూసేవాళ్ళు కొందరైతే, నా నీళ్ళలో స్నానం చేసేవాళ్ళు మరికొందరు. అలుగుకట్టమీది నుండి అటు ఇటు నడుస్తూ తమ సాహసాన్ని ప్రదర్శించేవారు ఇంకొందరు. ఎక్కడో పట్టుదప్పి నీళ్ళలో జారిపడితే అక్కడి వాళ్ళంతా గొల్లున నవ్వుతరు. పడినవాళ్ళు నీళ్ళపాలే కాదు, నవ్వులపాలౌతరు కూడా.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సుందరంగా సుకుమారంగా విచ్చుకున్న తామరపూలు నా సిగలోపెట్టుకున్నట్లు లేవూ? వినాయకచవితి వచ్చిందంటే నా తామరలకు భలేగిరాకీ. వాటిని కోసుకుపోవడానికి జనం ఎగబడతరు. ఆ ప్రయత్నంలో కొన్నిసార్లు ప్రమాదాలకు కూడా గురవుతరు. విశేషమైన అభివృద్ధిని 'తామర తంపర'గా పేర్కొంటరు. నీళ్ళెంత ఎక్కువగా ఉంటే అంతగా తామర అభివృద్ధి చెందుతుంది. అందుకే "నీటికొలది తామర" అన్న సామెత ఏర్పడింది. వర్షాకాలం వచ్చిందంటే కప్పలు బెకబెకలతో నా రంగస్థలంపై సంగీత కచేరి చేస్తుంటయి. అంతవరకు అవి ఎక్కడుంటయో తెలియదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని

ఎప్పుడు సంపద కలిగిన
అప్పుడె బంధువులు వత్తురది యెట్లన్నన్
తెప్పలుగ చెరువునిండిన
కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ!

అనే జీవితసత్యాన్ని నాతో ముడిపెట్టి మరీ చెప్పిండు బద్దెన. నన్నాశ్రయించుకొని చేపలు తమ ఉనికిని భద్రపరచుకొంటయి. కొన్ని సార్లు చేపలవేటకై గాలంతో వచ్చినోళ్ళు గంటలతరబడి నాకట్టమీద కూచోవడం మీరు చూసే ఉంటరు. ఏ పని సాధించాలన్న, సహనం కావాలన్న గుట్టును నా గట్టున మీరు నేర్చుకోవాలె.

నేను ఎండకాలంలో సన్నబడుత. అప్పుడు చేపలకు, కప్పలకు చాలా ఇబ్బంది. అంతవరకు నా నిండైన నీటిలో అవి ఎక్కడ ఉన్నయో గుర్తుబట్టడమే కష్టం. కాని ఇప్పుడుమాత్రం తెలిసిపోతది. అందుకే అసలు రంగు బయటపడింది అని చెప్పే సందర్భంలో 'కప్పలు చేపలు బయట పడ్డయి'. అనే పదబంధాన్ని వాడుతరని మీకు తెలుసా! 'చెర్లో బర్లను తోలి కొమ్ములకు బ్యారం పెట్టినట్లు', 'గుండెచెరువైంది', 'గాలం వేయడం', 'గండి కొట్టడం' వంటివి నానుండే పుట్టుకొచ్చినయి.

నాకు ప్రాణప్రతిష్ఠ చేయడానికి ప్రజలెంత కష్టపడ్డరు? మనసున్నవారికి నా నీళ్ళు శ్రమజీవుల చెమటతీరుగ కనిపిస్తయి. నా నీళ్ళను తమ పొలాలకు పారించుకోవడానికి నిద్రకు కూడా దూరమైతరు రైతులు. నాకు గండిపడినప్పుడు కలిసికట్టుగ కష్టపడి నన్ను బాగుచేస్తరు. ఈ ఐకమత్యమే నేను కోరుకునేది. 'కలిసి ఉంటే కలదు సుఖం.' అన్నరు కదా! మన పెద్దలు.

పల్లెల్లోనే కాదు పట్నాల్లోనూ నా సేవలకు లోటేలేదు. ఉదయం సాయంత్రం ఎంతోమంది నా ఒడ్డుకే




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

విహారానికి వస్తరు. నా అలలను తాకి వచ్చే చల్లని గాలిస్పర్శకు మురిసి పోతుంటరు. కొందరు అక్కడక్కడ కూర్చొని పిచ్చాపాటి మాట్లాడుతూ సరదాగా కాలం గడుపుతరు. వీరి విహారానికి ఆహార సదుపాయాలను కలిగిస్తూ, చిరు వ్యాపారులు పొట్టపోసుకుంటరు. నామీద పడవలను నడుపుతూ జలవిహారంలోని ఆనందాన్ని వచ్చిన వారికి పంచుతరు. వచ్చిన వారికి ఆనందం. ఇచ్చిన వారికి ఆదాయం-ఉభయ తారకంగ ఉంటది.

**ఆలోచించండి - చెప్పండి**

- ★ 'రామసక్కని' దృశ్యం చెరువు దగ్గర ఏయే సందర్భాలలో కనిపిస్తుంది?
- ★ చెరువు నీటిని శ్రమజీవుల చెమటతో పోల్చడం జరిగింది. ఎందుకు?

## III

ఇవన్నీ ఎట్ల ఉన్నా ఈమధ్య నా పరిస్థితి ఏమి బాగలేదు. నా బతుకు చిత్తుబొత్తైంది. విశాలంగా, స్వచ్ఛంగా ఉన్న నన్నుజూసి కండ్లలో నిప్పులువోసుకుంటున్నరు. శానతనం జూపి నాపై దురాక్రమణలు జరిపేవాళ్ళు కొందరు. నన్ను కలుషితం చేసేవాళ్ళు ఇంకొందరు. 'అనిత్యాని శరీరాణి, అందరి సొమ్ము నాకే రానీ' అన్నట్లు స్వార్థంతో నా భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నరు. పూడిక సరిగా తీయడం లేదు. వెరసి 'గంగాళమంత ఉండే దాన్ని తాంబాళమంత' అయిన. నేను నిండితే మీ కడుపులు నిండుతయి. నేను ఎండితే మీకడుపులు ఎండుతయి. ఇదీ మన అనుబంధం. ఈ అనుబంధాన్ని మరచిపోయి నన్ను కలుషితం చేస్తున్నరు. పొలాల్లో వేసే రసాయనిక ఎరువుల ప్రభావం వర్షం ద్వారా నన్ను చేరుకొని ఇబ్బంది పెడుతున్నది. ఫ్యాక్టరీల రసాయనిక వ్యర్థపదార్థాలు నా నీటిని విషంగా మారుస్తున్నయి. ఈ నీటిని తాగిన పశుపక్ష్యాదులు ప్రాణాలు కోల్పోతుంటే నేను విలవిలలాడిపోతున్న. నా పరిసరాల్లో ఉండే ప్రజలు కూడా కలుషిత భూగర్భ జల ప్రభావంవల్ల రోగాల బారిన పడుతున్నరు. ప్లాస్టిక్ వంటి వ్యర్థపదార్థాలు నా స్వచ్ఛతను మరింత దిగజారుస్తున్నయి. నా పరిస్థితి 'నానాటికి తీసికట్టు నాగంబొట్లు' అన్నట్లున్నది.

వినాయక చవితి వచ్చిందంటే నాగుండె గుభేలుమంటది. ప్లాస్టర్ ఆఫ్‌ప్యారీస్‌తో రసాయనిక రంగులతో రూపొందించిన వినాయకమూర్తులను వందల సంఖ్యల్లో నాలో నిమజ్జనం చేస్తున్నరీజనం. ఇక నా పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటదో మీరే ఊహించండి. 'అల్లందిన్న కాకోలె' ఎంత మొత్తుకున్న ఎవరూ పట్టించుకుంటలేరు.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వెనుకటికి నా మట్టితో వినాయకులను చేసేవారు. దానివల్ల పర్యావరణానికి ప్రమాదం కలిగేది కాదు. కాని ఇప్పటి ఈ విపరీత ధోరణులు ప్రాణుల మనుగడకే సవాలు విసరుతున్నయి. బ్రతుకు దినదినగండంగా మారుతున్నది. నాగరికత వెర్రితలలు వేయగూడదు.

ఇవన్నీ చెపుతుంటే నాపై కన్నెర్ర చేస్తరెందుకు? 'చేసేవి లోపాలు – చెపితే కోపాలు' అన్నట్లున్నది మీ వ్యవహారం. కనీసం ఇప్పటికైనా జాగ్రత్తపడుతరని నా ఆశ. 'చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటే' ఏం లాభం. మళ్ళీ మళ్ళీ చెపుతున్న 'చెరువును పొమ్మనడమంటే కరువును రమ్మనడమే'.

తరతరాల చరిత్రకు నేను 'మౌన సాక్షిని'. నా విషయంలో రాజులు ఎంతో ఉదారంగా వ్యవహరించారు. నాపైన వారికి ప్రత్యేకశ్రద్ధ. కాకతీయులు నిర్మించిన రామప్ప చెరువు, పాకాల చెరువు, లక్నవరం చెరువు నేటికీ చెక్కుచెదరలేదు. అవి ఎంతో విశాలమైనవి. మంథనిలో 'శిల సముద్రం' అని చెరువుంది. వనపర్తి రాజులు ఏకంగా 'సప్తసముద్రాలు' అని పేరుపెట్టుకున్నరు చెరువులకు. పెద్దచెరువులను 'సముద్రం'గా పిలిచే సంప్రదాయం తెలంగాణలో ఉంది.

కాలమేదైనా, నాకేమైనా మీకొరకే జీవిస్తున్నా. వానకాలంలో నేను నిండి, పంటలు పండటానికి సహాయపడుతున్న. నా నీళ్ళనే కాదు మీకళ్ళకు, మనసుకు ఆనందాన్నీ పంచుతున్న. వెన్నెలకాలంలో ప్రకృతి అందాల ప్రదర్శనశాలపై మిమ్ములను పరవశింపజేస్తున్న. ఎండాకాలంలో మత్స్యకారుల ఆర్థికబలాన్ని పెంచుతున్న. ఇంతగా మీకు సహాయపడే నన్ను చిన్నచూపు చూడడం న్యాయమా? ఇప్పటికైనా మీకు సోయిరావాలె. నన్ను రక్షించడమంటే మిమ్ములను మీరు రక్షించుకోవడమే. అందుకే చివరిగా మీ గడువవట్టి చెపుతున్న! చెట్లను పెంచండి. తద్వారా వర్షాలను ఆహ్వానించండి. నేను నిండేటట్లు మీ బతుకు పండేటట్లు చూసుకొండి.

**ఆలోచించండి – చెప్పండి**

★ చెరువులు కలుషితం కాకుండా ఉండాలంటే మనమేం చెయ్యాలి?

★ 'చెరువులు తరతరాల చరిత్రకు మౌనసాక్షి" దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.

## ఇవి చేయండి

## I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**1. బడిలో ఉపన్యాసపోటీ నిర్వహిస్తున్నారు. మీరు కింది అంశాల్లో దేనిగురించి మాట్లాడాలనుకుంటున్నారో దాని గురించి చెప్పండి.**

అ) చెరువులే జీవనాధారం.

ఆ) చెరువులను రక్షించుకోవడం మన బాధ్యత.

ఇ) చెరువులు మన సంస్కృతి కేంద్రాలు.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

1. **పాఠంలోని 4, 8, 14, 20 పేరాలు చదివి, వాటికి శీర్షికను పెట్టండి. ఆ పేరాలోని 4, 5 కీలకపదాలు రాయండి.**

2. **కింది పేరాను చదివి, ఐదు ప్రశ్నలు రాయండి.**

నేలపై కురిసే వర్షం నిలువ చేయడానికి అనువైన చెరువులు, కుంటలు, ఆనకట్టలు లేకపోవడంవల్ల మనకు వర్షపు నీరు ఉపయోగపడకుండా వృథాగా సముద్రంలోకి పోతున్నది. చెరువుల పునర్నిర్మాణం ప్రజల మనుగడతో ముడిపడిన కీలకాంశం. ప్రకృతి ప్రసాదంగా మన ప్రాంతంలో ఉన్న నీటి వనరులను ఇప్పుడు తెలంగాణ సంపదగా గుర్తించి, వాటికి పూర్వవైభవం తెచ్చే పనిని 'మిషన్ కాకతీయ' పేరిట ప్రభుత్వం స్వీకరించింది. రాజుల కాలంలో తవ్వించిన చెరువులే ఇప్పటికీ తెలంగాణలో జీవనాధారం. నీటి లభ్యత కొరవడకుండా చూసుకోవడం ప్రతి తరం బాధ్యత. స్థానిక ప్రజలను నీటిని పరిరక్షించటంలో భాగస్వాములను చేయాలి. నీటికొరత ఆర్థిక వికాసాన్ని దెబ్బతీస్తుంది. చెరువుల, నదుల, భూగర్భవనరుల నుంచి మనం తోడే ప్రతి లీటరు నీటికి రెట్టింపు ప్రయోజనం కలిగేటట్లు వ్యవహరించాలి.

## III స్వీయరచన

1. **కింది ప్రశ్నలకు ఐదు వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ) చెరువులు ఏకాలంలో నిండుగా ఉంటాయి? నిండుగా ఉండడానికి మనం ఏం చేయాలి?

ఆ) చెరువుల అలుగులు పారినప్పుడు ప్రజల కళ్ళలో వెలుగులు ఎందుకు వస్తాయి?

ఇ) మీ ఊరి చెరువు కాలుష్యం బారిన పడకుండా ఉండడానికి మీరిచ్చే సలహాలు ఏమిటి?

ఈ) చెరువుల వలన కలుగు లాభాలను రాయండి.

2. **కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

అ) 'చెరువులు నిండితే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయి' దీనిని సమర్థిస్తూ రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

1. చెరువు యొక్క గొప్పతనాన్ని ప్రశంసిస్తూ చిన్న కవిత లేదా పాట రాయండి.

(లేదా)

2. పాఠం ఆధారంగా 'చెరువు' మాట్లాడుతున్నట్లుగా ఏకపాత్రాభినయం చేయండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## V పదజాల వినియోగం

**1. కింది పదాలు, వాక్యాలు చదువండి.**

| | | |
|---|---|---|
| చెవినిల్లుగట్టుకొని | కుండబద్దలుకొట్టినట్లు | గుండెచెరువైంది |
| ఉర్కబోయి బోర్లపడ్డట్లు | వండినకుండ | తామరతంపర |
| చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు | గాలం వేయడం | కన్నెర్ర |

పై వాటిలో ఉన్న తేడాలు ఏమిటి? వాటిని ఏమంటారు?

> **జాతీయం :** ఒక భాషలోని కొన్ని పదాలు కలిసి ఒక విశేష అర్థాన్ని ఇస్తే ఆ పదబంధాన్ని జాతీయం అని అంటాం. దీనిని పలుకుబడి, నానుడి అనే పేరుతో కూడా పిలుస్తారు. వీటిని ఉపయోగించడం ద్వారా భాషకు సౌందర్యం కలుగుతుంది.
>
> ఉదా : చెవినిల్లుగట్టుకొని, గుండెచెరువైంది.
>
> **సామెత :** సామ్యతనుండి సామెత ఏర్పడింది. ఒక అనుభవం ప్రజల్లో బాగా ప్రచారమై ఆతరువాత సామెత అవుతుంది. మంచిభావాల్ని పదునైన మాటల్లో చెప్పడం సామెతల లక్షణం. సామెతలు సంక్షిప్తంగా గూఢార్థకంగా ఉంటాయి.
>
> ఉదా : కుండబద్దలు కొట్టినట్లు; ఉర్కబోయి బోర్లపడ్డట్లు

**2. కింది వాటిలోని జాతీయాలను గుర్తించండి. వాటిని ఏ అర్థంలో వాడుతారో తెలుపండి.**

| | | | |
|---|---|---|---|
| కోరిక | మొసలికన్నీరు | కలుగు | నిండుకుండోలె |
| పండ్లుకొరుకు | మాధుర్యం | పూసల్లో దారము | జాతర |
| కొట్టినపిండి | తలలో నాలుక | చెరువు | చల్లగాలి |

## VI భాషను గురించి తెలుసుకుందాం

**1. కింది పదాల్లోని సంయుక్త, ద్విత్వాక్షరాల్లోని ధ్వనులు రాయండి.**

ఉదా॥ విద్య = వి, ద్ + య్ + అ

అ) అక్క = ......., ....... + ....... + .......

ఆ) ముగ్ధ = ......., ....... + ....... + .......

ఇ) మూర్ఛ = ......., ....... + ....... + .......

★ **కింది వాక్యాలలో గీత గీసిన పదాలను గమనించండి.**

అ. <u>ఇప్పటికైనా</u> జాగ్రత్తపడుతారని ఆశ.

ఆ. <u>నీళ్ళెంత</u> ఎక్కువగా ఉంటె తామర అంత వృద్ధిచెందుతుంది.

ఇ. అవి <u>ఎక్కడుంటయో</u> తెలియదు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పై వాక్యాల్లో ఇప్పటికైనా అనే మాటలో మొదటిపదం – ఇప్పటికి రెండవపదం – ఐనా
నీళ్ళెంత అనే మాటలో మొదటిపదం – నీళ్ళు రెండవపదం – ఎంత
ఎక్కడుంటయో అనే మాటలో మొదటిపదం – ఎక్కడ రెండవపదం – ఉంటయో

పై వాటిని ఇట్లా విడదీయవచ్చు.

ఇప్పటికైనా = ఇప్పటికి + ఐనా
నీళ్ళెంత = నీళ్ళు + ఎంత
ఎక్కడుంటయో = ఎక్కడ + ఉంటయో

ఇట్లా రాయడాన్ని **విడదీసి రాయడం** అంటారు.

**2. కింది పదాలను విడదీసి రాయండి.**

అ. ప్రజలెంత = ........................ + ........................
ఆ. నేనెవరిని = ........................ + ........................
ఇ. పోరేమిటి = ........................ + ........................
ఈ. నాకింకా = ........................ + ........................
ఉ. ఇవన్నీ = ........................ + ........................
ఊ. సోమనాద్రి = ........................ + ........................

## ప్రాజెక్టుపని

వివిధ పత్రికల్లో వచ్చిన (పర్యావరణ) ప్రకృతిని వర్ణించే గేయాలు/వ్యాసం/కవితలను సేకరించండి. నివేదిక రాసి తరగతి గదిలో చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా ?

- ★ చెరువు గురించి మాట్లాడగలను. అవును / కాదు
- ★ అపరిచితమైన పేరాను చదివి ప్రశ్నలు తయారుచేయగలను. అవును / కాదు
- ★ చెరువుల అవసరాన్ని వివరిస్తూ రాయగలను. అవును / కాదు
- ★ 'చెరువు' ను ప్రశంసిస్తూ కవిత/పాట రాయగలను. అవును / కాదు

**సూక్తి**

ప్రకృతి అడుగుజాడల్లో నడవడానికి ప్రయత్నించు.
అది నీకు ఎనలేని ధైర్యాన్ని నూరిపోస్తుంది.
– ఎమర్సన్



SCERT TELANGANA


Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 9. చీమల బారు

- పొట్లపల్లి రామారావు

బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



**ప్రశ్నలు**

1. బొమ్మలో ఏమి జరుగుతున్నది?
2. ప్రయాణికులు బస్సును ఎట్లా ఎక్కుతున్నారు?
3. మన చుట్టూ నివసిస్తున్న ఏయే ప్రాణులు ఇట్లాంటి క్రమశిక్షణను కలిగి ఉంటాయి?

**పాఠం ఉద్దేశం**

మన చుట్టూ ఉన్న ప్రాణులను చూసి క్రమశిక్షణ, నిరంతరం శ్రమించడం వంటి గుణాలను నేర్చుకోవాలని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠ్యభాగం 'గేయ కవిత' అనే సాహిత్య ప్రక్రియకు చెందినది.
గానం చేయడానికి అనుకూలంగా ఉండే కవితను గేయ కవిత అంటారు.
ఈ పాఠం పొట్లపల్లి రామారావు రచించిన 'ఆత్మవేదన' కవితాసంపుటి లోనిది.

## కవి పరిచయం



(1917-2001)

పొట్లపల్లి రామారావు వరంగల్ అర్బన్ జిల్లా ధర్మసాగరం మండలం తాటికాయల గ్రామంలో జన్మించాడు. ఆత్మవేదన, మెరుపులు, చుక్కలు మొదలైన కవితా సంపుటాలు, మహత్కాంక్ష, జీవితం (ఖండికలు), పగ మున్నగు రచనలు చేశాడు. ఈయన రచించిన 'జైలు' కథల సంపుటి బాగా ప్రసిద్ధి పొందింది.

ఈయన రచన వాడుక భాషలో, సరళమైన శబ్దాలతో సుందరమైన శైలితో సాగింది.

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు – అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.

## ప్రవేశిక

సృష్టిలోని ప్రాణులు విలక్షణమైన నైపుణ్యాలను కలిగి ఉంటాయి. కొన్ని వేగంగా పరుగెత్తుతాయి. కొన్ని ఆకాశంలో ఎగురుతాయి. కొన్ని పాడుతాయి. కొన్ని నాట్యం చేస్తాయి. కొన్ని నివాసాలు ఏర్పరచుకోవడంలో ఆహారం సేకరించుకోవడంలో ప్రత్యేకతలను కనబరుస్తాయి. ఏ ప్రాణి కూడ సోమరితనంతో ఉండదు. నిశితంగా పరిశీలిస్తే మనిషి వాటినుండి నేర్చుకోవలసిన అంశాలు ఎన్నో కనిపిస్తాయి. చిన్న ప్రాణులైన చీమలు ఎంత కష్టపడుతాయో ఎంత క్రమశిక్షణతో మెలుగుతాయో తెలుసుకోవడానికి ఈ పాఠం చదువండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# I

ఓహో! మీరెక్కడికి
ఓ! చిన్నచీమలారా
ఏ సీమకు మీరేగెద
రీతీరున బారుగట్టి?

ఎక్కడికి, ఎక్కడికి?
ఈ సమూహమెక్కడికి?
కయ్యానిక, వియ్యానిక
అయ్యారె! మీరేగుట?


ఒకరి వెనుక ఒకరు మిగుల
ఓరిమితో పోయెదరు
ఎవరోయి మిము నడిపెడి
ఇంగితజ్ఞు లింతఘనులు

యెవరో ఒక నేతలేక
ఇంత కట్టు దిట్టముగా
మనుషులమే నడువలేము
మరి మీపోకడ చిత్రము

పనిపాటలు లేక మీరు
ప్రాలుమాలి తిరగరహో!
యెక్కడికి ఈ ధాన్యము?
యెవరిళ్ళకు ఈ యెగుమతి?

## ఆలోచించండి - చెప్పండి

★ చీమలు అనవసరంగా తిరుగవు అనడంలో కవి ఉద్దేశం ఏమై ఉంటుంది?
★ మనిషి కలిసిమెలిసి ఉండకపోవడానికి కారణాలు ఏమై ఉండవచ్చు?
★ ఎవరో ఒక నేత లేకుండ ఇంత కట్టుదిట్టంగా మనుషులం నడవలేమని కవి ఎందుకన్నాడో ఆలోచించి చెప్పండి.






Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## II

మడిమాన్యము లేదు మీకు
మరి ధాన్యము సమకూర్తురు.
కళ్ళముకొక గింజయైన
కావే కొల్లలు కొల్లలు.

ఏయే పొలములు తిరిగి
ఈ ధాన్యము గూర్చితిరి
యెవడు చూపె కడుదుర్గమ
మైన బ్రతుకు బాట మీకు?

ఈ వివేక మీ పొదవు
యెటనేర్చితిరో కాని
ఈ శిక్షణ మనిషికున్న
ఇక లేములు యెక్కడివి?

యెవరివద్ద చదవకనె
ఈ విద్దెటు నేర్చితిరి
కోటివిద్యలైన తుదకు
కూటికె కద మాకైనను.


యేమేమొ నేర్వదలచి
యెటకెటకో పోయెదము
కండ్లముందు యెపుడు తిరుగు
ఘనుల కానలేము గదా!

### ఆలోచించండి - చెప్పండి

★ చీమల విషయంలో 'కడు దుర్గమమైన బ్రతుకుబాట మీది' అని కవి ఎందుకన్నాడో చెప్పండి.

★ పొదుపు పాటిస్తే దారిద్ర్యం ఉండదని కవి అన్నాడుకదా! మనం ఏయే విషయాల్లో పొదుపు పాటించాలి?

★ మనిషి బతకడానికి ఏయే విద్యలు నేర్చుకుంటున్నాడో ఆలోచించి చెప్పండి.



SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## సారాంశం

ఓహో! చిన్న చీమల్లారా! ఇంత చక్కగ వరుసకట్టి మీరు ఎక్కడికి పోతున్నారు? కొట్లాటకి పోతున్నారా? లేక పెండ్లికి పోతున్నారా?

ఒకరి వెంట ఒకరు వరుసగా చాలా ఓపికతో పోతున్నారు. ఇంత వరుసగా మిమ్మల్ని నడిపే తెలివిగల గొప్పవారు ఎవరో?

ఎవరో ఒక నాయకుడు లేకపోతే మనుషులమైన మేమే ఇంత సమర్థంగా నడువలేము. అట్లాంటిది మీరు ఇంత చక్కగ, క్రమశిక్షణతో నడుచుకుంటూ పోయే విధానం చాలా చిత్రంగా ఉన్నది. (కవి ఇందులో చీమల నడతను అద్భుతంగా వర్ణించాడు.)

పనీ పాటలు లేకుండా సోమరితనంతో మీరెప్పుడూ తిరుగరు. ఈ ధాన్యమంతా ఎక్కడికి తీసుకొనిపోతున్నారు? ఎవరిండ్లకు ఎగుమతి చేస్తున్నారు?

పంటలు పండించే భూములా మీకు లేవు. ఐనా మీరు ధాన్యం సమకూరుస్తారు. కళ్ళానికి (కల్లానికి) ఒక గింజ ఏరుకున్నా అవే మీకు అనేక గింజలవుతాయి.

పొలాలన్నీ తిరిగి తిరిగి మీరు ఈ ధాన్యపు గింజలు సంపాదిస్తారు. ఇట్లాంటి కష్టమైన బతుకుబాట మీకు ఎవరు నేర్పారు. (చీమలు ధాన్యాన్ని పొదుపుచేసి భద్రపరుస్తాయి. ఇటువంటి గుణాన్ని మానవులూ నేర్చుకోవాలని కవి భావన.)

ఈ తెలివితేటలు, ఈ పొదుపు మీకు ఎవరు నేర్పారోగాని ఇట్లాంటి క్రమశిక్షణ మనిషికి గనుక ఉంటే దారిద్ర్యం అసలే ఉండదుకదా!

ఎక్కడా చదువకుండానే ఈ విద్య మీరెట్లా నేర్చారు? మేమెన్ని చదువులు చదివినా ఆ చదువులన్ని ఈ కూటికోసమే కదా!

ఏమేమో నేర్చుకోవడానికి ఎక్కడెక్కడికో పోతాము. కాని కండ్లముందు తిరిగే మీవంటి గొప్పవారిని చూసి నేర్చుకోం కదా! (అంటే మనం చీమలని తేలిగ్గా తీసుకుంటాం. కాని చీమలనుంచి మనం నేర్చుకునేది చాలా ఉందని కవి భావన.)





Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి

## I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. పాఠం చదివారుకదా! ఈ కవితను కవి ఎందుకు రాసి ఉండవచ్చు?
2. చీమల క్రమశిక్షణను తెలుసుకున్నారుకదా! క్రమశిక్షణను పాటించే విషయంలో మనిషి తీరు ఎట్లా ఉంటున్నదో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

1. పాఠం చదివి చీమల గొప్పదనాన్ని తెలిపే ముఖ్యమైన పదాలను వెతికి రాయండి.
2. **కింది కవితను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఎగిరే పక్షుల్లో ఐక్యత ఉందోయ్
సాగే చీమల్లో ఐక్యత ఉందోయ్
కోకిల గానంలో మాధుర్యం ఉందోయ్
నెమలి నాట్యంలో ఆనందం ఉందోయ్
ప్రకృతిలో ఎక్కడ చూసిన
అందం ఉందోయ్, ఆనందం ఉందోయ్

అ. పై కవిత ప్రకారం చీమల గొప్పతనం ఏమిటి?
ఆ. పక్షుల గొప్పదనం ఏమిటి?
ఇ. కోకిల గానం ఎట్లా ఉంటుంది?
ఈ. ప్రకృతిని ఎందుకు కాపాడాలి?
ఉ. ఈ కవితకు శీర్షికను పెట్టండి.

3. **గేయం ఆధారంగా కింది వాక్యాల్లో ఒప్పును (✓) తో, తప్పును (✗) తో గుర్తించండి.**

అ. చీమలు చాలా సోమరులు. ( )
ఆ. చీమలకు క్రమశిక్షణ ఎక్కువ. ( )
ఇ. పొదుపు చేయడం చీమల నుంచి నేర్చుకోవాలి. ( )
ఈ. చీమలకు ముందుచూపు ఉండదు. ( )
ఉ. చీమలనేత చీమలన్నింటినీ నడిపిస్తాడు. ( )



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. చీమలను చూసి మనం నేర్చుకోవాల్సిన విషయాలేవి?

ఆ. 'కోటివిద్యలు కూటికొరకే కదా!' ఈ వాక్యాన్ని విశ్లేషించి రాయండి.

ఇ. ఏ పనీ లేకుండా వృథాగా తిరగడం వల్ల కలిగే అనర్థాలు ఏమిటి?

ఈ. పొట్లపల్లి రామారావు గురించి రాయండి.

**2. కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

అ. చీమలబారు కవితా సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి. (లేదా)

ఆ. చీమలు మానవాళికి ఇచ్చే సందేశం ఏమిటి?

## IV సృజనాత్మకత / ప్రశంస

చీమలబారు కవితలో చీమల ప్రత్యేకతలు తెలుసుకున్నారుకదా! అట్లాగే మీరు గమనించిన పక్షుల్లోని ప్రత్యేకతలను కవిత/గేయరూపంలో రాయండి.

## V పదజాల వినియోగం

**1. కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.**

అ. ఈ <u>సీమ</u> సీతాఫలాలకు ప్రసిద్ధి.

ఆ. కృష్ణుని అల్లరి చేష్టలకు విసిగి గోపికలు <u>కయ్యానికి</u> దిగారు.

ఇ. ప్రార్థన సమయంలో విద్యార్థులు <u>బారుకట్టి</u> నిలబడ్డారు.

ఈ. నల్లరేగడి <u>మాన్యాలలో</u> పంటలు బాగా పండుతాయి.

ఉ. <u>ఓరిమి</u> ఉంటే దేన్నైనా సాధించగలం.

**2. కింది పదాలనుపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

అ. ఘనులు ఆ. పోకడ ఇ. ఎగుమతి

ఈ. వివేకం ఉ. కొల్లలు ఊ. ఇంగితజ్ఞులు

**3. కింది పట్టిక కింద ప్రకృతి పదాలకు వికృతి పదాలను పట్టికలో వెతికి రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| చితుకు | మన్నెం | చిత్తరువు | విధం | విద్దె | బరువు |

అ. విద్య ఆ. చిత్రం ఇ. మాన్యం



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## VI భాషను గురించి తెలుసుకుందాం

### సమాసం

★ కింది వాక్యాలు చదువండి.

అ. మాకు దేశభక్తి ఉన్నది.
ఆ. సురేశ్ వేసుకున్నది తెల్లచొక్క.
ఇ. లక్ష్మీపతి దయ నాపై ఉన్నది.
ఈ. ఏకలవ్యుడు గురుదక్షిణ ఇచ్చాడు.
ఉ. పావని అంగడికి పోయి కూరగాయలు తెచ్చింది.
ఊ. మాధవునికి పది ఎకరాల పొలం ఉన్నది.

పై వాక్యాల్లో గీతగీసిన పదాల అర్థాలను గమనించండి.

దేశభక్తి – దేశమునందు భక్తి
తెల్లచొక్క – తెల్లనైన చొక్క
లక్ష్మీపతి – లక్ష్మియొక్క పతి
గురుదక్షిణ – గురువుకొరకు దక్షిణ
కూరగాయలు – కూర మరియు కాయ
పది ఎకరాలు – పది సంఖ్యగల ఎకరాలు

పై పదాల్లో వేరువేరు అర్థాలు గల రెండు పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడ్డాయి కదా! ఈ విధంగా **అర్థవంతమైన రెండు పదాలు కలిసి కొత్తపదంగా ఏర్పడటాన్నే సమాసం** అంటారు.

సమాసంలో మొదటి పదాన్ని **'పూర్వపదం'** అని, రెండవ పదాన్ని **'ఉత్తరపదం'** అనీ అంటారు. సమాసంలో ఉండే పదాల, అర్థాల ప్రాధాన్యతను బట్టి సమాసాలకు లక్షణాలు (పేర్లు) ఏర్పడ్డాయి. ఇప్పుడు మనం ఒక సమాసం గురించి తెలుసుకుందాం.

### ద్వంద్వసమాసం

★ కింది వాక్యాన్ని పరిశీలించండి.

**'గురుశిష్యుల బంధం చాలా గొప్పది'.**

ఈ వాక్యంలో గురుశిష్యులు అనే మాటలో రెండు పదాలను సులభంగా గుర్తించవచ్చు. అవి **గురువు, శిష్యుడు** అని. ఇట్లా వివరించి చెప్పడాన్ని విగ్రహవాక్యం అంటారు. ఇందులో గురువు, శిష్యుడు ఇద్దరూ ముఖ్యులే. ఇట్లా

**రెండుకాని అంతకంటే ఎక్కువగాని సమప్రాధాన్యంగల నామవాచకాలు కలిసి ఒకే మాటగా ఏర్పడే సమాసాన్ని ద్వంద్వసమాసం అంటారు.**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

1. కింది పేరాను చదివి అందులోని ద్వంద్వసమాస పదాలను గుర్తించి రాయండి.

ఒక ఊరిలో ఇద్దరు అన్నదమ్ములు ఉండేవారు. వారు ఇతరులకు సహాయం చేసే గుణం కలవారు. ఇతరుల కష్టసుఖాలు తెలిసినవారు. ఎవరు వచ్చి అడిగినా, వారి కలిమిలేములను గురించి ఆలోచించకుండా తమకున్నంతలో దానధర్మాలు చేసేవారు. ఇట్లా జీవిస్తూ అందరి ప్రేమాభిమానాలు చూరగొన్నారు. మంచి కీర్తిప్రతిష్ఠలు పొందారు.

## ప్రాజెక్టుపని

మీ పరిసరాలలోని జంతువులను, పక్షులను, కీటకాలను గమనించి వాటి ప్రత్యేకతలను పట్టిక రూపంలో రాయండి.

| ప్రాణి | చేసే పని / ప్రత్యేకత |
|---|---|
| ఉదా : తేనెటీగ | పూల నుంచి తేనెను సేకరిస్తుంది. |

## నేనివి చేయగలనా ?

- ★ చీమలబారు కవిత రాయడంలో కవి ఉద్దేశం చెప్పగలను. అవును / కాదు
- ★ వచనకవితను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. అవును / కాదు
- ★ కవితా సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
- ★ పాఠం ఆధారం చేసుకొని గేయాన్ని రాయగలను. అవును / కాదు

**సూక్తి** మంచి పనులన్నింటికీ మూలం క్రమశిక్షణయే. – బర్క్

## చదువండి – తెలుసుకొండి

**గాంధీమహాత్ముడు తన చిన్నప్పటి జ్ఞాపకాలను ఇలా చెప్పుకున్నాడు....**

హైస్కూల్లో నాకు మొద్దబ్బాయి అని పేరు రాలేదు. ఉపాధ్యాయులకు నా యెడ వాత్సల్యం మెండు. పిల్లవాడి నడతను గురించి, అతని చదువును గురించి ప్రతి సంవత్సరం స్కూలు నుండి ఒక సర్టిఫికెట్ తల్లిదండ్రులకు పంపుతూ వుంటారు. వాళ్ళు ఎప్పుడూ నా నడతను గురించిగానీ నా చదువును గురించిగానీ వ్యతిరేకంగా వ్రాయలేదు. రెండో తరగతి తరువాత నేను బహుమతులు కూడా కొన్ని సంపాదించాను. అయిదవ, ఆరవ తరగతుల్లో నెలకు నాలుగు రూపాయలు ఆ తరువాత పదిరూపాయల చొప్పున విద్యార్థివేతనం కూడా పొందాను. ఈ వేతనాలు విద్యార్థులందరికీ లభించేవి కావు. సౌరాష్ట్ర ప్రాంతం మొత్తంలో ఫస్టు వచ్చిన వాళ్ళకు యిట్టి వేతనం లభించేది.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నాకు తెలిసినంతవరకు తెలివితేటల్ని గురించిన గర్వం నాకు వుండేదికాదు. బహుమతులు లేదా స్కాలర్‌షిప్పులు లభించినప్పుడు ఆశ్చర్యం కలిగేది. కాని నడతను గురించి మాత్రం జాగ్రత్తగా వుండేవాణ్ణి. ఆచరణలో దోషం కనబడితే ఏడుపు వస్తూవుండేది. ఉపాధ్యాయుడు నన్ను మందలించటంగానీ అట్టి పరిస్థితి ఏర్పడటంగానీ నేను సహించలేక పోయేవాణ్ణి. నాకు బాగా జ్ఞాపకం. ఒక పర్యాయం నేను దెబ్బలు తినవలసి వచ్చింది. దెబ్బలు తగిలినందుకు నేను విచారించలేదు. దండనకు గురి అయినాననే బాధ అమితంగా కలిగింది. ఆ రోజుల్లో చదువుకు, వ్యాయామానికి ఏమాత్రం సంబంధం లేదని నేను అనుకునేవాణ్ణి. విద్యార్జనతోబాటు అనగా మానసిక శిక్షణతోబాటు వ్యాయామం శారీరక శిక్షణ కూడా విద్యార్థికి అవసరమని తరువాత బోధపడింది.

నా తండ్రికి సేవ చేయాలనే తలంపు కూడా వ్యాయామంలో పాల్గొనకపోవడానికి మరో కారణం. స్కూలు మూసివేయగానే యింటికి చేరి తండ్రికి సేవచేసేవాణ్ణి. స్కూల్లో వ్యాయామాన్ని అనివార్యం చేయడంవల్ల తండ్రిగారి సేవకు విఘ్నం ఏర్పడింది. కనుక స్కూలు వ్యాయామంలో పాల్గొనకుండా వుండుటకు అనుమతి నొసంగమని అర్జీ పెట్టుకున్నాను. స్కూలు మూసివేయగానే నా సేవకు మా అబ్బాయి అవసరం అని మా తండ్రి హెడ్‌మాస్టరుకు జాబు రాశాడు. దానితో నాకు ముక్తి లభించింది.

వ్యాయామానికి బదులు వాహ్యాళికి వెళ్ళడం అలవాటు చేసుకున్నందువల్ల అనారోగ్యం బారినుండి తప్పించుకోగలిగాను. కాని మరో పొరపాటు వల్ల కలిగిన ఫలితం నేను ఈనాటికీ అనుభవిస్తున్నాను. చదువుకునేటప్పుడు అందంగా వ్రాయడం నేర్చుకోవలసిన అవసరం లేదనే తప్పు అభిప్రాయం నా బుర్రలో ఎలా దూరిందో తెలియదు, దూరిపోయింది. విదేశానికి బయలుదేరేంతవరకు ఆ అభిప్రాయం మారలేదు. కాని దక్షిణాఫ్రికాకు వెళ్ళిన తరువాత, అక్కడి వకీళ్ళు అక్కడి ప్రజలు ముత్యాల్లాంటి అందమైన అక్షరాలు వ్రాస్తూవుంటే చూచి సిగ్గుపడ్డాను. వంకరటింకర అక్షరాలు అసంపూర్ణ విద్యకు చిహ్నంగా భావించాలనే భావం అప్పుడు నాకు కలిగింది. తరువాత నా అక్షరాల్ని అందంగా వ్రాద్దామని ఎంతో ప్రయత్నించాను, కాని వ్యవహారం చేయిదాటి పోయింది. దస్తూరి మార్చుకోలేకపోయాను. నన్ను చూచి ప్రతి బాలుడు, బాలిక జాగ్రత్తపడాలని కోరుతున్నాను. మంచి దస్తూరి విద్యలో భాగమని అందరూ గుర్తించాలి. అక్షరాలు దిద్దించుటకు ముందు బాలురకు చిత్రలేఖనం నేర్పటం అవసరమని నాకు అనిపించింది. పూవులు, పిట్టలు మొదలుగాగల వాటిని పరిశీలించి చిత్రించినట్లే అక్షరాల్ని కూడా పరిశీలించి వ్రాయడం అవసరం. వస్తువుల్ని చూచి గీయడం నేర్చుకున్న తరువాతే రాత నేర్పడం మంచిది. అప్పుడు అక్షరాలు అందంగా ఉంటాయి.

(గాంధీగారి ఆత్మకథ 'సత్యశోధన' నుండి తీసుకోబడింది)



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 10. బాలనాగమ్మ

బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



ప్రశ్నలు

1. బొమ్మలో ఎవరెవరున్నారు? ఏం జరుగుతున్నది?
2. బొమ్మ ద్వారా కథను ఊహించండి.
3. ఇటువంటి కథలు మీకు తెలుసా? వీటిని ఏమంటారు?
4. మన తెలంగాణ ప్రాంతంలోని జానపదకథలు మీకేమైనా తెలుసా? ఏమిటవి?


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠం ఉద్దేశం

జానపద కథలను విని లేదా చదివి ఆబాలగోపాలం ఆనందిస్తారు. తెలంగాణలో అనేకమైన ప్రసిద్ధిచెందిన జానపద కథలున్నాయి. వాటిలో బహుళ ప్రజాదరణ పొందిన జానపదకథ 'బాలనాగమ్మ కథ'. ఈ అద్భుతకథ అనేక జానపద కళారూపాల్లో ప్రదర్శింపబడి ప్రజల మనస్సుల్లో స్థిరంగా నాటుకొని పోయింది. దాని గురించి తెలుపడమే ఈ పాఠం ఉద్దేశం.

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మలను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు – అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.

## ప్రవేశిక

**కథలలో జానపదకథలు ప్రత్యేకమైనవి. మానవాతీత శక్తులు, తంత్రాలు, సాహసకథనాలు ఈ కథలను నడిపిస్తాయి. అందుకే పిల్లలు ఆ కథలంటే చెవికోసుకుంటారు. చిన్నవాడైన బాలవర్ధిరాజు తన తల్లిదండ్రులైన బాలనాగమ్మ, కార్యవర్ధిరాజులకు వచ్చిన ఆపదను తొలగించేటందుకు చేసిన సాహసకథ ఇది. ఆ జానపదకథను ఇప్పుడు మనం తెలుసుకుందాం.**

## I

శ్రీకాశికి పడమటి దిక్కున మున్నూరామడల దూరాన చక్రపట్నమనే రాజ్యమున్నది. ఆ రాజ్యానికి రాజు నవాంభోజరాజు. ఆయన భార్యపేరు లక్ష్మీదేవమ్మ. వాండ్లకు చానా ఏండ్లదాక సంతానం కలుగలేదు. పిల్లల కోసం లక్ష్మీదేవమ్మ నోమరాని నోములు నోచింది, పట్టరాని వ్రతాలు పట్టింది. ఆఖరుకు జటంగముని పర్వతం జేరుకొని, ఆ ముని జెప్పినట్లు ఆ గుట్టకు ఈశాన్యం మూలన నాలుగు మద్దిచెట్ల నడుమ ఉన్న బాలమామిడి చెట్టునెక్కింది. ఎన్ని పండ్లు గోసుకోని తింటే అంతమంది పిల్లలు గలుగుతరని, ఒడినిండ పండ్లు దెంపింది. కిందికి దిగంగనే ఏడుపండ్లే మిగిలినయి. రెండోసారిగూడ సరిగ్గా అట్లనే అయ్యింది. మూడోసారి మళ్ళా ఆ చెట్టుమీది కెక్కింది. పండ్లు తెంపసాగింది. అప్పుడు పన్నెండు తలల నాగేంద్రుడు చెట్టు చుట్టు జుట్టుకొని పడగలెత్తిండు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



అప్పుడు లక్ష్మీదేవమ్మ గజగజ వణుక్కుంట "ఎందుకొచ్చినవు స్వామి, నా ప్రాణాలు తియ్యడానికి వస్తివా? నా ప్రాణాలే గావాలంటే పిల్లలు పుట్టిన తొమ్మిది నెలలకు నిన్ను జేరుకుంటా" నని చేతులెత్తి మొక్కింది. "సరే! మాట నిలబెట్టుకో! పో!" అన్నడు నాగేంద్రుడు. చెట్టు దిగి చూసుకుంటే మళ్ళా లక్ష్మీదేవమ్మ ఒడిల ఏడు మామిడిపండ్లే ఉన్నయి. ఏడు మామిడిపండ్లు ఇంటికి దీసుకొచ్చి, వాటిని ఆరగించింది. నెలలు నిండినంక ఒకటే కాన్పుల ఏడుమంది ఆడబిడ్డలకు జన్మ ఇచ్చింది. ఆ ఏడుమందికి సూర్యనాగమ్మ, చంద్రనాగమ్మ, ఉత్తరకన్య, దక్షిణకన్య, పగడాల సంగమ్మ, మునికన్య, బాలనాగమ్మ అని పేర్లు పెట్టుకొని అల్లారుముద్దుగ పెంచసాగింది. సరిగ్గ తొమ్మిదినెల్లు పూర్తి కావస్తుండంగనే పెనిమిటిని పిలిచి "రాజా! ఇచ్చిన మాట ప్రకారం నాగేంద్రుడు నన్ను దీసుకొని పోతడు. పిల్లలకు తల్లివైనా, తండ్రివైనా నీవే. కడుపుల పెట్టుకొని కాపాడుకో. మారుమనువు జేసుకోకు. నా పిల్లల బతుకు ఆగమైపోతది" అని చెప్పింది. అన్నట్లుగనే తొమ్మిదోనెల అయిపోంగనే నాగేంద్రుడు ఆమెను కాటేసిండు.

నవాంభోజరాజు గూడ భార్యకిచ్చిన మాట మరిచి పోకుండ పిల్లలను కంటికి రెప్పలాగ కాపాడుకుంటున్నడు. పగలూ, రాత్రి వాళ్ళతోనే గడుపుతున్నడు. రాజ్యము, రాచరికం మరిచిపొయ్యిండు. అప్పుడు మంత్రులు, ప్రధానులు, బంధువులు, బలగము అంతా గలిసి ఆయనకు నచ్చజెప్పి మాణిక్యాలదేవితోని మళ్ళ పెండ్లిజేశారు. అయినాగాని రాజు పిల్లలతోనే ఎక్కువకాలం ఎల్లదీస్తున్నడు. ఇది ఇట్లుండగ ఢిల్లీ పాదుషానుంచి నవాంభోజరాజుకు జమాబంది లెక్కలు చూడడానికి రావలసిందిగా తాకీదొచ్చింది. ఇదే మంచి సమయమని మాణిక్యాలదేవి "పిల్లలను నా కంటిపాపల్లాగ జూసుకుంట, నీకేం భయంలేదు పొయ్యిర"మ్మని చిలుక పలుకులు పలికింది. తప్పనిసరై ఆమెకు పిల్లల నప్పజెప్పి, ఢిల్లీకి వొయ్యిండు రాజు.

**ఆలోచించండి - చెప్పండి**

★ 'కంటికి రెప్పలా కాపాడుకోవడం' అంటే ఏమనుకుంటున్నారు?

★ 'మాట నిలబెట్టుకోవడం' అనే మాటను ఎట్లా అర్థం చేసుకున్నారు?

★ 'తల్లిదండ్రులు లేని పిల్లలు' ఎట్లా ఆగమై పోతారు?




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# II



ఈ పిల్లలు బతికున్నంత కాలం రాజు నన్ను కన్నెత్తి చూసేటట్లు లేదని మాణిక్యాలదేవి వాళ్ళను కన్నమ్మ కష్టాలు పెట్టింది. తిండి వెట్టకుండ, నీళ్ళు వొయ్యకుండ విషంబెట్టి చీకటింట్ల యేసింది. అప్పుడు లక్ష్మీదేవమ్మ ఆత్మ ఆ పిల్లలను కాపాడింది. ఇట్లయితె పనిగాదని అడవిల ఒక పాడుపడ్డ గుడిల యేసి, తాళమేసి ఏమెరుగనట్లు ఇంటికొచ్చింది. అక్కడ గూడ లక్ష్మీదేవమ్మ ఆ పిల్లలను కాపాడింది. ఢిల్లీలో ఉన్న భర్తకు కలల గనిపించి, సంగతంతా జెప్పింది. వెంటనే నవాంభోజరాజు పాదుషాకు మాటనన్నా జెప్పకుండ రాజ్యాని కొచ్చిండు. మాణిక్యాలదేవిని తిట్టి, కొట్టి తన పిల్లలను ఇంటికి తెచ్చుకున్నడు.


ఇట్లయితే గాదని మాణిక్యాలదేవి మరుగు మందుపెట్టి భర్తను వశపరుచుకున్నది. ఆ మందు మాయతోని రాజు ఆమె జెప్పినట్లల్ల ఆడసాగిండు. ఒకరోజు మాణిక్యాలదేవి ఆ పిల్లలను చంపేసెయ్యుమని అడవికి పంపిచ్చింది. కన్నబిడ్డలను చంపడానికి చేతులురాక అడవిల నిద్రపుచ్చి, చెప్పకుండా ఇంటికొచ్చిండు నవాంభోజరాజు.

ఆ అడవిల దిక్కులేని పక్షుల తీరుగ తిరుగుతున్న పిల్లలను లక్ష్మీదేవమ్మ ఏదోరకంగ కాపాడుకోసాగింది. అదే సమయాన పానుగంటి రాజైన వద్దిరాజు వేటకు వచ్చి, ఆ పిల్లల సంగతులన్నీ అరుసుకున్నడు (తెలుసుకున్నడు) వాళ్ళు తన అక్కబిడ్డలేనని గ్రహించి తన రాజ్యానికి దీసుకొనిపొయ్యి తన ఏడుమంది కొడుకులకు ఇచ్చి ఘనంగ పెండ్లిజేసిండు. ఆవిధంగా సూర్యవద్దిరాజుకు సూర్యనాగమ్మ; చంద్రవద్దిరాజుకు చంద్రనాగమ్మ; శరభవద్దిరాజుకు ఉత్తరకన్య; పాపవద్దిరాజుకు దక్షిణకన్య; కామవద్దిరాజుకు పగడాల సంగమ్మ; రామవద్దిరాజుకు మునికన్య; కార్యవద్దిరాజుకు బాలనాగమ్మ భార్యలయినరు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఇదిట్ల ఉండంగ నవాంభోజరాజు చెప్పకుండా వొయ్యిండని డిల్లీ పాదుషా కక్షగట్టి, పన్నులు సరిగ్గ గట్టలేదని చక్రపట్నం రాజ్యాన్ని జప్తుజేసుకొని నవాంభోజరాజును ఎల్లగొట్టిండు. భార్యతో పాటు అడవులపాలైన నవాంభోజరాజు అడవిల కట్టెలు గొట్టుకొని బతుకసాగిండు. ఒకరోజు కట్టెలమ్మనీకె పానుగంటికివోతె, బిడ్డలాయనను గుర్తువట్టి చేరదీసినరు. భర్త ఎక్కడవొయ్యిండో తెలవక వెతికి వెతికి పిచ్చిదై ఎక్కడెక్కడనో దిరుగవట్టింది మాణిక్యాలదేవి. కొన్ని రోజులకు మరుగుమందు వికటించి నవాంభోజరాజుగూడా కాలం జేసిండు.

మరికొంత కాలానికి వద్దిరాజుకు గండికోటకు పోవలసిన జరూరు కార్యం ఏర్పడ్డది. రాజ్యాన్ని మంత్రులకు అప్పజెప్పి, ఏడుమంది కొడుకులను దీసుకొని గండికోటకు బయలుదేరిండు వద్దిరాజు. అప్పుడు కార్యవద్దిరాజు భార్య బాలనాగమ్మ నిండు గర్భవతి. ఆమెను ఎట్టి పరిస్థితుల్లో కూడ మందిరం దాటి బయటికి పోవద్దని ఏడుగీరలు గీసిండు. మగవాండ్ల నెవ్వరినీ కోట లోపలికి రానియ్యొద్దని కోట రక్షణభారం తలారి రామునికి అప్పజెప్పి, తండ్రితో కలిసి గండికోటకు పోయిండు.

ఈ కథ ఇట్ల ఉండగా నాగళ్ళపూడి అనే రాజ్యంల మాయలూ, మంత్రాలు దెలిసిన ఒక ఫకీరు ఉన్నడు. అతడ్ని మాయల ఫకీరు అంటరు. వానికొ౦గ పెద్దకోట. ఆ కోటలో పద్నాలుగు మేడలు. ఆ మేడల నడుమ పన్నెండు స్తంభాల బంగ్ల. ఆ బంగ్లల వాడు గాండ్ల సంగమ్మతో కలిసి నివాసం ఉంటున్నడు.


ఒకనాడు వాడు గాండ్ల సంగమ్మకంటె అందమైన మగువ ఎక్కడున్నదని అంజనం యేసి చూసిండు. బాలనాగమ్మ గనిపించింది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



బాలనాగమ్మను పట్టి తేవాలని మాయల పకీరు పానుగల్లులోని బాలనాగమ్మ మేడకు పోయిండు. కాని లోపలికి పోవడానికి వీలు లేదని తలారి రాముడు అడ్డగించిండు. తలారి రామునికి పిల్లలు లేరన్న సంగతి దెలుసుకొని వానికి తన మంత్రంతో, పిల్లలయినట్లు భ్రమగలిగించి, వాడిని వశపరచుకొని లోపలికి వొయ్యిండు. అప్పటికి బాలనాగమ్మ పిల్లగాడ్ని కన్నది. ఏడురోజుల బాలెంత. పిలగానికి బాలవర్ధిరాజు అని పేరుపెట్టుకొని అందరూ ఎంతో అపురూపంగా జూసుకుంటున్నరు.

**ఆలోచించండి - చెప్పండి**

- ★ కష్టాల్లో ఉన్న పిల్లలను తల్లిదండ్రులు ఎట్లా చూసుకుంటారు?
- ★ ముఖ్యమైన పనులను అసమర్థులకు అప్పగిస్తే ఎట్లాంటి ఇబ్బందులు వస్తాయి?

## III

ఆ సమయంలో పానుగంటికి జంగమదేవర వేషంలో వచ్చిన ఫకీరు "బాలెంత రోగం రాకుండా ఉండడానికి బసవన్న విభూతి దెచ్చిన బాలనాగమ్మా! బయటికొచ్చి బిచ్చంబెట్టు" అని శంఖం ఊదిండు. 'జంగమదేవరనేగదా' అన్న నమ్మకంతో బాలనాగమ్మ బయటికొచ్చి, గీరల అవతల నిలబడి ముత్యాలు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

తెచ్చి దానం జెయ్య వోయింది. "గీరలు దాటి బిచ్చం బెట్టకుంటే నీబిడ్డ నీకు దక్క"దని ఫకీరు బెదిరించంగనే ఆమె భయపడి గీరలు దాటింది. దాటిన మరునిమిషమే ఆమెను నల్లకుక్కను జేసి, తన వెంట దీసుకొని పొయ్యిండు. నాగళ్ళపూడికి వొయ్యి ఆ కుక్కను మళ్ళా నాగమ్మగ మార్చేసి, తనను పెండ్లిజేసుకొమ్మన్నడు. ప్రాణంబోయినా నేనాపని జెయ్యనన్నది నాగమ్మ. 'అయితే నీవాళ్ళందరి ప్రాణాలు దీస్త' అన్నడు ఫకీరు. అప్పుడు బాలనాగమ్మ ఆలోచించి 'నేను ఒక వ్రతం జేస్తున్న. అది పూర్తి అవడానికి పన్నెండేండ్లయితది. అంతవరకు నన్ను తాకొద్దు. తాకితే నీవు తలపగిలి చస్తవు" అని ఆజ్ఞ పెట్టింది.

బాలనాగమ్మను మాయల ఫకీరు ఎత్తుకపోయిన సంగతి గండికోటలో ఉన్న వద్దిరాజులకు దెలిసి యెకాయెకిన పానుగంటికి వచ్చారు. పన్నెండువేల దండు దీసుకొని అందరూ నాగళ్ళపూడిలోని ఫకీరు మీదికి యుద్ధంజేయ పోయారు. ఫకీరు మంత్రశక్తి ముందర వీళ్ళ బలం పనిజెయ్యలేదు. సైన్యాన్ని అంతా బూడిదలాగ, రాజులనందరినీ రాళ్ళలాగ మార్చేసిండు.

అక్కడ పానుగంటిలోన ఈ సంగతంత దెలిసి రాణులందరూ విషాదంల మునిగిపోయారు. కడుపుల దుఃఖం కండ్లల్ల గనవడనీయకుండా బాలవద్దిరాజును అల్లారుముద్దుగ పెంచుతున్నరు. బాలవద్దిరాజుకు ఏ విద్యనైనా చూస్తుండంగనే నేర్చుకునే శక్తి పుట్టుకతోనే వచ్చింది. పద్నాలుగు గడియల్లోనే చదువుతోపాటు కట్టెసాము, కత్తిసాము, గుఱ్ఱపుస్వారీ, విలువిద్య... అన్నీ నేర్చుకున్నడు. పన్నెండేండ్ల ఈడు వాడయ్యిండు.

ఇది ఇట్లుండంగ ఒకరోజు బాలవద్దిరాజు విల్లు బాణాల ఆట ఆడుతుంటే బాణం నంబి నర్సమ్మ కుండకు తగిలి, కుండ ముక్కలయింది. ఆమె కోపం పట్టలేక "పుట్టంగనే తల్లిదండ్రిని పోగొట్టుకున్నోడవు" అని తిట్టింది. అంతవరకు ఆ సంగతి తెలువని బాలవద్దిరాజు, తన తల్లిదండ్రుల సంగతినంతా పెద్దమ్మలను అడిగి తెలుసుకున్నడు. 'ఆరు నూరైనా అమ్మను, నాయనను తీసుకొనివస్తనని పంతంబట్టి నాగళ్ళపూడికి బయలుదేరిండు.

అట్లా పోతుండంగ పులిరాజు పట్టణం జేరిండు. ఆ రాజ్యంల మంచినీళ్ళ బాయికాడ పెద్దపులి ఒకటి అందరిని మింగవట్టింది. ఈ సంగతి దెలిసి ఆ పులిని వెతుక్కుంట వొయ్యి, దాని గుహలనే దాన్ని చంపిండు. ఈ సంగతి దెలిసి సంతోషపడ్డ ఆ దేశం రాజు సగం రాజ్యంతోపాటు తన బిడ్డనిచ్చి పెండ్లిజేస్తనన్నడు. పని పూర్తిచేసుకొని వచ్చేటప్పుడు చేసుకుంటనని జెప్పి ముందుకు సాగిపొయ్యిండు బాల వద్దిరాజు.

అటుమీదట ఒకపెద్ద అడవిని జేరుకున్నడు. చీకటి వడంగనే, అడవి నడుమనున్న ఒక పాడువడ్డ గుడిల పండుకున్నడు. రాత్రిపూట అక్కడికి పులి, నక్క, ఎలుగుబంటు (గుడ్డేలుగు), నాగుంబాము వచ్చి 'అడవి అవుతల ఉన్న చిలుకవాదిపట్నం రాజు కూతురు రాచపుండుతో రెండురోజుల్లోనే చచ్చిపోతదని, అయితే ఈ గుడిమీదనే మొలిచిన ఏడాకుల సంజీవని మొక్క ఆకులరసం బిండితె, ఆమె మామూలు మనిషి అయిపోతదని' మాట్లాడుకో సాగినయి. ఆ మాటలు విన్న బాల వద్దిరాజు ఆ మొక్కను దీసుకపొయ్యి రాజకుమారిని బతికిచ్చిండు. చిలుకవాదిపట్నం రాజు కూడా తన రాజ్యాన్ని కూతురునూ ఇస్తానన్నడు. వాళ్ళకు గూడా తిరిగి వచ్చేటప్పుడు మనువాడుతనని చెప్పి ముందుకు సాగిపొయ్యిండు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



నాగళ్ళపూడి మొదట్ల ఉన్న నయవాది పట్టణం జేరుకోంగనే ఫకీరు ఏర్పాటుజేసిన శక్తి బాల వద్దిరాజును అడ్డుకున్నది. దాన్ని పిడిగుద్దులు గుద్ది, చంపబోయిండు. అప్పుడది "నన్ను మాయల ఫకీరు కావలి వెట్టిండు వాడెక్కడున్నడో ఆ సంగతి జెపుత, గీ మాయల బెత్తం గూడ నీ చేతికిస్త" నని ఫకీరు రహస్యమంత జెప్పింది. వాని కోటలకు పోవాలంటే తంబళ్ళ పెద్దమ్మ ఇంటికి వొయ్యి ఆమె మనుమణ్ణి అని జెప్పి, మాలలు దీసుకోని లోపలికి పొమ్మని సలహా గూడ ఇచ్చింది. అట్లనే కోటలకు వొయ్యి తల్లిని గలిసిండు బాలవద్దిరాజు.

**ఆలోచించండి - చెప్పండి**

- ★ పెద్దలు చెప్పిన మాట వినకపోవడం వల్ల ఎట్లాంటి ఇబ్బందులు వస్తాయి?
- ★ మాయల ఫకీరు బాలనాగమ్మను ఎత్తుకుపోయిన సంఘటన వల్ల మీకు ఇతర కథలలోని ఇట్లాంటి సంఘటనలు గుర్తుకువస్తున్నాయా? చెప్పండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# IV

కొడుకు బాలవద్దిరాజును జూడంగనే బాలనాగమ్మకు పట్టరాని సంతోషమైంది. 'వీడు కర్కోటకుడు బిడ్డా! పాణం దీస్తడు యెల్లిపో' అన్నది. అప్పుడు బాలవద్దిరాజు "అమ్మా! నేను వాణ్ణి జంపి, నిన్నూ నాయననూ తీస్కపోవడానికి వచ్చిన, వాని పాణం ఎక్కడ దాచిపెట్టిండో తెలుసుకో" అన్నడు. బాలనాగమ్మ ఫకీరునడిగింది. ఫకీరు తన ప్రాణం ఏడు సముద్రాల అవతల జీవిగడ్డ, జీవిగడ్డలోన రాతిగోడ, రాతిగోడలోన రాగికోట, రాగికోట నడుమ ఉక్కుకోట, ఉక్కుకోట లోన ఇన్నూరు యెలగచెట్లు, మున్నూరు మునగచెట్లు, నన్నూరు తాటిచెట్లు, ఐదునూర్ల యేపచెట్లు, వీటి నడుమ ముంతమామిడిచెట్టు, ఆ చెట్టు తొర్రలో ఏడు దొంతులు, అడుగున ఉన్న దొంతిల బంగారు పంజరం. ఆ బంగారు పంజరంల వజ్రాల చిలుక. ఆ చిలుక కంఠంల ఉన్నదని చెప్పిండు.

ఈ సంగతి దెలుసుకున్న బాల వద్దిరాజు సప్తసముద్రాల ఒడ్డుకు చేరుకున్నడు. సముద్రాలను ఎట్ల దాటాలెనో అని ఆలోచించుకుంట అక్కడున్న పన్నెండు కొమ్మల మర్రిచెట్టుకింద గూచున్నడు. అదే సమయంలో పన్నెండు తలల నాగేంద్రుడు ఆ చెట్టుమీదికి పాకుతున్నడు. చెట్టుమీదున్న గండభేరుండ పక్షి పిల్లలు అది జూసి భయంతో కేకలు పెడుతున్నయ్. అప్పుడు ఆలస్యం జెయ్యకుండ తన చంద్రహాసం దీసుకొని దాని పన్నెండు తలలను నరికేసిండు. పాము చచ్చిపోయింది గాని అందులో ఒక తల బాలవద్దిరాజు కంఠం బట్టుకొని కాటేసింది. క్షణాలల్ల బాలవద్దిరాజు పాణం బోయింది.

సాయంత్రం గండభేరుండ పక్షులు రాంగనే పిల్లలు జరిగిన కథంత జెప్పినయి. అప్పుడు గండభేరుండ పక్షి సంజీవని పుల్ల దెచ్చి బాలవద్దిరాజును బతికించింది. "నీ కత యేంది? చెప్పు" అని అడిగింది. బాలవద్దిరాజు తన కతనంత జెప్పిండు. "నీకేం భయం లేదు, జీవిగడ్డ నాకు దెలుసు. నా రెక్కలమీద గూసో. నిన్ను దీస్కపొయ్యి మళ్ళ దీసుకొని వస్త" అన్నది గండభేరుండ పక్షి.

ఆవిధంగా పక్షి మీదెక్కి జీవిగడ్డ జేరుకొని, తన చంద్రహాసంతోని చెట్లనన్నిటిని నరికి బంగారు పంజరంల ఉన్న చిలుకను చేజిక్కించుకున్నడు బాలవద్దిరాజు. అక్కడ పక్షిని పట్టుకోంగనే ఇక్కడ ఫకీరుకు చలిజరం మొదలయ్యింది.

చిలుకను పట్టుకొని సరాసరి కోటకు వచ్చిన బాలవద్దిరాజును చంపడానికి వొయ్యిండు మాయల ఫకీరు. ఫకీరు చెయ్యెత్తితే, చిలుక రెక్కను విరిచేసిండు, కాలెత్తితే కాలును విరిచేసిండు బాలవద్దిరాజు. ఇగ లాభం లేదనుకొని ఫకీరు "నాయన, నా ప్రాణం దియ్యకు నీవు చెప్పినట్లు జేస్త" నని కాళ్ళ బేరానికొచ్చిండు. తన తల్లిని విడిచిపెట్టుమన్నడు. తండ్రులనూ, సైన్యాన్ని బతికించుమన్నడు బాలవద్దిరాజు. అన్నీ చెప్పినట్లు జేసిండు ఫకీరు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఆఖరున "నీవంటి దుర్మార్గుడు బతికుంటే ఈ లోకానికి చానా నష్టం" అని ఆ వజ్రాల చిలుకమెడ విరిచేసిండు బాలవర్ధిరాజు. మాయల ఫకీరు బొబ్బలు పెట్టుకుంట, గిలగిల గొట్టుకుంట పానం విడిచిండు.

బాలవర్ధిరాజు అందరిని దీసుకొని తన రాజ్యానికి బయలుదేరిండు.

**ఆలోచించండి - చెప్పండి**

★ 'కర్కోటకుడు' అంటే ఎట్లా ఉంటాడని అనుకుంటున్నావు?
★ దుర్మార్గుల వల్ల ఎట్లాంటి నష్టాలుంటాయని భావిస్తున్నావు?
★ గండభేరుండ పక్షులు బాలవర్ధిరాజుకు సహాయం చేశాయికదా! అట్లాగే మనం కూడా ఇతరులకు ఎందుకు సహాయం చేయాలి?





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I విని అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. 'బాలనాగమ్మ' కథను విన్నారు కదా! ఈ కథలో మీకు ఆసక్తి కలిగించిన సంఘటన ఏదో చెప్పండి?
2. మీకు తెలిసిన జానపదకథను చెప్పండి.

### II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

**1. కింది జాతీయాలను పాఠంలో ఏ సందర్భంలో ఉపయోగించారో రాయండి.**

అ. అల్లారుముద్దుగా ..............................................................

ఆ. కడుపుల పెట్టుకొని కాపాడుట ..............................................................

ఇ. చిలుకపలుకులు ..............................................................

ఈ. కాలంచేయుట ..............................................................

ఉ. ఆరునూరైనా ..............................................................

**2. పాఠం ఆధారంగా ఎవరు ఎటువంటివారో కింది పట్టికలో రాయండి.**

| పాత్రలు | పాత్రల స్వభావం తెలిపే పదాలు |
|---|---|
| అ. నవాంభోజరాజు | |
| ఆ. బాలనాగమ్మ | |
| ఇ. మాయల ఫకీరు | |
| ఈ. బాలవర్ధిరాజు | |
| ఉ. గండభేరుండ పక్షి | |
| ఊ. లక్ష్మీదేవమ్మ | |
| ఋ. మాణిక్యాలదేవి | |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. నవాంభోజరాజు మారుమనువుకు ఒప్పుకోలేదు కదా! ఐనా బంధువులు, మంత్రులు మొదలైన వారు ఏమని నచ్చజెప్పి ఒప్పించి ఉంటారు?

ఆ. అడవిలో దిక్కులేని పక్షుల తీరుగ తిరుగుతున్న లక్ష్మీదేవమ్మ పిల్లలను మేనమామ వద్దిరాజు ఇంటికి తీసుకొని పోయాడు కదా! అతడు ఆ పిల్లలను ఇంటికి తీసుకొనిపోకపోతే ఏం జరిగి ఉండేదో ఊహించి రాయండి.

ఇ. బాలవద్దిరాజుకు కట్టెసాము, కత్తిసాము, విలువిద్య మొదలైన విద్యలు వస్తాయి కదా! మీకు చదువుతోపాటు ఏయే విద్యలు వస్తాయి? అందులో మీకు బాగా ఇష్టమైన విద్య ఏది?

ఈ. బాలవద్దిరాజు సప్తసముద్రాలు దాటి మాయల ఫకీరు ప్రాణాలున్న చిలుకను పట్టుకున్నాడు కదా! ఆ చిలుకను దొరికిన చోటనే చంపకుండా ఫకీరు దగ్గరకు ఎందుకు తీసుకొనిపోయి ఉంటాడో రాయండి?

**2. కింది ప్రశ్నలకు పది వాక్యాల్లో జవాబులు రాయండి.**

బాలనాగమ్మ కథను సొంతమాటల్లో రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

"సాయంత్రం గండభేరుండపక్షులు రాంగనే ........................." అనే పేరా నుంచి చివరివరకు పాఠం చదువండి. దీని ఆధారంగా గండభేరుండపక్షి, బాలవద్దిరాజు, మాయలఫకీరుల మధ్య జరిగిన సంభాషణలను ఊహించి, రాయండి.

## V పదజాల వినియోగం

**1. కింది వాక్యాల్లోని గీతగీసిన పదాలకు వ్యతిరేకార్థకపదాలను ఖాళీలలో రాయండి.**

అ. కొడుకు పుట్టినందుకు <u>సంతోషపడ్డారు</u>. కాని అతడు ప్రయోజకుడు కానందుకు ...............

ఆ. <u>సుఖము</u> కోరుకుంటే దేన్నీ సాధించలేము. కాని ......................... దేన్నైనా సాధించవచ్చు.

ఇ. మంచివాళ్ళు <u>మేలు</u> చేయాలని చూస్తే, చెడ్డవాళ్ళు ....................... చేయాలని చూస్తారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఈ. సీత జాడ తెలియక విషాదంలో ఉన్న రాముడికి ఆమె జాడ చెప్పి హనుమంతుడు ............... కలిగించాడు.

ఉ. దుర్మార్గుల వల్ల సమాజానికి చెడు జరుగుతుంది. ఐతే గొప్పవాళ్ళ వల్ల సమాజానికి ............ జరుగుతుంది.

**2. కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు అదే అర్థం వచ్చే పదాలను రాయండి.**

ఉదా॥ కొంతమంది చిన్నతనం నుండే యోగాసనాలు సాధన చేస్తారు. జ : అభ్యాసం

అ. మా బడి మా ఇంటికి తూర్పు దిక్కున ఉన్నది.

ఆ. మా తాత పులిహోర ఆరగించాడు.

ఇ. అప్పు కట్టలేదని రాజయ్య భూమిని బ్యాంక్‌వాళ్ళు జప్తు చేశారు.

ఈ. ప్రజల సేవకై తపించిన రాజులు చరిత్రకెక్కారు.

ఉ. నా శిరస్సు వంచి నీకు నమస్కారం చేస్తున్నాను.

**3. కింది జాతీయాలతో సొంత వాక్యాలు రాయండి.**

అ. అల్లారుముద్దుగా = ........................................................................

ఆ. చిలుకపలుకులు = ........................................................................

ఇ. ఆరునూరైనా = ........................................................................

## VI భాషను గురించి తెలుసుకుందాం

**1. కింది ద్వంద్వసమాస పదాలకు విగ్రహవాక్యాలు రాయండి.**

అ. తల్లిదండ్రులు = ........................................................................

ఆ. తోడునీడలు = ........................................................................

ఇ. భీమార్జునులు = ........................................................................

ఈ. కాయగూరలు = ........................................................................

ఉ. ఆటపాటలు = ........................................................................



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## కలిపి రాయడం

★ కింది వాటిని పరిశీలించండి.

1. వారు + ఉండిరి = వారుండిరి
2. ఎవరికి + ఎంత = ఎవరికెంత
3. ఇంక + ఒకరు = ఇంకొకరు

పై ఉదాహరణల్లో రెండేసి పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడటం గమనించారుకదా! ఇట్లా రాయడాన్ని **కలిపిరాయడం** అంటారు. దీనికే **'సంధి'** అని పేరు.

**2.** కింది పదాలను కలిపి రాయండి.

ఉదా: సెలవు + ఇచ్చి = సెలవిచ్చి

అ. మీరు + ఎవరు = ....................................

ఆ. పది + ఇంతలు = ....................................

ఇ. ఏది + ఐనా = ....................................

ఈ. పట్టిన + అంత = ....................................

### ప్రాజెక్టుపని

గ్రంథాలయంనుంచి గాని, వార్తాపత్రికలనుంచి గాని ఏదైనా జానపద కథను సేకరించి, నివేదిక రాసి తరగతిలో చెప్పండి.

### నేనివి చేయగలనా ?

| | |
|---|---|
| ★ నాకు తెలిసిన ఒక జానపదకథను సొంతమాటల్లో చెప్పగలను. | అవును / కాదు |
| ★ పాఠం ఆధారంగా పాత్రల స్వభావాన్ని గురించి పట్టికలో రాయగలను. | అవును / కాదు |
| ★ బాలనాగమ్మ కథను సొంత మాటల్లో రాయగలను. | అవును / కాదు |
| ★ పాఠం ఆధారంగా సంభాషణలు రాయగలను. | అవును / కాదు |

**సూక్తి**

చుట్టూ ఆవరించి ఉన్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి చిన్న దీపాన్నయిన వెలిగించడం మంచిది.



SCERT TELANGANA


Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 11. పల్లెటూరి పిల్లగాడా!

- సుద్దాల హనుమంతు

## బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



## ప్రశ్నలు

1. పై బొమ్మలో ఎవరెవరున్నారు?
2. పిల్లవాడు ఏం చేస్తున్నాడు?
3. ఆ పిల్లవాడిని చూస్తే మీకేమనిపిస్తున్నది?
4. ఇట్లాంటివాళ్ళ జీవితం ఎట్లా ఉంటుందని అనుకుంటున్నారు?

## పాఠం ఉద్దేశం

గ్రామాల్లోని కొంతమంది బీదపిల్లలు బడికి పోకుండా పశువులను కాస్తున్నారు. కూలి పనులకు పోతున్నారు. ఎండలో వానలో తిరుగుతూ బాధలు పడుతున్నారు. అర్ధాకలితో జీవిస్తున్నారు. వారు పడే కష్టాలను, కన్నీళ్లను మనకు తెలియజేస్తూ అటువంటి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలనే ఆలోచనల్ని రేకెత్తింప చేయడమే ఈ పాఠం ఉద్దేశం.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'పాట' అనే ప్రక్రియకు సంబంధించినది. ఒక పల్లవి, కొన్ని చరణాలతో లయాత్మకంగా పాడుకోవడానికి అనువుగా ఉండేదే పాట. సుద్దాల హనుమంతు రాసిన ఈ పాట ఆయన శతజయంతి సందర్భంగా ప్రచురించిన 'పల్లెటూరి పిల్లగాడ' అనే పాటల సంకలనం లోనిది.

## కవి పరిచయం



6-6-1910
10-10-1982

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పాలడుగు గ్రామంలో జన్మించిన సుద్దాల హనుమంతు రెండో ఫారం వరకు చదువుకున్నాడు. తల్లి లక్ష్మీనరసమ్మ. తండ్రి బుచ్చిరాములు. హనుమంతు హేతువాదిగా పేరుపొందాడు. వ్యవసాయశాఖలో గుమాస్తాగా పనిచేసి, కొన్ని కారణాలవల్ల ఉద్యోగానికి రాజీనామా చేశాడు. కళాకారుడైన హనుమంతు అనేక చైతన్యగీతాలు, బుర్రకథ, గొల్లసుద్దులు, పిట్టలదొర, యక్షగానం మొదలైన కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశాడు. సరళమైన పదాలతో అందరికీ అర్థమయ్యే విధంగా ఇతని రచనలు ఉంటాయి.

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదవండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.

## ప్రవేశిక

**పల్లెల్లో నివసించే కొందరు బీదపిల్లలు సరైన తిండిలేక, బడికి పోకుండా పశువులను కాస్తున్నారు. అడవుల్లో తిరుగుతు, అడవిజంతువులతో, కీటకాలతో అపాయాలను ఎదుర్కొంటున్నారు. చాలీచాలని జీతం తీసుకుంటూ యజమానుల వేధింపులను భరిస్తున్నారు. బడికి పోయే తమ ఈడు పిల్లలను చూస్తూ ఎంతో బాధకు లోనౌతున్నారు. అటువంటి వాళ్ళ జీవితం ఎట్లా ఉంటుందో ఈ పాఠంలో చూద్దాం.**

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# I


పల్లెటూరి పిల్లగాడ
పసులగాచే మొనగాడ
పాలుమరచి ఎన్నాళ్ళయిందో ఓ పాలబుగ్గల జీతగాడ
కొలువు కుదిరి ఎన్నాళ్ళయిందో

చాలి చాలని చింపులంగి
సగము ఖాళీ చల్లగాలి
గోనెచింపు కొప్పెర పెట్టావా ఓ పాలబుగ్గల జీతగాడ
దానికి చిల్లులెన్నో లెక్కపెట్టావా

**ఆలోచించండి - చెప్పండి**

★ 'పాలబుగ్గల జీతగాడు' అంటే నీకు ఏమని అర్థం అయింది?
★ "దొడ్డికీవే దొరవైపోయావా" అని కవి పిల్లవాడిని ఎందుకు అన్నాడు?
★ 'చేతికర్రె తోడయ్యిందా?' అనడంలో అర్థం ఏమిటి?

తాటిజెగ్గలా కాలిజోడు
తప్పటడుగుల నడకతీరు
బాటతో పని లేకుంటయ్యిందా ఓ పాలబుగ్గల జీతగాడ
చేతికర్రె తోడైపోయిందా



గుంపు తరలే వొంపులోకి
కూరుచున్నవు గుండుమీద
దొడ్డికీవే దొరవై పోయావా ఓ పాలబుగ్గల జీతగాడ
దొంగ గొడ్ల నడ్డగించేవా

కాలువై కన్నీరుగార
కండ్లపై రెండు చేతులాడ
వెక్కి వెక్కి ఏడ్చుచున్నావా ఓ పాలబుగ్గల జీతగాడ
ఎవ్వ రేమన్నారో చెప్పేవా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## II

పెందలాడ అమ్మనీకు
పెట్టలేదా సద్దికూడు
ఆకలిగొని అడలుచున్నావా ఓ పాలబుగ్గల జీతగాడ
అడవి తిరిగి అలిసి పోయావా

ఆకుతేల్లు కందిరీగలు
అడవిలో గల కీటకాదులు
నీకేమైన కాటువేశాయా ఓ పాలబుగ్గల జీతగాడ
నిజము దాచక నాతో చెప్పేవా


మాయదారి ఆవుదూడలు
మాటిమాటికి కంచె దుంకీ
పంటచేలు పాడుచేశాయా ఓ పాలబుగ్గల జీతగాడ
పాలికాపు నిన్నే కొట్టాడా

నీకు జీతం నెలకు కుంచం
తాలు వరిపిడి కల్తిగాసం
కొలువగా సేరు తక్కువ వచ్చిందా ఓ పాలబుగ్గల జీతగాడ
తలుచుకుంటే దుఃఖ మొచ్చిందా

పాఠశాల ముందుచేరి
తోటి బాలుర తొంగి చూసి
ఏటికోయీ వెలవెల బోతావు ఓ పాలబుగ్గల జీతగాడ
వెలుగులేని జీవితమంటావా

**ఆలోచించండి - చెప్పండి**

- ★ పంట చేనుకు కాపు ఉంటాడు కదా! పంటకు కాపు అవసరం ఏమిటి?
- ★ 'జీతగాని జీవితం వెలుగు లేనిది' అని కవి అన్నాడు కదా! అదెట్లాగో చెప్పండి?





Downloaded from https:// www.studiestoday.com

SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

## సారాంశం

ఓ పల్లెటూరి పిల్లగాడా! నిన్నగాక మొన్న పాలు తాగుతూ, చిన్నపిల్లాడిలా తిరుగుతూ కనిపించేవాడివి. అప్పుడే పశువులను కాయడంలో మొనగాడివైపోయావా? పాలుగారే బుగ్గలతో చిన్న వయసులో జీతానికి పనిచేయవలసిన దుస్థితి నీకు ఎందుకువచ్చిందోకదా!

నీ ఒంటికి చాలీ చాలని చినిగిపోయిన అంగి చల్లని గాలినుండి నిన్ను కాపాడటం లేదు కదా! అందుకే గోనెసంచిని కొప్పెరగా వేసుకున్నవా!? మరి దానికున్న రంధ్రాలు ఎన్నో చూశావా? అది కూడా నిన్ను కాపాడటం లేదు కదా!

తాటిజగ్గలను చెప్పులుగా చేసుకున్నావు. కాని అవి నిన్ను సరిగా నడువనీయడం లేదు కదా! దాంతో నీకు తొవ్వ అవసరం లేకుండ నీ చేతికర్రే నీకు సహాయంగా ఉన్నదికదా !

మందలు పోయే వంపులో ఉన్న బండరాయి మీద కూర్చుంటావు. దొంగతనంగా చొరబడే పశువులను నీ దొడ్డిలోకి రాకుండా ఆపుతావు. నీ దొడ్డికి నీవే దొరవు అయ్యావా? ఇంత లేతవయసులో ఎంత పెద్ద బాధ్యతను మోస్తున్నావోకదా!

నిన్ను ఎవరైనా ఏమన్న మాటలతో బాధించారా? కాలువల్లాగా నీ కండ్ల నుంచి కారే కన్నీళ్లను నీ చేతులతో తుడుచుకుంటూ వెక్కి వెక్కి ఎందుకు ఏడుస్తున్నావు? నీ కష్టాలు, యజమాని పెట్టే బాధలు గుర్తుకొస్తున్నాయా?

పొద్దున అమ్మ నీకు సద్ది అన్నం పెట్టలేదా? అడవిలో తిరిగి తిరిగి ఆకలితో అలసిపోయావా?

అడవిలో ఆకుతినే పురుగులో కందిరీగలో లేదా ఇతర కీటకాలో నిన్నేమైన కుట్టాయా? నిజమేంటో నాకు చెప్పవా?

మాయదారి ఆవుదూడలు మాటి మాటికి కంచెపై నుండి దుంకి వేరే వాళ్ళ పంటపొలాలను పాడుచేశాయా? అది చూసిన ఆ కావలిమనిషి నిన్ను కొట్టాడా?

నీకు నెలకు జీతం కుంచెడు వడ్లు. నీకు కొలిచిన జీతం వడ్లలో తాలువడ్లు, పొట్టు, కల్తీవడ్లు ఉన్నాయా? అవి కొలిస్తే సేరు తక్కువగా ఉన్నాయా? అది తలుచుకొని ఏడుస్తున్నావా?

బడి ముందర నిలబడి, బడిలో చదివే నీ ఈడుపిల్లలను చూసి, ముఖాన్ని ముడుచుకున్నావు. బడికి పోలేని నీ బతుకును తలుచుకుంటూ ఏడుస్తున్నావా? జీవితంలో వెలుగు లేదని బాధపడుతున్నావా?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఇవి చేయండి

### I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. పాటను విన్నారు కదా! ఈ పాటను రాగంతో పాడండి.
2. పల్లెటూరి పిల్లగాని బాధలు ఎట్లున్నాయో చెప్పండి.

### II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

**1. కింది పదాలను చదువండి. తారుమారుగా ఉన్న పదాలను సరిచేసి రాస్తే పాఠంలోని ఒక భాగం అవుతుంది. సరిచేసి రాయండి.**

అ) కంచె దుంకి మాటిమాటికి పాడుచేశాయా పంటచేలు
మాయదారి ఆవుదూడలు కొట్టాడా పాలికాపు నిన్నే జీతగాడ ఓ పాలబుగ్గల

ఆ) వొంపులోకి తరలేగుంపు కూరుచున్నవు
గుండుమీద దొరవైపోయావా
దొడ్డికీవే ఓ పాలబుగ్గల జీతగాడ
నడ్డగించేవా దొంగగొడ్ల

**2. కింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.**

మదునయ్య చేపల వ్యాపారి. పాలేరు రిజర్వాయరులో చేపలు పట్టి అమ్ముతాడు. పెద్ద పెద్ద వలలను నీటిలో వేసి చేపలను పడుతాడు. ఇందుకోసం అతనికో పనిమనిషి కావాలని ఆలోచించి ఒరిస్సా రాష్ట్రంలోని బరంపూర్‌కు పోయి ఆరోతరగతి చదివే గంగయ్య అనే బాలుడి తల్లిదండ్రులతోటి మాట్లాడి పదివేలకు అతడిని పనికి కుదుర్చుకున్నాడు. గంగయ్యను తనవెంట తీసుకొని పాలేరుకు వచ్చాడు. మదునయ్య చెప్పినట్లు విని గంగయ్య రోజూ నీటి ఒడ్డున కూర్చొని చేపలకోసం నీటిలో వేసిన వలను చూస్తూ ఉండేవాడు. ఒక్కోసారి రాత్రికూడా అక్కడే పండుకునేవాడు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు మదునయ్యను శిక్షించారు. గంగయ్యను బడిలో చేర్పించి అతని తల్లిదండ్రులకు తెలియజేశారు.

అ. మదునయ్య ఎవరు? ఏం చేసేవాడు?

ఆ. గంగయ్య ఎవరు? పాలేరుకు ఎందుకు వచ్చాడు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇ. గంగయ్య పనిలో చేరడంవల్ల ఏమేం కోల్పోయాడు?

ఈ. బాలల హక్కులలో గంగయ్య ఏ హక్కులకు దూరమయ్యాడు?

ఉ. మదునయ్యను ఎందుకు శిక్షించారు? ఇట్లా చేయడం సరైందేనా?

ఊ. గంగయ్య తల్లిదండ్రులు చేసిన పని సరైందేనా? ఎందుకు?

**3. కింది వాక్యాలను చదివి తప్పో, ఒప్పో గుర్తించండి. కారణం రాయండి.**

| | | | కారణం |
|---|---|---|---|
| అ. | చదువుకోవడం అందరి హక్కు | తప్పు/ఒప్పు | ................. |
| ఆ. | బాలికలు కూడా బాలురతోపాటు సమానంగా చదువడం. | తప్పు/ఒప్పు | ................. |
| ఇ. | బాలబాలికలకు సమానహక్కులు ఉంటాయి. | తప్పు/ఒప్పు | ................. |
| ఈ. | బాలబాలికలను భయపెట్టడం, కొట్టడం, తిట్టడం. | తప్పు/ఒప్పు | ................. |
| ఉ. | తల్లిదండ్రులు తమ పిల్లలను పనిలో పెట్టడం. | తప్పు/ఒప్పు | ................. |
| ఊ. | పిల్లలు మంచి ఆహారం పొందడం. | తప్పు/ఒప్పు | ................. |
| ఋ. | తెలియనివాటిని, రానివాటిని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం, నేర్చుకోవడం | తప్పు/ఒప్పు | ................. |

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. "సగము ఖాళీ, చల్లగాలి" అని కవి ఏ సందర్భంలో అన్నాడు? ఎందుకు?

ఆ. పశువుల కాపరి వలె బాల్యాన్ని కోల్పోతున్నవారు ఇంకెవరెవరు ఉండవచ్చు?

ఇ. బడిలోని తోటి పిల్లలను చూసిన పసుల కాసే పిల్లవాడు ఎందుకు బాధపడ్డాడో కారణాలు ఊహించి రాయండి.

ఈ. సుద్దాల హనుమంతు గురించి రాయండి.

**2. కింది ప్రశ్నకు 10 వాక్యాల్లో జవాబు రాయండి.**

'పల్లెటూరి పిల్లగాడు, పశువుల కాపరి లాంటి వాళ్ళ జీవితాలు చదువుకుంటేనే బాగుపడుతాయి?' దీనిని సమర్థిస్తూ రాయండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## IV సృజనాత్మకత / ప్రశంస

1. పాఠం ఆధారంగా పిల్లగాని జీవితాన్ని 'ఆత్మకథ' గా రాయండి.

(లేదా)

2. కింది బొమ్మను చూడండి. పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి సంభాషణలు రాయండి.



## V పదజాల వినియోగం

**1. కింది వాక్యాల్లోని గీత గీసిన పదాలకు అర్థాలను రాయండి.**

అ. మా అన్నయ్య బాగా చదివి సర్కారు <u>కొలువు</u> సంపాదించాడు.

ఆ. <u>పెందలాడే</u> లేచి వ్యాయామం చేస్తే ఆరోగ్యం బాగుంటుంది.

ఇ. మా ఊరు పక్కనే <u>ఏరు</u> పారుతున్నది.

ఈ. నీ ముఖం ఏంటి అట్లా <u>వెలవెలబోయింది</u>? ఏదైనా బాధ ఉన్నదా?

**2. కింది పట్టికలోని ప్రకృతి – వికృతి పదాలను జతపరుచండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అ. | పసులు | ( ) | క. | అడవి |
| ఆ. | అంబ | ( ) | ఖ. | గ్రాసం |
| ఇ. | అటవి | ( ) | గ. | పశువులు |
| ఈ. | గాసం | ( ) | ఘ. | అమ్మ |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## VI భాషను గురించి తెలుసుకుందాం

**1. కింది పదాలను విడదీసి రాయండి.**

ఉదా: నాయనమ్మ = నాయన + అమ్మ

అ. నిజాశ్రమంబు = ........................ + ........................

ఆ. పోయితివయ్యా = ........................ + ........................

ఇ. నిజమూహింప = ........................ + ........................

ఈ. వలయమందు = ........................ + ........................

ఉ. ముఖారవిందం = ........................ + ........................

**2. కింద విడదీసిన పదాలను కలిపి రాయండి.**

అ. నిన్ను + అడుగ = ................................

ఆ. ఇడుమకు + ఓర్చి = ................................

ఇ. ఇప్పుడు + ఏమిటి = ................................

ఈ ఎవ్వరు + ఏమనిన = ................................

ఉ. నిమిషము + ఏని = ................................

**3. కింది గీతగీసిన పదాలకు విగ్రహ వాక్యాలను రాసి, సమాసము పేరు రాయండి.**

అ. మనిషి జీవితంలో వెలుగునీడల వలె కష్టసుఖాలు వచ్చిపోతుంటాయి.

ఆ. భూమ్యాకాశాలు ఎప్పుడూ కలువవు.

ఇ. ధర్మాధర్మాలు ఆలోచించి పనిచేయాలి.

ఈ. శాంత్యహింసలు భారతీయ ధర్మానికి మూలస్తంభాలు.

ఉ. సూర్యచంద్రులు లోకానికి వెలుగునిస్తారు.

ఊ. జీవితంలో పైకి రావాలంటే నీతినిజాయతీలు చాలా ముఖ్యం.

ఋ. జాతరకు చిన్నపెద్దలు అందరూ తరలిపోతారు.

**ప్రాజెక్టుపని**

మీ ప్రాంతంలో బడికిపోకుండా ఉండే పిల్లల్ని కలువండి. వారెందుకు బడికి రావడంలేదో, బడిగురించి, చదువుగురించి వారేమనుకుంటున్నారో వివరాలు సేకరించి నివేదిక రాయండి.



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## నేనివి చేయగలనా ?

| | |
|---|---|
| ★ పాటను రాగంతో, అభినయంతో పాడగలను. | అవును / కాదు |
| ★ అపరిచిత పేరాను చదివి జవాబులు రాయగలను. | అవును / కాదు |
| ★ 'పిల్లల జీవితాలు చదువుకుంటేనే బాగుపడతాయి' అనే అంశాన్ని సమర్థిస్తూ రాయగలను. | అవును / కాదు |
| ★ పల్లెటూరి పిల్లగాని జీవితాన్ని ఆత్మకథగా రాయగలను. | అవును / కాదు |

**సూక్తి**

బాలలు భవితకు పునాదులు. వారి బాల్యాన్ని మొగ్గలోనే తుంచకండి.

## చదువండి - ఆనందించండి

### చమత్కార పద్యాలు

1. **ఆకుంటే - ఈకుంటే - మీకుంటే - మాకుంటే** అనే పదాలతో సరదాగా ఒక కవి చెప్పిన పద్యం.

కం. ఆకుంటే వృక్షంబగు
ఈకుంటే లోభియౌను హీనాత్ముండౌ
మీకుంటే మాకిమ్మా
మాకుంటే మేము రాము మల్కిభరామా !

2. **కింది పద్యంలో పైకి ఇన్ని చోట్ల ఉండే వస్తువేదో చెప్పమన్నట్లనిపిస్తుంది. కాని ఇందులోనే జవాబు ఉన్నది. వంగ (వంకాయ) తోటలో ఉంటుంది...... ఇలా ప్రతిదాన్నీ చదువుకొండి.**

ఆ. వంగ తోట నుండు వరి మళ్ళలో నుండు
జొన్న చేల నుండు చోద్యముగను
తలుపు మూల నుండు తల పైన నుండును
దీని భావమేమి తెలిసికొనుడు.

3. **కింది పద్యంలో మూడు పాదాలలోని మూడు ప్రశ్నలకు ఒకే సమాధానం - 'కాయనే' (కాయడానికి)**

ఆ. మామిడేల పూచు మండు వేసంగిని !
బాలుఁడేల పోవు పసుల వెంట
రాజు సేన నేల రహి జేర్చుచుండును !
మూట నొక్కమాట ముద్దుకృష్ణ !



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 12. కాపాడుకుందాం

బొమ్మను చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



ప్రశ్నలు

1. పై బొమ్మలో ఎవరున్నారు?
2. బొమ్మలోని వ్యక్తి ఏమి చేసి ఉండవచ్చు?
3. బొమ్మలోని వ్యక్తి చేసిన పనిని మీరు అంగీకరిస్తారా? ఎందుకు?
3. ప్రకృతిని కాపాడాలంటే ఏమి చేయాలి?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పాఠం ఉద్దేశం

మన చుట్టూ ఉన్న చెట్లూచేమలు, నదులు ఇవన్నీ ప్రకృతిలో భాగమే. అవి మనకు జీవనాధారమై రక్షణ కవచమై నిలుస్తున్నాయి. వాటికి హాని కలిగించకుండా వాటిని కాపాడుకోవడమే మన ధర్మం అని తెల్పడం ఈ పాఠం ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం సంభాషణ అనే ప్రక్రియకు చెందినది.
ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది వ్యక్తుల మధ్య జరిగే మాటల కొనసాగింపు సంభాషణ. సంభాషణలు మన కళ్ళముందు పాత్రలు మాట్లాడినట్లు అనుభూతిని కలిగిస్తాయి.

## విద్యార్థులకు సూచనలు

- ★ పాఠంలోని బొమ్మలను చూడండి. పాఠం ముందున్న ప్రవేశిక చదువండి. పాఠంలోని విషయాన్ని ఊహించండి.
- ★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాలకింద గీతలు గీయండి.
- ★ అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
- ★ పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'పదాలు – అర్థాలు' పట్టిక చూసి, తెలియని పదాలకు అర్థాలను తెలుసుకొండి.

## ప్రవేశిక


**చెట్లు, పక్షులు, జంతువులు, బావులు, నదులు, చెరువులు మొదలైనవన్ని ఈ అందమైన ప్రపంచంలో భాగంగా ఉన్నాయి. వీటిని మనం జాగ్రత్తగా వినియోగించుకుంటూ సుఖంగా జీవించే ప్రయత్నం చేయాలి. కానీ మనిషి తన బాధ్యతను మరచిపోయి ప్రకృతిని రక్షించుకోవడంలో అశ్రద్ధ చేస్తున్నాడు. అందువల్ల ఎన్నో అవస్థలు పడుతున్నాడు. ఆ సంగతులన్నీ తెలుసుకోవాలని ఉందా! అయితే ఈ పాఠం చదువండి.**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# I



**పాఠంలోని పాత్రలు :** అన్నమ్మ – అమ్మమ్మ
నర్సయ్య – తాత
గోపాల్ – మనుమడు
లక్ష్మి – మనుమరాలు

**అన్నమ్మ :** అరేయ్ గోపాల్ ఇట్రా! కోతి లెక్క చెంగచెంగ ఎగురుతున్నవ్. నీకో కోతి పాట వినిపిస్తా.

**గోపాల్ :** కోతి పాటనా? జల్ది పాడవా.

**అన్నమ్మ :** తోకవాయె కత్తి వచ్చె ఢాం ఢాం ఢాం
కత్తివాయె పండు వచ్చె ఢాం ఢాం ఢాం
పండువాయె కుండ వచ్చె ఢాం ఢాం ఢాం
కుండవాయె బొమ్మ వచ్చె ఢాం ఢాం ఢాం
బొమ్మవాయె డప్పు వచ్చె ఢాం ఢాం ఢాం
డప్పువాయె సల్ల వచ్చె ఢాం ఢాం ఢాం
సల్లవాయె పిల్ల వచ్చె ఢాం ఢాం ఢాం

**గోపాల్ :** అబ్బో నీ పాట జోరుగున్నది. కోతి గూడ వింటున్నది.

**అన్నమ్మ :** కోతా! ఏడ ?

**గోపాల్ :** అగో పెరట్ల ఉన్నది – అగో అటురుకుతున్నది.

**లక్ష్మి :** అయ్యో! ఓ కోతి గిన్నెత్తుకపోతున్నదే. ఇంకో కోతి నువ్వులను ఎత్తుకపోయి పెరట్ల చల్లుతున్నదే.

**అన్నమ్మ :** అయ్యో ! రామ ! రామ! ఈ నడుమ కోతులు, గుడ్డేలుగులు, ఇండ్లల్లకు వస్తున్నై. కొట్టు! కొట్టూ! మీ తాతకు జెప్పు. బంగారమసొంటి నువ్వులను పాడుజేసె. అసలే ధరలు మండిపోతున్నై.

**లక్ష్మి :** గిన్నెల అప్పాలన్నీ పట్టుకపోయి కోతి ఇంటి మీద కూచోని తింటున్నది.

**నర్సయ్య :** (కట్టె పట్టుకొని) నడువ్. లే లే నడువ్.

**గోపాల్ :** అమ్మమ్మ నాకొక అప్ప ఇయ్యవా.

**నర్సయ్య :** ఇంకా అప్పాలెక్కడున్నయి? అప్పాల గిన్నెకుగిన్నె కోతి ఎత్తుకపోయింది.

**అన్నమ్మ :** ఏం కోతులయ్య, మునుపు కోతులు తోటల్లనో అడవుల్లోనో ఉండేవి.

**గోపాల్ :** మరిప్పుడు ఇండ్లల్లకెందుకు వస్తున్నై?

**లక్ష్మి :** మరి మనం అడవులను కొట్టివేస్తున్నం కదా!

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అన్నమ్మ : ఔనౌను! ఆ జంతువులు ఉండాల్సిన అన్ని జాగల్లో మనిషి ఉండేటందుకు పోతున్నడు.

గోపాల్ : అందుకేనా మొన్నొక చిరుతపులి కూడా ఊర్లోకి వచ్చినట్టు టీవీల చూసిన.

లక్ష్మి : చిరుతపులేం ఖర్మ! నక్కలు, తోడేళ్ళు, పులులు, సింహాలు ఇట్లా అన్నీ ఊర్లల్లోకి వస్తున్నై అని పేపర్లల్ల, టీవీలల్ల వార్తలు చూస్తనే ఉన్నం గదా!

గోపాల్ : మా దోస్తు వాళ్ల నాయన సెల్‌ఫోన్‌ను కూడ కోతులు ఎత్తుకపోయి నీళ్లల్ల పారేసినయట.

లక్ష్మి : మనం అడవులను నాశనం చేసుకుంట పోతె ఇంకా భయపడే కాలం వస్తది.

గోపాల్ : ఎందుకట్లంటున్నవ్?

నర్సయ్య : అనుడేందిరా, లక్ష్మి సరిగ్గనే చెప్పింది. ఇవాలరేపట్ల మనిషికి ఆశలు ఎక్కువై ప్రకృతినంత పాడుజేస్తున్నడు. కనీసం తన ఇంట్ల కూడ చెట్లను పెంచుతలేడు.

అన్నమ్మ : అడవులు లేకుండ చేస్తున్నరు కాబట్టే వానకాలంల వానలొస్తలేవు. ఎండాకాలం ఎండలకు ఉండలేకపోతున్నం. కాలంగాని కాలంల వానలు పడ్తున్నయ్. ఎండలు కొడ్తున్నయ్.

గోపాల్ : ఔను! మన ఊర్లోని పెద్ద చెరువు ఎప్పుడు ఎండిపోదని నువ్వు చెప్పినవ్ కదా! మరి ఈ సంవత్సరం ఎందుకు ఎండిపోయిందే అమ్మమ్మా?

అన్నమ్మ : మా తాతల నాటి నుంచి అది ఎండిపోయిన దాఖలాలు లేవు. మరిప్పుడు ఎండిపోయింది. చెరువును ఎవరిష్టం వచ్చినట్టు వాళ్లు వాడుతుంటే ఏమైతది మరి?

లక్ష్మి : మన ఊర్ల చెరువు జాగనంత కబ్జాచేసుకుంటపోయి పెద్ద చెరువును చిన్న చెరువు చేసిరి. అందుకే ఈ గతి వచ్చింది.

గోపాల్ : చెరువుల ఉండే జీవులన్ని చచ్చిపోయినట్లేనా?

నర్సయ్య : అంతేగదమరి! చెరువులనే కాదు మనం చేసే పనులతోటి బావులల్ల, నదులల్ల జీవులు కూడా లేకుండా పోతున్నై.

గోపాల్ : ఒక్క చేపలే కదా.

లక్ష్మి : నీ మొహం. ఒక్క చేపలే కాదురా! కప్పలు, తాబేళ్ళు, రొయ్యలు ఇట్ల ఎన్నో జీవులకు కష్టకాలమొచ్చింది.

గోపాల్ : నదులనీళ్లు స్వచ్ఛమైన వంటరు. గదా! మరి మల్లెందుకు శుభ్రం చేయాలని అంటున్నరు.

నర్సయ్య : నదుల నీళ్లు మంచివే గానీ, మన కర్మాగారాల్లోని పాడునీళ్లను, మన స్నానాల పేరిట సబ్బునీళ్లను, బట్టలు ఉతికిన మురికినీళ్లను, నూనె పదార్థాలను....

గోపాల్ : ఆ... ఆ... పశువులను కడిగిన నీళ్లను, రసాయనాలతో, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలను, ప్లాస్టిక్ పదార్థాలను వాటిలో వదిలిపెడ్తున్నం గదా!

లక్ష్మి : అందుకే నీళ్ల శుభ్రత పాయె. మనకు తీరొక్క రోగాలు రావట్టె.

**ఆలోచించండి - చెప్పండి**

- ★ 'అడవి జంతువులు పల్లె బాట పట్టాయి' దీనికి గల కారణాలు చెప్పండి.
- ★ 'చెరువులే గ్రామాలకు మూలాధారాలు' దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.
- ★ మనిషి ఆశే అనర్థాలకు కారణం. దీనిని సమర్థిస్తూ నాలుగు వాక్యాలను చెప్పండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## II

**అన్నమ్మ** : ఏవయ్యా! మన చెరువు కట్టమీద రకరకాల పిట్టలు కనబడేవి. ఇప్పుడు చాలావరకు కనబడుతనే లేవు ఎందుకో?

**లక్ష్మి** : నేను చెప్తా ఎందుకు కనబడుతలేవో,

**గోపాల్** : అగో సెల్ రింగైతున్నది.

**లక్ష్మి** : ఇగో ఈ సెల్‌ఫోన్లే పక్షులను లేకుండా చేస్తున్నయ్.

**గోపాల్** : నీకేమన్న పిచ్చిపట్టిందా? సెల్‌ఫోన్లకు పక్షులకు ఏం సంబంధం?

**లక్ష్మి** : నాక్కాదు పిచ్చి నీకే పిచ్చి. సెల్‌ఫోన్లల్ల మాట్లాడడానికి సిగ్నల్స్ ఎక్కడి నుంచి వస్తున్నయ్?

**గోపాల్** : టవర్‌నుంచి.

**లక్ష్మి** : ఎక్కడికక్కడ సెల్‌టవర్లు పెట్టడంతో వాటి నుంచి వచ్చే తరంగశక్తిని తట్టుకోలేక అనేక పక్షులు చచ్చిపోతున్నవట!

**అన్నమ్మ** : ఓపక్క అడవులు లేకపాయే! నదులు, చెరువులు ఎండిపాయే! జనం మధ్యలో సెల్‌టవర్లాయే! ఇగ ఎట్ల బతుకుతయ్.

**గోపాల్** : తాతా! పొగతోటి గూడా కొన్ని జీవులు చచ్చిపోతున్నవట నిజమేనా?

**నర్సయ్య** : అవును నిజమే. ఆ జీవుల్లో మనం కూడ ఉన్నం.

**గోపాల్** : మనమెట్లుంటం?

**నర్సయ్య** : ఇంట్లోంచి బయట కాలుపెట్టే చాలు. ఏదో ఒక పొగ మన శరీరంలోకి పోతనే ఉన్నది.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

లక్ష్మి : వాహనాల పొగ, ఫ్యాక్టరీల పొగ, ప్లాస్టిక్ చెత్తను కాల్చడంతో వచ్చే పొగ, సిగరెట్లు, బీడీలపొగ... అన్ని పొగలేనాయె.

గోపాల్ : మనం బతుకుతలేం మిగతా జీవులను బతకనిస్తలేం.

అన్నమ్మ : గోపాల్ మంచిగ చెప్పిండయ్యా.

గోపాల్ : మంచిగ చెప్పిన అన్నవ్ గదా! నేను టీవీల పాటలు పెట్టుకుంటా.

అన్నమ్మ : అబ్బా నీ దయరా! అది మాత్రం వద్దు.

లక్ష్మి : ఎందుకు వద్దంటున్నవ్ అమ్మమ్మా?

అన్నమ్మ : మీరు చెవులు చిల్లులుపడేటట్లు, ఇంటి పెంకులు ఎగిరిపోయెటట్లు సౌండు పెట్టుకుంటరు.

నర్సయ్య : చెవులు గిల్లుమనేటట్లు సౌండు పెట్టుకుంటే వాళ్లకదో మజా, సంబురం.

అన్నమ్మ : ఏం మజా? ఏం సంబురం? మొన్న మనకాడ డాక్టరు చెప్పంగ విన్న.

నర్సయ్య : ఏం విన్నవు?

అన్నమ్మ : పెద్ద పెద్ద చప్పుళ్ళతోటి చెవులకు వినే శక్తి తగ్గుతదట!

లక్ష్మి : నిజమే, రోడ్డుమీద వాహనాల చప్పుళ్ళు పెద్ద పెద్ద కార్ఖానాల చప్పుళ్ళు, బోర్లు వేసేటప్పుడు వచ్చే చప్పుళ్ళు...

గోపాల్ : డి.జె సౌండ్స్ కూడానా?

నర్సయ్య : కూడానా ఏంది? అదో పెద్ద దరిద్రం. నిద్రపోనియ్యవు. తిండి తిననియ్యవు. మనుషుల్ని మనుషులుగా ఉండనియ్యవు. సమయం వృథా చేస్తయి.

అన్నమ్మ : డి.జె అంటే ఏంటిదయ్యా?

నర్సయ్య : గదే మొన్న రంగయ్య కొడుకు లగ్గమప్పుడు పెద్ద సౌండు పెట్టుకొని ఎగురలేదా! గదే!

అన్నమ్మ : దాంతోటే గద! నా చెవులు పాడైనయని డాక్టరు చెప్పిండు.

నర్సయ్య : ఈ పోరగాండ్లకు తెలువదాయె. చెబితే వినరాయే. మరేం జేసుడు.

అన్నమ్మ : ఎందుకు తెల్వది? అప్పట్నించి వీళ్లిద్దరు అన్ని ముచ్చట్లు చెబుతనే ఉన్నరు గద!

గోపాల్ : చెపితే ఇగ మేం ఎగురొద్దు, దుంకొద్దా ఏంది?

నర్సయ్య : ఎందో సంబురానికి అట్ల చేస్తరు.

అన్నమ్మ : ఇదేం సంబురం? ప్రాణం పొయ్యె సంబురం. మంచినీళ్లవాయె. మంచిగాలి వాయె, జంతువులువాయె, పక్షులు వాయె. అఖర్న మనంగూడ సక్కగా సుఖంగా ఉండలేకపోతిమి. ఇగ ఎందుకివన్నీ?

**ఆలోచించండి - చెప్పండి**

★ 'సెల్‌టవర్లు పక్షులకే కాక మానవులకు కూడా శాపం' ఎందుకో చెప్పండి.

★ వివిధ రకాల పొగలను పీల్చడం వలన మానవుడు ఎట్లాంటి సమస్యలను ఎదుర్కొంటున్నాడు?

★ శబ్దకాలుష్యం ఎన్ని విధాలుగా జరుగుతున్నది?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# III

**నర్సయ్య** : గంత కోపమెందుకే?

**లక్ష్మి** : అమ్మమ్మ చెప్పింది నిజమే! ఎక్కడ చూసిన స్వచ్ఛతలేదు. అంతా కాలుష్యమే. ఇల్లు కాలుష్యమే, ఒళ్లు కాలుష్యమే. బళ్ళు, గుళ్ళు, రోడ్లు, ఊర్లకూర్లు, పట్నాలకు పట్నాలు .... అన్నీ, అంతా కాలుష్యమే.

**గోపాల్** : మన పనులతోనే అంటవా. కానీ నువ్వు బోర్ల సౌండుతో కష్టమైతున్నదని అంటివి. మరి నీళ్లెట్లా రావాలె.

**లక్ష్మి** : ఓ పిచ్చిమొహమా! చెరువులు, బావులు, నదులు ఇవన్నీ నీళ్లతోటి కళకళలాడితే నీళ్లకేం కష్టం.

**గోపాల్** : చెరువులు, నదులంటే పోనీ బావులెందుకు ఎండిపోతున్నయ్.

**నర్సయ్య** : మీ మోటర్లన్నీ బుర్రుబుర్రున పోవటానికి ఎత్తుకెత్తు రోడ్లన్ని ఊర్లనిండా వేయవట్టిరి. ఇసుమంత జాగ విడిచిపెట్టకుండా ఇళ్లుకట్టవట్టిరి. ఇంటిముందు గచ్చాయె. ఇంటెనుక గచ్చాయె.

**అన్నమ్మ** : అందుకే నీళ్లన్నీ మోరీల్లోకి పోతున్నయ్. మోర్లు కూడా సిమెంట్‌వేనాయె. ఒక్క నీటి చుక్క కూడా భూమి లోపలికి ఇంకుతలేదాయె!

**గోపాల్** : అందుకే బావులు ఎండిపోతున్నయా?

**నర్సయ్య** : ఎనుకట, బావులల్ల నీళ్లు ఎప్పుడుండాలని ఊర్లల్ల, చుట్టుపక్కల, కోనేర్లు, చెరువులు, కుంటలు కట్టినరు. అవన్ని ఇప్పుడు తీసేయవట్టిరి.

**అన్నమ్మ** : మరి ఆ బావులల్ల నీళ్లు ఏడికెళ్లుంటయ్? నీళ్ల కొరకు ఫీట్లకు ఫీట్లు మిషన్లను భూమిలోకి దించవట్టిరి.

**నర్సయ్య** : దాంతోటి భూమి అదిలిపోతున్నది. జంతువులు, పిట్టలు, పాములు, తేళ్ళు భయంతోటి అల్లాడవట్టె.

**లక్ష్మి** : మనకు గూడా రాత్రి నిద్రరాదు. పగలు నడువరాదు. అంతా భయం భయమే.

**గోపాల్** : మన ప్రకృతిని మనమే పాడు జేసుకుంటున్నం.

**అన్నమ్మ** : గోపి మంచిగనే సోయి తెచ్చుకుంటున్నడు.

**నర్సయ్య** : ఔను.


**గోపాల్** : అమ్మమ్మ నువ్వు కోతి పాట పాడినవుగదా! నేనో పాట పాడుతా విను.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పాట :- అడవుల్ని పెంచాలె
జంతువులనుంచాలె డుబుడుక్కుడుండుం
నీళ్ళన్ని ఇంకాలె
బావులను పెంచాలె డుబుడుక్కుడుండుం
చెరువులను చెరపొద్దు
నదిలోకి చెడులొద్దు డుబుడుక్కుడుండుం
పిట్టలూ ఎగరాలె
చెట్లపై నుండాలె డుబుడుక్కుడుండుం
చప్పుళ్లు తగ్గాలె
శాంతింత పెరగాలె డుబుడుక్కుడుండుం
పొగలన్ని పోవాలె
సెగలన్ని తగ్గాలె డుబుడుక్కుడుండుం
మంచి గాలి రావాలె
రోగాలన్ని పోవాలె డుబుడుక్కుడుండుం
జీవులన్నుండాలె
జగమంత మెరువాలె డుబుడుక్కుడుండుం
ఆనందం పొంగాలె
సంతోషం నిండాలె డుబుడుక్కు డుం డుం



## ఆలోచించండి - చెప్పండి

- ★ తేళ్ళు, పాములు భయంతో ఎందుకు అల్లాడుతున్నాయి?
- ★ పర్యావరణ పరిరక్షణకై మీపాఠశాలలో ఎటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు?
- ★ చెరువులు, బావులు నీళ్లతో కళకళలాడడం కోసం ఊరి ప్రజలకు ఎట్లాంటి సలహాలను ఇస్తావు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# ఇవి చేయండి

## I విని, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడడం

1. ఈ పాఠం ద్వారా మీరు ఏం గ్రహించారో చెప్పండి?
2. 'పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత' దీన్ని సమర్థిస్తూ మాట్లాడండి?

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం

**1. పాఠం చదివి కింది మాటలు ఎవరు ఎవరితో అన్నారో రాయండి.**

అ. పెద్ద చెరువు ఎప్పుడు ఎండిపోలేదటగదా! అయితే ఈసారి ఎందుకు ఎండిపోయింది?

ఆ. జనం మధ్యల్లో సెల్‌టవర్లాయె. ఇక ఎట్లా బతుకుతయ్?

ఇ. బావులు, నదులు ఇవన్నీ నీళ్లతోటి కళకళలాడితే నీళ్లకేం కష్టం.

ఈ. తేళ్లు, పాములు భయంతోటి అల్లాడవట్టె.

**2. కింది పేరాను చదివి పట్టికను పూరించండి.**

నేను చెట్టును. మీకు తల్లివంటిదాన్ని. నన్ను నరికి కరువుకోరల్లో చిక్కుకోవద్దు. మానవుల్లారా! అమ్మలాంటి నన్ను కొట్టకండి. కాసుల కోసం అమ్మకండి. పండ్లను, నీడను, ప్రాణవాయువులను ఇచ్చే త్యాగగుణం మాది. మీ కొరకై బతుకుతున్న మమ్ములను నరికే జాతి మీది. చేతనైతే మీ పుట్టినరోజున పది మొక్కలను నాటి నీరుపోసి కాపాడండి. కానీ దయచేసి తుంచకండి.

| | |
|---|---|
| చేయకూడనివి | |
| చేయవలసినవి | |
| త్యాగజీవులు అందించేవి | |
| శీర్షిక | |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## III స్వీయరచన

**1. కింది ప్రశ్నలకు అయిదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ. 'చెరపకురా చెరువులను, చెడిపోతావు' దీనిపై మీ అభిప్రాయాన్ని రాయండి?

ఆ. "అడవులను నాశనం చేసుకుంటపోతే ఇంకా భయపడె కాలం వస్తది" అనడంలో గల ఉద్దేశం ఏమై ఉంటుంది?

ఇ. "మనం సరిగ్గా బతుకుతలేం – జీవరాసులను బతుకనిస్తలేం" దీనితో మీరు ఏకీభవిస్తారా? విభేదిస్తారా? ఎందుకు?

ఈ. 'వాకిళ్ళు కాంక్రీటు గచ్చులాయె' ఇది ఎటువంటి నష్టాలను కలిగిస్తుందో వివరించండి?

ఉ. మీ ప్రాంతంలో ప్రకృతిని ఎన్ని విధాలుగా నాశనం చేస్తున్నారో రాయండి.

**2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. 'ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు భవిష్యత్తు' దీనిని విశ్లేషిస్తూ రాయండి. **(లేదా)**
2. మానవులు, పక్షులు, పశువులు .............. సుఖంగా జీవించాలంటే ప్రకృతి పట్ల మన ఆచరణ ఎట్లా వుండాలి?

## IV సృజనాత్మకత / ప్రశంస

1. 'పర్యావరణ పరిరక్షణ'లో అందరూ పాలుపంచుకోవాలని ఒక పోస్టరు తయారుచేయండి.
2. కింది బొమ్మను చూడండి. బొమ్మ ఆధారంగా సంభాషణలు రాయండి.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## V పదజాల వినియోగం

**1. కింది పదాలు చూడండి వీటికి అదే అర్థం వచ్చే పదాలను పాఠం ఆధారంగా రాయండి.**

అ. తొందరగా ..................  ఊ. ఇంతకుముందు కాలం ......................

ఆ. దురాక్రమణ ..................  ఋ. ప్రాణులు .................

ఇ. శబ్దాలు ..................  ౠ. పిల్లవాళ్లు ............................

ఈ. సంతోషం ..................  ఎ. వాహనాలు .....................

ఉ. కాలువలు ......................  ఏ. వేగంగాపోవడం ...........................

**2. కింది పదాలలో భిన్నమైన పదాన్ని గుర్తించి గీతగీయండి.**

అ. పులి, సింహం, ఎలుగుబంటి, కుక్క

ఆ. బావులు, నదులు, సముద్రాలు, చెరువులు

ఇ. కారు, స్కూటర్, సైకిలు, లారీ

ఈ. బీడిపొగ, వాహనాలపొగ, సాంబ్రాణిపొగ, ఫ్యాక్టరీపొగ

**3. కింది పట్టికను చదివి అందులోని ప్రకృతి-వికృతులను రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| క్తి | అ | డ | వి | ల | చ్చి |
| శ | స | ఆ | శ | బ్దం | అ |
| కుం | ద్దు | రా | త్రి | పా | ట |
| డ | ల | క్ష్మి | సిం | హం | వి |
| స | సిం | స | ము | ద్రం | అ |
| త్తు | గం | వ్వ | అ | స | మ్మ |
| వ | భూ | మి | వి | బు | మ్మ |
| కుం | డం | ము | రా | తి | రి |

ప్రకృతి - వికృతి

ఉదా॥ లక్ష్మి - లచ్చి

.......... ..........

.......... ..........

.......... ..........

.......... ..........

.......... ..........

.......... ..........

.......... ..........

.......... ..........

**4. పాఠంలో గల ఆంగ్లపదాలను వాటి అర్థాలను రాయండి**

ఉదా:- డాక్టరు - వైద్యుడు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## VI భాషను గురించి తెలుసుకుందాం

**1. కింది ఖాళీలను విభక్తులతో పూరించండి. విభక్తుల పేర్లు రాయండి.**

అ. రాజు సేనల ............ వచ్చాడు. ( )

ఆ. దొంగతనం చేయడం ............ పేదవానిగా ఉండటం మేలు. ( )

ఇ. వృద్ధుల ............ ఆదరించాలి. ( )

ఈ. దొంగల ............ పోలీసులు గాలిస్తున్నారు. ( )

**2. కింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి, సమాసం పేరు రాయండి.**

| | | | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|---|---|
| అ. | కృష్ణార్జునులు | = | .............................. | .............................. |
| ఆ. | శివకేశవులు | = | .............................. | .............................. |
| ఇ. | నిరాశానిస్పృహలు | = | .............................. | .............................. |
| ఈ. | భయాందోళనలు | = | .............................. | .............................. |
| ఉ. | న్యాయాన్యాయాలు | = | .............................. | .............................. |

**3. కింది పదాలను విడదీసి రాయండి.**

అ) నీవెక్కడ = ........................ + ........................

ఆ) లేకుంటె = ........................ + ........................

ఇ) మరేమి = ........................ + ........................

ఈ) రామాలయం = ........................ + ........................

**4. కింది పదాలను కలిపి రాయండి**

అ) మేన + అత్త = ....................

ఆ) మనసు + ఐన = ....................

ఇ) ఏమి + అంటివి = ....................

ఈ) దేవ + ఇంద్రుడు = ....................



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**5. కింది ఇచ్చిన పదాలతో ఖాళీలను పూరించండి. భాషాభాగాల పేర్లను రాయండి.**

(అతను, కమ్మగా, కొబ్బరికాయ, వెళ్ళి, అబ్బా)

ఉదా: శంకర్ పామును చూసి అమ్మో! అంటూ పరుగెత్తాడు (అవ్యయం)

అ) రాధ గుడికి వెళ్ళి ........................... కొట్టింది. ( )

ఆ) అమ్మ చేసిన పాయసం .................... గా ఉన్నది. ( )

ఇ) గోపాలు డాక్టరే కాదు, ................ యాక్టరు కూడా. ( )

ఈ) నవీన్ బాసరకు .......... సరస్వతీ దేవిని దర్శించుకున్నాడు. ( )

ఉ) రవి ఉరుకుతూ కిందపడి .............! అని అరిచాడు. ( )

## ప్రాజెక్టుపని

పర్యావరణానికి సంబంధించిన పాటలను, కవితలను లేదా గేయాలను సేకరించండి. నివేదిక రాసి తరగతిలో ప్రదర్శించండి.

(లేదా)

అడవులు / పశువులు / పక్షులు / చెరువులు / నేలతల్లి / బావుల గొప్పతనాన్ని తెలిపే వ్యాసాలను సేకరించి నివేదిక రాసి తరగతిలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా ?

| | |
|---|---|
| ★ 'పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత' అనే అంశాన్ని సమర్థిస్తూ మాట్లాడగలను. | అవును / కాదు |
| ★ అపరిచితమైన పేరాను చదివి పట్టికను పూరించగలను. | అవును / కాదు |
| ★ ఇచ్చిన అంశాన్ని విశ్లేషిస్తూ రాయగలను. | అవును / కాదు |
| ★ ఇచ్చిన అంశానికి సంబంధించి పోస్టర్ తయారుచేయగలను. | అవును / కాదు |

**సూక్తి**

చెఱపబోకు నీరు చెఱువు బావినదుల
కోటి జీవులెల్ల కోలుకోవ
జలము సుద్దిగుండ జాడ్యముల్తొలగును
వినర వినర ఓరి! విశ్వనరుడ!


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఉపవాచకం



ఆజానుబాహుడు...
అరివీరభయంకరుడు...
రణరంగంలో ఎదురులేని ధీరుడు...
దుర్గనిర్మాణధురంధరుడు...
కళాపోషణలో సాటిలేని రసజ్ఞుడు...
అతడొక చారిత్రక పురుషుడు...
అతడే...

# 1. సోమనాద్రి

(చారిత్రక వీరగాథ)



గద్వాల కోట ప్రవేశ ద్వారం (ప్రస్తుతం)

అనేక శతాబ్దాలకు పూర్వం రెడ్డి, వెలమ వీరులు తమ భుజబలంతో రాజ్యాలు సంపాదించుకున్నారు. ఆ స్వతంత్రరాజ్యాలు కొంత కాలానికి ఓరుగల్లు, విజయనగర సామ్రాజ్యాలకు వశమైపోయాయి. ఆ రాజుల పతనం తరువాత అవి నిజాం నవాబుకు సామంత సంస్థానాలుగా మారిపోయాయి. అటువంటి సంస్థానాల్లో ప్రసిద్ధి కెక్కింది గద్వాల సంస్థానం.

శతాబ్దాల చరిత్ర గల ఈ సంస్థానపు రాజులలో మొదటివాడు, ప్రసిద్ధి వహించినవాడు సోమనాద్రి. సోమనాద్రికి 'పెద్ద సోమభూపాలుడు' అనే ప్రసిద్ధ నామం కూడ ఉన్నది. ఇతడు క్రీ.శ.1750 ప్రాంతంవాడు. బక్కమ్మ పెద్దారెడ్డిలు ఈయన తల్లిదండ్రులు. భార్య లింగమ్మ. గద్వాల కోటను నిర్మించింది ఇతడే. అనేక యుద్ధాలలో విజయాలను పొందినవాడు. దైవసహాయంచేత ఈయనకు గొప్ప నిధి దొరికింది. ఆ ధనంతో నగరాన్ని, దేవాలయాలను అభివృద్ధి చేసి, కంచి, శ్రీరంగం, తిరుపతి వంటి చోట్లనుంచి వచ్చిన అనేకమంది కళాకారులకు బహుమానాలను ఇచ్చిన కళాభిమాని. గద్వాల సంస్థానంలోని కాణాదం పెద్దన మొదలైన కవులు రామాయణాది గ్రంథాలు రచించారు. ఈవిధంగా గద్వాలసంస్థానం తెలుగు సాహిత్యాభివృద్ధికి చేయూతనిచ్చింది. సోమనాద్రి ఆరడుగుల ఎత్తుగల గంభీరవిగ్రహం, దృఢమైన నల్లనిశరీరం, సాముచేత కండలు తిరిగిన పొడవైన చేతులు కలిగినవాడు. మిత్రులకు గంభీరంగ, శత్రువులకు ప్రళయకాల రుద్రునివలె కనిపించేవాడు. అతడు తెల్లని గొప్ప జాతిగుర్రంమీద స్వారిచేస్తూ, యుద్ధరంగంలో కలయతిరుగుతూ అజేయుడై ఉండేవాడు.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సోమనాద్రి 'పూడూరు' ను రాజధానిగ చేసుకొని ఆ ప్రాంతాన్ని కొంతకాలం పాలించాడు. నేడు గద్వాల పట్టణంగ ప్రసిద్ధికెక్కిన ప్రదేశమంతా ఆ రోజుల్లో దట్టమైన అరణ్యప్రాంతంగ ఉండేది. ఒకసారి వేటాడడానికి వెళ్ళిన సోమనాద్రి ఆ ప్రాంతాన్ని చూసి, అది తన రాజధానికి అన్ని విధాలా అనుకూలమైనదిగా ఉంటుందని భావించాడు. వెంటనే అక్కడ కోట నిర్మాణం చేపట్టాడు. అయితే ఆ ప్రదేశానికి సమీపంలోనే ఉన్న 'ఉప్పేడు' కోటను సయ్యద్ దావూద్ మియా పాలిస్తున్నాడు. అతడు గోల్కొండ కోట పాలకుడు, నిజాం నవాబూ అయిన నాసిరుద్దౌలాకు ఆప్తుడు. దావూద్ మియా, సోమనాద్రి కోట నిర్మిస్తున్న స్థలం తన ఏలుబడిలో ఉన్నదని అందువల్ల కోట కట్టడానికి వీలులేదని అడ్డు చెప్పాడు.

సోమనాద్రి బాగా ఆలోచించాడు. కార్యసాధకుడైన సోమనాద్రి కోట నిర్మాణం అడ్డుకోవద్దని, నిర్మాణం పూర్తికాగానే తగినంత కప్పం చెల్లిస్తానని చెప్పి, సయ్యద్ మియాను అంగీకరింపజేశాడు. వేగంగా కోట నిర్మాణం పూర్తి చేశాడు. అనుకున్నట్లుగా సోమనాద్రి కప్పం చెల్లించలేదు. పైగా గొప్ప సైన్యాన్ని సిద్ధపరచుకొని, దావూద్ మీదికి దండయాత్రకు సిద్ధపడ్డాడు. విషయం తెలుసుకొన్న దావూద్‌మియా మండిపడ్డాడు. ముందువెనకలు ఆలోచించకుండ సోమనాద్రి మీద యుద్ధం ప్రకటించాడు. రాయచూరు నవాబయిన బసరు జంగు, ప్రాగటూరు కోటకు అధిపతి అయిన ఇదురుసాబు తమ తమ సేనలతో వచ్చి యుద్ధరంగంలో సయ్యద్‌కు బాసటగా నిలిచారు. ఇరుపక్షాల సైన్యాలు గద్వాలకు, రాయచూరుకు మధ్య ప్రాంతమైన 'ఆరగిద్ద' దగ్గర మోహరించాయి. సంకుల సమరం జరిగింది. కొంత సైన్యాన్ని వెంటపెట్టుకొని, సోమనాద్రి స్వయంగా రాయచూరు నవాబును ఢీకొన్నాడు. సోమనాద్రి ధాటికి తట్టుకోలేని బసరుజంగు యుద్ధంనుంచి తప్పుకొని, తన సైన్యంతో ఇంటిముఖం పట్టాడు. సోమనాద్రి పరాక్రమాన్ని గమనించిన ప్రాగటూరు నవాబు కూడ బుద్ధితెచ్చుకొని మెల్లగ జారుకున్నాడు. ఉప్పేడు నవాబు సయ్యద్ దావూద్ మియా మాత్రం మిగిలి, ఏకాకి అయిపోయాడు. ఇక చేసేదిలేక, తాను కూడ ఉప్పేడు దారిపట్టి ఏనుగుపై పారిపోతున్నాడు. సోమనాద్రి తన గుర్రాన్ని ఏనుగుమీదికి ఉసికొల్పాడు. దావూద్ మియా భయపడి ప్రాణాలు దక్కించుకోవడం తప్ప వేరే మార్గం లేదని భావించాడు. వెంటనే తన అపజయాన్ని అంగీకరిస్తూ సోమనాద్రిని శరణు కోరుకున్నాడు.



ఇక ముందెన్నడు సోమనాద్రి జోలికి రానని మాట ఇచ్చాడు. యుద్ధ పరిహారంగా తన యుద్ధచిహ్నాలైన నగారా, పచ్చజెండా, ఏనుగులను సోమనాద్రికి సమర్పించుకొని, తలదించుకొని ఉప్పేడు చేరుకున్నాడు.

ఎట్లానో ఆరాత్రి గడిపాడు సయ్యద్ దావూద్‌మియా. మర్నాడు ఉదయాన్నే తన కోటమీదకి ఎక్కి, గద్వాల కోటకేసి చూశాడు. గద్వాల కోటపై రెపరెపలాడుతున్న తన పచ్చజెండా కనిపించేసరికి కడుపులో మండింది. ఎట్లాగైన



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



తాను కోల్పోయిన వాటిని వెనక్కి తెచ్చుకోవాలనుకున్నాడు. వెంటనే పల్లకిలో హైదరాబాద్ పోయి గోల్కొండ నవాబుతో తన దీనస్థితిని చెప్పుకున్నాడు. సోమనాద్రిని దండించి తనకు మనశ్శాంతిని చేకూర్చుమని కోరాడు. నిజాం నవాబు నాసిరుద్దౌలా, సోమనాద్రి మీదకు దండయాత్ర మంచిది కాదని, ఆ ఆలోచన మానుకోమని రకరకాలుగా నచ్చజెప్పాడు. కాని సయ్యద్ మియా తాను పట్టిన పట్టు విడవలేదు. చేసేది లేక, నిజాం నవాబు గొప్ప సైన్యంతో సోమనాద్రిమీద యుద్ధానికి బయలుదేరాడు.

పూర్వం సోమనాద్రి చేతిలో ఓడిపోయి, పరాభవంతో కుంగిపోతున్న రాయచూరు, ప్రాగటూరు నవాబులు తమ కక్ష తీర్చుకోవాలనే కోరికతో నిజాం సైన్యంలోకి వచ్చి చేరారు. ఈలోగా గుత్తి దుర్గాధిపతి టీకు సుల్తాను, కర్నూలు నవాబు దావూద్ ఖాన్, బళ్ళారి నవాబు తమ పరాక్రమాన్ని ప్రదర్శించడానికి మంచి ఉత్సాహంతో వచ్చి కొత్తగా నిజాం సైన్యంలో చేరారు.

తుంగభద్రానదికి దక్షిణాన ఉన్న 'నిడుదూరు'కు చేరుకున్నది నిజాం సైన్యం. తుంగభద్రకు ఉత్తర తీరంలో ఉన్న 'కలుగోట్ల' గ్రామంలో సోమనాద్రి సైన్యం విడిది చేసింది. ఈ రెండు గ్రామాల్లో ఇప్పటికీ ఆ నాటి యుద్ధపు ఆనవాళ్ళుగా తాత్కాలిక బురుజులు, మిట్టలు దర్శనమిస్తాయి. ఆలస్యం చేయడం ఇష్టంలేని సోమనాద్రే మొదట తన సైన్యంతో తుంగభద్రానదిని దాటి తెల్లవారకముందే నిజాం సైన్యాన్ని ముట్టడించాడు. సాయంకాలం వరకు భయంకరంగా యుద్ధంచేస్తూ నిజాంసైన్యాన్ని చీల్చి చెండాడాడు. చీకటి పడడంతో తన సైన్యాన్ని మరల్చి, నదిని దాటి 'కలుగోట్ల' ను చేరి విశ్రమించాడు.

సోమనాద్రి పరాక్రమాన్ని చూసిన నిజాం నవాబు కలవరపడ్డాడు. వెంటనే దర్బారు చేసి సోమనాద్రిని లొంగదీసుకొనే ఉపాయం చెప్పమన్నాడు. అప్పుడొక సర్దారు, "సోమనాద్రి శక్తి అంతా అతని గుర్రంలోనే ఉన్నది, దాన్ని వశం చేసుకొంటేగాని అతడు వశం కాడు' అని వివరించాడు. వెంటనే నిజాం ఎట్లాగైనా సోమనాద్రి గుర్రాన్ని దొంగిలించి, అతణ్ణి వంచాలని ఆలోచించాడు. "తెల్లారేసరికి సోమనాద్రి గుర్రాన్ని తెచ్చేవారికి జాగీరు ఇస్తను" అని ప్రకటించాడు. చూస్తూ చూస్తూ మృత్యుముఖంలోకి ఎవరు ప్రవేశిస్తారు? చివరకు ఒక సైసు సిద్ధమయ్యాడు. ప్రాణాలకు తెగించి నడుముకు కళ్ళెం బిగించి, ఒంటరిగా కలుగోట్లకు ప్రయాణమయ్యాడు. ఎట్లాగో కష్టపడి సైసు మెల్లగా చప్పుడు కాకుండా గుర్రాన్ని సమీపించాడు. కళ్ళెం తగిలించి పాగానుంచి తప్పించాడు. గుర్రంమీదికి ఎక్కి వేగంగా తిరుగుముఖం పట్టాడు. గుర్రాన్ని చూడగనే నిజాము ఆనందానికి అంతులేకుండ పోయింది. వెంటనే ఆ సైసుకు జాగీరుతో పాటు ఒక బంగారు కడియాన్ని కూడ బహుమానంగా ఇచ్చాడు.

తెల్లవారింది. గుర్రంలేకపోవడాన్ని గమనించిన సోమనాద్రి సైన్యంలో కలకలం బయలుదేరింది. తన కుడిచెయ్యి పడిపోయిందని భావించాడు సోమనాద్రి. అయినా ధైర్యాన్ని విడువలేదు. నిజాం సైన్యంతో తలపడ్డాడు.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఆరోజు ఎట్లాగో యుద్ధం సాగించాడు. సాయంకాలం ఉభయ సైన్యాలూ యుద్ధాన్ని విరమించాయి. కలుగోట్ల చేరుకున్న సోమనాద్రి ఆ రాత్రి తనవారితో సమాలోచన చేశాడు. "తెల్లారేసరికి నా గుర్రాన్ని ఎవరు తెస్తారో, వారికి నా గుర్రం ఒక రోజంత ఎంత భూమిలో తిరుగుతుందో అంత భూమిని ఇనాముగ ఇస్తాను" అని ప్రకటించాడు.

గద్వాలకు పదిమైళ్ళ దూరంలో 'బొచ్చెంగన్నపల్లి' అనే గ్రామం ఉన్నది. అక్కడినుంచి వచ్చిన బోయసర్దారు హనుమప్పనాయుడు ఈ విషయం తెలుసుకొన్నాడు. వెంటనే గుర్రాన్ని తేవడానికి సిద్ధపడ్డాడు. అతడు జొన్నచొప్పను ఒక మోపుగా కట్టి నెత్తిన పెట్టుకొని నిజాం దేరాలను సమీపించాడు. ఆ మోపును అయిదు రూపాయలు ఇస్తేకానీ ఇవ్వను అంటూ బేరం కుదరనివ్వకుండా సోమనాద్రి గుర్రంకోసం ముందు దేరాలకు పోతున్నాడు హనుమప్ప. ఒక ప్రత్యేక స్థలంలో గుర్రం కనపడింది. గుర్రంకూడా హనుమప్పను చూసి సకిలించింది. గుర్రం కళ్ళల్లో కాంతి, నిక్కించిన చెవులు, తల ఆడించడం వంటి చేష్టలను చూసిన సిపాయిలు హనుమప్పనాయుడిని అనుమానంగా చూశారు. అయినా గుర్రం దంటుపుల్లలకోసం ఇట్లా చేసిందనుకొని సమాధానపడ్డారు.

గుర్రాన్ని చూసిన హనుమప్పనాయుడు చొప్పను అతి తక్కువ ధరకు విక్రయించాడు. కొంత సేపటికి ఒకడు వచ్చి క్రయధనం ఇచ్చి వెళ్ళిపోయాడు. ఇదే తగిన సమయమని భావించిన హనుమప్ప వెంటనే గుర్రపు పాగా (అశ్వశాల)లో ఉన్న గడ్డికుప్ప కిందికి దూరాడు. వెల్లకిలా పడుకున్నాడు. గుర్రం కూడా హనుమప్ప కనిపించకపోవడంతో తన్నుకుంటూ కాళ్ళకు కట్టిన గూటాన్ని ఊడబెరికింది. వెంటనే ఒక సిపాయి వచ్చి గూటాన్ని గడ్డిపై మోపి భూమిలోకి పాతాడు. హనుమప్పనాయుడి అరచేతిని చీల్చుకుని ఆ గూటం భూమిలోకి పాతుకు పోయింది.

నొప్పితో ప్రాణాలు పోయే స్థితి వచ్చినా, స్వామి కార్యం తలుచుకుంటూ, కదలక మెదలక ఆ బాధను ఓర్చుకున్నాడు హనుమప్ప. అర్ధరాత్రి అయింది. సైనికులు అంతా నిద్రిస్తున్నారు. హనుమప్ప తనమీద ఉన్న గడ్డిని పక్కకు నెట్టి కూర్చున్నాడు. కుడి చేయి కదలడం లేదు. గూటం కూడా కదలడం లేదు. ఆలస్యం చేయకుండా ఎడమచేత్తో తన నడుముకు ఉన్న కత్తిని లాగాడు. కుడిచేతిని నరుక్కున్నాడు. రక్తపు మడుగులో ఉన్న మొండి చేతిని తలపాగలో చుట్టి గుర్రాన్ని తీసుకొని దేరాలు దాటాడు.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అర్ధగంటలో, ఆనందంతో సోమనాద్రి ఎదుట గుర్రంతో నిలబడ్డాడు హనుమప్ప. ఎడమచేత్తో సలాం చేశాడు. రాజు కోపంతో కన్నెర్ర చేశాడు. హనుమప్ప తన మొండిచేతిని చూపించి, జరిగిందంత వివరించాడు. రాజు ఆశ్చర్యపోయాడు. నాయుణ్ణి కౌగిలించుకొని సన్మానించాడు. అన్న మాట ప్రకారం అప్పటికప్పుడే ఒక దానశాసనాన్ని రాయించి ఇచ్చాడు. గుర్రాన్ని చూడగానే సోమనాద్రి ఉత్సాహం ఉరకలు వేసింది. ఉదయాన్నే తన సైన్యాన్ని వెంటపెట్టుకొని నిజాం సైన్యంమీద విరుచుకుపడ్డాడు. సోమనాద్రి జయభేరి ధ్వనులు నిజాంసైన్యం గుండెల్ని బద్దలుచేశాయి. సోమనాద్రిసైన్యం నిజాంసైన్యాన్ని దావానలంలా చుట్టుముట్టింది. భయంకరంగ యుద్ధం సాగింది. ఆనాటి యుద్ధంలో ప్రాగటూరు, బళ్ళారి నవాబులు హతులయ్యారు. సాయంకాలానికి నిజాం సైన్యాన్ని కర్నూలు కోట వరకు తరమడం జరిగింది. సోమనాద్రి కూడా కొద్దిమంది సైన్యంతో నిజాం సైన్యాన్ని తరుముకుంటూ కర్నూలు కోటలోకి ప్రవేశించాడు. అంతలో అకస్మాత్తుగా కోట తలుపులు మూతపడ్డాయి. కొద్దిమందితో సోమనాద్రి కోటలోపల ఉన్నాడు; మిగిలిన సైన్యం కోట బయట ఉండిపోయింది.

గద్వాల సర్దారులకు భయం ఎక్కువయింది. దిక్కు తోచడం లేదు. కోట తలుపులను చీల్చడానికి ముమ్మరంగా ప్రయత్నించారు. కాని ఫలితం లేకుండ పోయింది. కోట లోపల ఏం జరుగుతున్నదో, బయట ఉన్న గద్వాల సైన్యానికి తెలియలేదు. కొద్ది మందితోనే కోట లోపల ఉన్న తమ నాయకుడు మరణించి ఉంటాడని భావించారు. గద్వాలలో ఉన్న లింగమ్మరాణికి పరిస్థితిని తెలియజేస్తు, తాము తిరిగి వస్తామని కబురు పంపారు. ఆ వీరనారి సమాధానంగా కొన్ని గాజులు, చీరలు, పసుపు, కుంకుమ పంపింది. గద్వాల సర్దారులకు సిగ్గు, క్రోధం కలిగాయి. వెంటనే రెట్టింపు పట్టుదలతో, ధైర్యంతో రంగంలోకి దిగారు. ఎట్టకేలకు కోట తలుపులను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు.

కోటలోపల కొద్దిమంది సైన్యంతోనే ఉన్నా సోమనాద్రి వీరోచితంగ పోరాడుతున్నాడు. తన సైన్యం చాలవరకు హతమైంది. ఈలోగా బయట ఉన్న తన సైన్యం లోపలికి ప్రవేశించి తనకు బాసటగ నిలిచింది. నిజాం సైన్యంలో అలజడి హెచ్చింది. పిడికెడుమందితోనే సోమనాద్రి కోటలోపల అల్లకల్లోలం సృష్టించాడు. ఇప్పుడు తెల్లవారితే ఇంకేం చేస్తాడో అని భయపడ్డారు. చావగా మిగిలిన గుత్తి, రాయచూరు నవాబులు యుద్ధవిముఖులయ్యారు. ఈ స్థితిలో సోమనాద్రితో సంధి చేసుకోవడమే అన్ని విధాల మంచిదని మంత్రులు నిజాం నవాబుకు ముక్తకంఠంతో నచ్చజెప్పారు. ఈ యుద్ధానికి అసలు కారకుడయిన సయ్యద్ దావూద్ మియా ఏం చేయాలో తెలియక ఊరుకున్నాడు.

నిజాం నవాబు మరునాడు ఉదయమే సంధి కోరుతూ సోమనాద్రి దగ్గరకు ఒక రాయబారిని పంపాడు, సమయస్ఫూర్తి గల సోమనాద్రి కూడ సంధికి అంగీకరించాడు. యుద్ధపరిహారంగా కర్నూలులోని కొండారెడ్డి బురుజులో ఉన్న 'ఎల్లమ్మ' ఫిరంగిని, రాయచూరు నవాబు అధీనంలో ఉన్న 'రామ, లక్ష్మణ' అనే పేర్లుగల రెండు ఫిరంగులను సోమనాద్రి స్వీకరించాడు. కర్నూలు ఏలుబడిలోని కొంతభాగాన్ని సోమనాద్రికి ఇచ్చారు. ఈ ప్రకారం సోమభూపాలుడు సంధి చేసుకొని, యుద్ధపరిహారం పొంది, విజయోత్సాహంతో గద్వాల కోటకు చేరుకున్నాడు.

యుద్ధం ముగిసిన తరువాత సోమనాద్రి తాను అన్నమాట ప్రకారం గుర్రం ఒక దినం తిరిగినంత భూమిని హనుమప్పనాయుడికి ఇనాముగ ఇచ్చాడు. ఈ నాటికీ బొచ్చెంగన్నపల్లిలో హనుమప్ప సంతతివారు ఆ భూములను అనుభవిస్తు, తమకు ఆ భూమి ఎక్కువ కావటంవల్ల అందులో కొంత భూమిని ఇతరులకు ఇనాముగ ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

(సురవరం ప్రతాపరెడ్డిగారి 'హైందవ ధర్మవీరులు' అనే గ్రంథం ఈ కథకు ఆధారం)



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఉపవాచకం



పచ్చని అడవిలో ఇసుకవేస్తె రాలనంత జనం
కంకవనం తోడుగా కుంకుమ బరిణెలో గద్దెలకు పయనం
కోయపూజారులతో కొలువైన చిలుకలగుట్ట దేవగణం
తడిబట్టల తానాలతో పూనకాల ప్రభంజనం
నిలువెత్తు బెల్లాలు తల్లులకు మొక్కులుగా సమర్పణం
సంప్రదాయ వేషధారణల నృత్యాల సమ్మేళనం
రెండేళ్ళకొకసారి అంబరమంటే సంబురం – మన మేడారం
కోరిన కోరికలు తీర్చే తెలంగాణ రాష్ట్ర కొంగు బంగారం.

# 2. మన జాతర – జన జాతర

**(సమ్మక్క - సారక్కల మేడారం జాతర)**

జాతర అంటే జనం ఒక్కచోట గుమిగూడడం, కష్టం సుఖం చెప్పుకోవడం. జాతర పదం సంస్కృతపదం 'యాత్ర' కు వికృతిరూపం. ఇప్పుడు ఉత్తరాలు, సెల్‌ఫోన్‌లు, రవాణసౌకర్యాలు ఉన్నాయి కాని ఇవేవీ లేని కాలంలో సకలజనం కలుసుకుని మాట్లాడుకునేది జాతరలోనె. పుట్టినా, చనిపోయినా, ఈ వార్తలన్నీ తెలిసిపోయేది జాతరలోనె. ఊరికి దూరంగా వాగుపక్కనో, అడవిమధ్యనో జాతరలు రెండు మూడు రోజులు జరిగేవి. జనం బండ్లు కట్టుకొని వంటసామాగ్రి తీసుకుని పోయి రెండు మూడు రోజులు ఆత్మీయులతో కలిసి కడుపునిండా మాట్లాడుకొని వచ్చేవారు. మనుషులు కలుసుకోవడం, ఒక ఊరిలో జరిగిన మార్పులు, వింతలు విశేషాలు మరో ఊరికి తెలియడం ఈ జాతరల వెనుక ఉన్న అసలు ఉద్దేశం. ప్రస్తుతం భారతదేశంలోనే అతిపెద్ద జాతరగా పేరుపొందిన 'మేడారం' గిరిజన జాతర గురించి తెలుసుకుందాం.



**జాతర జరిగే స్థలం :** జయశంకర్ జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామం దగ్గర అడవిమధ్యలో 'చిలకల గుట్ట' ఉన్నది. చుట్టు దట్టమైన అడవి. ఇక్కడ రెండేండ్లకొకసారి మూడు


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రోజులపాటు జాతర జరుగుతుంది. మాఘ శుద్ధ పౌర్ణమి (ఫిబ్రవరినెలలో) మొదలుకొని మూడురోజులపాటు జరిగే ఈ జాతరనే సమ్మక్క – సారక్క జాతర అంటారు. ఇది పూర్తిగా గిరిజన సంప్రదాయరీతిలో జరిగే జాతర. కేవలం మన రాష్ట్రంనుంచేకాక పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా లక్షలమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.



**ఎవరీ సమ్మక్క – సారక్క :** గిరిజనులు దేవతామూర్తులుగా కొలిచి ఆరాధించే సమ్మక్క సారక్కలు ఇద్దరు తల్లీకూతుళ్ళు, గిరిజన హక్కులకోసం ఎదురుతిరిగి పోరాడిన వీరవనితలు.

12వ శతాబ్దంలో పూర్వపు కరీంనగర్ జిల్లా 'పొలవాస' ప్రాంతాన్ని గిరిజనదొర మేడరాజు పాలిస్తుండేవాడు. అతడికి సంతానం లేదు. ఒకనాడు వేటకు వెళ్లి అడవిలో పులుల మధ్య ఆడుకుంటున్న చిన్నపిల్లను చూశాడు. దేవుడిచ్చిన వరంగా భావించి ఆ పాపను ఇంటికి తెచ్చి సాదుకున్నాడు. సమ్మక్క అని పేరుపెట్టుకున్నాడు. చిన్నప్పటినుంచే సమ్మక్క చెట్లవైద్యం చేస్తూ తోటి గిరిజనులను రక్షించేది. ఆమెకు మహిమలు ఉన్నాయని, దేవతామూర్తి అనీ గిరిజనులు భావించేవారు. సమ్మక్క గిరిజన గూడానికి తలలో నాలుకయింది.

ఆమెకు పెండ్లి వయసు వచ్చింది. మేడరాజు మేనల్లుడు పగిడిద్దరాజు. ఇతడు కాకతీయులకు సామంతరాజుగా ఉండి మేడారంను పాలిస్తుండేవాడు. పగిడిద్దరాజుకు సమ్మక్కనిచ్చి పెళ్లి చేశారు. సమ్మక్క మేడారం రాజ్యంలోకి అడుగుపెట్టింది. వీరికి నాగులమ్మ, సారలమ్మ అనే ఇద్దరు బిడ్డలు, జంపన్న అనే కొడుకు పుట్టారు. సమ్మక్క ప్రజల పక్షం వహించి పరిపాలనలో మార్పులు చేసింది. గిరిజనులకోసం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టింది. ప్రజల బాగోగులు స్వయంగా తెలుసుకున్నది. మహారాణులంటే మేడల్లోనే ఉంటారు. ప్రజలకు కనిపించరు. కాని మేడారం మహారాణి సమ్మక్క మాత్రం ఎప్పుడు ప్రజలమధ్యనే ఉండేది.

**యుద్ధం అనివార్యం :** అప్పుడు కాకతీయ సామ్రాజ్యాన్ని ప్రతాపరుద్రుడు పాలిస్తుండేవాడు. రాజ్యవిస్తరణలో భాగంగా పొలవాసపై దండెత్తాడు. కాకతీయ సైన్యాన్ని ఎదిరించలేక మేడరాజు పారిపోయి అల్లుడు పగిడిద్దరాజు వద్ద అజ్ఞాతంగా కాలం గడుపుతున్నాడు. తన సామంతరాజు పగిడిద్దరాజు మేడరాజుకు ఆశ్రయమిచ్చినట్టు ప్రతాపరుద్రునికి తెలిసి కోపంగా ఉన్నాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



అప్పుడే కరువు కాటకాలొచ్చాయి. వానలు పడక పంటలు పండలేదు. ప్రజలనుంచి నిర్బంధంగా పన్నులు వసూలు చేయడం సమ్మక్కకు ఇష్టంలేదు. ఆదాయంలేక కాకతీయులకు కట్టాల్సిన కప్పం కట్టలేదు. ఇట్లా రెండు మూడేండ్లు గడిచాయి. కప్పం కోసం కాకతీయులు ఒత్తిడి చేశారు. పగిడిద్దరాజు ప్రజలను పీడించి పన్నులు కట్టలేనన్నాడు. అంతేగాక తన రాజ్యాన్ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాడు.

అసలే పగిడిద్దరాజుమీద కోపంతో ఉన్నాడు ప్రతాపరుద్రుడు. ఈ పనితో వెంటనే యుద్ధం ప్రకటించాడు. అతని మంత్రి యౌగంధరాయణుని నాయకత్వంలో సైన్యం లక్నవరం దగ్గర స్థావరం ఏర్పరుచుకున్నది.

**సమ్మక్క వీరోచిత పోరాటం :** యుద్ధవార్త విన్న సమ్మక్క భయపడలేదు. భర్తకు ధైర్యాన్ని నూరి పోసింది. తమ ప్రజలకోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమన్నది. యుద్ధం మొదలయింది. సంప్రదాయ ఆయుధాలు ధరించి సమ్మక్క కూడా యుద్ధరంగంలోకి దిగింది. వీరితోపాటు కొండాయి, గోవిందరాజు, కూతుర్లు నాగులమ్మ, సారలమ్మ, కొడుకు జంపన్న వీరోచితంగా పోరాడారు.




అతిపెద్ద సామ్రాజ్యమైన కాకతీయరాజు సైన్యం ముందు పగిడిద్దరాజు సైన్యం నిలబడలేకపోయింది. ఒక్కొక్కరుగా అందరు వీరమరణం పొందుతున్నారు. వీరోచితంగా పోరాడుతు గాయపడిన జంపన్న పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి వీరమరణం పొందాడు. పగిడిద్దరాజు కూడ శత్రువుల చేతిలో హతం అయ్యాడు. చివరకు ఒక సమ్మక్క మాత్రమే మిగిలింది. కత్తి పట్టి వీరోచితంగా పోరాడుతూ శత్రుసైన్యాలను ఎదుర్కొన్నది.

యుద్ధంలో ముందుండి పోరాడుతారు తప్ప వెనకనుంచి వచ్చి దెబ్బకొట్టరు. ఇది యుద్ధనీతి. సమ్మక్క పోరాటాన్ని చూసి కాకతీయసైన్యం ఆందోళన చెందింది. ఒక సైనికుడు దొంగచాటుగా వెనుకనుంచి వెళ్లి బల్లెంతో వీపులో పొడిచాడు. గాయపడిన సమ్మక్క గుర్రంమీద ఈశాన్యదిక్కున ఉన్న చిలకల గుట్టమీదికి పోయింది. ఎంత వెతికినా మళ్లీ ఎవరికీ కనిపించలేదు. ఆమెకోసం వెదుకుతున్న గిరిజనులకు ఓ నెమలినార చెట్టు, దానికింద ఓ పుట్ట. పుట్టమీద ఓ కుంకుమ బరిణ కనిపించింది.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఆ బరిణలో పసుపు, కుంకుమ, చెట్లమూలికలు కనిపించాయి. సమ్మక్క తల్లి దేవతారూపం పొందిందని గిరిజనులు నమ్మారు.

**రాజు కల :** మేడారం కాకతీయుల వశమయింది. విజయగర్వంతో ఉన్న ప్రతాపరుద్రుని కలలో కులదైవం 'ఏకవీరాదేవి' కనిపించి సమ్మక్క మానవ రూపంలో వచ్చిన దేవత అని ఆమెకు జాతర జరిపించాలని చెప్పిందట. వెంటనే రాజు తన పురోహితుడిని మేడారం పంపి జాతర ఏర్పాట్లకు ఆదేశించాడట.

**జాతర జరిగే విధం :** జాతరకు ప్రత్యేకంగా గిరిజన పురోహితులు ఉంటారు. వారు నియమనిష్ఠలతో జాతర కార్యక్రమం చేస్తారు. చిలకలగుట్టను గిరిజనులు పవిత్రమైనదిగా భావిస్తారు. ఆ గుట్టపైకి ఎవరూ పోరు.

జాతరకు ముందర ఒక కోయ యువకుడు చిలకలగుట్ట మీదికి పోయి పసుపు కుంకుమ ఉన్న బరిణను, వెదురుగడను తెచ్చి గద్దెలపై నిలపడంతో జాతర మొదలవుతుంది. అతడు పూనకంతో ఉంటాడు. సమ్మక్క గాయపడ్డ చోటును తల్లిగద్దె అని, సారలమ్మ వీరమరణం పొందిన చోటును పిల్లగద్దె అని అంటారు. ఈ తతంగాన్ని 'దేవతలను ఆహ్వానించడం' అంటారు. తర్వాత భక్తులు గద్దెలను దర్శించుకోవడం మొదలవుతుంది. మూడవనాడు దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది.





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



**అమ్మవారి మొక్కులు :** భక్తులు వివిధ రకాలుగా మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరలో బెల్లాన్ని 'బంగారం' అంటారు. భక్తులు నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి చెల్లించుకుంటారు. అంటే తమ బరువుకు సరిపోయిన బంగారాన్ని కొని అక్కడ పంచిపెడుతారు. అంతేకాకుండ ఒడి బియ్యం, తలవెంట్రుకలు ఇయ్యడం, వెదురుతొట్టె కట్టడం, కోడెలను కట్టేయడం ద్వారా తమ మొక్కులు చెల్లించుకుంటారు.

వందల సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ జాతర 1940 నుండి ఎక్కువ ప్రాచుర్యంలోకి వచ్చింది. 1996 సంవత్సరం నుండి ప్రభుత్వం ఈ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పండుగకు మరింత ప్రాచుర్యం ఏర్పడింది.

**పర్యావరణాన్ని రక్షించండి :** మానవ మనుగడకు, అభివృద్ధికి ప్రకృతి ఎంతో ముఖ్యం. చెట్లు, గుట్టలు, వాగులు, వంకలు, ఏర్లు వీటిని కాపాడుకోవలసిన బాధ్యత మనమీద ఉన్నది. ఇవి లేకుంటే వర్షాలుండవు. వనరులు ఉండవు. కరువులు వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇప్పుడు ప్లాస్టిక్ వాడకం ఎక్కువయింది. ఏ జాతరకు వెళ్లినా ప్లాస్టిక్ చెత్త కుప్పలు కుప్పలుగా తయారవుతున్నది. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం దెబ్బతింటున్నది. జాతరలపేరిట ప్లాస్టిక్ చెత్తను తయారుచేయడం, అడవులను నరకడం వంటి వాటిని నివారించాలి.

జాతరలతో సుఖసంతోషాలు పొందాలే కాని పర్యావరణాన్ని పాడుచేసుకోకూడదు. మీరు ఎప్పుడు ఏ జాతరకు వెళ్లినా పర్యావరణానికి హాని కలిగించే పనులు చేయకూడదు.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com





మామిడి తోరణాలు... మంగళవాద్యాలు...
పూలపందిళ్ళు... దీపాల వెలుగులు...
విందుభోజనాలు... వివాహవేడుకలు...
అన్నీ సిద్ధం... ఇంతకూ ఎవరిదా పెళ్ళి...?

# 3. ఎలుకమ్మ పెళ్ళి

తుంగభద్రానది ఒడ్డున ఒక ఊరుండేది. ఆ ఊరికి దూరంగా చిన్న కుటీరంలో బ్రహ్మయ్య, అతని భార్య నివసిస్తూ ఉండేవాళ్ళు. వాళ్ళకు పిల్లలు లేకపోవడంతో ఎవరినైనా తెచ్చి పెంచుకోవాలని భార్యకు కోరిక కలిగింది. భార్యమాట కాదనలేక చుట్టుపక్కల గ్రామాలకు వెళ్ళి అడిగినా పెంచుకోవడానికి పాపనిచ్చేందుకు ఎవ్వరూ ఇష్టపడలేదు.

ధనం లేకపోయినా బ్రహ్మయ్యకు కొన్ని అపూర్వశక్తులున్నాయి. ఒకరోజున బ్రహ్మయ్య కుటీరం ముందర కూర్చొని ఉన్నాడు. కాకి ఒకటి ఎలుక పిల్లను ముక్కున కరుచుకొని వెళ్ళుతుండగా జారి బ్రహ్మయ్య ఇంటిముందర పడింది. వెంటనే బ్రహ్మయ్య, అతని భార్య దాన్ని పైకి తీసి ఒళ్ళంతా తుడిచి చక్కగా నిమిరారు. భార్య భర్తను చూసి, "మనకు పిల్లలు లేరు కదా! మీ మంత్రశక్తిని ఉపయోగించి ఈ ఎలుకను పాపగా మార్చండి" అన్నది.

భార్య మాట కాదనలేక, 'సరే, నీ ఇష్టం!' అన్నడు బ్రహ్మయ్య. ఏదో మంత్రం జపించి కమండలంలోని నీళ్ళను ఆ చిట్టెలుకమీద చల్లాడు. వెంటనే ఆ ఎలుక చిన్న పాపగా మారిపోయింది. బ్రహ్మయ్య భార్య ఆనందించింది. ఆ పాపను అల్లారుముద్దుగా పెంచసాగింది. వాళ్ళిద్దరూ ఆ పాపకు 'మూషిక బాల' అని పేరు పెట్టారు.



కొంత కాలం గడిచింది. పాప పెరిగి పెద్దదయింది. ఎప్పుడూ ఒకచోట స్థిరంగా ఉండకుండా తిరగడం అలవాటయింది. కనిపించిన వస్తువులన్నీ కొరుకడం, చిరుతిండ్లకోసం వెతుకడం, పచ్చి కూరగాయలు తినడం, పప్పుడబ్బాలు వెతకడం, వడ్లబస్తాల దగ్గర, బియ్యం బస్తాల దగ్గర తిరుగడం, రంధ్రాలున్న చోటనే ఆటలాడుకోవడం, పిల్లులు కనిపిస్తే భయంతో ఉరుకడం, మూషికబాలకు సహజలక్షణాలుగా మారిపోయాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇదిట్లా ఉండగా హఠాత్తుగా ఒకరోజున మూషికబాల కనబడకుండా పోయింది. రాత్రి పొద్దుపోయేదాక కూడ బాలిక కనిపించకుండపోవడంతో బ్రహ్మయ్య దంపతులకు ఆందోళన అధికమయింది. ఉదయం లేవంగనే పరిసరాలన్నీ వెతికారు. ఎక్కడ కనబడలేదు. కనిపించినవాళ్ళందరినీ అడుగుతు ఊళ్ళోకి వెళ్ళారు. ఆనవాళ్ళనుబట్టి అటువంటి బాలిక శివాలయంలో కనిపించిందని ఒకాయన చెప్పాడు.


"మీరు చెప్పిన గుర్తులన్నీ ఉన్న బాలికను నేను శివాలయంలోనే చూశాను. ఆలయ ప్రాంగణంలో వినాయక నవరాత్రుల సందర్భంగా పెద్ద వినాయక విగ్రహం ఒకటి ఏర్పాటు చేశారు. నిన్న ఉదయంనుంచి ఆ బాలిక అక్కడే ఉన్నది" అని అసలు సంగతి చెప్పిండు ఆ మనిషి.

వెంటనే బ్రహ్మయ్య, అతని భార్య శివాలయానికి పోయారు. అక్కడ మూషికబాల పూజారి దగ్గరే కూర్చొని, పూజలో అతనికి సాయం చేస్తున్నది. భక్తులకు ప్రసాదాలు ఇస్తున్నది. తదేకంగా వినాయకుణ్ణే చూస్తూ తన్మయమై పోతున్నది. తల్లిదండ్రులను చూసి, తననక్కడినుంచి తోలుకొనిపోతారేమోననే భయంతో దేవుడి విగ్రహం వెనుకకు పోయి దాక్కున్నది.

విషయం గ్రహించిన బ్రహ్మయ్య, వినాయకుడిపట్ల మూషికబాలకున్న భక్తి నెరిగి, దగ్గరికి పిలిచాడు. భయం భయంగనే తండ్రి వద్దకు వచ్చిన మూషికబాల "నాన్నగారూ! నన్ను ఇక్కడి నుంచి తీసుకుపోకండి. నవరాత్రులైపోయే దాకా నేను ఇక్కడే ఉంట" అని బతిమిలాడుకుంటూ కన్నీళ్ళు పెట్టుకున్నది.

తల్లి వద్దని మందలించబోయింది. కాని తండ్రి కూతురు జన్మవిశేషాన్ని గ్రహించి, "సరేనమ్మా! ఉత్సవాలు అయ్యేదాకా ఇక్కడే ఉండు, కాని నిన్ను చూడకుండా మేం ఉండలేము గదా! రోజూ ఉదయమే ఇంటికి వచ్చి స్నానం చేసి, మళ్ళీ పూజ సమయానికి ఇక్కడికి వచ్చెయ్యి, సరేనా?" అన్నాడు.

ఇష్టం లేకపోయినా తండ్రి మాట వద్దనలేక సరేనన్నది మూషికబాల.



అయితే నవరాత్రుల తరవాత కూడ మూషికబాలలో మార్పు రాలేదు. వినాయక నిమజ్జనం తరవాత కూడ ఆ అమ్మాయి తెల్లవారుజామునుంచి, రాత్రి గుడిమూసే దాకా గుడిలోనే ఉండేది. శివాలయంలో వినాయకుడి విగ్రహం దగ్గరనే సమయమంతా గడిపేది. శివుడి కంటే గొప్పగా వినాయకుడికే పూజాదికాలు చేసేది. వినాయకుడికి సమర్పించిన నైవేద్యమే తినేది.

కూతురులోని ఈ విపరీత ధోరణి బ్రహ్మయ్యకు నచ్చలేదు. బడిలో వేస్తే మార్పు వస్తుందని ఆశించి, స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పించాడు. అయినా రోజూ గుడికి వెళ్ళి, బడివేళ దాకా వినాయకుడి సేవలో గడిపేది. సెలవు రోజుల్లో అయితే ఇంటిముఖం కూడా చూసేది కాదు. బడిలో



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



కూడా బాగా అల్లరి చేసేది. ఎక్కడా స్థిరంగా ఉండేది కాదు. పుస్తకాలన్నీ కొరికేది.

మూషికబాల నాలుగో తరగతిలో ఉండగా ఒక సంఘటన జరిగింది. బడిపిల్లలను తీసుకొని వాళ్ళ టీచర్ అడవిలోని చెరువు దగ్గరికి పిక్నిక్‌కు పోయారు. దారిలో గీత అనే ఒక బాలిక ప్రమాదవశాత్తూ, ఆ అడవిలో వేటగాడు పన్నిన వలలో ఇరుక్కున్నది. ఎంతమంది ప్రయత్నించినా ఆ వలనుంచి గీతను తప్పించలేక పోయారు. అప్పుడు మూషికబాల తన పదునైన పండ్లతో ఆ వల తాళ్ళను క్షణాల్లో కొరికి, గీతను కాపాడింది. దాంతో పిల్లలందరికీ మూషికబాలపట్ల ప్రత్యేక అభిమానం ఏర్పడింది. పరుగు పందెంలో కూడా ప్రతిసారీ మూషిక బాలదే మొదటి బహుమతి. మెల్లమెల్లగా మూషిక బాలకు చదువుపట్ల ఇష్టం పెరిగి కళాశాల విద్యకూడా నిరాఘాటంగా పూర్తిచేసింది.

పెళ్ళీడు రాగానే అమ్మాయికి పెళ్ళి చేయాలనుకున్నరు బ్రహ్మయ్య దంపతులు. "మీ మంత్రశక్తిని మరోసారి ఉపయోగించి అమ్మాయికి యోగ్యుడైన భర్తను తీసుకొనిరండి" అన్నది అతని భార్య.

"నా కూతురు పెళ్ళి చేసుకుంటానంటే సూర్యుడినైనా తెచ్చి చేస్తా' అన్నాడు బ్రహ్మయ్య. 'మీకు అంతశక్తి ఉందని నాకు తెలుసు. సూర్యుడే మన అల్లుడౌతాడంటే ఇంకేం కావాలి! నిజం చేయండి" అన్నది.

బ్రహ్మయ్య సరేనని కళ్ళు మూసుకొని ధ్యానం చేయగా వెంటనే సూర్యుడు ప్రత్యక్షమయ్యాడు. తన కూతుర్ని పెండ్లిచేసుకోమని సూర్యున్ని అడిగాడు.

"మీ అమ్మాయిని పెళ్ళిచేసుకోవడం నాకిష్టమే ! కాని ఆమెకు నేను నచ్చానో లేదో అడుగండి" అన్నాడు సూర్యుడు.

వెంటనే బ్రహ్మయ్య కూతుర్ని పిలిచి అడిగాడు.

"నాన్నా, మీరు తెచ్చిన వరుడు బాగానే ఉన్నాడు. కాని మరీ వెలుగులు చిమ్ముతున్నాడు. ఇంతటి మిరుమిట్లు గొలిపే కాంతిని భరించలేను" అంటూ కళ్ళు మూసుకొని, "ఇంతకంటే మంచి వరుడు ఎవరూ లేరా?" అన్నది.

సూర్యుడికంటె గొప్ప వాడెవరా? అని ఆలోచించాడు బ్రహ్మయ్య. వెంటనే సూర్యుడు బ్రహ్మయ్యను చూసి "నా కంటే మేఘుడు గొప్పవాడు" అన్నాడు.

"ఒక్కొక్కసారి దట్టమైన మేఘాలు, నేను పూర్తిగా భూమిపైకి కనపడకుండ మూసేస్తాయి" అంటూ సూర్యుడు వెళ్ళిపోయాడు. ఇంతలో మేఘుడొచ్చాడు. "మా మూషికబాలను పెళ్ళిచేసుకుంటావా?" అన్నాడు బ్రహ్మయ్య. కుమార్తెను కూడా అడిగాడు వెంటనే.

మూషికబాల ఒక్కనిమిషం ఆ మేఘుడి దిక్కుచూసి "నాన్నా! వరుడు అందగాడే గాని నల్లగా ఉన్నాడు. ఇంత కంటే గొప్ప వరుణ్ణి ఎవర్నైనా చూడండి" అన్నది.



SCERT TELANGANA
Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


బ్రహ్మయ్య మేఘుడిదిక్కు చూశాడు. వెంటనే మేఘుడు "వాయుదేవుడు నాకంటే గొప్పవాడు. తన వేగంతో ఆకాశంలో దట్టంగా అలుముకున్న నన్ను నెట్టేస్తుంటాడు" అనుకుంటూ వెళ్ళిపోయాడు మేఘుడు.

మేఘుడు పోగానే వాయుదేవుడిని రప్పించగా, అతడిని చూసిన మూషికబాల "అందగాడే కాని, ఇతనికి అస్సలు నిలకడలేదు. ఈయనకంటే మంచివాడూ గొప్పవాడూ లేడా?" అని తండ్రిని ప్రశ్నించింది.

బ్రహ్మయ్య అన్ని దిక్కులా చూశాడు. వెంటనే వాయుదేవుడు" మీరేం బాధపడకండి. నాకంటే అన్ని విధాలా బలవంతుడైన "మేరుపర్వతుడు" ఉన్నాడు. నేను నా బలంతోని పెద్దవృక్షాలను, ఇండ్లనుకూడా ధ్వంసంచేయగలను. కాని నాకెంత బలమున్నా ఆ పర్వతాన్నిమాత్రం కదిలించలేకపోతున్నా. నీ కూతుర్ని ఆయన కిచ్చి పెండ్లిచేస్తే సంతోషిస్తుందన్న నమ్మకం ఉన్నది" అని వాయుదేవుడు వెళ్ళిపోయాడు. ఆయన పోగానే మేరుపర్వతుడు ప్రత్యక్షమయ్యాడు.

వెంటనే మూషికబాల అతడిని చూసి, "ఈయనేమంత బాగాలేడు; మృదుత్వం లేదు; బండబారినట్లున్నాడు. ఇంతకంటే గొప్పవరుడు లేడా?" అని ప్రశ్నించింది. వెంటనే మేరుపర్వతుడు, "మూషికరాజు ఉన్నాడు. బలమైన, కఠినమైన బండలా ఉన్న నా పర్వతశరీరాన్ని కూడా కొరికి తూట్లు చేస్తాడు. ఆ శక్తి అతనికొక్కడికే ఉన్నది. నీ కూతురికి అతనే సరియైన వరుడు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళిపోయాక 'మూషికరాజు' అక్కడికి వచ్చాడు. అతడిని చూసి చూడగానే మూషికబాల సిగ్గుతో తలవంచుకొని వినయంగా నమస్కరించింది "ఈ వరుడు ఎంత బాగున్నాడో! ఇంత మంచివాడిని దగ్గర్లోనే ఉంచుకొని సూర్యుడనీ, వాయువనీ, మేఘుడనీ ఎవరెవర్నో ఎందుకు చూపించారు? ఏమైతేనేమి ఆలస్యం చేయకుండ ఈ అందగాణ్ణి పెండ్లిచేసుకోవడానికి అనుమతించండి" అన్నది.



వెంటనే తల్లిదండ్రులు మూషికరాజుకు మూషికబాలకు పెండ్లి చేసి వాళ్ళను తమ దగ్గరే పెట్టుకుందామనుకున్నారు. కాని మూషికబాల, పెండ్లికాగానే వాళ్ళను వదిలి భర్తతో వెళ్ళిపోయింది.

బ్రహ్మయ్య, అతని భార్య ఆశ్చర్యపోయి "అందరికంటే ధనవంతుడు, యోగ్యుడూ, చక్కటి అందగాడూ, చదువుకున్నవాడయిన వరుడిని తేవాలనుకున్నా, విధిని ఎవరు తప్పించగలరు? దీని బుద్ధి పోనిచ్చుకోలేదు. ఎలుకగా పుట్టింది, ఎలుకనే పెండ్లాడింది. "ఏమిటో ఈ మాయ?" అనుకుంటూ బాధను దిగమింగుకొని ఉండిపోయారు.

మూలం : **సరస వినోద కథలు,**
నేషనల్ బుక్‌ట్రస్ట్, ఇండియా.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఉపవాచకం



భాషలో యాసల సొగసులు...
కట్టుబొట్టులో సాంస్కృతిక విలువలు...
పండుగల్లో ఆధ్యాత్మిక పరిమళాలు...
పిలుపుల్లో బంధుత్వాల అనుబంధాలు...
జాతరల్లో సామూహిక సంబురాలు...
చేతల్లో ఆతిథ్యపు సౌరభాలు...
ఇక్కడి రైతన్నలు, వృత్తికార్మికులు అనన్య సామాన్య ప్రతిభా సంపన్నులు... మానవీయ విలువలకు దర్పణాలు...
ఒకటేమిటి పల్లెల్లోని చేనూ చెలకా... గడ్డీ గాదం... గొడ్డూ గోదా... చెట్టూ పుట్టా... ఇవన్నీ మన సంస్కృతికి చిరునామాలే... వాటిని వారసత్వంగా అందుకుందాం...

# 4. తెలంగాణ పల్లెలు-సంస్కృతి

తెలంగాణ సంస్కృతికి పల్లెలు పట్టుగొమ్మలు. ఆట, పాట, భాష, యాస, ఇప్పటికీ పల్లెల్లో సజీవంగా ఉన్నాయి. రైతులు, వివిధ వృత్తులవారు ఒకరికొకరు సహకరించుకుంటూ బతికేవాళ్ళు. పల్లెల్లో ప్రజలంతా ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవించేవారు. ఊరిమీది చెరువుతో, ఊరి కింది వాగుతో వారు సహజీవనం చేసేవారు. వివిధ కులాలవారు తమ వృత్తికి సంబంధించిన వస్తువులు తయారుచేసేవారు. వస్తుమార్పిడి జరిగేది. రైతు పండించిన పంటలో అందరికీ భాగం దక్కేది. పండుగలు, జాతరలు, పెండ్లిండ్లకు అన్ని వృత్తులవారి భాగస్వామ్యం ఉండేది. ప్రతి పండుగలో పాట ఒక భాగమైపోయేది. పాటలేని పండుగలు, వేడుకలు తెలంగాణలో లేనేలేవు.

### కొత్త పంట :

'కొత్తంత పండుగలేదు – అత్తంత ఆత్మ లేదు' – అన్నది తెలంగాణలో ఒక సామెత. పంట పండగనే ప్రతి ఇంట్లో చేసుకునే పండుగ 'కొత్త'. వడ్లను దంచి, కొత్తబియ్యం తీసి, వండి, పదిమందిని పిలిచి, కడుపునిండా భోజనం పెట్టి పంపడమే కొత్త పండుగ. ఏడాదిలో రెండుసార్లు పంటను తీస్తారు కాబట్టి కొత్త పండుగను రెండుసార్లు చేసుకుంటారు.

యాసంగి కొత్తకు కూరగాయలు కరువు
వానకాలం కొత్తకు పచ్చటాకులు కరువు అంటారు.

యాసంగి పంట ఏప్రిల్, మే నెలల్లో చేతికి వస్తుంది కాబట్టి అప్పుడే కొత్తను పెట్టుకుంటారు. అప్పుడు నీళ్లులేక కూరగాయలు దొరకవు కాని మోదుగాకులు దొరికి పచ్చటి విస్తర్లకు కరువుండదు. వానకాలంలో కూరగాయలు దొరుకుతాయి కాని పచ్చటి మోదుగు ఆకులు దొరకక విస్తరాకులకు కరువుంటుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇప్పుడు గిర్నీలు వచ్చాయి కాబట్టి బియ్యం సులువుగా దొరుకుతున్నాయి కాని ఒకప్పుడు వడ్లను ఇంట్లోనే దంచి బియ్యం తీసేవారు. కొత్తపండుగరోజు వడ్లను దంచుతూ

అరువయారు రోకండ్లు ఆరు కుందెన్లు
ముప్పయారు రోకండ్లు మూడు కుందెన్లు
రారమ్మా చెలులారా రాజనాలు దంచ
రాజనాలు దంచినారు రాసివోసినారు
అడ్డాగొప్పులవారు ఇద్దరుయారండ్లు
రామాలచ్చుమనులాది లగ్గమెల్లుండి

అని పాట పాడుతారు. రోట్లో వడ్లుపోసి కుందెనపెట్టి రోకండ్లతో దంచుకుంటూ ఒకరు పాట పాడుతుంటే మిగతావారు పాటను అందుకుంటారు.

ఇప్పుడు కడుపునిండ తిండి దొరుకుతున్నది కాబట్టి ఆకలి విలువ, అన్నం విలువ మనకు తెలియడంలేదు కాని కడుపునిండ అన్నం దొరకని కాలంలో ప్రజలకు 'కొత్త' ఒక పెద్ద పండుగనే. ఐదురకాల కూరలతో కుటుంబ సభ్యులేకాక ఇంటి చుట్టుపక్కల వాళ్లతో బంతికూర్చుండి విస్తరినిండా అన్నంపెట్టుకుని 'అవ్వా తింటున్న, అక్కా తింటున్న, నాయినా తింటున్న' అనుకుంటూ పేరుపేరున అందరికీ చెప్పి మారన్నం పెట్టుకుని కడుపునిండ తినే 'కొత్త పండుగ' తెలంగాణ సంస్కృతిలో ఒక భాగం. కొందరైతే కొత్తనాడు తప్పకుండ చేపల పులుసు వండుకుంటారు. కుండను దేవుడిగా పూజించే సంస్కృతికూడా తెలంగాణలో ఉన్నది. పండుగలకు, శుభకార్యాలకు 'కూరాడు' పేరుతో కుండను పూజిస్తారు. కొత్త ఇల్లు కట్టుకొని ఇంట్లోకి వెళ్లినప్పుడు తప్పకుండా మట్టికుండతో కూరాడును నిలుపుకుంటారు. 'కొత్త'నాడు ఈ కూరాడుకు ఒక ప్రత్యేకత ఉన్నది. కూరాడును కడిగి పూదిచ్చి బంతి పూలదండ కట్టి కొత్త అన్నాన్ని నైవేద్యం పెడుతారు.

### సాగువాటు :

"సాగువాటునాడు సాగకపోతే
సాలంతా ఆగిపోతది" అంటారు పెద్దలు.

సాగువాటు అంటే రైతు వ్యవసాయం పనులు మొదలుపెట్టేరోజన్నమాట. దీన్ని ఏరువాక (ఏరొంక) పండుగ అనికూడా అంటారు. రైతు వ్యవసాయం పని చేయని రోజంటూ ఉండదు. కాని సంవత్సరంలో ఒక మంచిరోజు చూసుకొని నాగలికట్టి నాలుగుసాళ్లు దున్ని పారతో నాలుగుసార్లు తవ్వి భూదేవతకు మొక్కుకుంటాడు. సాగువాటు అనేది రైతు జీవితంలో ఒక భాగంగా పల్లె సంస్కృతికి అద్దం పడుతుంది.

ఆరోజు రైతు దంపతులు కూరుకు రాత్రే నిద్ర లేస్తారు. తలంటుస్నానం చేస్తారు. దేవుడికి మొక్కుకుంటారు. అంతకుముందురోజే ఎద్దులను కడిగి కొమ్ములకు చమురు రాస్తారు. నాగలి, పార, తట్ట, చెక్కపార, కొడవలి, గడ్డపార వంటి పనిముట్లను శుభ్రంచేసి ఉంచుకుంటారు. మబ్బులనే రైతు పొలంలోకి వెళ్తాడు. వీలైతే తనతో కొడుకునో కూతురునో తీసుకుపోతాడు. తీసుకుపోయేటప్పుడు కానీ, పొలం నుంచి వచ్చేటప్పుడు కాని రైతు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఎవరితోనూ మాట్లాడడు. పొలంలో నాగలి కట్టి దున్నుతాడు. లేదంటే పారతో నాలుగుతట్టల మట్టిని తవ్విపోస్తాడు. ఇంట్లో ఉన్న అందరూ ఆరోజు నిద్ర లేచారంటే మళ్లీ పొలం నుంచి రైతు ఇంటికి వచ్చేవరకు నిద్రపోరు. కొందరు రైతుదంపతులైతే ఆరోజు 'ఒక్కపొద్దు' ఉంటారు. వరికోత విషయంలో కూడా ఇట్లాంటి పద్ధతులనే పాటిస్తారు రైతులు.

ఇప్పుడు ట్రాక్టర్లు వచ్చి వ్యవసాయ పద్ధతులు మారాయి కాని ఇంతకుముందు రోజుల్లోనైతే సాగువాటు భక్తిశ్రద్ధలతో చేసుకునే శుభకార్యం.

**కులవృత్తులు :**

డబ్బు వ్యాప్తిలోకి వచ్చాక గ్రామాల్లో వస్తువులను కొనుక్కోవడం మొదలయింది కాని అంతకుముందయితే వస్తుమార్పిడే ఉండేది. ఎవరికివారు తమ తమ కులాలకు సంబంధించిన వస్తువులు తయారుచేసి, ఆ వస్తువులను ఇచ్చి తమకు అవసరమైన వాటిని తీసుకునేవారు. ఈ కులవృత్తులన్ని వ్యవసాయానికి అనుబంధంగా ఉండేవి.

రైతుకు కావలసిన నాగండ్లను, గొర్రులను ఇతర కర్ర పనిముట్లను వడ్రంగివాళ్లు తయారుచేసి ఇచ్చేవారు. కర్రు, కొడవలి, పార, గడ్డపార, బండికమ్ములు మొదలైన ఇనుపవస్తువులను కమ్మరివాళ్ళు తయారుచేసి ఇచ్చేవారు. కుండ, గురిగి, పటువ, ఎసుల, కాగు, గూన వంటి మట్టివస్తువులను కుమ్మరి వాళ్ళు తయారుచేసి ఇచ్చేవాళ్ళు. బంగారు నగలను అవుసులవాళ్ళు తయారుచేసేవారు. మంగలివాళ్లు సవరంపని చేస్తే; పద్మశాలివాళ్ళు బట్టలు నేసేవారు. మేదరివాళ్ళు, ఎరుకలవాళ్ళు తట్ట బుట్టలను అల్లేవారు. బట్టలను మేరవాళ్ళు కుట్టేవాళ్ళు. కోమటివాళ్ళు అందరికి కావలసిన ఇతర సరుకులను అమ్మేవారు. రైతులు వీళ్లనుంచి తనకు కావలసిన వస్తువులను తీసుకుని పొలం దున్ని పంటను పండించేవారు. పండించిన పంటను అన్నికులాల వారికి 'ఎరం' పేరుతో పంచేవారు. ఈ ధాన్యాన్ని ఆయా కులాలవారు తమ తిండికి సరిపోను నిలువ చేసుకుని మిగతాది షావుకారికి అమ్మి ఇతర వస్తువులు తీసుకునేవారు.



రైతు ఏ వస్తువును కొనే అవసరం లేకుండా వివిధరకాల పంటలను పండించే వాడు. నూనెకోసం పల్లికాయలు, నువ్వులు, కుసుమలను పండించేవాడు. వాటిని గానుగ పడితె అటు మనుషులకు నూనె, ఇటు పశు వులకు మేత దొరికేది. చెరుకును పండించి బెల్లం తీసేవారు. బెల్లం తీపి వంటకాలకు ఉపయోగపడేది. అన్నిరకాల కూరగాయల్ని పండించేవారు. అవి వంటకోసం ఉపయోగ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



పడేవి. పసుపు, మిర్చి, ఆవాలు, జీలకర్ర వంటి దినుసులను కూడ పండించేవారు. డబ్బుతో పని లేకుండా తమ దగ్గర ఉన్నది ఇచ్చి తమకు అవసరమైంది తీసుకునేవారు. ఇది కాకుండ వ్యవసాయంతో, కుల వృత్తులతో సంబంధంలేని కళాకారులు కూడ గ్రామంలో ఉండేవారు. వారు తమ కళల నైపుణ్యాలతో ప్రజలను మెప్పించి వారి వద్దనుంచి తమ అవసరాలకు సరిపోను వస్తువులు, ధాన్యాన్ని సేకరించే వారు. డబ్బు ప్రచారం లోనికి వచ్చినతరువాత ప్రజలమధ్య ఈ సంబంధం తెగిపోయింది. ప్రతి వస్తువునూ రూపాయల్లో కొలిచే పద్ధతి మొదలయింది.

**పాడి :**

ఊర్లో నాలుగు పాడి బర్లుంటే చల్ల, చమురు ఊరందరికీ పంచబడేది. బర్లపాలను పిండి, పిడకలతో అగ్గిజేసి కుండల్లో కాగబెట్టేవారు. పాలు కాగినంక తోడువేసి పెరుగును చేసేవారు. పాలకుండ అడుగున 'పాలగోకు' ఉండేది. కశికతో గీరి పిల్లలకు పెట్టేవారు. ఇది మహారుచిగా ఉండేది.

తోడు కుదురుకుని పెరుగు తయారయ్యాక కుండలో పెరుగును పోసి కవ్వంతో చిలికి చల్లను తయారు చేసేవారు. ఈ చల్లను ఊరంతా పంచేవారు. చల్ల కావలసినవారు కొంత 'తవుడు' తీసుకపోయి ఇచ్చి చల్లను తెచ్చుకునేవారు. తవుడు బర్రెకు దాణాగ ఉపయోగపడేది. ఇంటికివచ్చిన చుట్టానికి కడుక్కోవడానికి నీళ్లు ఇచ్చి తాగటానికి మట్టి ముంతలో చల్లను ఇచ్చేవారు. ఇప్పుడు పాలకేంద్రాలు, పాల పాకెట్లొచ్చి ఊరినిండా బర్లున్నా చల్లకు కరువే వచ్చింది. పాలల్లో కూడ కల్తీ కలిసి ఆరోగ్యం పాడయిపోతున్నది.

**ఆటపాటలు :**

పల్లెల్లో ఆటపాటలు విభిన్నంగా ఉండేవి. గోటీలు, చిర్రగోనె, కబడ్డి, గుడ్డిరాజు, ఓమనగుంటలు, గచ్చకాయలు, తొక్కుడుబిళ్ళ, పరమపదసోపానపటం, పచ్చీసు, అష్టాచెమ్మ, మట్టికుప్పలు, రేసు, కాశెపుల్ల, దాల్డడి దస్సన్నపాడి వంటి ఆటలతో శారీరక దృఢత్వమే కాదు మానసిక ఎదుగుదల ఉండేది. కలిసి ఆడటం వలన స్నేహం బలపడేది. జీవితంలో పోటీతత్త్వం పెరిగేది. బతుకమ్మ, కోలాటం, జాజిరి, అలావా, చప్పట్లు వంటి ఆటల్లో పాటలు కూడా ఉండేవి. పాటను ఆటను కలిపి లయబద్ధంగా ఆడి పాడటంలో సంగీతం, సాహిత్యాల్లో ప్రవేశం లభించేది. గ్రహణశక్తి పెరిగేది. పాటల ద్వారా మంచి విషయాలు, చరిత్ర తెలిసేది. ఆలోచనా పరిధి విస్తరించేది. తరం నుంచి తరానికి ఆచార వ్యవహారాలు తెలిసేవి. భాషాపరిజ్ఞానం అలవడేది.

ఈ ఆటలన్నింటిని ఇప్పుడు క్రికెట్ మింగేసింది. సంప్రదాయపు ఆటలచోట అడుగుపెట్టిన క్రికెట్ పిల్లలకు ఆవేశాన్ని, కోపాన్ని తప్ప ఆనందాన్ని ఇవ్వలేక పోతున్నది. కనుక మన ఆటలలోని గొప్పదనాన్ని గుర్తించి శారీరక మానసిక ఆనందాలతోపాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి.

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### చెరువు :



తెలంగాణ సంస్కృతిలో చెరువు ఒక భాగంగా ఉండేది. చెరువు పంటలకు నీరు అందించడమే కాదు ఆటపాటలకు కూడా చెరువే చిరునామ. ఎండాకాలం వచ్చిందంటే చాలు పిల్లలంతా చెరువుగట్టున ఉండేవారు. బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు ఊరంత చెరువుగట్టున ఉండేది. వర్షాకాలం చెరువులో చేపపిల్లల్ని పోసిన బెస్తవాళ్లు యాసంగి పంట తర్వాత చేపలకోసం చెరువులోకి దిగేవారు. ఊరి బర్లన్ని మేతకు వెళ్ళేటప్పుడో ఇంటికి వచ్చేటప్పుడో చెరువులో ఒకసారి మునిగేవి.

చెరువు నీళ్లను పొలాలకు సమంగ పంచడానికి 'పెద్ద నీరటికాడు' ఉండేవాడు. ఇతడు తూములను జాగ్రత్తగా చూసుకుంటూ నీళ్లను కాలువలకు సమంగా పంచేవాడు. ఒక్కొక్క కాలువకు ఒక నీరటికాడు ఉండేవాడు. అతడు కాలువల్లోని నీటిని పొలాలకు సమానంగా పంచేవాడు. వీరిద్దరు కలిసి నీటిచుక్కను కూడా వృథా పోనీయకుండా పంటచేలకు ఉపయోగించేవారు. 'పెద్దనీరటికాడు' పదవి వంశపారంపర్యంగా వచ్చేది కాని చిన్ననీరటిగాళ్లను ఆయా పొలాల రైతులే నియమించుకునేవారు.

ఈ నీరటికాళ్ళు వడ్ల కల్లాలమీద రైతులదగ్గర వడ్లను ఎరంగా తీసుకునేవారు.

చెరువుతో భూగర్భజలాలు పెరిగేవి. దానితో గ్రామంలో తాగునీటికి కొరత ఉండేది కాదు. పిల్లనివ్వాలంటే ఆ ఊరిలో చెరువు ఉందా లేదా అని చూసేవారంటే చెరువుకున్న ప్రాముఖ్యత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. గొలుసు చెరువులు తెలంగాణకు ఒక వరం. ఒక ఊరిచెరువు నుండి అలుగువారి మరో ఊరి చెరువు నిండేది.

ఇప్పుడు చెరువులు ఎండిపోయినయి. కొన్ని ఊళ్ళలో చెరువులు కబ్జాలకు గురయ్యాయి. చెరువు మాయం కావడంతో చెరువుతో అల్లుకున్న సంస్కృతికూడ మాయమయింది. నీళ్ళకు కటకట ఏర్పడింది. చివరికి సీసాల్లో నీళ్లను నింపి అమ్ముతున్నరు. కనుక చెరువులను పునర్నిర్మించుకుందాం. ప్రకృతిని రక్షించుకుందాం.

### లగ్గాలు, పండుగలు :

ఒకరి ఇంట్లో లగ్గం జరుగుతుందంటే చాలు సబ్బండవర్ణాలతో ఆ లగ్గం ముడిపడి ఉండేది. లగ్గంలో జరగాల్సిన కార్యక్రమాలకు, పనులకు వాళ్లు వచ్చేవారు. అప్పుడు షామియానాలు ఉండేవి కావు. ఇరుగు పొరుగు వారొచ్చి పందిర్లు వేసేవారు. విస్తర్లు కుట్టేవారు. వడ్లు దంచి బియ్యం చేసేవారు. దంచిన బియ్యంలోనుంచి రాళ్లుఏరి బియ్యం, నూకలు వేరుచేసేవారు. కుమ్మరివారు పోలుముంతలు, కూరాటి కుండలు ఇవ్వటం, మంగలివారు మైలపోలు తియ్యటం, బత్తినివారు సన్నాయి వాయించడం, తమ్మలివారు పూలు అల్లివ్వటం, చాకలివారు పత్రికలు పంచటం, సమాచారం చేరవేయటం, అవుసలివారు పుస్తెలు, మెట్టెలు తెచ్చివ్వడం చేసేవారు. బ్రాహ్మణులు సంప్రదాయబద్ధంగా వివాహం చేయించేవారు. ఊరిలో ఒకరింట్లో లగ్గం అయితే అందరికీ పని ఉండేది.

లగ్గాల్లో విందుభోజనాలు కూడా వేరుగా ఉండేవి. ఎవరింట్లో వాళ్ళే కార్యక్రమాలు చేసుకునేవారు. ఇప్పటితీరుగ ఫంక్షన్‌హాళ్ళు లేవు. ఇంట్లో చాప వేసి అందరిని కూర్చోబెట్టే వారు. ఇస్తర్లలో భోజనం పెట్టేవారు. స్టీలు, సత్తుగ్లాసుల్లో నీళ్లుపోసేవారు. ఒక పెండ్లివంటకు సరిపోను బోళ్లు, సామాన్లు ఇండ్లల్లో ఉండేవి. లేనివాళ్ళు ఇతరుల వద్దనుంచి



SCERT TELANGANA

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సేకరించేవారు. బంతిలో కూర్చుండి భోజనం చేసినప్పుడు అన్నం సరిపోయినవారు విస్తరి అంచును మడిచేవారు. అందరు తిన్నతరువాతనే లేచి చెయ్యి కడుక్కునేవారు.

ఇప్పటి లగ్గాలన్ని ప్లాస్టిక్ మయమైపోయాయి. పందిరికి కట్టే పువ్వులనుంచి నీళ్లుతాగే గిలాసదాక ప్లాస్టిక్ వస్తువులనే వాడుతున్నాము. ఇది పర్యావరణాన్ని బాగా కలుషితం చేస్తున్నది.

పిల్లలు పుట్టినప్పుడు పురుళ్లు, పుట్టెంటికలు వంటి పండుగల్లో కూడ ఊరందరికి భాగస్వామ్యం ఉండేది. కావలసిన వస్తువులు ఒకరినుంచి ఒకరు తీసుకునేవారు. ఉగాది, ఏకాదశి, పెత్తరమాస, దసర, వినాయకచవితి, పీర్ల పండుగ, హోళీ వంటి పండుగల్లో ఎక్కడా పర్యావరణానికి హానిచేసే వస్తువులను ఉపయోగించేవారు కాదు. చెట్టుమీద పూచిన పువ్వులు, మట్టితో చేసిన బొమ్మలు మాత్రమే ఉపయోగించేవారు.

**కుటుంబ సంస్కృతి :**

పల్లెల్లో ఉమ్మడి కుటుంబాలే ఎక్కువగా ఉండేవి. ఇండ్లు పెద్దగా ఉండేవి. కొందరి ఇండ్లల్లో దేవుని అర్ర, మన్సాల (మొగసాల), గరిషె అర్ర, బంకులు, వంటిల్లు అని వేరువేరు గదులుండేవి. ధాన్యాన్ని నిలువ చేయటానికి గరిషె అర్రను ఉపయోగించేవారు. ఇంట్లో తాతలు, అమ్మమ్మలు, నాయినమ్మలు, పెద్దమ్మలు, చిన్నమ్మలు, పెద్దనాయినలు, చిన్నాయినలు, అత్తమ్మలు, మామయ్యలు అందరు కలిసి ఒకేచోట ఉండేవారు. కుటుంబపెద్దగా అవ్వనో నాయననో ఉండేవారు. ఎవరు ఏంపని చెయ్యాలన్నది చెప్పేవారు. చిన్నపిల్లల్ని పొద్దంతా పట్టుకుని ఉండడానికి ఇంట్లో అవ్వనో తాతనో ఉండేవారు. వాళ్లు పిల్లలకు ఆటలు, కథలు, పాటలు నేర్పేవారు. రామాయణం, భారతం వంటి పురాణాల్లోని కథలతో నీతిబోధ చేసేవారు. తప్పు ఒప్పులను వివరించి చెప్పేవారు.

పొద్దున్నే, సాయంత్రమో, తీరికవేళల్లోనో అందరు ఒకచోట కూర్చుండి మంచిచెడ్డలు చెప్పుకునేవారు. పిల్లలు వారినుంచి ఎంతో నేర్చుకునేవారు. రాత్రిపూట పిల్లల్ని నిద్రపుచ్చడానికి అవ్వనో తాతనో మంచి మంచి కథలు చెప్పేవారు. ఒకరి బాధలు ఒకరు పంచుకునేవారు. కష్టం, సుఖం, శ్రమ, నీతి, వినయం, మర్యాదలు పిల్లలకు చిన్నప్పటి నుంచే అలవాటు పడేవి.

ఉమ్మడి కుటుంబాలు పోయి వ్యక్తిగత కుటుంబాలు వచ్చాక మనుషులు ఒంటరివారైపోయారు. కష్టసుఖాలను పంచుకొని, మంచిచెడ్డలు చెప్పుకునే సంస్కృతి మాయమైపోయింది.

**వినోదాలు :**

పల్లెల్లో ప్రజలు నాటకాలు, యక్షగానాలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, చిందుబాగోతాలతో కాలక్షేపం చేసేవారు. వీటితో ప్రజలకు మంచి సందేశం అందేది. రాత్రంత మెలకువతో ఉండి నాటకాలు, బాగోతాలు చూసేవారు. ఎండకాలం వచ్చిందంటే చాలు ఏ చెట్టుకిందనో, కూలిన గోడలమధ్యనో బాగోతాలు ఆడేవారు. ఆ పాటలు విన్న పిల్లలు మరునాడు ఏ చూరుకిందనో అరుగులమీదనో అదే పాటలతో ఆటలను ఆడేవారు. ఇప్పుడు ఇంటింటా టీవీలు, సినిమాలు వచ్చాయి. టీవీల్లో అసభ్య సన్నివేశాలతో సీరియళ్లు వస్తున్నాయి. అవి మనుషుల్లో జుగుప్సను, దురాలోచనలను పెంచుతున్నాయి. కారణాలు ఏవైనా పల్లె సంస్కృతి కనుమరుగైపోతున్నది. ఆపదయిన, ఆనందమైనా సమిష్టిగా పంచుకునే జనం ఎవరికివారుగ విడిపోతున్నారు. దీనివల్ల లాభంకంటే నష్టమే ఎక్కువగా ఉన్నది.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com





"ఇదిగో భద్రాద్రీ - గౌతమి అదిగో చూడండి
ముదముతో సీతా ముదిత లక్ష్మణులు
కదిసి కొలువఁగా రఘుపతి యుండెడి" అంటూ
రాళ్ళను సైతం కరిగించే రాగాలతో
తేనెలూరె కమనీయ స్వరాలతో
కోసలేంద్రుని మదిగెలిచి
కోదండపాణికి కోవెలకట్టి
చరిత్రకెక్కిన చరితార్థుడు

# 5. వాగ్గేయకారుడు రామదాసు

## గోదావరి - భద్రాచలం :

భారతదేశంలో పవిత్రమైన నదుల్లో గంగా యమునల తర్వాత చెప్పుకోదగ్గది గోదావరి. గోదావరి మానవులకు సకల సౌభాగ్యాలను ప్రసాదిస్తుంది. గోదావరి దక్షిణ భారతదేశంలోని నదుల్లోకెల్లా పొడవైనది. ఇది మహారాష్ట్రలోని నాసికాత్రయంబకం క్షేత్రంలో పుట్టి ఎత్తైన కొండల మధ్య ఇరుకైన మార్గాలగుండా చిన్న చిన్న నదుల్ని కలుపుకుంటూ 900 మైళ్ళు ప్రయాణించి బంగాళాఖాతంలో కలుస్తుంది.

ఈ గోదావరికి ఉత్తరపుటొడ్డున దట్టమైన అడవుల మధ్య భద్రాచలం ఉన్నది. అయితే ఆ అడవుల మధ్యనే 16వ శతాబ్దం తర్వాత ప్రస్తుతం ఉన్న భద్రాచలం పుణ్యక్షేత్రం రూపుదిద్దుకున్నది. భద్రాచలాన్నే భద్రాద్రి లేక భద్రగిరి అని కూడా అంటారు.

## గోల్కొండ రాజ్యం - తానాషా :

దక్షిణ భారత రాజ్యాల్లో గోల్కొండ రాజ్యం కూడా ఒకటి. గోల్కొండను పాలించిన రాజులు ప్రజల హితం కోరినవారు. ధర్మబద్ధంగా పాలించారు. ఆ రాజుల మాతృభాష తెలుగు కాదు. అయినా వాళ్ళలో కొందరు తెలుగు నేర్చుకొని తెలుగు భాషను ప్రోత్సహించి తెలుగు కావ్యాల్ని అంకితంగా తీసుకున్నారుగూడా. తెలుగు చాటువుల్లో కనిపించే 'మల్కిభ రాముడు' గోల్కొండ ప్రభువైన 'ఇబ్రాహీం కులీకుతుబ్‌షా' అన్నది అందరికీ తెలిసిన విషయమే.

కుతుబ్ షాహి వంశంలోని నాలుగోరాజు మహమ్మద్ కులీకుతుబ్‌షా కాలంలోనే నేటి హైద్రాబాద్ నగరం నిర్మాణమయింది. గోల్కొండ రాజ్యాన్ని పాలించిన చిట్టచివరి రాజు అబుల్ హసన్ కుతుబ్‌షా. ఎంతో ఉత్తముడై తన ప్రజల్నందర్నీ నిష్పక్షపాత బుద్ధితో పాలించి ప్రజలచేత 'తానాషా' అనే బిరుదును పొందాడు. 'తానాషా' అంటే మంచి రాజు అని అర్థం. తానాషానే సాధారణంగా తానీషా అని అంటారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అక్కన్న - మాదన్నలు :

అక్కన్న - మాదన్నలనే వాళ్ళు తానాషా కొలువులో ఉండేవాళ్ళు. వాళ్ళలో అక్కన్న మంత్రిగా, దండనాయకుడిగా కూడా బాధ్యతలు నిర్వహించాడు. మాదన్న ప్రధానమంత్రి. మాదన్న అసలు పేరు సూర్యప్రకాశరావు. ఈ అన్నదమ్ములిద్దరూ ఔరంగజేబు దాడులనుంచి గోల్కొండ రాజ్యాన్ని కాపాడటంలో ప్రధానపాత్ర వహించారు. మహారాష్ట్ర నాయకుడు శివాజీకీ తానాషాకూ సంధి జరిపారు. అక్కన్న మాదన్నలు బతికి ఉన్నంతకాలం ఢిల్లీ సుల్తాను, గోల్కొండను ఆక్రమించుకోలేకపోయాడు. వాళ్ళు అన్నదమ్ములు కాకపోయినా ఒకరినుంచి మరొకరిని వేరుచేయలేనంత సన్నిహితంగా కలిసిపోయారు. వీరి హత్యజరిగిన అనంతరమే ఔరంగజేబు తానాషాను బందీ చేయగలిగాడు. ఒక ముస్లిం రాజ్యానికి మంత్రులుగా హిందువులుండటం ఔరంగజేబు సహించలేకపోయాడు. అక్కన్న మాదన్నలను వదిలించుకొమ్మని ఔరంగజేబు ఎంత చెప్పినా తానాషా వారిని వదులుకోలేదు. అక్కన్న మాదన్నలకు తానాషాతోగల అనుబంధం హిందూ, ముస్లింల ఐకమత్యాన్ని, స్నేహసౌహార్ద్రతలను చాటుతున్నది.

## గోపన్న పుట్టుక :

ఖమ్మం జిల్లాలోని తాలూకా కేంద్రమైన నేలకొండపల్లి అనే గ్రామంలో క్రీ.శ.17వ శతాబ్దంలో లింగన్న, కామమ్మ అనే దంపతులుండేవాళ్ళు. వాళ్ళ ఇంటిపేరు కంచెర్ల. ఆ దంపతులిద్దరు ఎంతో అన్యోన్యంగా అనురాగంతో కాలం గడిపేవాళ్ళు. సుమారు 1620 ప్రాంతంలో వాళ్ళకు ఒక మగబిడ్డ పుట్టాడు.

## బాల్యం :

తల్లితండ్రులు ఆ బిడ్డకు 'గోపన్న' అనే పేరు పెట్టారు. అయిదో ఏట అక్షరాభ్యాసం చేశారు. గోపన్నకు తగిన వయస్సు రాగానే ఉపనయనం చేశారు. శాస్త్రపండితులయిన రఘునాథభట్టాచార్యుల వంటి వైష్ణవదీక్షా గురువులు గోపన్నకు బాల రామాయణాన్ని తాత్పర్య సహితంగా చెప్పటం జరిగింది. అందువల్ల చిన్నతనంనుంచే గోపన్న మనసులో శ్రీరాముడి మహిమలు నాటుకొనిపోయాయి. ఎప్పుడూ సీతారాముల విగ్రహాలకు భక్తితో పూజలు చేసేవాడు. తన స్నేహితులతో రామభజనలు చేసేవాడు. రామకోటి రాసేవాడు. ఐదేళ్ళ వయసులోనే గోపన్నకు ఎంత రామభక్తి ఉండేదంటే, తాను కూడా ఆ రాముడున్న కాలంలోనే పుట్టి ఉంటే సుగ్రీవుడు, ఆంజనేయుడు వలె భక్తితో శ్రీరాముడిని సేవించే భాగ్యం లభించేది గదా అని అనుకునేవాడు. ఈవిధంగా ఎంత రామభక్తిపరాయణు డైనా, గోపన్న సర్వశాస్త్రాలను నేర్చుకొని తల్లిదండ్రులను తృప్తిపరిచాడు. కాని విద్యావంతుడు, దైవభక్తియుక్తుడైన పుత్రుడి అభివృద్ధిని చూసి ఆనందించే భాగ్యం ఆ తల్లిదండ్రులకు లేదు. కొద్ది రోజులకే వారు కన్నుమూశారు.

## తారకమంత్రోపదేశం :

ఇంటిభారమంతా గోపన్నమీద పడింది. బంధుమిత్రుల సలహామీద గోపన్న పెండ్లి చేసుకున్నాడు. భార్య కమల సౌందర్యవతి. సకలసద్గుణాలు గల ఉత్తమ ఇల్లాలు. సంసారభారాన్ని ఎంతో జాగ్రత్తగా మోసుకుంటూ భర్త మనసును అనుసరించి నడుచుకునేది. ఆ దంపతులిద్దరూ ఇంటికి వచ్చే అతిథులను సేవించుకుంటూ అన్నప్రదానం చేసేవారు. ఒకనాడు కబీరుదాసు గోపన్న ఇంటి సమీపంలోకి హరినామ సంకీర్తన చేసుకుంటూ వచ్చాడు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇంట్లోనుండి బయటికి వచ్చి గోపన్న కబీరును చూశాడు. అతడు కూడా గోపన్నను చూచి చేతులు చాచి పిలిచాడు. గోపన్నలో భగవద్భక్తి లక్షణాలు కనిపించాయి కబీరుకు. "గోపన్నా! నీలో శాంతి, సౌమనస్యం వంటి సద్గుణాలున్నాయి. నీకు అఖండయోగం, శ్రీరామచంద్రుడి అనుగ్రహం కలుగుతాయి. నేను చెప్పిన విధంగా నీవు "ఓం రామాయ నమః" అనే ఆరక్షరాల తారకమంత్రాన్ని నియమంతో పారాయణ చెయ్యి. నీకు త్వరలో ఆ భగవంతుడు ప్రత్యక్షమవుతాడు" అని కబీరు గోపన్నకు తారకమంత్రోపదేశం చేశాడు. కబీరువల్ల తారకమంత్రోపదేశం పొందిన గోపన్న "శ్రీరామ నామం మరువాం మరువాం. సిద్ధము యమునికి వెరువాం వెరువాం" అని కీర్తనలు పాడటం ప్రారంభించాడు.

కొంత కాలానికి గోపన్నకు ఒక కుమారుడు పుట్టాడు. తల్లిదండ్రులు ఆ బిడ్డకు రఘురాముడు అనే పేరు పెట్టారు. ఆ విధంగా తన బిడ్డలో రాముడిని రోజూ చూసుకోవచ్చు అనుకున్నాడు. ఆ బిడ్డను గూడ గోపన్న సంప్రదాయ పద్ధతిలోనే పెంచుతున్నాడు. ఒకనాటి రాత్రి కలలో గోపన్నకు రాముడు కన్పించి 'త్వరలో నీవు భద్రాచలానికి తహసీలుదారుగా వస్తావు' అని అన్నాడు.

### భద్రాచలానికి తహసీలుదారు కావడం :

గోపన్న నిరుపేదలకు సహాయం చేసుకుంటూ, అన్నసంతర్పణచేసుకుంటూ, నియమనిష్ఠలతో, భజన కార్యక్రమాలతో కాలం గడిపేవాడు. కాలక్రమేణ పూర్వులు సంపాదించి ఇచ్చిన ఆస్తి తగ్గిపోయింది. దీనికితోడు 17వ శతాబ్దంలో దక్షిణభారతదేశంలో ఏర్పడ్డ కరువుకాటకాలు గోపన్నను బాగా కుంగదీశాయి. దాని ఫలితంగా ఏదైనా ఉద్యోగం చెయ్యాల్సిన అవసరం ఏర్పడింది. అక్కన్న మాదన్నలు గుర్తుకొచ్చారు. వారి సహాయంతో తానాషా కొలువులో ఏదైనా నౌకరీ సంపాదించాలనుకున్నాడు.

ఒకనాడు గోల్కొండకు పోయి అక్కన్నమాదన్నలతో తన పరిస్థితి చెప్పుకున్నాడు. వాళ్ళు గోపన్నను తానాషా దగ్గరికి తీసుకొనిపోయారు. గోపన్నకు ఏదైనా మంచి ఉద్యోగం ఇవ్వాలని తానాషా అనుకున్నాడు. అక్కన్న మాదన్నల సూచనమేరకు గోపన్నను భద్రాచలం తుకిడీకి (తాలూకా) తహసీలుదారుగా నియమించాడు తానాషా. ఉద్యోగనియామక ఉత్తర్వులను తీసుకొని, అక్కన్న మాదన్నలకు, తానాషాకు కృతజ్ఞతలు చెప్పుకొని గోపన్న భద్రాచలం చేరుకున్నాడు.

### గోపన్న రామదాసుకావడం :

రైతులతో కలుపుగోలుగా ఉంటూ గోపన్న తన బాధ్యతలను చక్కగా నిర్వహిస్తున్నాడు. అట్లాగే భద్రాచల రామచంద్రునికి వేళతప్పక సేవలు కూడా చేస్తున్నాడు. రామకోటి రాయడం మానలేదు.

ఒకసారి రామకోటి పూర్తిచేసిన శుభసమయంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాడు. వంటవాళ్ళు ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమై ఉన్నారు.

ఇంతలో సంతర్పణ కోసం వండిన అన్నపు గంజి వార్చడానికి తవ్విన గంజిగుంటలో నుంచి కెవ్వున కేక వినిపించింది. గోపన్నభార్య కేక వినిపించినవైపు పరుగెత్తి చూసింది. వాళ్ళ కుమారుడు వేడి గంజిగుంటలో పడినప్పుడు వేసినకేక అది! కొద్ది క్షణాల్లోనే కుమారుడు మరణించాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

విషయం తెలిసి గోపన్న కూడా లోపలికి పరుగెత్తుకొని వచ్చాడు. అన్నింటికీ రాముడే ఉన్నాడని నమ్మినవాడు ఆయన. ఆ రాముడినే ప్రార్థించి బిడ్డను బతికించుకోవాలనుకున్నాడు. భార్య కమల, ఊరి జనం వెంటరాగా భద్రాద్రి రాముడిని సమీపించాడు. ఆ బిడ్డను భగవంతుడి పాదాల దగ్గర పడుకోబెట్టాడు. "నేనే అపరాధం చేశాను? వేళ తప్పక నిన్ను సేవిస్తున్నానుగదా; ఏనాడూ తెలిసి నీకు ఏ లోటూ చెయ్యలేదు. ఒక్కగానొక్క బిడ్డడు. ఈ బిడ్డని నీ వద్దకు అప్పుడే తీసుకెళ్ళావా?" అంటూ అనేకవిధాలుగా రాముడిని వేడుకున్నాడు. రాముని మనసు కరిగింది. ప్రసన్నుడయ్యాడు. చనిపోయిన బిడ్డ నిద్రనుండి లేచినట్లు లేచాడు. గోపన్న భక్తికిమెచ్చి ప్రజలందరూ చేతులు జోడించారు. నిజమైన రామభక్తుడని కొనియాడారు. ఆనాటి నుంచే గోపన్నను అందరు రామదాసని పిలవడం ప్రారంభించారు.

**బందిఖానాలో రామదాసు :**

భద్రాచలంలో ఉన్న శ్రీరామచంద్రుడిని చూడటానికి జనం తండోపతండాలుగా రావటం మొదలయింది. అందువల్ల యాత్రికులకు సౌకర్యాలు కలగజెయ్యవలసిన బాధ్యత తహసీలుదారుగా తనమీద ఉన్నది. అట్లాగే రాముని ఆలయానికి ఒక గోపురం, ప్రాకారం, మండపం కట్టించి ఆలయాన్ని బాగు చెయ్యవలసిన అవసరం ఏర్పడింది. దీనికోసం ఒకనాడు గోపన్న ఆ ఊళ్ళో రైతులను పిలిపించి "మనమంతా ఒక మంచిపని చేద్దాం. మీరు నాతో సహకరించండి" అని గోపన్న విషయం చెప్పాడు. ఊరిజనం అట్లాగే అని అంగీకరించారు. ఎవరి శక్తికొద్ది వారు సహాయం చెయ్యటానికి సిద్ధమయ్యారు. ఆలయనిర్మాణం మొదలయింది.

ఆరులక్షల వరహాలు ఖర్చుపెట్టి దేవతా విగ్రహాలకు ఆభరణాలను కూడా చేయించాడు. అయితే ఊళ్ళోవాళ్ళు కొందరు గోపన్న చేసినదాన్ని మెచ్చలేదు. పైగా కోపగించారుగూడ. సర్కారు పైకాన్ని ప్రభుత్వ

భద్రాచలంలో గోదావరీ తీరంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అనుమతి లేకుండా ఖర్చు చెయ్యటం రాజద్రోహం అన్నారు. కాని గోపన్న మాత్రం భయపడలేదు. "నా కోసమో ఇంటి అవసరానికో ప్రభుత్వ సొమ్ము ఖర్చు పెట్టలేదు గదా! ఖర్చుపెట్టినదంతా ఆ భగవంతుడి కోసమే కదా!" అని అనుకున్నాడు గోపన్న. విషయం తానాషా వరకు చేరింది. తానాషా ఆజ్ఞ మేరకు హర్కారులు గోపన్నను తానాషావద్దకు కట్టి తెచ్చారు. అపరాధిగా తన ముందు నిలుచున్న గోపన్నను చూసి తానాషా ఎందుకీ పని చేశావని ప్రశ్నించాడు.

"ప్రభూ! నేను ప్రభుత్వధనాన్ని మీ అనుమతి లేకుండ ఖర్చుపెట్టిన మాట వాస్తవం. అయితే దాన్ని నేను నా సొంతానికి వాడలేదు. తమ ఏలుబడిలో ఉన్న భద్రాద్రి రామాలయాన్ని పునరుద్ధరించి తమ కీర్తి ప్రతిష్ఠలను దిగంతాలకు వ్యాపింపచెయ్యాలనే ఆ పని చేశాను. ఇకపై ప్రభువుల వారి చిత్తం" అని గోపన్న సమాధానమిచ్చాడు.

ఈ మాటలకు తానాషా లోపల్లోపల సంతోషించాడు. కాని గోపన్నను వదిలిపెడితే తక్కిన తహసీలుదార్లు గూడ ఏదో ఒకవిధంగా ప్రభుత్వపు డబ్బును ఖర్చుపెట్టి ఇట్లాగే క్షమాభిక్ష వేడుకుంటే ప్రభుత్వానికి వచ్చేది సున్న. కనుక గోపన్నను విడిచిపెట్టకూడదనుకున్నాడు. గోపన్నను చెరసాలలో ఉంచి డబ్బు కట్టేవరకు కఠినంగా శిక్షించుమని సరదార్లను ఆజ్ఞాపించాడు. సరదార్లు రామదాసుని చెరలోపెట్టి బాధించడం మొదలుపెట్టారు.

**రామదాసుని తానాషా కష్టపెట్టడం :**

చెరసాలపాలైన రామదాసు భద్రాద్రి రాముడినే నమ్ముకుని కీర్తనలు పాడుకుంటూ, రామభజన చేసుకుంటూ ఉన్నాడు. బందిఖానావాళ్ళు పెట్టే బాధలు పడలేక "నావల్ల కాదు రామా!" అని మొరపెట్టుకునేవాడు. ప్రతిరోజూ సరదారులచే కొరడా దెబ్బలు తినేవాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేక రామదాసు "అబ్బబ్బ దెబ్బలకు తాళలేర : రామప్పా గొబ్బున నన్నాదుకోరా" అని దేవుడిని ప్రార్థించేవాడు.

జైలులోఉన్న ఈ 12 సంవత్సరాల కాలంలో రామదాసు రాముడిపై అనేక కీర్తనలు రాశాడు. వాటిలో భక్తి, ఆవేదన, ఆర్తి, ప్రేమ మొదలైనవి కనిపిస్తాయి. ఆ కీర్తనలలో కొన్ని సందర్భాలలో రాముడిని దెప్పిపొడువడం కూడ జరిగింది.

ఇక్ష్వాకు కులతిలక ఇకనైన పలుకవె రామచంద్రా...
నన్ను రక్షింపకున్నను రక్షకులెవరింక రామచంద్రా!
    భరతునకూ చేయిస్తి పచ్చలపతకమూ రామచంద్ర
    ఆ పతకమునకూ పట్టె పదివేలవరహాలు రామచంద్రా!
శత్రుఘ్నునకు నేను చేయిస్తి మొలత్రాడు రామచంద్ర
ఆ మొలత్రాటికి పట్టె మొహరీలు పదివేలు రామచంద్రా!
    లక్ష్మణునకు చేయిస్తి ముత్యాల పతకము రామచంద్ర
    ఆ పతకమునకూ పట్టె పదివేలవరహాలు రామచంద్రా!
సీతమ్మకు చేయిస్తి చింతాకుపతకమూ రామచంద్ర
ఆ పతకమునకూ పట్టె పదివేలవరహాలు రామచంద్రా!



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కలికితురాయి మెలుపుగచేయిస్తి రామచంద్ర
నీవు కులుకుచు తిరిగెదవు ఎవరబ్బసొమ్మని రామచంద్రా!
నీతండ్రి దశరథ మహరాజు పెట్టెనా రామచంద్ర
లేక మీమామ ఆ జనకమహరాజు పంపెనా రామచంద్రా!
అబ్బా తిట్టితినని ఆయాసపడవద్దు రామచంద్ర
ఈ దెబ్బలకోర్వక అబ్బా! తిట్టితినయ్యా రామచంద్రా!
భక్తులందరినీ పరిపాలించెడి శ్రీరామచంద్ర
నీవు క్షేమముగా శ్రీరామదాసుని ఏలు రామచంద్రా! రామచంద్ర.

ఇంత జరిగినా రాముడు కరుణించలేదు. ఇక లాభంలేదనుకొని తల్లియైనా చెప్పుందన్న నమ్మకంతో "నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ: ననుబ్రోవమని చెప్పవే" అని సీతమ్మను ప్రార్థించాడు. దయగల ఆ సీతమ్మ తల్లి శ్రీరామునితో "స్వామీ! పూర్వం మీరు ప్రహ్లాదుణ్ణి, గజరాజుని రక్షించలేదా! నా మనవి విని తొందరగ రామదాసుని చెరసాలనుండి విడిపించండి. పైకం చెల్లించి రామదాసుని రక్షించండి" అని ప్రార్థించింది. అప్పుడు రాముడు, లక్ష్మణునితో కలిసి మారువేషంలో గోల్కొండకు ప్రయాణమయ్యాడు.

### తానాషా రామలక్ష్మణుల సంవాదం :

చెరలో 12 సంవత్సరాలుగా బాధలు పడుతున్న రామదాసును విడిపించాలని రాముడు నిశ్చయించుకున్నాడు. తానాషాకు ఆరులక్షల వరహాలు చెల్లించడమే తక్షణ కర్తవ్యంగా భావించి సేవకుల వేషాలతో రామలక్ష్మణులిద్దరు తానాషా అంతఃపురంలోకి ప్రవేశించారు.

మారువేషాలతో ఉన్న రామలక్ష్మణులు తానాషా గదిని సమీపించి "తలుపు తియ్యవయ్య తానాషా! నీ కియ్యెడ పైకమునియ్య వచ్చితిమయ్య" అని తలుపు కొట్టారు. తానీషా తలుపు తీసి నివ్వెరపోయాడు. ఇంత రాత్రివేళ తన అంతఃపురంలోకి ప్రవేశించే ధైర్యం గల వ్యక్తులెవరా? అని ఆశ్చర్యపోయాడు. జగన్మోహనాకారులైన రామలక్ష్మణులను కనిపెట్టలేకపోయాడు. వాళ్ళ మధ్య సంభాషణ ఇట్లా జరిగింది.

**తానాషా** : ఏ దేశమున నుండువారూ – మీరు ఎందుండి యిట వచ్చినారూ?
**రామలక్ష్మణులు** : తొలుత గోదావరియందూ – మా స్థలము భద్రాచలమందూ.
**తానాషా** : ఎవరి జవానులు మీరూ – మిమ్మెవరు పంపగ వచ్చినారు?
**రామలక్ష్మణులు** : దాస జవానులు మేమూ – రామదాసు పంపంగ వచ్చినాము.
**తానాషా** : ఏమి కులమువారు మీరూ – మీరిద్దరు నే వరుస వారూ?
**రామలక్ష్మణులు** : ఇనవంశమునం బుట్టినామూ – మేమిద్దఱ మన్నదమ్ములము.
**తానాషా** : ఏమి నామము గలవారూ – మీరేమి నియమము గలవారు?
**రామలక్ష్మణులు** : రామోజి లక్ష్మోజి నామం – వహ్వా మేము రామానుజమతము వారం.
**తానాషా** : ఎందుకు పంపించినారూ – మీరేమి పనిగ వచ్చినారు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రామలక్ష్మణులు** : సర్కార్బాకీ పయికం - మాచేత పంపగ వచ్చినాము.

**తానాషా** : పంపిన పయికము తెండీ - యాపయిన తమాషా చూడండీ.

అని తానాషా అంటుండగానే అతని ముందర నేలపై బంగారు వరహాలరాశి పడి ఉంది. తానాషాకు నోట మాట రాలేదు. ఆ పైకం తీసుకొని తానాషా రాజముద్రవేసి రసీదు ఇవ్వగానే దానిని తీసుకొని వెంటనే రామలక్ష్మణులు చెరలోవున్న రామదాసుకు రసీదు ఇద్దామని తానాషా వేషంలో బయలుదేరారు. చెరలో ఉన్న రామదాసు ఆ సమయంలో "అయ్యో ఆ శ్రీరామచంద్రుడు ఎంతోమందిని కాపాడిండే. నన్ను మాత్రం రక్షించడం లేదే" అని దిగులుపడుతున్నాడు. ఇంతలో రామలక్ష్మణులు చెరవద్దకు వచ్చారు. తానాషా వేషంలో రాముడు "రామదాసూ! బాకీపైకం ముట్టింది. ఇదిగో రసీదు" అని రసీదు ఇచ్చి మాయమయ్యాడు లక్ష్మణుడితోసహా. ఇదంతా రామమహిమే అనుకుంటూ కృతజ్ఞతాపూర్వక భక్తి కీర్తనలాలపించాడు రామదాసు.



గోల్కొండకోట లోని బందీఖానాలో రామదాసు

పొద్దున తానాషా మేల్కొని, తనముందున్న వరహాలరాసిని చూశాడు. రాత్రి జరిగింది కలకాదు నిజమని నిశ్చయించుకున్నాడు. భార్యను చూసి ఇదంతా రామమాయ అని చెప్పాడు. అయ్యో! ఆ దేవదేవునికి సేవలు చెయ్యలేదే అని కుంగిపోయాడు. రామదాసు భక్తికి ముగ్ధడయ్యాడు. సకల మర్యాదలతో రామదాసును గౌరవించాలనుకున్నాడు. రామదాసును విడిపించి కొలువుకు తీసుకొనిరమ్మని ఆజ్ఞాపించాడు. అక్కన్న మాదన్నలు చెరసాలకు వెళ్ళి రామదాసుతో జరిగిందంతా చెప్పారు. రామదాసు ఆశ్చర్యపోయాడు. తనకంటే తానాషా అదృష్టవంతుడని మెచ్చుకున్నాడు. రాజమర్యాదలతో రామదాసును కొలువుకు తీసుకొచ్చారు. తానాషా తాను ఇంతకుముందే రామలక్ష్మణులకు రసీదు ఇచ్చానన్న సంగతి గూడ భక్తి పారవశ్యంలో మర్చిపోయి మరలా రామదాసుకు రసీదు ఇవ్వబోయాడు.

శ్రీరామదర్శనంతో ధన్యుడైన తానాషాను రామదాసు, భక్తిపారవశ్యంతో భగవంతుని దాసునిగా చేసుకున్న రామదాసును తానాషా పరస్పరం అభినందించుకున్నారు. తర్వాత రామదాసును ఇన్నాళ్ళు కష్టపెట్టినందుకు తానాషా పశ్చాత్తాపపడి రామలక్ష్మణులు తనకు చెల్లించిన డబ్బుతో పాటు పట్టువస్త్రాలు గూడ ఇచ్చి భద్రాచలాన్ని శ్రీరామచంద్రునికి మాన్యంగా ప్రకటించాడు. భక్తరామదాసు తానీషాకు కృతజ్ఞతలు చెప్పుకొని భద్రాచలానికి బయలుదేరాడు.

### రామదాసు భద్రాచలం చేరడం :

భద్రాచలానికి చేరుకున్న రామదాసు తానాషా ఇచ్చిన పట్టువస్త్రాలను దేవునికి సమర్పించి, దర్శనం చేసుకొని ఇంటికి వెళ్ళాలనుకున్నాడు. చెరనుండి రామదాసు విడుదలైవచ్చాడన్న సంగతి తెలిసి ఊరి జనం గంధపుష్ప

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణోత్సవం

తాంబూల చందనాది పూజాద్రవ్యాలతో ఎదురొచ్చి రామదాసుకు సాష్టాంగ దండప్రణామం చేశారు. రామదాసు రామభజన చేసుకుంటూ ఆలయానికి ప్రయాణమయ్యాడు. రామదాసు మందీ మార్బలంతో ఆలయానికి వస్తున్నాడన్న విషయం ముందే తెలుసుకున్న ఆలయ పూజారులు తలుపులు తీయించి సమస్త పూజాద్రవ్యాలు సిద్ధంచేసి ఎదురుచూస్తూ ఉన్నారు. రామదాసు రాగానే గోపురద్వారాలు తెరుచుకున్నాయి. ఆనందబాష్పాలతో రామదాసు "రామ నామము బల్కవే పాపపు జిహ్వే! రామ నామము బల్కవే" అంటూ రామనామ కీర్తనం చేశాడు. అనంతరం రామదాసు ఆధ్వర్యంలో సీతారామకల్యాణం కన్నులపండుగగా జరిగింది.

తర్వాత గర్భగృహంలో ప్రవేశించి సీతాలక్ష్మణ సమేతుడైన రాముణ్ణి చూసి ఆనందబాష్పాలు కారుతుండగా సర్వం మరచిపోయి రామభక్తిలో లీనమై గద్గద స్వరముతో "కంటి నేడూ మా సీతారాముల కనుగొంటి నేడు" అని గానం చేశాడు.

పరమభక్తుడైన రామదాసు ఇట్లా అనేక కీర్తనలతోపాటుగా దాశరథి శతకాన్ని కూడా రాశాడు. అందులో "దాశరథీ కరుణాపయోనిధీ" అన్న మకుటంతో పద్యాలుంటాయి.

జుర్రెద నీకథామృతము, జుర్రెద నీపద కంజతోయమున్
జుర్రెద రామనామమున్ జొబ్బిలుచున్న సుధారసంబు నే
జుర్రెద జుర్రజుర్రఁగ రుచుల్ గనువారి పదంబుఁ గూర్పవే
తర్రులతోడి పొత్తిడక దాశరథీ! కరుణాపయోనిధీ!

ఈవిధంగా రామదాసు భద్రాద్రిలో ఉంటూ హరినామస్మరణతో కాలం వెళ్ళ బుచ్చుతూ జీవన్ముక్తుడయ్యాడు.

**మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే ।**
**చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళం ॥**

**– (తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ ఆధారంగా)**


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పదాలు - అర్థాలు

**అ**

అంఘ్రి = కాలు
అంజనం = కాటుక, ఎక్కడో ఉన్న వస్తువును కండ్లముందు చూపే విద్య
అంతులేని = లెక్కలేని, చివరలేని
అజ్ఞాతవాసం = ఇతరులు గుర్తుపట్టకుండా బతకడం
అడలుకొను = ఏడ్చు
అనఘ! = పాపము లేనివాడా!
అనుజుడు = తమ్ముడు
అపారమైన = చాలా ఎక్కువైన, అంతులేని
అభినందన = మెచ్చుకోలు, ప్రోత్సాహం
అభిరతి = అపేక్ష, కోరిక
అమరు = ఒప్పు
అమరులు = మరణంలేనివారు, దేవతలు
అలయించు = బాధపెట్టు, కష్టపెట్టు
అలుసు = తక్కువ, చిన్నచూపు
అవరజుడు = తమ్ముడు
అవశేషం = మిగులు
అవిశ్రాంతం = విశ్రాంతిలేని

**ఆ**

ఆనవాళ్ళు = గుర్తులు
ఆమడ = ఎనిమిదిమైళ్ళ దూరం
ఆరగించు = తిను

**ఇ**

ఇంగితజ్ఞులు = ఇతరుల అభిప్రాయాలు తెలుసుకోగలిగినవారు
ఇడక = ఇవ్వకుండా

**ఉ**

ఉచ్చు = వల
ఉదధి = సముద్రం
ఉబ్బు = పొంగిపోవు
ఉరుశక్తి = గొప్పశక్తి

**ఎ**

ఎకాఎకిన = అకస్మాత్తుగా, తొందరగా, వెంటనే
ఎగడక = పొంగిపోకుండ, గర్వపడకుండ
ఎగుమతి = చేరవేయడం
ఎడద = హృదయం, ఎద
ఎత్తుగడ = ఉపాయం, ప్రయత్నం
ఎలమి = సంతోషం

**ఏ**

ఏండ్లు = సంవత్సరాలు
ఏరు = పెద్దవాగు (నదిలాంటిది)

**ఒ**

ఒప్పు = ప్రకాశించు, వెలుగు

**ఓ**

ఓరిమి = ఓపిక

**క**

కంచె = రక్షణగా ఏర్పరిచిన కంప
కదనం = యుద్ధం
కందుకం = బంతి
కబ్జా = దురాక్రమణ, తనది కాని వాటిని ఆక్రమించడం
కయ్యం = కొట్లాట, గొడవ
కర్కోటకుడు = కఠినమైనవాడు, కర్కోటకుడనే పేరుగల సర్పం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కర్మలు = పనులు
కలిత = పొందబడిన
కల్లం = ధాన్యపు కుప్పలను కొట్టే చోటు
కలుగు = రంధ్రం
కవచం = రక్షణకొరకు ఒంటిపై ధరించునది
కార్యం = పని
కాలుష్యం = మలినం
కీర్తి = గొప్పతనం, యశస్సు, పేరు
కుంచం = నాలుగు మానికల కొలమానం (మానికకు నాలుగు సోలలు) (దాదాపు ఏడున్నర కిలోలకు సమానం)
కృషికుడు = రైతు
కొప్పెర = తలపైనుండి కప్పుకొనే గొంగడి, నీళ్ళను కాగ పెట్టడానికి వాడే పాత్ర
కొలువు = ఉద్యోగం, ఆస్థానం
కోనేరు = చుట్టూ మెట్లుకలిగిన నలుచదరపు నీటిప్రదేశం (పుష్కరిణి)

ఖ

ఖడ్గం = కత్తి
ఖేదం = దుఃఖం, ఏడుపు, బాధ

గ

గడియ = ఇరవై నాలుగు నిమిషాల కాలం
గాసం = ఆహారం, గడ్డి
గీరలు = గీతలు
గొబ్బున = శీఘ్రంగా, వెంటనే, హఠాత్తుగా
గోపురం = దేవాలయపు వాకిలి ద్వారం
గ్యానం = జ్ఞానం, బుద్ధి

చ

చందనం = గంధం
చంద్రహాసం = కత్తి (ఒక ప్రత్యేకమైన ఖడ్గం)
ఛత్రపతి = రాజలాంఛనంగా గొడుగును ధరించినవాడు (రారాజు)
చిత్తం = మనసు
చిల్లు = రంధ్రం
చూడ్కులు = చూపులు

జ

జమాబంది = భూమిశిస్తుకు సంబంధించిన లెక్కల వివరాలు
జరూర్ = తప్పకుండా
జల్ది = వెంటనే, తొందరగా
జవాను = బంటు, సైనికుడు
జిద్దు = మొండివైఖరి
జీవజాలం = ప్రాణుల సమూహం
జెర్ర = కొంచెం, కొద్దిగా

త

తడయక = ఆలస్యం చేయక
తనర్చు = ప్రకాశించు
తప్తం = కాలిన
తరి = సమయం
తలగొట్టి = తలనరికి
తాఖీదు = ఆజ్ఞాపత్రం
తాటిజెగ్గ = తాటిమట్ట
తాపడం = అతికించడం
తూనికరాళ్ళు = కొలతరాళ్ళు
తృణము = గడ్డి
తెరుంగులు = విధాలు
తేటతెల్లం = మిక్కిలి స్పష్టం
త్రిరేఖలు = మూడుగీతలు


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ద**

| | |
|---|---|
| దాపనం | = దాచడం |
| దుర్గమం | = వెళ్ళరానటువంటి |
| దుర్భేద్యము | = పగులకొట్టలేనట్టి |
| దొడ్డి | = పశువులకొట్టం |

**ధ**

| | |
|---|---|
| ధర | = వెల, మూల్యం |
| ధార | = పైనుండి కిందకు ఒక వరుసలో పడే నీరు |

**న**

| | |
|---|---|
| నారి | = స్త్రీ |
| నిరంకుశం | = అడ్డులేనటువంటిది |
| నిర్మలం | = మురికిలేనిది, స్వచ్ఛమైనది |
| నిర్మూలించు | = రూపుమాపు |
| నుడుగులు | = మాటలు |
| నెమికించుట | = వెతికించుట |
| నెరియలు | = నేలపగుళ్ళు |
| నైపుణ్యం | = నేర్పరితనం |
| నళినీదళం | = తామరాకు |

**ప**

| | |
|---|---|
| పత్తా | = చిరునామా |
| పయ్యెర | = గాలి |
| పరముడు | = ఉన్నతుడు, గొప్పవాడు |
| పాదయుగళం | = రెండుపాదాలు |
| పారితోషికం | = బహుమానం |
| పాలికాపు | = పంటకాపరి |
| పుడమి | = నేల |
| పుడిసెడు | = సగానికి మడిచిన అరచేయి అంత (చేర) |
| పురోగతి | = అభివృద్ధి |
| పులకరింత | = గగుర్పాటు |
| పొడగాంచి | = రూపుచూసి |
| పొల్లుపోకుండ | = ఏదీ వదలకుండా |
| ప్రగతి | = అభివృద్ధి |
| ప్రతిధ్వని | = మారుమ్రోత |
| ప్రలోభం | = దురాశ, ఎక్కువ ఆశపెట్టటం |
| ప్రస్తుతి | = ఎక్కువగా పొగడటం |
| ప్రాచీనం | = పూర్వం, వెనుకటి |
| ప్రాలుమాలి | = సోమరితనం |
| ప్రాతిపదిక | = మూలం, ఆధారం |

**బ**

| | |
|---|---|
| బలీయులు | = బలంకలవారు, వీరులు |
| బావుటా | = జెండా |
| బిత్తరపోవు | = ఆశ్చర్యపోవు, బీరిపోవు |

**భ**

| | |
|---|---|
| భూసతి | = భూమి అనే స్త్రీ |

**మ**

| | |
|---|---|
| మజా | = సంతోషం, సంబురం |
| మడుగు | = నీటికుంట |
| మనీషి | = బుద్ధిమంతుడు |
| మలుపుట | = మళ్ళించుట |
| మార్గదర్శకుడు | = దారిని చూపించేవాడు |
| మాధవుడు | = విష్ణువు |
| మారుమనువు | = ఇంకోపెండ్లి |
| మాన్య | = గొప్పదైన |
| మిన్ను | = ఆకాశం |
| మున్నూరు | = మూడువందలు |
| ముదము | = సంతోషం |
| మూక | = సమూహం, గుంపు |
| మ్యూజియం | = వస్తు ప్రదర్శనశాల |
| మృత్పిండము | = మట్టిముద్ద |
| మృత్యువు | = మరణం, చావు |
| మేను | = శరీరం, ఒళ్ళు |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| | | |
|---|---|---|
| మొగులు | = | మేఘం, మబ్బు |
| మోదము | = | సంతోషం |
| | య | |
| యవీయసుడు | = | తమ్ముడు |
| యుగ్మము | = | జంట |
| | ర | |
| రిపులు | = | శత్రువులు |
| రుధిరం | = | రక్తం, నెత్తురు |
| | ల | |
| లేమి | = | దారిద్ర్యం |
| | వ | |
| వడ | = | వేడి (వేసవికాలపు తీవ్రతాపము) |
| వడగండ్లు | = | వానరాళ్లు |
| వడి | = | వేగం |
| వరిపిడి | = | వరిపొట్టు |
| వార్ధి | = | సముద్రం |
| విదుల్చు | = | విదుల్చుట (దులుపు) |
| విధి | = | కర్తవ్యం, చేయవలసింది |
| వనధి | = | సముద్రం |
| వనవాసం | = | అడవిలో నివాసం ఉండడం |
| విప్లవం | = | మార్పు, తిరుగుబాటు |
| విభూతి | = | ఐశ్వర్యం, బూడిద |
| విరించి | = | బ్రహ్మ |
| విల్లు | = | ధనుస్సు |
| వివేకం | = | తెలివి |
| విస్మయం | = | ఆశ్చర్యం |
| వెతలు | = | బాధలు, కష్టాలు |
| వెలవెలబోవు | = | కళ తప్పడం, తెల్లబోవు |
| వెల్లడిచేయు | = | వ్యక్తపరుచు, తెల్పు |
| వేడుక | = | సంతోషం (పండుగవలె జరుపుకోవడం) |

| | | |
|---|---|---|
| | శ | |
| శక్తి | = | బలం |
| శతాబ్దం | = | వంద సంవత్సరాల కాలం |
| శానా | = | చాలా |
| శిల | = | రాయి |
| శుక్తి | = | ముత్యపుచిప్ప |
| శీఘ్రం | = | వెంటనే |
| శ్రవణాభిరతి | = | వినాలనే కోరిక |
| | స | |
| సవారీచేయుట | = | ఎక్కితిరుగుట/అధికారాన్ని చెలాయించుట |
| సమూహం | = | గుంపు |
| సముజాయించుట | = | నచ్చజెప్పటం |
| సాధువు | = | మంచివాడు |
| సారథి | = | రథాన్ని నడిపేవాడు |
| సుద్దులు | = | ముచ్చట్లు, కథలు |
| సుషుప్తి | = | ఒళ్ళుమరచిన గాఢనిద్ర |
| స్ఫూర్తి | = | ఆదర్శం, ప్రేరణ |
| సేతువు | = | వంతెన |
| స్వేదం | = | చెమట |
| సౌధం | = | భవనం, మేడ |
| సౌభ్రాత్రం | = | సోదరభావం |
| సంపన్నులు | = | ధనవంతులు |
| సంబురం | = | ఆనందం |
| | హ | |
| హర్షం | = | సంతోషం |
| హాలికులు | = | రైతులు |
| హుంకరించుట | = | హుమ్మని ధ్వని చేయుట |

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# పర్యాయపదాలు

అడవి = వనం, కాన, అరణ్యం
ఉదధి = సముద్రం, రత్నాకరం, సాగరం
ఏనుగు = కరి, హస్తి, గజం
కప్ప = మండూకం, భేకం, దర్దురం
కథ = గాథ, వృత్తాంతం, ఉదంతం
కడుపు = కుక్షి, ఉదరం, పొట్ట
కదనం = యుద్ధం, రణం, సమరం
కపి = కోతి, మర్కటం, వానరం
కరము = చేయి, హస్తం, పాణి
కొండ = గుట్ట, పర్వతం, గిరి, నగం
కోవెల = గుడి, దేవళం, దేవాలయం
కండ్లు = నేత్రాలు, నయనాలు, అక్షులు
ఖడ్గం = కత్తి, అసి, కృపాణం
గాలి = పవనం, మారుతం, గాడ్పు
గుంపు = మంద, సమూహం, బృందం
చీకటి = అంధకారం, ఇరులు, ధ్వాంతం
చెలిమి = స్నేహం, నెయ్యం, మైత్రి, సోపతి
చెరువు = తటాకం, కొలను, మడుగు
చేప = మీనం, మత్స్యం, ఝషం
జలం = నీరు, ఉదకం, సలిలం
జీతం = వేతనం, బత్తెం
తాబేలు = కూర్మం, కమఠం, కచ్ఛపం
తృణం = గడ్డి, పచ్చిక, గఱిక
దుర్గ = చండి, అంబ, పార్వతి
దేహం = తనువు, శరీరం, మేను, మెయ్యి
నింగి = మిన్ను, ఆకాశం, గగనం
నిజం = సత్యం, వాస్తవం, నివ్వద్ది
నైపుణ్యం = నేర్పు, పనితనం, కౌశలం
నేత = నాయకుడు, సారథి, నడుపువాడు
నేత్రం = నయనం, కన్ను, అక్షి, చక్షువు
పసిడి = బంగారం, పుత్తడి, సువర్ణం, కనకం
పురం = పట్టణం, నగరం, స్థానీయం
పులి = పుండరీకం, వ్యాఘ్రం, శార్దూలం
పుష్పం = పువ్వు, సుమం, విరి
పుడమి = పృథ్వి, వసుధ, ధరణి
పెనిమిటి = భర్త, మొగుడు, పతి
పొలం = చేను, క్షేత్రం, సీమ
పండుగ = పబ్బం, ఉత్సవం, వేడుక
బావుటా = జెండా, పతాక, ధ్వజం
బాట = తోవ, మార్గం, దారి
భానుడు = సూర్యుడు, రవి, ఇనుడు, అర్కుడు
భార్య = సతి, పెండ్లాము, కళత్రం
భూమి = అవని, పృథ్వి, వసుంధర
మగువ = స్త్రీ, ఇంతి, పడతి, వనిత
మేఘం = మొగులు, జీమూతం, వారిదం
యుద్ధం = రణం, సమరం, సంగరం
వనధి = వార్ధి, సముద్రం, అంబుధి
వారధి = వంతెన, సేతువు, కట్ట
వంశం = సంతతి, గోత్రం, కులం
సదనం = ఇల్లు, నివాసం, మందిరం
సింహం = కేసరి, మృగరాజు, పంచాస్యం
హర్షం = సంతోషం, ముదం, సంబురం
హాలికుడు = రైతు, కర్షకుడు, కృషీవలుడు

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ప్రకృతి-వికృతులు

| | | |
|---|---|---|
| అటవి | – | అడవి |
| అంబ | – | అమ్మ |
| ఆహారం | – | ఓగిరం |
| కథ | – | కత |
| కార్యం | – | కర్జం |
| కీర్తి | – | కీరితి |
| కుండం | – | కుండ |
| కులము | – | కొలము |
| గర్వము | – | గరువము |
| గుణము | – | గొనము |
| గ్రాసం | – | గాసం |
| చంద్రుడు | – | చందురుడు |
| చిత్రం | – | చిత్తరువు |
| త్యాగము | – | చాగము |
| ధర్మము | – | దమ్మము |
| దూరం | – | దవ్వు |
| దీపం | – | దివ్వె |
| దిశ | – | దెస |
| నిజము | – | నిక్కము |
| నిద్ర | – | నిదుర |
| నిమిషం | – | నిముసం |
| పశువు | – | పసువు |
| పత్తనం | – | పట్నం |
| పూర్ణిమ | – | పున్నమ |

| | | |
|---|---|---|
| పృథ్వి | – | పుడమి |
| పర్వము | – | పబ్బం |
| ప్రతిజ్ఞ | – | ప్రతిన |
| ప్రయాణం | – | పయనం |
| ప్రాణము | – | పానము |
| భక్తి | – | బత్తి |
| భాష | – | బాస |
| భోజనం | – | బోనం |
| భృంగారం | – | బంగారం |
| మాన్యము | – | మన్నెం |
| మేఘము | – | మొగులు |
| ముఖం | – | మొగం |
| మౌక్తికం | – | ముత్యం |
| రాత్రి | – | రేతిరి |
| రాజు | – | రాయడు |
| విద్య | – | విద్దె |
| శక్తి | – | సత్తువ |
| శ్రీ | – | సిరి |
| సముద్రం | – | సంద్రం |
| సహాయం | – | సాయం |
| సింహం | – | సింగం |
| సంతోషం | – | సంతసం |
| స్నానం | – | తానం |
| స్వామి | – | సామి |

SCERT TELANGANA



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## నానార్థాలు

| | | |
|---|---|---|
| అవ్వ | = | తల్లి, అమ్మమ్మ, నాయినమ్మ |
| ఆశ | = | కోరిక, దిక్కు |
| ఉత్తరం | = | లేఖ, ఒకదిక్కు |
| కథ | = | కత, గొరి |
| కరం | = | చేయి, తొండం, కప్పము, కిరణం |
| కపి | = | వానరం, సూర్యుడు, ఏనుగు, విష్ణువు |
| కర్కోటకం | = | నాగుపాము, మారేడు, విషభేదం |
| కాలము | = | సమయం, నలుపు, చావు |
| కాపు | = | కాయలు కాయుట, రైతు, రక్షణ |
| కారు | = | కాలం, నలుపు |
| కీడు | = | అపకారం, ఆపద, అశుభం |
| కులం | = | వంశం, తెగ, శరీరం, ఇల్లు, ఊరు |
| కొలువు | = | ఉద్యోగం, ఆస్థానం, సేవ |
| గుణము | = | స్వభావం, అల్లెత్రాడు |
| గోవు | = | ఆవు, కన్ను, బాణం, సరస్వతి, భూమి |
| చిత్రం | = | చిత్తరువు, బొట్టు, ఆశ్చర్యం |
| ధర | = | భూమి, వెల |
| దహనం | = | కాల్చుట, జీడి |
| దిక్కు | = | దిశ, శరణం, దారి |
| నిజం | = | సత్యం, విధము |
| నిగ్గు | = | ఉత్కృష్ట కాంతి, కిరణం, సారం |
| పాలు | = | క్షీరం, భాగం |
| ప్రాణం | = | ఉసురు, గాలి, బలిమి |
| మతం | = | అభిప్రాయం, సమ్మతి, శాస్త్రం |
| రాజు | = | చంద్రుడు, భూపాలుడు |
| రీతి | = | విధము, మేర, ఇత్తడి |
| వర్ణము | = | అక్షరం, రంగు, ఆకారం, జాతి |
| వర్షము | = | సంవత్సరం, వాన, మబ్బు |
| సాధువు | = | సజ్జనుడు, ముని |
| సిరి | = | సంపద, లక్ష్మీదేవత |
| సీమ | = | దేశం, వరిమడి, గుర్తు |
| హంస | = | శ్రేష్ఠం, ఒకపక్షి, పరమాత్మ |

## విశేషాంశాలు

**నలుడు :** విశ్వకర్మ అంశతో పుట్టిన ఒక వానరుడు. ఇతడు వానరసేన లంకకు పోవడానికి సముద్రానికి సేతువు కట్టాడు.

**గండభేరుండపక్షి :** రెండు తలలుగల పక్షి. ఇది ఏనుగులను తన్నుకొనిపోవు శక్తిగలది.

**జానపద సాహిత్యం :** జనపదం అంటే గ్రామం. జనపదాలలో నివసించేవారు జానపదులు. జానపద సాహిత్యం ఎప్పుడు, ఎక్కడ ఎట్లా పుట్టిందో చెప్పడం కష్టం. జానపద సాహిత్యం మౌఖికంగా ప్రసారమవుతూ ఉంటుంది. జానపద సాహిత్యానికి కర్త ఎవరో తెలియదు. సామూహిక కర్తృత్వం, సామూహిక ప్రచారం దీని లక్షణం. జానపద సాహిత్యాన్ని అధ్యయనం చెయ్యడంవల్ల ప్రజల ఆచార వ్యవహారాలు, సంస్కృతీ, సంప్రదాయాలు తెలుసుకోవచ్చు.

**జినవల్లభుని శాసనం :** వేములవాడ చాళుక్య రాజైన రెండవ అరికేసరి ఆస్థానకవి పంపడు. పంపని తమ్ముడు జినవల్లభుడు. ఈయన క్రీ॥శ॥ 940 లో 'కుర్క్యాలశాసనం' వేయించాడు. ఇది తెలంగాణలో తొలి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వేద్యశాసనం. దీనిలో మూడు కందపద్యాలు ఉన్నాయి. కుర్క్యాల శాసనాన్నే జినవల్లభుని శాసనం అంటారు. కుర్క్యాల గ్రామం కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలంలో ఉన్నది.

**అజ్ఞాతవాసం :** కౌరవులు పాండవులతో పాచికలు ఆడేటప్పుడు పందెం కాస్తారు. పందెంలో ఓడిపోయినవారు పన్నెండు ఏండ్లు వనవాసం, ఒక యేడు అజ్ఞాతవాసం చెయ్యాలి. మాయాజూదంలో పాండవులు ఓడిపోతారు. పన్నెండేండ్లు వనవాసం పూర్తయ్యాక ఒక యేడు అజ్ఞాతవాసం చేస్తారు. అజ్ఞాతవాసంలో ఎవరూ పాండవులను గుర్తుపట్టొద్దు. అట్లా ఎవరైనా గుర్తుపడితే తిరిగి పన్నెండేండ్లు వనవాసం, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం చెయ్యాలి. పాండవులు విరాటరాజు రాజ్యంలో అజ్ఞాతవాసం చేస్తారు.

**కన్నమ్మ కష్టాలు :** 'కష్టాలమీద కష్టాలు పెట్టడం' లేదా 'రాచిరంపానపెట్టడం' అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతుంటారు.

**రామవారధి :** తమిళనాడులోని ధనుష్కోటికి, శ్రీలంకకు మధ్యన రాముడు వారధిని నిర్మించాడని ప్రతీతి. అమెరికాలోని నాసా అంతరిక్ష పరిశోధన సంస్థ ఉపగ్రహం ద్వారా భూమి ఛాయాచిత్రాన్ని తీసింది. ఈ ఛాయాచిత్రంలో సముద్రంలో కట్టబడిన సేతువు స్పష్టంగా కనబడుతుంది. ఈ వారధి మూలంగా భారతదేశానికి "సునామీ"ల ప్రభావం అంతగా ఉండడం లేదు. దీనికి ఆంగ్లములో "ఆడమ్స్ బ్రిడ్జ్" అని పేరు.

**కాకతీయ శిలాతోరణం :** తెలంగాణ చరిత్రలో సువర్ణ అధ్యాయం కాకతీయుల కాలం. వారు చాలా కాలంపాటు ఓరుగల్లు కోటనుండి పాలన సాగించారు. 1199 లో కోట నిర్మాణానికి గణపతిదేవుడు శ్రీకారం చుడితే అరివీర భయంకర వీరనారి అయిన ఆయన కూతురు రుద్రమదేవి కాలంలో కోట నిర్మాణం పూర్తయింది. కోట ఒక అద్భుత నిర్మాణం. కోట ద్వారంగా కీర్తితోరణాలు ఉన్నాయి. ఆ కీర్తితోరణమే ఇప్పటి తెలంగాణ రాష్ట్ర అధికార చిహ్నం. ఈ శిలాతోరణం కాకతీయ శిల్పకళా వైభవానికి వన్నెతగ్గని ఆనవాలు.

## కొన్ని మన సామెతలు

పొమ్మనలేక పొగపెట్టినట్లు
ఉరుమురిమి మంగళంమీద పడ్డట్లు
ఊరందరిదో దారి ఉలిపికట్టెదో దారి
సందిట్లో సడేమియా అన్నట్లు
గుమ్మడికాయలదొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు
అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు
పుణ్యంకొద్ది పురుషుడు దానంకొద్ది బిడ్డలు
తవ్వెడిస్తే తంగెళ్ళు పీకాలె
ఇంటింటికో మంటిపొయ్యి
అడిగినట్లిస్తే కడిగినట్లవుతది
కిందపడ్డా మీదికాలు నాదే

ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే
కుండ పగిలినా కుక్కగుణం తెలిసె
చావుతప్పి కన్ను లొట్టపోయినట్లు
పోచమ్మ కుండపెడ్తే మైసమ్మ మాయంచేసె
పిల్ల పయిలం ముల్లె పయిలం
విత్తు చిన్న విచారం పెద్ద
సుఖమొస్తే మొహంకడుగ తీరికలేదన్నట్లు
ఎక్కినోంది గుర్రం ఏలినోంది రాజ్యం
చుట్టమై వచ్చి దయ్యమై పట్టె
ఉయ్యాల్లో బిడ్డనుపెట్టి ఊరంతా వెతికినట్లు



Downloaded from https:// www.studiestoday.com